

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 5.50

సంపుటి: 18 సంచిక: 39

గురువారం 1-5-2025

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 22 | వెల: ₹ 5.50 | సంపుటి: 18 | సంచిక: 39

గురువారం 1-5-2025



చెన్నై ఖేల్ ఖతం

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అవుట్...
4 వికెట్లతో నెగ్గిన పంజాబ్ -16లో



అ..అమ్మ ఆ.. ఆహారం

హెల్తీ వంటకాలను సింపుల్‌గా ఎలా తయారు చేసుకోవాలంటే.. -ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



పదవతరగతి ఫలితాలను విడుదల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి

అమ్మాయిలు అదరగొట్టారు

- టెన్త్ ఫలితాల్లో టాప్10లో 8 మంది బాలికలే..
- 596 మార్కులతో నిజామాబాద్ జిల్లాకు చెందిన కృతి, కామారెడ్డి జిల్లాకు చెందిన అన్షిత ఫస్ట్
- ప్రైవేటు కన్నా అద్భుతమైన ఫలితాలు సాధించిన గురుకులాలు
- మొత్తంగా 92.78 శాతం పాస్...
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ పరీక్షలు

5లో

కులగణనకు ఓకే..

జనగణనతో పాటే నిర్వహణ.. కీలక నిర్ణయం తీసుకున్న కేంద్రం

- అత్యంత పారదర్శకంగా కులగణన నిర్వహిస్తాం
- రాజ్యాంగం ప్రకారం 'గణన' కేంద్రం పరిధిలోనిది
- కొన్ని రాష్ట్రాల్లో రాజకీయ కోణంలోనే కుల సర్వేలు
- ఈ సర్వేలు సమాజంలో సందేహాలు సృష్టించాయి
- సమాజంలో రాజకీయ విభజన రాకూడదనే ఈ నిర్ణయం

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో ప్రతిపక్ష పార్టీలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్న కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించింది. త్వరలో దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో భాగంగా కులగణనను సైతం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కేంద్ర రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం 'గణన'అనేది కేంద్ర జాబితాలో 69వ అంశంగా ఉందని, అందువల్ల జనగణన, కులగణన బాధ్యత పూర్తిగా కేంద్రం పరిధిలోనిదని స్పష్టంచేశారు. కొన్ని రాష్ట్రాలు తమకు అధికారాలు లేకపోయినా సర్వేల పేరుతో కులాల లెక్కలను అశాస్త్రీయంగా సేకరించాయని ఆరోపించారు. ఆ సర్వేల వల్ల గందరగోళం ఏర్పడి సమాజంలో చీలికలు రాకూడదన్న ఉద్దేశంతోనే పక్కా శాస్త్రీయంగా కులగణన నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

కులగణనకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమే

కులగణనకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమేనని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆరోపించారు. గతంలో కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ వచ్చాయని తెలిపారు. 'కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చాయి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి నిర్వహించిన ఏ జనాభా గణనలోనూ కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి

మిగతా 2వ పేజీలో ▶

టిక్.. టిక్... టిక్



- తారస్థాయికి 'పహల్గాం' ఉత్కంఠ
- సిద్ధమైన ప్రతీకార వ్యూహం!
- 'సూపర్ కేబినెట్'లో నిర్ణయం?
- 'పుల్వామా' తర్వాత తొలి భేటీ
- రోజంతా వరుస కేబినెట్ భేటీలు
- రాత్రి మోదీ 'అత్యవసర' సైనిక సమీక్ష... దోవల్, సీడీఎస్, ఆర్మీ చీఫ్‌తో చర్చలు
- 'ఆపరేషన్ పహల్గాం'కు సిద్ధం

6లో

శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీస్తున్న సిబ్బంది



దైవ సాక్షిగా.. మళ్లీ భక్తులే బలి

హడావుడిగా కట్టిన నాసిరకం గోడ కూలి.. సింహాచలంలో ఏడుగురు భక్తులు సజీవ సమాధి

- కాలమ్స్ లేకుండా ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మాణం
- క్యూలైన్‌లో వెళ్తున్న భక్తులపై గాలివానకే కూలిన గోడ
- చందనోత్సవ వేళ అప్పన్న సన్నిధిలో తెల్లవారుజామున పెను విషాదం
- 2 లక్షల మంది వస్తారని తెలిసినా ఏపీ సర్కారు నిలువెల్లా నిర్లక్ష్యం
- అంత ఎత్తు గోడ కట్టినప్పుడు ఫ్లైయాష్ ఇటుక వాడవచ్చా?
- పోస్ట్‌మార్టంలోనూ రాజకీయమే..
- జగన్ వస్తున్నారని తెలిసి కేజీహెచ్ నుంచి బాధిత కుటుంబాల తరలింపు
- పోస్టుమార్టం పూర్తి చేశాక బలవంతంగా సంతకాల సేకరణ

- వివరాలు 15లో

సాక్షి ఫ్యామిలీ 1
హైదరాబాద్
గురువారం ॥ 1-5-2025

సమ్మర్ | సమతుల్యత

డైట్ ప్లాన్
నిర్వహణ: నిర్మలా రెడ్డి

వయసుల వారీగా డైట్ చక్ర

టీనేజ్, యవ్వనం, గర్భధారణ, పిల్లలకు పాలు ఇవ్వడం, మెనోపాజ్, వయసు పైబడటం.. వంటి దశల ఆధారంగా పోషక అవసరాలు మారుతుంటాయి. కానీ, మన ఇళ్లలో సాధారణంగా అందరికీ ఒకేతరహా వంటను వండుతుంటాం. దీనివల్ల వయసుల వారీగా సరైన పోషకాలు శరీరానికి అందక, శక్తి సన్నగిల్లుతుంది. దీంతో చురుకుదనం తగ్గుతుంది. ఫలితం చేసే పనులపై ప్రభావం చూపుతుంది. అందుకని పోషకాహార చక్రం ఎవరికి వారు, వయసుల వారీగా ఆరోగ్యదాయకంగా మార్చుకోవడం ఈ రోజుల్లో తప్పనిసరి.



రోజూ ఉదయం నుంచి వంటింట్లో చెమటలు కక్కుతూ వంటకాలతో కుస్తీ పడుతుంటుంది అమ్మ. 'నీరసంగా ఉంటోంది.. ఏ పనీ చేయాలనిపించడం లేదు' అని అంటూనే లేని ఓపికను తెచ్చుకొని పనులు చేస్తూనే ఉంటుంది. 'కాళ్ల నొప్పులు.. కదలనివ్వడం లేదు' అంటూ కూర్చున్న చోటు నుంచి లేవలేకపోతుంటుంది బామ్మ. కాలేజీ నుంచి వస్తూనే 'బ్యాగ్ కూడా మోయలేను.. అలసటగా ఉంది' అంటూ సోఫాలో కూలబడిపోతుంది కూతురు. రోజూ మూడుపూటలా తింటూనే ఉన్నాం, అయినా ఎందుకిలా?! ఏ ఆరోగ్య సమస్యనో అని వైద్యులను కలిస్తే 'పోషకాహారం తీసుకోండి' అని చెబుతుంటారు. మన శరీరానికి ఏయే పోషకాలు అవసరం, సీజన్‌కి తగినట్టు మన ఆహారపు అలవాట్లను ఎలా మార్చుకోవాలి. సింపుల్‌గా హెల్దీ వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చు... ఈ వివరాలతో వరుస కథనాలు

అ... అమ్మ ఆ... ఆహారం



మహిళల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు సంబంధించి సమతులాహారం తీసుకోవడంలో జాగ్రత్తలు పెరిగాయి. కానీ, మన రొటీన్ ఫుడ్ మాత్రం అలాగే ఉంటోంది. హార్మోన్ల సమతుల్యతకు, శక్తికి తినే ఆహారం చాలా ముఖ్యమైనది. సాధారణంగా మహిళలు తీసుకునే ఆహారంలో ఉండాల్సినవి ఐరన్, కాల్షియం, విటమిన్లు, ప్రొటీన్లు.

శక్తికి ఇనుము... రక్తంలో ఐరన్ శాతం తగ్గితే బలహీనం అవుతారు. త్వరగా అలసిపోతారు. రక్తస్రావం అధికం అవుతుంది. తలనొప్పి, జుట్టు రాలడం వంటి సమస్యలు తలెత్తుతాయి. బచ్చలి, పాలకూర, తోటకూర. గోంగూర వంటి ఆకుకూరలు, బీట్‌రూట్, చిక్కుళ్ళు, శెనగ, మటన్, పెసలు, నట్స్, ఎండు ఖర్జూరాలు, ఎండు ద్రాక్ష, తృణధాన్యాలు, గుడ్డు.. వంటివి శరీరంలో ఐరన్ శాతం పెరగడానికి సహాయపడతాయి. ఒక వ్యక్తి రోజువారీగా అవసరమైన ఐరన్ మోతాదు వారి వయసు, జెండర్‌పై ఆధారపడి ఉంటుంది. గర్భిణులు, బాలికలకు రోజూ 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. దీంతో పాటు విటమిన్ – సి ఉండే నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లు, రసాలు తీసుకోవడం వల్ల ఒంట్లో ఇనుము శోషణ పెరుగుతుంది.

పాల ఉత్పత్తులతో కాల్షియం... ఎముకల బలానికి,,, ప్రత్యేకంగా మెనోపాజ్ దశలో కాల్షియం అవసరం అధికం. అందుకు పాల ఉత్పత్తులు, బాదం, శనగలు, కాలీఫ్లవర్ .. వంటివి తినాలి. ● గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో ఫోలిక్ యాసిడ్ అవసరం ఎక్కువ. ఆకుకూరలు, మాంసం, దాల్చిన చెక్క.. వంటి వాటి నుంచి ఫోలిక్ యాసిడ్ లభిస్తుంది ● ఒమేగా–3 ఫ్యాటి యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి, హార్మోన్ల సమతుల్యతకు ఉపయోగ పడతాయి. ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చేపల నుంచి ఈ ప్యాటీ యాసిడ్స్ లభిస్తాయి ● శరీర బలానికి, కండరాల పెంపుకు ప్రొటీన్లు చాలా అవసరం. మినపపప్పు, చికెన్, గుడ్లు, నట్స్... నుంచి ప్రొటీన్లు లభిస్తాయి ● జీర్ణ వ్యవస్థ సజావుగా పనిచేయడానికి ఫైబర్ చాలా అవసరం. గోధుమ, మొక్కజొన్న, పండ్లు, కూరగాయల నుంచి లభిస్తుంది.



- డా.బి. జానకి
పోషకాహార నిపుణులు



సమతుల్యత అవసరం

ఓవర్ ఈటింగ్/ తక్కువ తినడం రెండూ సమస్యలు తెచ్చిపెట్టేవే. వ్యక్తి శరీర బరువు, శ్రమను బట్టి డైట్ ప్లాన్ చేసుకోవడం ఈ రోజుల్లో తప్పనిసరి. ప్రతి వ్యక్తికి వారి శరీర బరువు, జీవనశైలి, ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా డైట్ చార్ట్ ప్లాన్ చేసుకోవాలి. **ఉదాహరణ:** 50 ఏళ్ల మహిళ డైట్ చార్ట్. ● సమతుల్యత, ఎముకల ఆరోగ్యం, శక్తి ఉండేటట్లు డైట్ ప్లాన్ చేయాలి. **ప్రత్యేక సూచనలు:** ● రోజూ కనీసం 7,000 – 8,000 అడుగులు నడవాలి / యోగా / లైట్ స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. ఉప్పు, స్వీట్స్ తక్కువగా వాడాలి ● మెనోపాజ్ దశ కాబట్టి కాల్షియం, విటమిన్–ఇ విషయంలోప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తప్పనిసరి. 15 నిమిషాలు శరీరానికి సూర్యరశ్మి నేరుగా తాకేలా చూసుకోవాలి.

1 బాల్యం నుంచి యవ్వనం (8-18 ఏళ్లు) వరకు

శరీరం వృద్ధి చెందడానికి, హార్మోన్ల సమతుల్యతకు, ఎముకల బలానికి ... పాల ఉత్పత్తులు, బాదం, ఆకుకూరలు, గుడ్లు, పప్పులు, మటన్, చికెన్, బచ్చలి, బ్రొకోలి, బీట్‌రూట్.. మొదలైన ఐరన్ నిచ్చే పదార్థాలు ఈ వయసుకు కీలకం.

బ్రేక్‌ఫాస్: ఉప్మా/పొంగల్/ ఇడ్లీ.. + ఒక గుడ్డు + గ్లాస్ పాలు
మధ్యాహ్న భోజనం: బ్రౌన్ రైస్/ రోటీ (2)+ పప్పు, ఆకుకూర, బీన్స్, పెరుగు
సాయంత్రం స్నాక్స్: బాదం/జీడిపప్పు/ఇతర డ్రై ఫ్రూట్స్‌తో చేసిన స్నాక్స్ (చిన్న మోతాదులో)+ అరటి పండు
రాత్రి భోజనం: రోటీ (2) లేదా మినప పిండితో చేసిన అట్టు +ఏదైనా కూరగాయ + నిమ్మరసం కలిపిన వెజ్ సలాడ్



2 యువతులకు (19-30 ఏళ్లు)

రుతుక్రమం చురుకుగా ఉండటం, సంతానోత్పత్తి ప్లానింగ్‌కి సరైన సమయం. ఈ దశలో...
ఐరన్ – ఫోలేట్ సమృద్ధిగా లభించే ఆకుకూరలు, అరటి మొదలైనవి తినాలి. ఒమేగా–3 యాసిడ్స్ ఉండే ఫ్లాక్స్ సీడ్స్, చేపలు, వాల్‌నట్స్‌ను కూడా చేర్చుకోవాలి.. పీచుపదార్థాలు ఉండే గోధుమ, కూరగాయలు, జామ వంటి పండ్లు తినాలి. కాల్షియం కోసం పాలు, పెరుగు, టోఫు వంటివి తీసుకోవాలి. జింక్ సమృద్ధిగా లభించే చిక్కుళ్లు లాంటివి.. ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

3 గర్భధారణ సమయంలో...

పిండం అభివృద్ధికి, తల్లి శక్తికి తీసుకోవాల్సినవి...
డాక్టర్ సలహాతో సప్లిమెంట్స్ + ఆకు కూరలు, నువ్వులు, దాల్చిన చెక్క, ప్రొటీన్ల కోసం గుడ్లు, పప్పులు, చికెన్, కాల్షియం – విటమిన్–ఇ కోసం పాల ఉత్పత్తులు, ఫైబర్‌కి పండ్లు, బ్రౌన్ రైస్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌కి చేపలు, ఫ్లాక్స్ సీడ్స్.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

బ్రేక్‌ఫాస్ట్: గోధుమ రవ్వ/ ఓట్స్ ఉప్మా+ అరటి పండు + గ్లాసుడు పాలు
లంచ్: బ్రౌన్ రైస్ /రోటీ (2) / మెంతికూర పప్పు/ పెసరపప్పు+ బెండకాయ కూర, పెరుగు + కారట్/కీరా సలాడ్
సాయంత్రం స్నాక్స్: బాదం/వాల్‌నట్ (4 -5) +అరటిపండు / సపోటా
డిన్నర్: రొట్టెలు (2) / మినప దోస, బీన్స్ / సొరకాయ కూర + గ్లాస్ మజ్జిగ.



4 పాలిచ్చే తల్లులు

తగినంత శక్తిని తిరిగి పొందడానికి, పాల వృద్ధికి తీసుకోవాల్సినవి.. ఆకుకూరలు, బ్రోకలీ, కాలీఫ్లవర్, పండ్లు, లేత మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్ తల్లులకు ప్రొటీన్ అందిస్తాయి. పాల ఉత్పత్తులు, నువ్వులు, ఆహారం జీర్ణం అవడానికి పల్చని మజ్జిగ మొదలైనవి తీసుకోవాలి.

బ్రేక్‌ఫాస్ట్: పెసరట్లు, అల్లం పచ్చడి+గ్లాసుడు పాలు/రాగి జావ **లంచ్:** బ్రౌన్ రైస్+ మటన్/ చికెన్‌కర్రీ, మెంతికూర పప్పు, పెరుగు, గోంగూర పచ్చడి. **సాయంత్రం స్నాక్స్:** జీరా రసం + బాదం/మెంతి లడ్డు, ఏదైనా ఒక పండు. **డిన్నర్:** రోటీ (2)/మినప రొట్టె, పల్లీలు, బచ్చలి కూర రాత్రి పడుకునే ముందు (ఒంటిగంట లోపల) గ్లాస్ నీళ్ల లేదా చిటికెడు పసుపు కలిపిన గోరువెచ్చని పాలు. బాగా ఆకలిగా అనిపిస్తే అర టేబుల్ స్పూన్ గుమ్మడికాయ గింజలు.

5 మెనోపాజ్ దశ

45 ఏళ్లు పైబడిన మహిళలు ప్లాన్ చేసుకోదగిన పోషకాహారంలో హార్మోన్ల సమతుల్యత, ఎముకల బలం, కొలెస్ట్రాల్ నియంత్రణ పై దృష్టి పెట్టాలి. కాల్షియం – విటమిన్–ఇ కోసం పాల ఉత్పత్తులు, సోయా, టోఫు వంటివి తీసుకోవాలి. చేపలు, ఫ్లాక్స్ సీడ్స్, పీచుపదార్థాలు ఉండే కూరగాయలు, పండ్లు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే బెర్రీస్, నాటు, తాటి బెల్లం, గ్రీన్ టీలను చేర్చుకొని చక్కెర, ఉప్పు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి... **బ్రేక్‌ఫాస్ట్: (ఉదయం 8:00 - 9:00):** ఓట్స్ + పాలు + కొద్దిగా వాల్‌నట్ లేదా బాదం (లేదా) రాగి దోస + పెసరపప్పు చట్నీ, ఒక అరటి పండు + గ్లాస్ నీరు. **మధ్యాహ్న భోజనం (లంచ్ - 1:00):** బ్రౌన్ రైస్ లేదా గోధుమ/జొన్న/సజ్జ రొట్టెలు, ఆకుకూరల పప్పు (గోంగూర, తోటకూర వంటివి), దుంపలు కాకుండా దొండకాయ/బీన్స్/బెండకాయ, సలాడ్ (కీరా, గాజర్), పెరుగు. **సాయంత్రం స్నాక్స్ (5:30 - 6:00):** గ్రీన్ టీ లేదా తులసి టీ (షుగర్ లేకుండా) నట్స్ (బాదం, నువ్వులు లేదా ఫ్లాక్స్‌సీడ్స్) (లేదా) ఆపిల్ / పియర్ / సపోటా **రాత్రి భోజనం (డిన్నర్ - 7:30 - 8:00):** గోధుమ రొట్టె (1–2). వెజిటబుల్ సూప్ లేదా తేలికగా జీర్ణం అయ్యే కూర (బెండకాయ, సొరకాయ వంటివి), మజ్జిగ (ఉప్పు తక్కువతో) తీసుకోవాలి.

పిల్లలకు చెప్పాల్సిన మాయాబజార్ పాఠాలు



'మీరు ఉద్దండ పండితులేగాని ఉండాల్సిన బుద్ధి మాత్రం లేదయ్యా' అంటాడు శకుని.
ర్యాంకులు వేరు... కామన్‌సెన్స్ వేరు...
ఈ సంగతి పిల్లలకు ఎవరు చెప్పాలి?
'ముక్కోపానికి విరుగుడు ముఖస్తుతి ఉండనే ఉంది' అంటాడు ఇదే శకుని.
ఈ చిట్కా చెప్పడానికి పెద్దలకు తీరిక ఎక్కడిది?
అస్మదీయులు ఎవరో తస్మదీయులు ఎవరో తెలుసుకోకపోతే పిల్లల అడుగులు పడేదెలా?
హాయ్ హాయ్ నాయకా.. హోయ్ హోయ్ నాయకా...
నాయకత్వ లక్షణాలు ఎవరికి ఉంటాయి?
తెలుగువారికి మాత్రమే ఉన్న వ్యక్తిత్వ వికాస సర్వస్వం 'మాయాబజార్' సినిమా.
ఈ సెలవుల్లో పెద్దలు పిల్లలతో ఈ సినిమా చూడాలి. వివరించాలి.



వేసవి కాలమ్

'మాయాబజార్' 1957లో విడుదలైన గొప్ప తెలుగు చిత్రం. భారతంలోని పాత్రలకు కొద్దిపాటి కల్పన జత చేసి మలచిన ఈ సినిమా ఎందుకు ఇంతకాలం ఆదరణ పొందుతూ ఉందంటే అది ఎప్పుడూ ఒకేలా ఉండే మానవ స్వభావాలను చిత్రించింది కనుక. నేడు ఎదురుపడే మనుషులు ఎలా ఉంటారో ఈ సినిమాలో పాత్రలు అలా ఉంటాయి. అందుకే వాటితో తమను తాము ఐడెంటిఫై చేసుకున్న ప్రేక్షకులు ఎన్నో పాఠాలు నేర్చుకుంటారు. అర్థం చేసుకుంటారు. పిల్లలకు ఈ సినిమా గొప్ప వినోదంగా ప్రారంభమవుతుంది. ఐదేళ్ల వయసు పిల్లల నుంచి ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారు. చూసేకొద్దీ ఎదిగే కొద్దీ వారికి సినిమా కొత్తగా అర్థమై మరింతగా నచ్చుతుంది. ఈ సినిమాకు ఫ్యాన్స్ అయిపోతారు. అలా తరతరాలుగా ఫ్యాన్స్ అయ్యేలా చేసుకుందీ సినిమా. గతంలో ప్రతి వేసవిలో ఈ సినిమా రీరిలీజ్ అయ్యేది. ఇప్పుడు ఓటీటీల్లో... యూట్యూబ్‌లో కలర్‌లో ఉంది. పిల్లలతో ఒకటికి రెండుసార్లు చూసి వారికి చెప్పాల్సిన పాఠాలు చాలానే ఉంటాయి.

1. బాల అభిమన్యు తన విలువిద్య గురించి ఇలా అంటాడు: అత్తయ్యా... నువ్వు జడవకుండా నుంచో... నీ ముక్కుకు తగలకుండా నత్తును కొడతాను.
పిల్లలకు చెప్పాలి: నత్తు అంటే ముక్కుకు పెట్టుకునే ఆభరణం. విలువిద్య నేర్చుకుని ఎవరైనా సరే పండునో కాయనో కొట్టగలరు... కాని ముక్కుకు తగలకుండా నత్తును కొడతానంటున్నాడంటే విలువిద్య చాలా గొప్పగా నేర్చుకున్నాడన్న మాట. మనం చదివినా, ఆటల్లో ప్రవేశించినా, కళల్లో ఉన్నా ఆ స్థాయి పరిణతి సాధించాలి. అభిమన్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి.

2. శ్రీకృష్ణుడు 'సత్యపీఠం' తీసుకువస్తాడు. అలాగే 'ప్రియదర్శిని' కూడా చూపిస్తాడు.
పిల్లలకు చెప్పాలి 'సత్యపీఠం' ఆనాటి లై డిటెక్టర్. మన పూర్వీకులు శాస్త్ర పరంగా గొప్ప ప్రయోగాలు చేశారు. ఊహలు చేశారు. శాస్త్రజ్ఞుల ఊహలో లేని కాలంలో 'సత్యపీఠం' ఊహ చేయడం మనవారి గొప్పతనం. అలాగే వీడియో కాల్ చేసుకునేలా ల్యాప్‌టాప్ లాంటి 'ప్రియదర్శిని'ని చూపించారు. సైన్స్ దృష్టి కోణం నుంచి పురాణాలు చూస్తే చాలా ఇంటెరెస్టింగ్ విషయాలు తెలుస్తాయని చెప్పాలి.

3. శకుని పాచికలు వేస్తూ అంటాడు: ఈ పాచికలతో ఎవరినైనా సర్వనాశనం చేయగలను.
పిల్లలకు చెప్పాలి: జూదం వ్యసనం. అందులో మోసం ఉంటుంది. నష్టం ఉంటుంది. ఒక్కసారి వ్యసనాల్లో దిగితే తిరిగి రావడం కష్టం. నేటి రోజుల్లో ఆన్‌లైన్ గేమింగ్ కూడా అలాంటి వ్యసనమే. బెట్టింగ్ యాప్‌లు కూడా వ్యసనమే. ఆల్కహాల్, డ్రగ్స్ కూడా వ్యసనాలే. వ్యసనాల వల్ల పాండవులు రాజ్యాలను కోల్పోయారు. అందువల్ల ఎప్పుడూ వ్యసనాల జోలికి పోకూడదు.

4. శర్మ, శాస్త్రి వచ్చి లక్ష్మణ కుమారుణ్ణి పొగుడుతూ 'పురోగమించుట వారికి తెలుసు... తిరోగమించుట తమకు తెలుసు' అంటారు.
పిల్లలకు చెప్పాలి: గొప్పలు చెప్పుకోవడం, పొగడ్తలకు పడిపోవడం అల్పుల లక్షణం అని, లక్ష్మణ కుమారుడు అలాంటి వాడని చెప్పాలి. మనకు ఎంత ప్రతిభ ఉన్నా గొప్పలు చెప్పుకోకూడదని నేర్పాలి. లేని ప్రతిభ ఉన్నట్టుగా కల్పించి చెప్పి అభాసుపాలు కాకూడదని చెప్పాలి. మన బలహీనతను వాడుకుంటూ కొందరు చుట్టూ చేరి మోసం చేసి పబ్బం గడుపుతారనీ అలాంటి వారిని గుర్తించి దూరం ఉండాలి చెప్పాలి.

5. రాజ్యం పోయాక సుభద్ర వస్తే బలరాముని ఇంట్లో పరాభవం
పిల్లలకు చెప్పాలి: కొందరు మనుషులు అభిమానాన్ని బట్టి గాక స్థితిని బట్టి గౌరవిస్తారని, మనం కష్టంలో ఉంటే వారు అసలు రూపు చూపిస్తారని అలాంటి వారిని చూసి జాలి పడాలి తప్ప బాధ పడకూడదని నేర్పాలి. డబ్బుకు అతీతమైన విద్యాబుద్ధులు, వ్యక్తిత్వం శాశ్వతమని, వాటికే లోకంలో విలువ, గౌరవం అని చెప్పాలి.



6. ఘటోత్కచుడి ప్రవేశం
పిల్లలకు చెప్పాలి: మన దేశంలో అడవుల్లో జీవించేవారు ఉంటారని వారిని గిరిజనులు, ఆదివాసీలు అంటారనీ వారి కట్టు, బొట్టు, భాష, యాస, ఆచారాలు వేరని... మనం నాగరికులం అయినంత మాత్రాన వారిని చిన్నచూపు చూడకూడదని. వారెంతో మంచి వారని, అడవులు వారి ఆధారం అని వాటిని నరికి లాక్కుని వారికి హాని కలిగించడం తప్పు అని నేర్పాలి. 'అస్మదీయులు' అంటే ఫ్రెండ్స్ అనీ, ఆదివాసీలకు మనం అస్మదీయులుగా ఉండాలని చెప్పాలి.

7. దుష్ట చతుష్టయం
పిల్లలకు చెప్పాలి: దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు... వీరు నలుగురిని దుష్ట చతుష్టయం అంటారని చతుష్టయం అంటే నాలుగు అని చెప్పాలి. చెడు ఆలోచనలు చేసేవారితో స్నేహం చేస్తే మనం కూడా చెడ్డవాళ్లం అవుతామని చెడ్డపనులు చేయడం వల్ల ప్రమాదంలో పడతామని హెచ్చరించాలి.

8. గింబళి, గిల్పం కావాలని డిమాండ్
పిల్లలకు చెప్పాలి: స్నేహితులైనా, బంధువులైనా న్యాయమైన సాయం, కోరిక కోరితే నెరవేర్చాలని, అదే మన మంచితనం సాకుగా తీసుకుని గొంతెమ్మ కోరికలు కోరితే వారికి బుద్ధి చెప్పాలని నేర్పాలి. 'కంబళి', 'తల్పం' కాదని 'గింబళి', 'గిల్పం' కోరిన శర్మ, శాస్త్రులకు చిన్నమయ్య బుద్ధి చెప్పే దృశ్యాలు పిల్లలకు ఎంతగానో నవ్వు తెప్పిస్తాయి.

9. శాకంబరీదేవి ప్రసాదం- వివాహ భోజనంబు
పిల్లలకు చెప్పాలి: తెలుగువారి భోజనానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయని ప్రతి ప్రాంతానికీ సమూహాలకు వారివైన ఆహార అలవాట్లు ఉంటాయని, వాటిని గౌరవించాలని మన ఆహారపు అలవాట్లను పాటించాలని నేర్పించాలి. గోంగూరను శాకంబరీ దేవి ప్రసాదం అంటారని తెలుగువారికి గోంగూర ఇష్టమని చెప్పాలి. భక్ష్యాలు, చిత్రాన్నాలు, పానీయాలు, కూరగాయలు అంటే ఏమిటో వాటి తేడాలేమిటో చెప్తే సరదా పడతారు.

10. చినమాయను పెనుమాయ
పిల్లలకు చెప్పాలి: ఏ పనైనా నిజాయితీగా చేస్తే ఫలితం ఉంటుందని.. మాయతో కపటంతో శశిరేఖను లక్ష్మణ కుమారుడికి ఇచ్చి పెళ్లి చేయాలని కౌరవులు భావిస్తే శ్రీకృష్ణుడు, ఘటోత్కచుడు పెనుమాయతో ఆ పెళ్లిని పెటాకులు చేశారని... తగిన శాస్తి జరిగిందని... చెడ్డవాళ్లు ఎప్పటికీ ఓడిపోతారని, మంచితనంతో ఉంటేనే గెలుస్తామని బోధించాలి.

– కె.

నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం

శ్రమైక జీవనం



కాల్చే ఆకలి, కూల్చే వేదన, దారిద్ర్యాలు, దౌర్జన్యాలు... ఒంటి చేత్తో తోసిరాజని....

పనిలో తమను తాము నిరూపించుకున్నారు మహిళా కార్మికులు.

కార్మికలోకపు కల్యాణానికి, శ్రామిక లోకపు సౌభాగ్యానికి సమర్పణగా నవీన శక్తిలా ముందుకు వచ్చారు మహిళా కార్మికులు.

శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతిబింబం అయ్యారు.

'ఈ రంగంలో మహిళలు పనిచేయలేరు' అనుకునే రంగాలలోకి వచ్చి అపోహలను బద్దలు కొట్టారు.

'పురుషులకు ఎక్కడా తీసిపోము' అని నిరూపించారు. నిరూపిస్తూనే ఉన్నారు. అయితే... ఇది నాణేనికి ఒక కోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే మహిళా ఉద్యోగులు, కార్మికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

కోల్‌కత్తాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ట్రెనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య మన దేశంలో ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా ఉద్యోగుల భద్రతకు సంబంధించిన చర్చను ముందుకు తెచ్చింది. వివిధ సర్వేల ప్రకారం మూడింట ఒకవంతు మంది మహిళలు పని ప్రాంతంలో ఏదో ఒక రకమైన శారీరక హింసను ఎదుర్కొంటున్నారు.

మహిళా సిబ్బందికి వారి పని ప్రాంతంలో ప్రమాదాలు పెరిగాయి. చాలా ప్రాంతాల్లో సీసీటీవీ నిఘా లేదు. సరైన నిఘా, రిపోర్టింగ్ యంత్రాంగం లేకపోవడంతో అనుచిత ప్రవర్తన, వేధింపులు పెరిగాయి. ప్రాథమిక భద్రతా చర్యల గురించి చాలా సంస్థలలో మహిళా ఉద్యోగులకు అవగాహన కలిగించడం లేదు.

గార్మెంట్ ఫ్యాక్టరీలలో ఎక్కువమంది కార్మికులు మహిళలే. అయితే పురుషులతో పోల్చితే వారికి తక్కువ వేతనం ఇస్తున్నారు. వేతన అసమానతలతో పాటు పనిప్రాంతంలో ప్రమాదాలు, పురుషాధిపత్య వేధింపులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలలో మహిళాకార్మికులకు మౌలిక సదుపాయాల కొరత ఉంది.


'బిజినెస్ అండ్ హ్యూమన్ రైట్స్' రిపోర్ట్ మన దేశంలో గార్మెంట్ ఫ్యాక్టరీలలో మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చింది. నిజానికి 'ఇది కేవలం గార్మెంట్ పరిశ్రమలకు సంబంధించిన రిపోర్ట్ మాత్రమే' అనుకోనక్కర్లేదు. చిన్నా, పెద్ద తేడాలతో ఎన్నో పరిశ్రమలలో వేరు వేరు రూపాల్లో ఇదే పరిస్థితి ఉంది.

కోవిడ్ మహమ్మారి ఉమెన్ హెల్త్ వర్కర్‌లకు ప్రమాదాలు తెచ్చింది. విధి నిర్వహణలో చనిపోయిన వారు కూడా ఉన్నారు. అయినా వెనక్కి తగ్గలేదు.

నిరాశ పడే పరిస్థితులు రావచ్చు, భద్రతాపరమైన సమస్యలు ఉండవచ్చు....ఒకటి, రెండు అని కాదు....సవాలక్ష సమస్యలు ఎదురైనా మహిళా శ్రామిక శక్తి వెనక్కి తగ్గడం లేదు.

ఎందుకంటే వారు...

చరిత్ర వింటూ వచ్చారు. మరో చరిత్ర నిర్మించాలనుకుంటున్నారు.



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 5.50

సంపుటి: 18
సంచిక: 39

గురువారం 1-5-2025

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పశ్చిమ' ప్రయాణం భారం

పాక్ గగనతలం మూతే కారణం..

పెరగనున్న ప్రయాణ సమయం -6లో



లాహోర్ నడిబొడ్డున..

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది.

లష్కరే చీఫ్ నివాసం -6లో



ప్రక్షాళన దిశగా సీఎం పేషీ

- తాజాగా సీఎంఓలోకి జయేశ్‌రంజన్, కేఎస్ శ్రీనివాసరాజు
- సీఎంఓ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష.. మార్పులకు శ్రీకారం
- మరికొందరిని సీఎంఓలోకి తీసుకునే అవకాశం

- వివరాలు 3లో



కర్రి గుట్టలపై బేస్ క్యాంప్ !

- గుట్టలపై జాతీయ జెండాను ఎగురవేసిన జవాను
- హెలికాప్టర్ ద్వారా సామగ్రి చేరవేత.. రాత్రీ పగలు పహారా
- ఆపరేషన్‌లో పాల్గొంటున్న బలగాల మధ్య సమన్వయ లోపం!
- శాంతి చర్చల డిమాండ్లపై భగ్గుమన్న ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్‌శర్మ

- వివరాలు 10లో



బసవకృప పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, హర్కర వేణుగోపాల్, ఎంపీ సురేశ్ షెట్కార్, వీహెచ్ తదితరులు

తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా?

కాంగ్రెస్‌ను విలన్ అనడం ద్వారా కేసీఆర్ 101వ పాపం చేశారు

- బసవేశ్వర జయంతి ఉత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- కేసీఆర్ కళ్లల్లో, మాటల్లో విషం నింపుకొని మాట్లాడుతున్నారు
- ప్రతిపక్ష పాత్ర పోషించకుండా మమ్మల్ని ప్రశ్నించే అర్హత మీకు ఎక్కడిది?
- ఫాంహౌస్‌లోనే మీ చరిత్ర సమాధి అవుతుంది...
- ప్రజలే తమ బ్రాండ్ అంబాసిడర్లన్న ముఖ్యమంత్రి
- బసవేశ్వర స్ఫూర్తితో ముందుకెళ్తామని వెల్లడి

సాక్షి, హైదరాబాద్: ఇప్పుడు, ఎప్పుడూ కాంగ్రెస్సే విలన్ అని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని, తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్ అనడం ద్వారా వరంగల్ సభలో కేసీఆర్ 101వ పాపం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం రవీంద్రభారతిలో మహాత్మ బసవేశ్వర 892 జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. బసవన్న స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని, ఆయన బాటలోనే నడుస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఇచ్చే సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పని చేయకుండా జీతం తీసుకుంటున్నారు..

'కేసీఆర్ కడుపులో..మాటల్లో.. కళ్లల్లో విషం నింపుకొని మా ప్రభుత్వంపై మాట్లాడుతున్నారు. మేము మరో పదేళ్ల అధికారంలోనే ఉంటాం. మీరు పదేళ్లు ఫాం హౌస్‌లోనే ఉంటారు. అక్కడే మీ చరిత్ర సమాధి అవుతుంది. బీఆర్ఎస్ సభలో ప్రజలు కష్టాల్లో ఉన్నారని అన్నారు. ప్రజలు నిజంగా కష్టాల్లో ఉంటే వాళ్ల దగ్గరకి మీరు ఎందుకు వెళ్లడం లేదు? ప్రజల కోసం శ్రమించాలని బసవేశ్వర చెప్పిన మాటలను మీరు మరిచిపోయారు. 16 నెలలుగా ఎలాంటి పని చేయకుండా జీతం తీసుకుంటున్నారు. పని చేయకుండా జీతం తీసుకోమని ఏ చట్టం చెబుతోంది. ప్రతిపక్ష హోదాలో మీకు రూ.65 లక్షలు ఇస్తూ బంగ్లా, కారు, వసతి, పోలీసు పహారా కల్పించాం. కానీ మీరెందుకు ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదు? ఎందుకు ఫాం హౌస్‌లో పడుకుంటున్నారో సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా?..' అని సీఎం ప్రశ్నించారు.

ప్రభుత్వం చేసే మంచి కన్పించడం లేదా?

'కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీకి కనిపించడం లేదా? రైతుబంధు,

మిగతా 2వ పేజీలో ▶

అధికారం, ఆదాయం ఉంటేనే పని చేస్తారా?

'ప్రతిపక్ష పాత్ర పోషించకుండా మమ్మల్ని ప్రశ్నించే అర్హత మీకు ఎక్కడిది? అధికారం ఉంటేనే, ఆదాయం వస్తేనే మీరు పని చేస్తారా? అడ్డగోలుగా కొల్లగొడితేనే అధికారంలో ఉన్నట్లా? మా దగ్గరికి రాలేరు. అసెంబ్లీకి రాలేరు. మా కళ్లల్లోకి చూడడానికి కూడా మీకు భయం. కానీ ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల దగ్గరకు ఎందుకు వెళ్లడంలేదు? ప్రజాస్వామంలో పాలక పక్షంలా ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలి. అందుకే వరంగల్‌లో బీఆర్ఎస్ సభకు ఎన్ని బస్సులు కావాలంటే అన్ని ఇవ్వాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించా..' అని రేవంత్ చెప్పారు.

ఐఏఎస్‌లు కావలెను!

రాష్ట్రంలో తీవ్రంగా ఐఏఎస్ అధికారుల కొరత

- 208 మందిని కేటాయించినా ఉన్నది 170 మందే
- 50 మందిని ఇవ్వాలని కోరినా స్పందించని కేంద్రం!
- 'అదనపు' బాధ్యతలతో అలసిపోతున్న అధికారులు
- పలు శాఖల్లో కొరవడుతున్న జవాబుదారీతనం
- పలువురు కలెక్టర్ల పనితీరుపై సీఎం అసంతృప్తి
- ఈ వారంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు ఉండే ఛాన్స్



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ నిర్వహణలో కీలకపాత్ర పోషించే ఐఏఎస్ అధికారుల కొరత తెలంగాణ ప్రభుత్వాన్ని వేధిస్తోంది. సీనియర్లు పదవీ విరమణ చేస్తుండటంతో పాలన ఆశించిన మేర సాగటంలేదు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణకు 208 మంది ఐఏఎస్ పోస్టులను మంజూరు చేసినా.. ప్రస్తుతం పనిచేస్తున్నవారు 170 మంది మాత్రమే. 50 మంది ఐఏఎస్‌లను కేటాయించాలని కేంద్రాన్ని పలుమార్లు కోరినా స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇప్పుడున్న ఐఏఎస్ అధికారుల్లో కొందరి తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు అసంతృప్తి వ్యక్తంచేశారు.

ఒక్కొక్కరికి మూడు శాఖలు

సీనియర్ల కొరత కారణంగా పలువురు ఉన్నతాధికారులకు రెండుమూడు శాఖల బాధ్యత అప్పగించారు. ఎంసీఆర్‌హెచ్ ఆర్‌డీ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న శశాంక్ గోయల్‌ను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా నియమించారు. ఆ తరువాత రాత్రే ఆ ఉత్తర్వులను మార్చి, తెలంగాణ భవన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేశారు. సీఎంఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జయేష్ రంజన్‌కు పర్యాటక, యువజన సర్వీసులు, ఆర్కియాలజీ విభాగాల అదనపు బాధ్యత అప్పగించారు. మునిసిపల్ శాఖ నుంచి కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ అయిన దానకిషోర్‌కు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, ఉపాధి, శిక్షణ శాఖల డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. పురపాలక శాఖ కార్యదర్శి (హెచ్ఎండీఏ వెలుపల)గా నియమితులైన టీకే శ్రీదేవికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అదనపు బాధ్యతలు అప్పగించారు. కె.శశాంకకు మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్‌గా, ఎస్.హరీశ్‌కు రెవెన్యూ శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐఏఎస్‌లను బదిలీ చేసిన ప్రతీసారి అదనపు బాధ్యతలు అప్పగించడం పరిపాటిగా మారింది. దీనివల్ల అదనపు శాఖలపై పెద్దగా దృష్టి సారించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సీనియర్లకు కీలక బాధ్యతలు అప్పగించినా.. వారు ఆశించిన మేర ఫలితాలు రాబట్టడంలో విఫలం అవుతుండడంతో తరుచూ మారుస్తున్నారని చెబుతున్నారు.

ఏసీ గదులు వదలరా?

జిల్లాల్లో కలెక్టర్లే ప్రభుత్వానికి చెవులు, కళ్ల మాదిరిగా పనిచేస్తారు. ప్రభుత్వ పథకాల అమలుతో పాటు, పాలనపై ప్రజల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసేది కూడా వీరే. అలాంటివారు ఏసీ రూముల్లో కూర్చోకుండా తరుచూ క్షేత్రస్థాయి పర్యటనల్లో ఉండాలని సీఎం పదేపదే చెబుతున్నా వారు

మిగతా 5వ పేజీలో ▶

కులగణనకు తెలంగాణ మోడల్

- అది బ్లూప్రింట్‌గా నిలుస్తుంది.. • కేంద్రం దీనిని అనుసరించాలి • కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ వెల్లడి



సాక్షి, న్యూఢిల్లీ: కులగణనకు తెలంగాణ ప్రభుత్వం ఒక మోడల్‌గా నిలిచిందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. జనగణనతోపాటు కులగణన కూడా నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. బుధవారం ఏఐసీసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రం చేపట్టనున్న కులగణకు తెలంగాణ కులగణన బ్లూప్రింట్‌గా నిలుస్తుందని, దీనిని కేంద్రం అనుసరించాలని సూచించారు.

మాకు ప్రజల కులగణన కావాలి

తెలంగాణలో చేపట్టిన కులగణనను నాలుగు గోడల మధ్య బ్యూరోక్రాట్లు డిజైన్ చేయలేదని రాహుల్‌గాంధీ తెలిపారు. తమకు ప్రజల కులగణన కావాలే తప్ప బ్యూరోక్రాట్లది కాదని స్పష్టంచేశారు. ఎప్పటిలోగా జనగణన చేస్తారో చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 'కులగణనను కేంద్రప్రభుత్వం వ్యతిరేకిస్తూ వస్తోంది. కారణాలు ఏమిటో తెలియదు. బహుశా బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమే అకస్మాత్తుగా కులగణన చేయాలని నిర్ణయించింది. అయినా, దీనిని మేము స్వాగతిస్తున్నాం. ఇది ఎప్పుడు జరుగుతుందో తెలియాలి. కులగణనకు ఇక్కడ రెండు డిజైన్లు ఉన్నాయి. ఒకటి బిహార్, రెండోది తెలంగాణ. తెలంగాణలో కులగణన మూసివున్న గదుల్లో జరగలేదు. బహిరంగంగా జరిగింది. ప్రజల్లోకి వెళ్లి, లక్షల మందిని సంప్రదించి డిజైన్ చేశాం. తెలంగాణ కులగణనలో చాలా విషయాలు తెలిశాయి. ఇక్కడి కార్పొరేట్ వ్యవస్థలో సీఈఓ, మేనేజ్‌మెంట్ టీమ్, సీనియర్ మేనేజ్‌మెంట్, ఓనర్‌షిప్ స్ట్రక్చర్‌లో మీకు ఎక్కడా దళితుడు, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఒక్కరూ కనిపించరు. అసలు లేనే లేరు. తెలంగాణ, కర్ణాటకల్లో గిగ్ వర్కర్స్ కోసం చట్టాలు చేస్తున్నాం. గిగ్ వర్క్‌ను నేను ఆధునిక బానిసత్వం అంటాను. అందులో ఓబీసీ, దళితులు, ఆదివాసీలు మాత్రమే కనిపిస్తారు'అని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీల భాగస్వామ్యం ఎంతో తేలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'మన సంస్థల్లో వీళ్ల ప్రాతినిధ్యం ఎంత? అధికార క్షేత్రంలో వీళ్ల ప్రాతినిధ్యం ఎంత? అనేది తర్వాతి దశ. ఈ మార్గంలోనే కులగణన జరగాలి. ఆర్టికల్ 15(5) ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లపై చట్టాన్ని సూచిస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం దీనిని అమలు చేయాలి. బిహార్ ఎన్నికల నేపథ్యంలోనే కేంద్రం కులగణన నిర్ణయం తీసుకుందా? ఇంత అకస్మాత్తుగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందో తెలియదు'అని వ్యాఖ్యానించారు.

జనగణనకు నిధులేవి?



జనగణనతోపాటే కులగణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకున్నది. మేము మొదటినుంచీ డిమాండ్ చేస్తున్న అంశంపై ప్రభుత్వం ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకుంది. కులగణన అంశాన్ని నేను అనేకసార్లు పార్లమెంటులో లేవనెత్తాను. ప్రధానికి అనేక లేఖలు రాశాను. అత్యంత కీలకమైన కులగణన చేపట్టాలని గత లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని నేతలంతా డిమాండ్ చేశారు. సామాజిక న్యాయానికి సంబంధించిన ఈ డిమాండ్‌ను నెరవేర్చకుండా ప్రధాని మోదీ ప్రతిసారి పక్కనబెడుతూ వచ్చారు. పైగా ప్రతిపక్షాలు సమాజాన్ని విడదీస్తున్నాయని ఆరోపణలు చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో జనగణనకు రూ.575 కోట్లు మాత్రమే కేటాయించారు. అలాంటప్పుడు జనగణనను, కులగణనను ప్రభుత్వం ఎప్పటిలోగా, ఎలా పూర్తిచేస్తుంది? జనగణన, కులగణనను పూర్తి పారదర్శకతతో వెంటనే నిర్వహించేందుకు తగిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

-మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు.

మమ్మల్ని కులవాదులన్నవారికి గట్టి సమాధానం



కులగణన అంశాన్ని సోషలిస్టులు గత 30 ఏళ్ల నుంచి చెబుతూ వస్తున్నారు. కులగణన చేపట్టాలని డిమాండ్ చేసిన మమ్మల్ని కులవాదులని విమర్శించినవారికి ఇప్పుడు గట్టి సమాధానం లభించింది. కానీ, చేయాల్సింది ఇంకా చాలా ఉంది. మా ఎజెండాపై సంఘీలు (సంఘ్ పరివార్) చేసే విన్యాసాలను చూస్తూ ఉంటాం.

– లాలూప్రసాద్ యాదవ్, ఆర్జేడీ అధినేత.

బిహార్ ఎన్నికల కోసమే..



బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమైనా కులగణనపై అభిప్రాయం మార్చుకోవటాన్ని (బీజేపీ) స్వాగతిస్తున్నాం. తన దృష్టిలో దేశంలో పేదలు, యువత, మహిళలు, రైతులు అనే నాలుగు వర్గాలు మాత్రమే ఉన్నాయని గతంలో ప్రధానమంత్రి అన్నారు. ఇప్పుడు ఎన్నికల కోసమైనా ఈ నిర్ణయం తీసుకోవటం సంతోషం.

– జాన్ బ్రిటోస్, సీపీఐఎం ఎంపీ.

ఇది వందశాతం పీడీఏ విజయం



కేంద్రప్రభుత్వ నిర్ణయం దేశంలో 90 శాతంగా ఉన్న పీడీఏ (పిఛ్‌డే (వెనుకబడిన వర్గాలు), దళిత్, అల్పసంఖ్యాక్ (మైనారిటీలు)) వర్గాల వందశాతం విజయం. మన ఐక్య పోరాటం వల్ల బీజేపీకి ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు. సామాజిక న్యాయం కోసం పీడీఏ చేస్తున్న పోరాటంలో ఇది కీలక ముందడుగు. హక్కుల కోసం సాగిస్తున్న సానుకూల ప్రజాస్వామ్య ఉద్యమంలో ఇది తొలి దశ. బీజేపీ ప్రతికూల రాజకీయాలకు చివరి దశ.

– అఖిలేశ్‌యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు.

వెనుకబడిన వర్గాల సాధికారతకే..



సామాజిక న్యాయం, దేశంలోని ప్రతి వర్గం హక్కులను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని బలమైన సందేశం ఇచ్చేందుకే త్వరలో నిర్వహించే జనగణనతోపాటే కులగణన కూడా నిర్వహించాలని ప్రధాని నేతృత్వంలో జరిగిన సీసీపీఏ భేటీలో నిర్ణయించాం. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఈ నిర్ణయం సాధికారత కల్పిస్తుంది. వెనుకబడిన వర్గాల ప్రగతికి కొత్త దారులు వేస్తుంది.

– అమిత్‌షా, కేంద్ర హోంశాఖ మంత్రి

చరిత్రాత్మక నిర్ణయం



కులగణన నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు ఇది అత్యంత కీలక నిర్ణయం. అణచివేతకు గురైన వర్గాల హక్కులు, గౌరవాన్ని కేంద్ర నిర్ణయం పునరుద్ధరిస్తుంది.

-జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి

ఆలస్యంగానైనా నిర్ణయించటం సంతోషం



కులగణనను కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ నెల 9న అహ్మదా బాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో కూడా సామాజిక న్యాయం కోసం కులగణన నిర్వహించాలని తీ ర్మా నం చేశాం. కేంద్రం ఆలస్యంగానైనా కులగణనకు నిర్ణయం తీసుకోవటం సంతోషం.

– జైరాంరమేశ్, కాంగ్రెస్ నేత.

తెలంగాణ చేస్తుంది... కేంద్రం అనుసరిస్తుంది

- కులగణన విషయంలో ఇదే రుజువైంది: సీఎం రేవంత్‌రెడ్డి
- రాహుల్‌గాంధీ దార్శనికతకు గర్వపడుతున్నాం
- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు



సాక్షి, హైదరాబాద్: రానున్న జనగణన ప్రక్రియలో భాగంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని 'ఎక్స్'లో బుధవారం ఆయన పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్‌కు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. 'రాహుల్‌గాంధీ తన దార్శనికతతో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని మొదటిసారిగా భారత్ జోడో యాత్రలో డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా గత ఏడాది తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. 1931లో బ్రిటిష్ హయాంలో జరిగిన తర్వాత స్వతంత్ర భారత చరిత్రలో జరిపిన మొదటి కులగణన ఇదే. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల సర్వేను సమగ్రంగా నిర్వహించడం ద్వారా 56.32 శాతం మంది బలహీన వర్గాల ప్రజలున్నారని స్పష్టమైంది. ఆ సర్వే నివేదికను అసెంబ్లీ ముందు పెట్టి ఓబీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తీర్మానాన్ని ఆమోదించడంతోపాటు దేశవ్యాప్తంగా అమలుచేయాలనే ప్రతిపాదన పెట్టాం. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఆందోళన చేపట్టింది. కేంద్రం కులగణన చేపట్టాలని జంతర్‌మంతర్ ముందు నిరసన తెలియజేసింది. చివరకు తెలంగాణ ఈ రోజు చేస్తే రేపు కేంద్ర ప్రభుత్వం దాన్ని అనుసరిస్తుందని రుజువైంది. రాహుల్‌గాంధీ దార్శనికతకు గర్విస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయన ఆలోచన ప్రభుత్వ విధానంగా రూపొందింది. ఓబీసీల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు దేశానికి స్ఫూర్తి కలిగించినందుకు, తెలంగాణ కార్యక్రమాలను ఆమోదించినందుకు, అనుసరిస్తున్నందుకు కూడా గర్వపడుతున్నాం' అని రేవంత్‌రెడ్డి తన పోస్ట్‌లో వెల్లడించారు.

కులగణనలో తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది: టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్



సాక్షి, హైదరాబాద్: కులగణన విషయంలో తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. జనగణనలో కులగణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమేనని బుధవారం ఒక ప్రకటనలో ఆయన అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు రాష్ట్రంలోని సీఎం రేవంత్ ప్రభుత్వం, ఆయన మంత్రివర్గం నిర్ణయం తీసుకుని సామాజిక, ఆర్థిక, కుల సర్వే నిర్వహించిందని, తెలంగాణలో ఏ కులం ప్రజలు ఎంత నిష్పత్తిలో ఉన్నారో తేల్చి చెప్పిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను విజయవంతంగా నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనను ఇంతకాలం అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు దారిలోకి వచ్చిందని, ఇది శుభ పరిణామమని, ప్రజాభీష్టానికి లొంగి కులగణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని మహేశ్‌గౌడ్ ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

తెలంగాణ బీసీ జేఏసీలు, సంఘాలు

సాక్షి, హైదరాబాద్: కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని తెలంగాణ బీసీ సంఘాల జేఏసీతో పాటు పలు బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో స్వాగతించారు. ఈ మేరకు బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్, బీసీ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఇతర జేఏసీ నాయకులతో పాటు జమాతే ఇస్లామీ హింద్, వివిధ బీసీ ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, బీసీ ఉద్యమ సంఘాలు సంయుక్తంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీల దశాబ్దాల పోరాటానికి లభించిన విజయమన్నారు. త్వరితగతిన కులగణన ప్రక్రియను పూర్తి చేసి, బీసీల రిజర్వేషన్లకు ప్రస్తుతం అడ్డుగా ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, పార్లమెంటులో తక్షణమే చట్టం చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

బీసీల పోరాట విజయమిది: జాజుల, ఆర్.కృష్ణయ్య

జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టాలని కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా చరిత్రాత్మక నిర్ణయం ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కాగా, జనగణన ప్రక్రియలో భాగంగా కులగణన చేపట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులగణనకు అంగీకరించిన కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ పేర్కొన్నారు.

కులగణనపై వద్దిరాజు హర్షం



ఖమ్మం మయూరి సెంటర్: దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భంగా.. కులగణన సైతం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది బీఆర్ఎస్ విజయమని, బీసీల ఐకమత్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. అనాదిగా అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం, అణచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ పోరాడటంతోనే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా?

▶ మొదటి పేజీ తరువాయి

షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత కరెంటు, సన్న బియ్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 60 వేల ఉద్యోగాలు, రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు, ప్రైవేటులో ఉద్యోగాలు, నగరాన్ని విస్తరించడానికి అభివృద్ధి కార్యక్రమాలు, అణా పైసా ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి మీకు కనిపించడంలేదా?

కాళేశ్వరం, ఎస్సీ వర్గీకరణపై చర్చకు సిద్ధమా?

కాళేశ్వరం, రైతు రుణమాఫీ, రైతుబంధు, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై చర్చకు సిద్ధమా? తెలంగాణ ఎక్కడా ఆగం కాలేదు. మీ కుటుంబమే ఆగమైంది. మా వైఫల్యాలను ప్రశ్నించేందుకు, మేం చేసిన మంచి పనులను ప్రశంసించేందుకు ప్రయత్నం చేసి ఉంటే మిమ్మల్ని ప్రజలు అభినందించేవారు. ప్రజలకు తెలుసు ఎవరు ఏం చేస్తున్నారో. మీ అనుభవం చాలా గొప్పదని మీరు చెప్పుకుంటారు. అవును.. మీ పార్టీలో రూ.కోట్లు ఉన్నాయి. టీవీలు, పేపర్లు, ఫాంహౌస్‌లు ఉన్నది కూడా నిజమే..' అంటూ ముఖ్యమంత్రి మండిపడ్డారు.

ప్రజల సంపూర్ణ మద్దతు కావాలి

'ప్రజలందరి సంక్షేమం కోసం మా ప్రభుత్వం పని చేస్తుంది. ఇప్పటివరకు చేసిన పని చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డాం. తెలంగాణ సమాజం కోసం చేసే ప్రతి పనిలో ప్రజల సంపూర్ణ మద్దతు కావాలి. రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే విధానంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ప్రజలకు మేలు చేయడమే మా పని. ఈ మేరకుం ప్రచారం చేయాల్సింది మీరేం.. మీరే మా బ్రాండ్ అంబాసిడర్లుం..' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వీహెచ్ పాల్గొన్నారు.



సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతల స్వీకరణ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావు బుధవారం మధ్యాహ్నం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పలువురు ఐఏఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు సీఎస్‌గా ఉన్న శాంతికుమారి పదవీ విరమణ చేయడంతో ఆమె స్థానంలో రామకృష్ణారావును ప్రభుత్వం కొత్త సీఎస్‌గా నియమించింది.

కేంద్ర పథకాలపై ప్రధాని మోదీ సమీక్ష


కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్రాల సీఎస్‌లతో బుధవారం ప్రధాని మోదీ 'ప్రగతి' సమావేశం పేరిట వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ కేంద్ర పథకాల పురోగతిపై సమీక్షించారు. సచివాలయం నుంచి సీఎస్ రామకృష్ణారావుతో పాటు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ మరో 3 రోజులు పొడిగింపు

మే 3 వరకు ఫీజు చెల్లింపు అవకాశం

సాక్షి, హైదరాబాద్: అనధికార లే అవుట్‌లోని ప్లాట్ల క్రమబద్ధీకరణ ఫీజుల చెల్లింపునకు ప్రభుత్వం మరో మూడు రోజుల గడువు పొడిగించింది. ఏప్రిల్ 30వ తేదీతో ఈ గడువు ముగిసిన నేపథ్యంలో పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి మే 3వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు 5.14 లక్షల మంది దరఖాస్తుదారులు రూ.1720 కోట్లు చెల్లించారని సమాచారం. ఈ చివరి మూడు రోజులపాటు గడువు పొడిగించడం వల్ల.. మరో రూ.300 కోట్ల మేరకు ఆదాయం లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ఇదం జగత్



కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాలకు తెరలేపింది

జనగణనలో కులగణన చేపట్టడం మంచి పరిణామం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ : జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయా రాష్ట్రాలు కులగణన పేరుతో వారికి అనుకూలంగా సర్వేలు చేపట్టి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు. ఈ మేరకు బుధవారం కిషన్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కులగణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని.. దీన్నో రాజకీయ అస్త్రంగా వాడుకొని.. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. 1881 నుంచి 1931 వరకు కులగణన జరిగేదని..కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకంగానే ఉందని.. నెహ్రూ, మౌలానా ఆజాద్ వంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కులగణన పట్ల బహిరంగంగానే విముఖత వ్యక్తం చేశారని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి ప్రజలకు తెలియచేయాలి : ఎంపీ లక్ష్మణ్



కులగణనను రాబోయే జనగణనలో చేర్చాలని తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ తెలిపారు. ఇది సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగుగా అభివర్ణించారు. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనమన్నారు. కులగణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కులగణనను రాజకీయ నినాదంగా వాడిందని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.

కులగణన నిర్ణయం చరిత్రాత్మకం: బండి సంజయ్



సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వేలో కులాలవారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తేలుతుందని అన్నారు. తద్వారా ఏ కులానికీ నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్లు అమలుచేసే అవకాశం ఉంటుందని చెప్పారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు స్వాగతిస్తూ సహకరించాలని కోరారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తమ విజయమంటూ కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ కులగణన అంతా తప్పుల తడక అని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించి చూపే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కులగణన వ్యతిరేకి అని, ఆ పార్టీ 50 ఏళ్ల పాలనలో జనాభా లెక్కల్లో కులగణనను చేర్చకపోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

కులగణనకు ఓకే..

▶ మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ కులగణన అంశాన్ని కేబినెట్‌లో పరిశీలిస్తామని లోక్‌సభకు హామీ ఇచ్చారు. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటుచేస్తే చాలా రాజకీయ పార్టీలు కులగణనకు అనుకూలంగా అభిప్రాయాలు తెలిపాయి. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు బదులుగా సోషియో ఎకనామిక్ అండ్ క్యాస్ట్ సెన్సెస్ (ఎస్ఈసీసీ) సర్వే నిర్వహించాలని నిర్ణయించింది' అని మండిపడ్డారు.

రాజకీయ సాధనంగా వాడుతున్నారు..


కులగణనను ప్రతిపక్ష ఇండియా కూటమి రాజకీయ సాధనంగా వాడుకుంటోందని అశ్వినీవైష్ణవ్ ఆరోపించారు. 'కొన్ని రాష్ట్రాలు కుల సర్వేలను బాగానే నిర్వహించాయి. కొన్ని రాష్ట్రాలు మాత్రం పారదర్శకత లేకుండా పూర్తిగా రాజకీయ కోణంలో నిర్వహించాయి. ఇటువంటి సర్వేలు సమాజంలో సందేహాలను లేవనెత్తాయి. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని దేశంలోని సున్నితమైన సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెదిరిపోకుండా కాపాడటానికే సర్వేలకు బదులుగా కులగణనను పారదర్శకంగా నిర్వహించాలని సీసీపీఏ నిర్ణయించింది. గతంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏ వర్గానికి ఇబ్బంది కలిగించకుండా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్లు కల్పించింది'అని మంత్రి గుర్తుచేశారు. దేశంలో ఏ కులం జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు కులగణన నిర్వహించాలని కాంగ్రెస్‌సహా పలు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తూ వస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఈ అంశం ప్రధాన ప్రచారాస్త్రాల్లో ఒకటిగా నిలిచింది. తమ ఒత్తిడి కారణంగానే కేంద్రం కులగణనకు నిర్ణయం తీసుకుందని, ఇది సంపూర్ణంగా తమ విజయమని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ, ఎన్డీయే మిత్రపక్షాలు పేర్కొన్నాయి.

మొదట్లో అన్ని కులాల డేటా..

మనదేశంలో జనాభా లెక్కల సేకరణ బ్రిటిష్ పాలనాకాలంలో 1881లో మొదలైంది. అప్పటి నుంచి ప్రతి పదేళ్లకు ఒకసారి దేశవ్యాప్తంగా ప్రభుత్వం నియమించే ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి జనాభా లెక్కలను సేకరిస్తున్నారు. ఈ జనగణనలో ప్రజల సంఖ్యతోపాటు వారి ఆర్థిక స్థితి, జనాభా పెరుగుదల రేటు, మహిళలు–పురుషుల సంఖ్య, లింగ నిష్పత్తి, జనన– మరణాల రేటు వంటి సకల వివరాలను రికార్డు చేస్తున్నారు. నిజానికి మొదటి జనగణనతోపాటే.. అంటే 1881లో తొలిసారి నిర్వహించిన జనగణనలో కులగణన కూడా నిర్వహించారు. 1931 వరకు ఈ విధానం కొనసాగింది. ఆ తర్వాత జనగణన నుంచి కులగణనను తప్పించారు. కానీ, ఎస్సీ, ఎస్టీల సంఖ్యను మాత్రం లెక్కిస్తూ వస్తున్నారు. దీంతో ఓబీసీ, ఓసీల జనాభా ఎంత ఉందన్న అంశంపై స్పష్టత లేకుండా పోయింది. దేశంలో చివరి జనగణన 2011లో జరిగింది. 2020లో నిర్వహించాల్సిన జనగణనను కోవిడ్–19 కారణంగా వాయిదా వేశారు. త్వరలోనే జనగణన నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. అందులోనే కులగణనను చేర్చాలని తాజాగా నిర్ణయించింది. మనదేశంలో జనగణన సుదీర్ఘ ప్రక్రియ. ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ మొదలు.. పూర్తి డేటాను ప్రకటించటానికి దాదాపు 18 నెలల సమయం పడుతుంది.

'భూదాన్'పై జోక్యం చేసుకోలేం..

- ఐపీఎస్‌లకు తేల్చిచెప్పిన హైకోర్టు ఏసీజే ధర్మాసనం
- ఐపీఎస్‌లు దాఖలుచేసిన పిటిషన్ కొట్టివేత
- సింగిల్ జడ్జి వద్దే దాఖలు చేసుకోవాలని సూచన



సాక్షి, హైదరాబాద్: భూదాన్ భూముల వ్యవహారంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. గత వారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేందుకు నిరాకరించింది. ఐపీఎస్ అధికారులతోపాటు ఓ వ్యాపారవేత్త దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ సింగిల్ జడ్జి వద్ద అప్లికేషన్ వేయాలని సూచిస్తూ... విచారణను ముగించింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో సర్వే నం. 181, 182, 194, 195లో భారీ భూ కబ్జాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నకిలీ రికార్డులు సృష్టించి కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేసే చర్యలు చేపట్టారన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. తుది తీర్పునిచ్చే వరకు ఆ సర్వే నంబర్లలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రతివాదులైన అధికారులకు చెప్పారు.

వారి అప్పీళ్లకూ మీడియా ప్రచారమిచ్చింది..

సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ పలువురు ఐపీఎస్‌లు హైకోర్టులో అప్పీళ్లు దాఖలుచేశారు. సర్వే నం.194 భూదాన్ భూమి కాదని, చట్టప్రకారమే తాము కొనుగోలు చేశామంటూ ఐపీఎస్‌లతోపాటు వ్యాపారవేత్త వి.గౌతమ్‌రెడ్డి వేర్వేరుగా అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుకా యారా ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాదులు దేశాయి ప్రకాశ్‌రెడ్డి, ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నం. 181, 182లో మాత్రమే భూదాన్ భూములున్నాయి. సర్వే నంబర్ 194లో ఉన్నది పట్టా భూమి. దాన్నే ఐఏఎస్, ఐపీఎస్‌లు కొనుగోలు చేశారు. పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవద్దని రిజిస్ట్రీని ఆదేశించే అధికారం సింగిల్ జడ్జికి లేదు. భూములు కొన్న ఐఏఎస్, ఐపీఎస్ పేర్లను మీడియా ఏదో తప్పు చేసినట్లు ప్రచారం చేస్తోంది. ఇది వారి పరువుకు భంగం కలిగించేలా ఉంది' అని పేర్కొన్నారు. బిర్లా మహేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ.. తమ ప్రతిష్టకు భంగం వాటిల్లిందని చెబుతున్న సదరు అధికారులు, వారి అప్పీళ్లను కూడా అదే స్థాయిలో మీడియా ప్రచారం కల్పించిన విషయాన్ని చెప్పడం లేదన్నారు. ఈడీ దాడుల్లో వాస్తవాలు బహిర్గతమవుతున్నాయని చెప్పారు.

సుప్రీం ఉత్తర్వులు మాకు తెలుసు...

వాదనలు విన్న ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. విచారణ ప్రారంభ దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. సింగిల్ జడ్జి వద్ద స్టే వెకేషన్ పిటిషన్లు దాఖలు చేసుకొని, వాదనలు వినిపించాలని సూచించింది. ఈ దశలో పిటిషనర్ తరఫున ఓ న్యాయవాది జోక్యం చేసుకుని.. మధ్యంతర ఉత్తర్వులను నిలిపేస్తూ ఆదేశాలు ఇవ్వవచ్చని, ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పులున్నాయని చెప్పారు. దీనిపై తీవ్రంగా స్పందించిన జస్టిస్ సుజోయ్‌పాల్.. తమకు ఆ తీర్పు తెలుసన్నారు. అయినా ఈ కేసులో ఎలాంటి ఉపశమన ఆదేశాలు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. కాగా, సింగిల్ జడ్జి వద్ద ఉన్న ప్రధాన పిటిషన్‌లో పిటిషనర్ మధ్యంతర పిటిషన్ (ఐఏ) దాఖలు చేశారు. సర్వే నం. 181, 182 భూదాన్ భూములని, సర్వే నం. 194, 195 గైరాన్ (ప్రభుత్వ) భూములని, ఈమేరకు ఉత్తర్వుల్లో మార్పు చేయాలని కోరారు.

విద్యుత్ చార్జీల భారం నుంచి ఉపశమనం

- రూ.2,294.65 కోట్ల ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ చార్జీలను ట్రూడౌన్ చేసిన ఈఆర్సీ

సాక్షి, హైదరాబాద్: విద్యుత్ వినియోగదారులపై రూ.2,294.65 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తప్పించింది. 2019–24 మధ్య కాలానికి సంబంధించిన రూ.685.78 కోట్ల ట్రాన్స్‌మిషన్ చార్జీలతో (టాన్స్‌కో) పాటు దక్షిణ/ఉత్తర తెలంగాణ డిస్కంలకు (2019–24 మధ్యకాలం) సంబంధించిన రూ.1,608.87 కోట్ల డిస్ట్రిబ్యూషన్ వీలింగ్ చార్జీలను ఈఆర్సీ ట్రూడౌన్ చేయ డంతో ఈ మేరకు వినియోగదారులకు ఉపశమనం లభించింది. ట్రాన్స్‌కో, డిస్కంలకు సంబంధించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్), టారిఫ్ ప్రతిపాదన లపై తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈఆర్సీ ఆయా చార్జీలను ట్రూడౌన్ చేసింది.

ఏమిటీ ట్రూడౌన్?: ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ సంస్థలు వసూలు చేయాల్సిన వివిధ రకాల విద్యుత్ చార్జీల అంచనాలను ఈఆర్సీ ముందస్తుగా ఆమోదిస్తుంది. ఆ మేరకు విద్యుత్ చార్జీలను ఆయా విద్యుత్ సంస్థలు వినియోగదారుల నుంచి ప్రత్యక్ష లేదా పరోక్ష విధానంలో వసూలు చేస్తాయి. జెన్‌కో, ట్రాన్స్‌కోలు ..డిస్కంల నుంచి వసూలు చేసే చార్జీల భారాన్ని డిస్కంలు నేరుగా వినియోగదారుల నుంచి విద్యుత్ చార్జీల రూపంలో వసూలు చేస్తాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈఆర్సీ ఆమోదించిన చార్జీల ఆదాయం, ఆ సంవత్సరం ముగిసిన తర్వాత వాస్తవంగా ఆయా విద్యుత్ సంస్థలు చేసిన ఖర్చు మధ్య వ్యత్యాసాన్ని ఆ తర్వాత కాలంలో ఈఆర్సీ ట్రూఅప్ లేదా ట్రూడౌన్ రూపంలో సర్దుబాటు చేస్తుంది. విద్యుత్ సంస్థలు చేసిన ఖర్చు కంటే అధిక మొత్తంలో వినియోగదారుల నుంచి చార్జీలు వసూలు చేసినట్లైతే ఆ మేరకు చార్జీలను వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఈఆర్సీ ఆదేశిస్తుంది. దీనినే ట్రూడౌన్ అంటారు. ఇక విద్యుత్ సంస్థలు వసూలు చేసిన చార్జీలతో పోల్చితే చేసిన ఖర్చులు అధికంగా ఉంటే, ఆ మేరకు అధిక ఖర్చును వినియోగదారుల నుంచి ట్రూఅప్ చార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి సంస్థ అనుమతిస్తుంది. ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీలను రూ.13,499 కోట్లకు పెంచడంతో పాటు ఈఆర్సీ రూ.2,294.65 కోట్ల ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వీలింగ్ చార్జీలను ఈఆర్సీ ట్రూడౌన్ చేయడంతో 2025–26 విద్యుత్ చార్జీల పెంపు నుంచి వినియోగదారులకు ఉపశమనం లభించింది.

ధాన్యం కొనుగోళ్లకు రూ.15 వేల కోట్లు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- 70 ఎల్‌ఎంటీల ధాన్యం కొనుగోలుకు సర్కార్ రెడీ
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సమన్వయం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో డీఎస్ చౌహాన్

సాక్షి, హైదరాబాద్: యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ధాన్యం దిగుబడిలో గత వానాకాలం సీజన్‌లోనే దేశంలో రికార్డు సృష్టించిన తెలంగాణ.. ఈ యాసంగి సీజన్‌లో 127 లక్షల మెట్రిక్ టన్ను (ఎల్‌ఎంటీ)ల దిగుబడితో చరిత్రను తిరిగి రాస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో 70 ఎల్‌ఎంటీల మేర ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం మంత్రి హైదరాబాద్‌లోని పౌర సరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేర్వేరు ప్రాంతాల నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ రూపొందించిన విధి విధానాలను ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.

20 రోజులు అత్యంత కీలకం

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రానున్న 20 రోజులు అత్యంత కీలకమైనవని, ఈ సమయంలో కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడినట్లు కలెక్టర్ల దృష్టికి వస్తే సత్వరమే చర్యలు తీసుకోవడంతో పాటు ముఖ్య కార్యదర్శిని సంప్రదించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు మద్దతు ధరను రైతుల ఖాతాలో జమ చేయడంతో పాటు సన్నాలకందించే బోనస్ చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 8,381 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 13.71 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, మరో 3.79 కోట్ల గోనె సంచులు సమీకరిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 29 ఎల్‌ఎంటీలకు పైబడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని, సుమారు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్‌ఎంటీల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఉత్తమ్ తెలిపారు. మద్దతు ధర ప్రకారం రూ.4,545.72 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.2,289 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. బోనస్ మొత్తం రూ.444.20 కోట్లు జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని చెప్పారు. ధాన్యం సీఎంఆర్ నిమిత్తం 1,579 రైస్ మిల్లులను గుర్తించినట్లు మంత్రి తెలిపారు.

పరిశీలనలో రేషన్ కార్డు దరఖాస్తులు

కొత్తగా మంజూరు చేయనున్న తెల్ల రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు పెట్టుకున్న దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. పరిశీలన పూర్తి అయిన వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

పౌర సరఫరాల కార్పొరేషన్‌కు అంతర్జాతీయ గుర్తింపు

- అభినందించిన మంత్రి ఉత్తమ్

సాక్షి, హైదరాబాద్: ప్రజాపంపిణీ వ్యవస్థలో అద్భుతమైన సేవలు అందిస్తూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్న తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. హెచ్.వై.యం. అంతర్జాతీయ సంస్థ ఈ కార్పొరేషన్‌కు ఐ.ఎస్.ఓ 9001:2015 సర్టిఫికెట్‌తో పాటు ఐదు నక్షత్రాల రేటింగ్‌ను ప్రదానం చేసింది. ఈ సర్టిఫికెట్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ బుధవారం ఎర్రమంజిల్‌లోని పౌర సరఫరాల కేంద్ర కార్యాలయంలో అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, పలు సంస్కరణలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఈ గుర్తింపు దక్కింది. భారతదేశంలో ఈ స్థాయి అంతర్జాతీయ సర్టిఫికేషన్ సాధించిన తొలి పౌర సరఫరాల కార్పొరేషన్‌గా తెలంగాణ నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ, ఈ ఘనత పౌర సరఫరాల శాఖ సిబ్బంది సమష్టి కృషికి దక్కిన ఫలితమని అన్నారు. కమిషనర్ చౌహాన్ మాట్లాడుతూ, ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌తో శాఖ పనితీరు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిబింబిస్తుందని, శాఖ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

మే 3న కేఎల్‌హెచ్ వర్సిటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్

సాక్షి, హైదరాబాద్: క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కేఎల్‌హెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్ విద్యార్థులు అత్యుత్తమ వార్షిక ప్యాకేజీలతో ప్లేస్‌మెంట్స్ సాధించారని యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల రామకృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేఎల్‌హెచ్ విద్యార్థులు పొందిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వివరాలను తెలియజేశారు. ఈ ఏడాది రూ. 75 లక్షల వార్షిక ప్యాకేజీతో తమ విద్యార్థి ప్లేస్‌మెంట్ సాధించడం గర్వకారణమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఐదు వందలకుపైగా కంపెనీలు క్యాంపస్‌కి వచ్చి విద్యార్థులను ఇంటర్వ్యూ చేశాయని తెలిపారు. తమ యూనివర్సిటీ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేలా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ విజయోత్సవాన్ని మే 3వ తేదీన హైదరాబాద్‌లోని అజీజ్‌నగర్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గూగుల్, జేపీ మోర్గాన్ వంటి విఖ్యాత కంపెనీలతోపాటు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

ప్రక్షాళన దిశగా సీఎం పేషీ

- తాజాగా సీఎంఓలోకి జయేశ్‌రంజన్, కేఎస్ శ్రీనివాసరాజు
- సీఎంఓ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష.. మార్పులకు శ్రీకారం
- మరికొందరిని సీఎంఓలోకి తీసుకునే అవకాశం


జయేశ్‌రంజన్


కేఎస్ శ్రీనివాసరాజు

సాక్షి, హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తన కార్యాలయ (సీఎంఓ) ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఏడాదిన్నర పూర్తయిన నేపథ్యంలో తన కార్యాలయంలోని అధికారుల పనితీరును సమీక్షించి మార్పులు, చేర్పులకు నడుం బిగించారు. ఇటీవల ఆయన ఐఏఎస్ అధికారుల పనితీరు, వ్యవహారశైలి పట్ల బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. గత నెల 27న 18 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసి, కీలక శాఖలకు కొత్త అధిపతులను నియమించారు.

జయేశ్‌రంజన్ 'స్పీడ్' పెంచుతారా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎంకు సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన ఎస్.సంగీత సత్యనారాయణను వైద్యారోగ్య శాఖ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓగా బదిలీ చేశారు. ఆమె సీఎంఓలో వైద్యారోగ్య, స్త్రీ, శిశు సంక్షేమం, ఎస్సీల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల వ్యవహారాలను పర్యవేక్షించేవారు. ఇదే బదిలీల్లో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్‌ను సీఎంఓలోని ఇండస్ట్రీ ఇన్వెస్ట్‌మెంట్ సెల్‌తోపాటు స్మార్ట్ ప్రొయాక్టివ్ ఎఫీషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ (స్పీడ్) విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/సీఈఓగా నియమించారు. రాష్ట్రంలో పెట్టుబడులను రప్పించడానికి నేరుగా సీఎంఓ నుంచే ప్రయత్నాలు చేసేందుకు జయేశ్‌రంజన్‌ను అక్కడకు బదిలీ చేసినట్టు తెలుస్తోంది.

శ్రీనివాసరాజు ఇన్... చంద్రశేఖర్‌రెడ్డి, ఖాసిం ఔట్

సీఎం కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐఎఫ్ఎస్ అధికారి జి.చంద్రశేఖర్‌రెడ్డిని త్వరలో ప్రభుత్వం రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్‌గా నియమించనుంది. మరో మూడు నెలల్లో ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన సీఎంఓలో అటవీ, వ్యవసాయం, పశుసంవరక, పౌర సరఫరాలు, రవాణా, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల వ్యవహారాలను చూస్తున్నారు.

- సీఎం కార్యదర్శిగా వ్యవహరిస్తున్న షానవాజ్ ఖాసింను ఔషధ నియంత్రణ మండలి డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేస్తూ మరో ఉత్తర్వులు జారీ చేశారు. ఆబ్కారీ శాఖ డైరెక్టర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. షానవాజ్ సీఎంఓలో బీసీ, మైనారిటీల సంక్షేమం, విపత్తుల నిర్వహణ, క్రీడలు, సీఎం భద్రతకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షించారు.
- రిటైర్డ్ ఐఏఎస్ కేఎస్ శ్రీనివాసరాజును ముఖ్యమంత్రికి ముఖ్యకార్యదర్శిగా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. సీఎంఓ నుంచి వెళ్లిన సంగీత సత్యనారాయణ, షానవాజ్ ఖాసింలకు మంచి పోస్టింగ్స్ లభించగా, త్వరలో వెళ్లనున్న చంద్రశేఖర్‌రెడ్డికి సైతం కీలకమైన ప్రధాన సమాచార కమిషనర్ పోస్టు వరించనుంది. సీఎంఓలో వీరు పర్యవేక్షించిన శాఖల్లో కొన్నింటిని శ్రీనివాసరాజుకు కేటాయించనున్నారు. ఒకరిద్దరిని సీఎం కార్యదర్శులుగా సీఎంఓలోకి తీసుకునే అవకాశముంది.

సీఎంఓలో వీరే కీలకం

సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రిని కొనసాగించే అవకాశాలున్నాయి. ఆయన కీలకమైన సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు, హోం, ఆర్థిక, ప్రణాళిక, న్యాయ, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల వ్యవహారాలతో పాటు సీఎం కార్యాలయ ఓవరాల్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.

- సీఎం కార్యదర్శి కె.మాణిక్‌రాజ్ ఇంధన, నీటి పారుదల, విద్య, వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, గనుల శాఖల వ్యవహారాలను చూస్తున్నారు.
- ఐడీఈఎస్ అధికారి బి.అజిత్‌రెడ్డి సీఎంఓ ప్రత్యేక కార్యదర్శి హోదాలో సీఎం అపాయింట్‌మెంట్స్‌తోపాటు సీఎంఆర్ఎఫ్, పురపాలక, పరిశ్రమలు, ఐటీ, కార్మిక, ప్రజాసంబంధాల శాఖల వ్యవహారాలను చూస్తున్నారు. అజిత్‌రెడ్డి సీఎంకు సన్నిహితంగా ఉంటారని పేరుంది.
- సీఎం ఓఎస్డీ హోదాలో వేముల శ్రీనివాసులు దేవాదాయ, పర్యాటక శాఖలతోపాటు సీఎంకు వచ్చే విజ్ఞప్తులు, ప్రజావాణి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. వీరిని సీఎంఓలో కొనసాగించే అవకాశముంది.

ఐసీసీసీ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్‌గా బుధవారం ఉద్యోగ విరమణ చేసిన ఐపీఎస్ అధికారి కమలాసన్‌రెడ్డిని ప్రభుత్వం ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్లపాటు కమలాసన్‌రెడ్డి ఆ పదవిలో కొనసాగుతారని వివరించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ) డైరెక్టర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐసీసీసీ డైరెక్టర్‌గా ఆయన హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద్వారా నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్‌గా షానవాజ్ ఖాసిం..: సీఎంఓలో పనిచేస్తున్న షానవాజ్ ఖాసింను డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డ్రగ్స్ కంట్రోల్‌తోపాటు, ఎక్సైజ్ ప్రోహిబిషన్ డైరెక్టర్‌గా ఆయన కొనసాగుతారు.





నేను నా కళ్లు తెరిచి నిజమైన ప్రపంచాన్ని చూశాను,
నవ్వడం ప్రారంభించాను, అప్పటినుంచీ నవ్వడం ఆపలేదు.
– సోరెన్ కీర్క్‌గార్డ్

సాక్షి
గురువారం, 1 మే 2025

పదునైన వ్యూహంతో...

ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్‌ఎస్‌ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటున్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్‌ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయకత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది.

మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకిస్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొనటాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోంది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్ఠమైన నిఘావుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్ఠం చేయాలి. జవాబుదారీతనాన్ని నిర్ధారించాలి. ఉగ్రవాదులు మన లోటుపాట్లేమున్నాయో చూసుకునే దాడులకు దిగుతారు. ఆ పని మన నిఘా వర్గాలు చేయగలిగితే ఉగ్రవాదుల్ని నిరోధించటంతోపాటు వారిని చాకచక్యంగా పట్టి బంధించటానికి కూడా వీలవుతుంది. అప్రమత్తత లోపించటంవల్ల నిరాయుధ పౌరుల ప్రాణాలు మాత్రమేకాదు... స్థానికుల జీవిక కూడా దెబ్బతింటుంది. తాజాగా ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కశ్మీర్‌లోని 50కి పైగా పర్యాటక స్థలాలను మూసివేసినట్టు అధికారులు ప్రకటిస్తున్నారు. అంటే కొన్ని వేల కుటుంబాల ఉపాధి దెబ్బతింటుంది. మున్ముందు తెరిచినా అటువైపు వెళ్లేందుకు పర్యాటకులు జంకుతారు గనుక ఆ రంగం కోలుకోవటానికి చాలా సమయం పడుతుంది.

అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్నుతున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

హిందీ భాష మూలాలు ఏమిటి?

అభిప్రాయం



మోహన్ గురుస్వామి

ఇండియా అనే పేరు వెనుక చాలా చరిత్ర ఉంది. ఈ పదం ఇండస్ నుంచి వచ్చింది. ప్రాచీన పర్షియన్ పదం అయిన హిందుష్ నుంచి ఇండస్ ఆవిర్భవించింది. ఇది సంస్కృత పదం సింధుకు రూపాంతరం. అయితే, ప్రాచీన గ్రీకులు ఇండియన్స్‌ను ఇండోయి అని వ్యవహరించేవారు. ఇండోయి అంటే వారి భాషలో ఇండస్ ప్రజలు అని అర్థం. ఇండస్ రివర్ అంటే స్థానికులు ఎప్పటి నుంచో పిలుచుకునే సింధూ నదే.

మన దేశానికి భారత్ అనేది రాజ్యాంగ గుర్తింపు పొందిన అధికారిక నామం. ఈ భౌగోళిక పదం అనేక భారతీయ భాషల్లో కొద్ది మార్పులు చేర్పులతో వ్యవహారంలో ఉంది. హిందూ ధర్మ గ్రంథాలు చెప్పే పౌరాణిక చక్రవర్తి భరతుడి పేరు నుంచి భారత్ వచ్చింది.

అధికార భాషగా పర్షియన్

హిందుస్థాన్ వాస్తవంగా పర్షియన్ పదం. అంటే 'హిందువుల భూమి' అని అర్థం. 1947 వరకూ ఉత్తర భారతం, పాకిస్తాన్ వ్యాపించి ఉన్న ప్రాంతాన్ని ఈ పేరుతో పిలిచేవారు. ఇండియా మొత్తాన్నీ కలిపి చెప్పేందుకు కూడా అప్పుడప్పుడూ ఈ పదం ఇప్పటికీ వాడతారు.

ఢిల్లీ సుల్తానుల, మొఘలుల సామ్రాజ్యాల్లో, వారి వారసత్వపు రాజ్యాల్లో పర్షియన్ అధికారిక భాషగా ఉండేది. కవిత్వం, సాహిత్యం కూడా ఈ భాషలోనే ఉండేవి. చాలా మంది సుల్తానులు, నాటి కులీనులు పర్షియన్ ప్రభావిత తురుష్కులే. మధ్య ఆసియా నుంచి వచ్చిన వీరి మాతృభాషలు తురుష్క భాషలు. మొఘలులు కూడా పర్షియన్ ప్రభావిత మధ్య ఆసియా నుంచే వచ్చారు. కాకుంటే వీరు తొలినాళ్లలో ప్రధానంగా చగతాయి తురుష్క భాష మాట్లాడేవారు. తర్వాత్తర్వాత పర్షియన్‌కు పరివర్తనం చెందారు.

నార్త్ ఇండియాలోని ముస్లిం ఉన్నత వర్గాలకు పర్షియన్ ప్రాధాన్య భాష అయ్యింది. మొఘల్, ఇండో–పర్షియన్ చరిత్రకారుడైన ప్రముఖ పండితుడు ముజఫర్ ఆలమ్ చెప్పే ప్రకారం, ఈ పర్షియన్ భాష అక్బర్ సామ్రాజ్యంలో సామాన్యుల భాషగా మారింది. ఎందుకంటే, అన్ని మతాల వారు దీన్ని మాట్లాడేవారు. భాష సరళంగా ఉండేది. దీంతో, పలు రాజకీయ సామాజిక ప్రయోజనాలు ఆశించి అక్బర్ దీన్ని విశేషంగా అభివృద్ధి చేశాడు. పరాయి భాషల భారతీయ అపభ్రంశాల కలయికతో నాడు ఏర్పడిన ఒక మాండలికమే ఇవ్వాళ్టి ఉర్దూ, హిందీ, హిందుస్థానీ భాషలకు మూలం.

బ్రిటిష్ వారి రాకతో...

మొఘలుల కాలం నుంచి బ్రిటిష్ పాలన వరకు పర్షియన్ భాష మనుగడలో ఉంది. 'గొప్ప మొఘలుల'లో చిట్టచివరి వాడుగా చరిత్రకారులు భావించే ఔరంగజేబ్ చక్రవర్తి 1707లో చనిపోయే వరకు కూడా ఈ ప్రాభవం కొనసాగింది. ఆ తర్వాత మొఘల్ సామ్రాజ్యం బలహీనపడింది. 1739లో ఢిల్లీపై నాదిర్ షా దండయాత్ర చేయడం, దక్షిణ ఆసియాలో క్రమేపీ యూరప్ పట్టు బిగియటం... ఈ పరిణామాల నేపథ్యంలో పర్షియన్ భాష, సంస్కృతి క్షీణదశలోకి ప్రవేశించాయి. ఏమైనప్పటికీ, ఆ తర్వాత కూడా సిక్కు మహారాజా రంజిత్ సింగ్ (పాలనా కాలం 1799–1837) సహా దక్షిణ ఆసియాలోని అనేక మంది పాలకుల ప్రాంతీయ 'సామ్రాజ్యాల్లో' దీనికి రాజాదరణ లభించింది.

చిట్టచివరకు, 1839లో ఈ భాషకు మృత్యు ఘంటికలు మోగాయి. బ్రిటిష్ పాలకులు పర్షియన్ భాషను పరిపాలన, విద్యాబోధన వ్యవస్థల నుంచి తొలగించారు. నామమాత్రపు చిట్టచివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌ను బ్రిటిష్ వారు అధికారపీఠం నుంచి కూలదోశారు.

మూలాలు ఏవైనప్పటికీ ఆర్య ద్రావిడ కలయిక నుంచి పుట్టిన సంస్కృతం స్థానాన్ని అలా పర్షియన్ ఆక్రమించింది. ఇక్కడ విశేషమేమిటంటే, లేత వర్ణ చర్మం (లైట్ స్కిన్) కలిగిన ఒక ఉన్నత వర్గం భాషను మరో 'లైట్ స్కిన్' ఉన్నత వర్గం భాష తోసి రాజంది. ఉత్తర భారత దేశంలో ఈ కులీన భాషలు చివరకు ప్రాంతీయ మాండలీకాలతో కలిసిపోయి హిందావి లేదా ఉర్దూ అనే ఒక సామాజిక భాషగా రూపొందాయి.


నిజానికి విభిన్న భాషలేనా?

హిందీ, ఉర్దూలు రెండు విభిన్న భాషలు అన్న భావనకు 19వ శతాబ్దపు ప్రథమార్ధంలో ఫోర్ట్ విలియం కాలేజ్ అధ్యయనాల్లో స్పష్టత వచ్చిందని 'ఇండియాలో భాష గురించిన సత్యం' (ట్రూత్ అబౌట్ లాంగ్వేజ్ ఇన్ ఇండియా) అనే వ్యాసం (ఈపీడబ్ల్యూ, డిసెంబర్ 14, 2002)లో సంతోష్ కుమార్ ఖారే పేర్కొన్నారు. పర్షియన్/అరబిక్ నుంచి ఉర్దూ... సంస్కృతం నుంచి హిందీ తమ భాషా సాహిత్యాలను అరువు తెచ్చుకున్నాయని హిందీ పుట్టుక గురించి వివరించారు. కొత్తగా పుట్టుకొచ్చిన మధ్యతరగతి పట్టణ హిందూ, ముస్లిం/కాయస్థ వర్గాల సంకుచిత ప్రయోజనాల పోటీని అవి ప్రతిబింబించాయి.

అసలైన బాధాకరమైన విషయం వ్యాసం ముగింపులో ఉంటుంది. అదేమిటంటే, ''ఆధునిక హిందీ (లేదా ప్రామాణిక భాష) అనేది ఈస్ట్ ఇండియా కంపెనీ సృష్టి. ఉర్దూ వ్యాకరణం, శైలిని పరిరక్షిస్తూనే దాన్ని విదేశీ పదాల నుంచి, గ్రామ్యాల నుంచి ప్రక్షాళన చేసి, వాటి స్థానంలో సంస్కృత సమానార్థకాలను చేర్చింది.''

హిందీకి ప్రధాన ప్రచారకర్త పాత్ర పోషిస్తున్న ఆర్ఎస్ఎస్ నేడు ఇండియాలో ఇంగ్లిష్ మాట్లాడేవారిని 'మెకాలే పిల్లలు' అంటూ ఎగతాళి చేసి ఆనందం పొందుతోంది. ఇదొక విషాదం!

వ్యాసకర్త విధాన నిర్ణయాల విశ్లేషకుడు, రచయిత
mohanguru@gmail.com



◆ హిందుస్థాన్ వాస్తవంగా పర్షియన్ పదం. అంటే 'హిందువుల భూమి' అని అర్థం. 1947 వరకూ ఉత్తర భారతం, పాకిస్తాన్ వ్యాపించి ఉన్న ప్రాంతాన్ని ఈ పేరుతో పిలిచేవారు.

◆ పరాయి భాషల భారతీయ అపభ్రంశాల కలయికతో నాడు ఏర్పడిన ఒక మాండలికమే ఇవ్వాళ్టి ఉర్దూ, హిందీ, హిందుస్థానీ భాషలకు మూలం.

◆ ఆధునిక హిందీ (లేదా ప్రామాణిక భాష) అనేది ఈస్ట్ ఇండియా కంపెనీ సృష్టి. ఉర్దూ వ్యాకరణం, శైలిని పరిరక్షిస్తూనే దాన్ని విదేశీ పదాల నుంచి, గ్రామ్యాల నుంచి ప్రక్షాళన చేసి, వాటి స్థానంలో సంస్కృత సమానార్థకాలను చేర్చింది.

సోషల్ మీడియా

మనమే ఎందుకు?



చాలా మందికి తెలియనిది: నదీ ప్రవాహానికి దిగువన ఉండే పొరుగు దేశాలతో జల పంపిణీ ఒప్పందాలున్న దేశం ఆసియాలో ఇండియా ఒక్కటే. అదే జల సమృద్ధ టిబెట్‌ను ఆక్రమించిన చైనా తన దిగువన ఉండే 18 పొరుగు దేశాలతో ఇలాంటి ఒప్పందాలు చేసుకోవడానికి తిరస్కరిస్తోంది.

– బ్రహ్మ చెల్లానీ, వ్యూహాత్మక అంశాల నిపుణుడు

ఇరు వైపులా...



పాకిస్తాన్ నుంచి ఏ స్థాయిలో మన దగ్గర అక్రమ వలసదారులు ఉన్నారో దిగ్భ్రాంతి కలిగిస్తోంది. బంగ్లాదేశ్ నుంచి ఈ సమస్య ఉన్నదని మనకు తెలుసు. కానీ అటువైపు నుంచి కూడా ఇంత మొత్తంలో ఉండటాన్ని ఎవరూ ఊహించలేదు.

– హిందోల్ సేన్‌గుప్తా, ప్రొఫెసర్

కుదరని జత



యూఎస్ సుంకాల విషయంలో 'బ్రిక్స్' కూటమిగా స్పందించే ఆలోచనను ఇండియా తిరస్కరిస్తోంది. అలాగే డీ–డాలరైజేషన్ పట్ల కూడా ఆసక్తి చూపడం లేదు. ఏమైనా బ్రిక్స్ విజన్‌తో ఇండియా కలిసి పనిచేయడం లేదు. ఏదో రష్యా తలపెట్టిన 'ఆర్ఐసీ' త్రికోణం (రష్యా, ఇండియా, చైనా) వల్ల యాదృచ్ఛికంగా ఇండియా దాని వ్యవస్థాపక సభ్యదేశం అయిందంతే!

– ప్రవీణ్ సహానీ, మాజీ సైనికాధికారి

మళ్లీ మొదటికి...



ఐటీ సేవలకు భవిష్యత్ లేదు. ఉత్పత్తి రంగాన్ని ఇండియా ప్రధానమైనదిగా స్వీకరించాలి. లేదంటే మనం నాశనమైపోతాం.

– మనోజ్ అరోరా, ఫైనాన్సియల్ ప్లానర్

పేరుకే పదింతలా?



ఇండియా పరిమాణం పాకిస్తాన్ కంటే పదింతలు ఉండటమే కాదు, దాని రక్షణ బడ్జెట్ కూడా పదింతలు ఉంటుంది (ఇండియా 75 బిలియన్ డాలర్లు, పాకిస్తాన్ 7.5 బిలియన్ డాలర్లు). అయినప్పటికీ ఇంతటి సానుకూలత విశ్వాసంగా మారలేదు.

– ఉమర్ చీమా, పాకిస్తాన్ జర్నలిస్ట్

ఇవి నయం




పెప్సీ, కోక్ అనారోగ్యకరం అని అందరికీ తెలుసు. కానీ ట్రాపికానా, పేపర్ బోట్, జింజర్ ఏల్, నింబూజ్ సంగతి? వీటిని ఆరోగ్య పానీయాలుగా మార్కెట్ చేస్తారు. కానీ వీటిల్లో కూడా అంతే లేదా అంతకంటే ఎక్కువ చక్కెర ఉంటుంది. వీటన్నింటికి బదులు కొబ్బరినీళ్లు, నిమ్మ నీళ్లు, మంచినీళ్లు తాగడం మేలు.

– రేవంత్ హిమత్‌సింగ్కా, ఫుడ్ యాక్టివిస్ట్

ఇన్ బాక్స్

కార్మికుల రక్షకుడు అంబేడ్కరుడు

భారత దేశంలోని జనాభాలో 52.8% కార్మికులు ఉంటే ఇందులో 7 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉన్నారు. మిగిలినవారు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ కార్మికులపై ఆధారపడి ఉంటుంది. దేశానికి సంపద సృష్టిస్తూ... ఆర్థిక రంగానికి వెన్నెముకగా ఉన్న కార్మికుల కష్టాలను, యాజమాన్యం దోపిడీని చదివి అవగాహన చేసుకున్న అంబేడ్కర్ వారి ఉన్నతికి అనేక ప్రతిపాదనలు చేశారు. బ్రిటిష్ పాలనలోనే కొన్నింటిని సాధించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికులకు తానేం చేయాలనుకున్నారో వాటిని చట్టాలుగా వచ్చేలా చేశారు.



1902లో కేరళ రాష్ట్రానికి చెందిన మహాత్మ అయ్యంకాళీ అసంఘటిత రంగ కార్మికుల కోసం చేసిన పోరాటం నుంచి స్ఫూర్తి పొందిన అంబేడ్కర్ భారతదేశంలోని యావత్ కార్మిక లోకానికీ బానిసత్వం నుంచి విముక్తి కల్పించి వారికి కనీస మానవ అవసరాలను, హక్కులను కల్పించడానికి కార్మికులు, కర్షకులు అట్టడుగు వర్గాల కోసం 1936 ఆగస్టు 15న 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ'ని స్థాపించారు. 1937లో ప్రావిన్సులకు జరిగిన ఎన్నికల్లో 15 సీట్లను గెలుచుకున్నారు. ముంబై లెజిస్లేటివ్ అసెంబ్లీలో 1937 నుండి 1942 వరకు సభ్యునిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి 1942 జూలై 22 నుండి 1946 అక్టోబర్ 21 వరకు వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో లేబర్ మినిస్టర్‌గా పని చేశారు. ఈ సమయంలోనే భారత దేశంలో కార్మికుల హక్కులు పురుడు పోసుకున్నాయి.

అప్పటి ప్రభుత్వం కార్మికులు సమ్మె చేయడం చట్ట విరుద్ధమని 1938లో 'ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ బిల్లు'ను ప్రవేశపెట్టింది. అంబేడ్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో 20 వేల మంది బొంబాయి టెక్స్టైల్ కార్మికులతో పెద్ద ర్యాలీ చేసి సమ్మె అనేది కార్మికుల చట్టబద్ధమైన హక్కు అని ఉద్యమించి దాన్ని సాధించారు. 1947లో జరిగిన ఏడవ కార్మిక సదస్సులో రోజుకి 14 పని గంటల విధానం స్థానంలో 8 పని గంటలు ప్రతిపాదించారు. అదే తరువాత చట్టమయ్యింది. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే నైపుణ్యమైన కార్మికుల అవసరం ఉన్నదని గుర్తించి టెక్నికల్, నాన్ టెక్నికల్ నైపుణ్యం ఉన్న కార్మికులను గుర్తించటానికీ, తక్కువ నైపుణ్యం గల కార్మికులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం గల కార్మికులుగా తయారు చేయడానికీ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి స్థాపనకు పునాది వేశారు.

ఈ దేశ మహిళల కోసం, దేశ కార్మికుల కోసం... మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, మహిళా కార్మికుల సంక్షేమ నిధి తెచ్చారు. మహిళలు – బాల కార్మికుల రక్షణకు చట్టపర చర్యలు తీసుకున్నారు. కార్మికుల మధ్య ఎటువంటి కుల మత ప్రాంతీయ భాష వర్గ లింగ భేదాలు లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనీస జీతభత్యాల చట్టం అమలు చేయాలని డియర్‌నెస్ అలవెన్స్, రివిజన్ ఆఫ్ పే స్కేల్‌ను ఆయన కార్మికులకు సాధించి పెట్టారు.

ఈ దేశ కార్మికుల రక్షకుడైన బాబాసాహెబ్ అంబేడ్కర్ సూచించిన బాటలో ప్రయాణించి, ఆయన ప్రసాదించిన కార్మిక చట్టాలను, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవడానికి ప్రతి కార్మికుడు ప్రయత్నించాలి. అందుకు మే డే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.

– డా॥ బోరుగడ్డ సుబ్బయ్య, ఆంధ్ర విశ్వవిద్యాలయం

కార్మికులంతా ఒక్కటవ్వాలి!

సందర్భం



పూనూరు గౌతమ్ రెడ్డి

కార్మికుల పండగ దినం 'మే డే'. ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవంగా మే 1వ తేదీని జరుపుకొంటారు. 1886 ముందు కార్మికులు వెట్టి చాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటల పాటు పనిచేసేవారు. దీనికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మికుల ప్రదర్శనపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ మారణకాండను ప్రపంచమంతా ఖండించింది. ఆ తర్వాత జరిగిన అనేక ఉద్యమాల ద్వారా ఎనిమిది గంటలు మాత్రమే పనిచేసే హక్కును కార్మికులు దాదాపు అన్ని దేశాల్లోనూ సాధించుకున్నారు. ఈ విజయానికి సూచికగానే మే డేని జరుపుకుంటున్నారు కార్మిక సోదరులు.



భారతదేశంలో కార్మికుల సమస్యలపై కార్మిక సంఘాలు జరిపిన పోరాటాల ఫలితంగా వెట్టి చాకిరీ నిర్మూలన జరిగింది. వేతన సవరణకు సంబంధించిన ఒప్పందాలకు అంకురార్పణ జరిగింది. సెలవులు, ఇంక్రిమెంట్లతోపాటు కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలను పని ప్రదేశంలో సాధించడంలో కొంతవరకు కృతకృత్యులమయ్యాము.

అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంకానీ, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కానీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మళ్లీ వారిని పాత కాలపు కష్టాల పాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. కేంద్రం కార్మిక చట్టాలన్నంటినీ నాలుగు కోడ్‌ల కిందికి తీసుకురావడం ఇందుకు ఒక ఉదాహరణ మాత్రమే. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్ని ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వ పెద్దల ఆలోచనా విధానంలో మార్పు రానందున మే 20వ తేదీనాడు పెద్ద ఎత్తున కార్మిక వర్గం రోడ్లమీదికి వచ్చి ఉద్యమం చేయనున్నది. మే డే స్ఫూర్తితో కార్మిక లోకం ఉవ్వెత్తున ఎగసిపడనున్నది. మోదీ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలకి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు వత్తాసు పలుకుతున్నారు. అందుకే ఆయన మోదీకి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా ఇప్పుడు మాట్లాడడం లేదు.

కానీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా వారికి మేలు చేకూర్చే కార్యక్రమాలు ఎన్నో చేపట్టింది. ఆర్టీసీ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి అనేక ప్రయోజనాలు కలుగజేసింది. ఔట్ సోర్సింగ్ ద్వారా తీసుకున్న ఉద్యోగులను పర్మినెంట్ చేశారు నాటి సీఎం జగన్. ఇదే తరుణంలో ఆటో కార్మికులకు రూ. 10,000, దర్జీలు, దోబీలు, నాయి బ్రాహ్మణులు, బెస్త కార్మికులు వంటివారికీ 10,000 చొప్పున ఆర్థిక సహాయం చేయటం తెలిసిందే. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకూ కృషిచేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం తలంచితే దానికి వ్యతిరేకంగా నిలబడ్డారు జగన్. అసెంబ్లీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన కార్మికుల పక్షపాతి జగన్. ఎన్డీఏ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అన్ని వర్గాలూ ఖండించాలి. మే డే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నిరసనలకు దిగవలసిన అవసరం ఉంది.


వ్యాసకర్త వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు
మొబైల్: 98481 05455

(నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే)

నాదం– దైవం

మన ఉనికికి నాదమే ఆధారభూతమైనది. ఇది సర్వపరివ్యాప్తం. ఇది కేవలం మన నిత్య జీవిత లక్షణాలలో గోచరించడమే కాక, జీవిత ఉన్నత లక్ష్యాలలోనూ ప్రత్యక్షంగా కనబడుతుంది.

దత్తబోధ



శ్రీ గణపతి సచ్చిదానందస్వామి

నవీన విజ్ఞానంతో నిండిన ఈ భౌతిక ప్రపంచాన్ని పరిశీలిస్తే: ఒక యంత్రం పనిచేయడానికి ముందు, అది తప్పనిసరిగా శబ్దం చేస్తుంది. ముందుగా శబ్దం వినబడుతుంది, ఆ తర్వాత అది జీవాన్ని (చలనాన్ని) కనబరుస్తుంది. యంత్ర సహాయంతో వాటంతట అవే ముందుకు వెళ్ళు ప్రయాణ సాధనాలు... అనగా పడవలు, విమానాలు వంటివాటి విషయాలలో ఈ వాస్తవం స్పష్టమవుతుంది. సాంఘిక, సాంస్కృతిక, మత సంబంధమైన విషయాలలో సందర్భానికి తగినట్లుగా ఉద్రేకాలను, భావనలను వ్యక్తపరచుటకు మనిషి నాదాన్నే (సంగీతమునే) సాధనగా ఉపయోగించుకుంటాడు. మానవుడు శిశువుగా, యువకుడిగా లేక వయోవృద్ధుడిగా... ఏ దశలో ఉన్నప్పటికీ; పాపాత్ముడిగా లేక సాధుపురుషుడిగా జీవితాన్ని గడపుచున్నప్పటికీ నాదం (సంగీతము) అందరినీ, అన్ని దశలలో ప్రత్యేకంగా ఆకట్టుకొంటుంది. నాకు సంగీతం ఇష్టం లేదు అని పలికే వ్యక్తి ఈ ప్రపంచంలో కనిపించడం అరుదు.

నాదం మానవుని అంతరంగాన్ని స్పృశిస్తుంది. ఈ సృష్టి ఉత్పత్తికి మూలమైన దైవంలో లీనమవ్వడానికి ఇది ఒక ముఖ్య సాధనం. కావున ఇది (నాదం) గొప్పతనాన్ని సంతరించుకొన్నది. మన ఋషులు, మునులు భగవంతునిలో ఐక్యం చెందడానికి నాదాన్నే ఆశ్రయించారు. నాదోపాసన ద్వారా భగవత్ సాక్షాత్కారానికై ప్రయత్నిస్తే సులభంగా ఫలాన్ని పొందవచ్చు.

భక్తి – నాదం సాధారణంగా కలిసి ఉంటాయి. నాదం అంతా 'ఓంకారం' నుండి వెలువడేదే. ఓంకారం ఒక బీజాక్షరం. ఇది భగవంతునికి సంకేతం. నాదంతో భగవంతుని పూజించడాన్ని 'నాదోపాసన' అంటారు. నాదోపాసన ఒక గొప్ప తపస్సు (ధ్యానం). దీనివలన మనస్సులోని భయాలు, చెడు ఆలోచనలు తొలగిపోతాయి. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. శరీర అభివృద్ధికి భోజనం ఏ విధంగా అవసరమో, అదే విధంగా ఆత్మవికాసానికి భజన (సంకీర్తన) కూడా అంతే అవసరము.

భక్తికి నామ సంకీర్తనకు గల సంబంధం ప్రత్యేకమైనది. అవి ఒకదానికొకటి దోహదకారిగా ఉంటాయి. నీవు ఎంత ఎక్కువగా నామ సంకీర్తన చేస్తావో అంత ఎక్కువగా భక్తిమార్గంలో పైకి వస్తావు. సంకీర్తన ద్వారా భక్తి వ్యక్తమవుతుంది. సంకీర్తన భక్తిని ఉన్నత స్థితి లోనికి తీసుకువెళ్తుంది. మనస్సు నందు దాగి ఉన్న భక్త్యావేశము సంకీర్తన రూపంలో వ్యక్తమవుతుంది. సంకీర్తన ఆత్మను ప్రేరేపిస్తుంది. భక్తిని, జ్ఞానాన్ని, వైరాగ్యాన్ని దృఢపరుస్తుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, తిథి: శు.చవితి సా.4.22 వరకు, తదుపరి పంచమి, నక్షత్రం: మృగశిర రా.7.13 వరకు, తదుపరి ఆరుద్ర, వర్జ్యం: రా.3.19 నుండి 4.51 వరకు, దుర్ముహూర్తం: ఉ.9.48 నుండి 10.39 వరకు, తదుపరి ప.2.55 నుండి 3.46 వరకు, అమృతఘడియలు: ఉ.10.55 నుండి 12.24 వరకు; రాహుకాలం: ప.1.30 నుండి 3.00 వరకు, యమగండం: ఉ.6.00 నుండి 7.30 వరకు, సూర్యోదయం: 5.39, సూర్యాస్తమయం: 6.14.

క్లుప్తంగా...

భాష్యం విద్యార్థుల ప్రతిభ

సాక్షి, హైదరాబాద్: పదవ తరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. భాష్యం హైదరాబాద్ నుంచే తమ విద్యార్థి బి.సూర్యరిషి 600 మార్కులకు గాను 593 అత్యధిక మార్కులు సాధించినట్లు హైదరాబాద్ భాష్యం జెడ్ఈఓ శిరీష తెలిపారు. జె.ఆదిత్య 592, ఎన్.లాస్యశ్రీ 592, ఇ.రక్షిత్ 591, ఆర్.కిరణ్‌కుమార్ 591, పి.ఉత్కర్ష్‌రెడ్డి 591, వై.నమ్రతసాయి 590, పి.బాలు 590, కె.అభిజ్ఞ 590 మార్కులు సాధించారన్నారు. 580 ఆపైన మార్కులు 103 మంది, 570 ఆపైన 278, 550కి పైగా 708, 500కు పైగా1,669 మంది భాష్యం విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్‌చైర్మన్ భాష్యం హనుమంతరావు, ఎండీ భాష్యం సాకేత్‌రామ్ అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

విద్యారణ్యపురి: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తెలిపారు. సక్కరా శివప్రియ 600 మార్కులకు 586, డి.దీక్షిత్‌రెడ్డి 586, ఎస్.మనస్విని 585, మణివర్ధన్ 584, శివచరణ్ 584, వి.హాసిని 584 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. 580కిపైగా మార్కులు 23 మందికిపైగా విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ వాటిని ఆచరిస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో విద్య అందిస్తున్నామని వారు వివరించారు.

పది ఫలితాల్లో సత్తాచాటిన నారాయణ

సాక్షి, హైదరాబాద్: ఎస్ఎస్‌సీ–2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తాచాటారు. స్టేట్‌లోనే అత్యధిక మార్కులతో తమ విద్యార్థిని శ్రీమారెడ్డి 600 మార్కులకు 594 మార్కులతో చరిత్ర సృష్టించినట్లు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పి.సింధూర నారాయణ, శరణి నారాయణ, నారాయణ విద్యాసంస్థల కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో 'ఏ'గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5,909, సైన్స్‌లో 5,702, సోషల్‌లో 6,485, ఇంగ్లిష్‌లో 7,124 మంది విద్యార్థులు 'ఏ'గ్రేడ్ సాధించారని వెల్లడించారు. తెలంగాణలో పదో తరగతి ఫలితాల్లో 517 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యాసంస్థల ఈడీ పునీత్ అభినందించారు.

శ్రీచైతన్య జయభేరి


సాక్షి, హైదరాబాద్: పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు 600లకు 594 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 593 ఆపైన మార్కులు ముగ్గురు, 580 ఆపైన మార్కులు 374 మంది, 550 ఆపైన 3,969 మంది విద్యార్థులు సాధించినట్లు వెల్లడించారు. ఇంగ్లిష్‌లో 10,866 మంది 'ఏ'గ్రేడ్‌లు, సోషల్‌లో 10,320 మంది, సైన్స్‌లో 9,983 మంది, మ్యాథ్స్‌లో 9,898 మంది 'ఏ'గ్రేడ్ సాధించినట్లు పేర్కొన్నారు. ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతం అని తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలిపారు.

కేశవరెడ్డి విజయదుందుభి

సాక్షి, హైదరాబాద్: పదవ తరగతి ఫలితాల్లో కేశవరెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు విజయఢంకా మోగించారు. తమ విద్యార్థులు 597, 596, 595, 594, 593, 592, 591, 590 వంటి రాష్ట్రస్థాయి అగ్రశ్రేణి మార్కులను సాధించడమే గాక 60 శాతానికి పైగా విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో 'ఏ'గ్రేడులు, ప్రతీ విద్యార్థికి సగటున హై డిస్టింక్షన్ మార్కులు వచ్చినట్లు కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ కేశవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి విద్యార్థిని విజేతగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు, అన్ని అంశాల్లో శిక్షణ ఇవ్వడం, కేవలం ఐఐటీ, మెడిసిన్ వంటి వాటికి మాత్రమే కాక ఇతర ప్రొఫెషన్లకు కూడా శిక్షణ ఇస్తామన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, అందుకు తోడ్పడిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి మాండవీయకు బండి విజ్ఞప్తి



సాక్షి, న్యూఢిల్లీ: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయను మరోసారి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. శాతవాహన వర్సిటీలో 'ఖేలో ఇండియా'పథకంకింద మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ.16 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. దీనికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

హబ్బుకు జబ్బు!

ద్వితీయ శ్రేణి నగరాల్లో కళ తప్పుతున్న ఐటీ కేంద్రాలు

- స్థానిక నిరుద్యోగులకు ఉపాధి, వృత్తి శిక్షణ లక్ష్యంగా ఏర్పాటు
- పెద్ద కంపెనీలను రప్పించడంలో టీజీఐఐసీ నిర్లక్ష్యం
- భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం
- చిన్న చిన్న కంపెనీలు, స్టార్టప్‌లకే పరిమితమైన హబ్‌లు
- కంపెనీలతో పాటు ఉద్యోగులూ తరలిపోతున్న వైనం.. పూర్తిగా కుంటుపడిన 'టాస్క్'శిక్షణ కార్యక్రమాలు



సాక్షిప్రతినిధి, ఖమ్మం: ప్రధాన నగరాలకు దీటుగా ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం నెలకొల్పిన ఐటీ హబ్‌లు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. ఐటీ హబ్‌ల ఏర్పాటు ఉద్దేశం బాగున్నా.. ఆచరణలో ఆ మేరకు కృషి జరగడం లేదని ప్రస్తుత పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. సంస్థల కొనసాగింపు, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధిని ప్రభుత్వం మారిన నేపథ్యంలో.. టీజీఐఐసీ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) పట్టించుకోకపోవడంతో చిన్నచిన్న కంపెనీలే కొనసాగుతున్నాయి. ప్రముఖ కంపెనీలు ఇటు వైపు చూడక పోవడంతో స్థానిక నిరుద్యోగులుకు ఈ హబ్‌లు ఏమాత్రం ఉపయోగ పడటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే ఉద్యోగులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ సైతం అందకుండా పోయింది.

రాష్ట్రంలో పలుచోట్ల హబ్‌లు..

రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా గత ప్రభుత్వం ఐటీ హబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తొలుత వరంగల్‌లో ఆ తర్వాత కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నిజామాబాద్, ఆదిలాబాద్, సూర్యాపేట, నల్లగొండలో ఏర్పాటయ్యాయి. తొలినాళ్లలో టీజీఐఐసీ ప్రతినిధులు కంపెనీలతో చర్చలు జరిపారు. దీంతో పలు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. అలాగే తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్) ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యంపై ఉద్యోగులు, నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయిస్తే మొదట్లో కార్యకలాపాలు బాగానే ఉన్నా ఆ తర్వాత కుంటుపడ్డాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐబీఎం తదితర ప్రముఖ కంపెనీలు ద్వితీయ శ్రేణి నగరాలపై ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా కొన్ని స్టార్టప్ కంపెనీలు, మరికొన్ని చిన్న కంపెనీలే ఇక్కడ కొనసాగుతున్నాయి.

ఉద్యోగాల్లేవు.. సరైన వేతనాల్లేవు

పెద్దగా కంపెనీలు రాకపోవడంతో ఈ హబ్‌ల్లో పెద్దగా ఉద్యోగావకాశాలు లభించడం లేదు. మరోవైపు ఇక్కడ ఏదో ఒక ఉద్యోగం పొందిన వారు.. ఎక్కువగా చిన్న కంపెనీలే కావడంతో వేతనాలు తక్కువగా వస్తున్నందున కొన్నాళ్లు పనిచేయగానే హైదరాబాద్, బెంగళూరు బాట పడుతున్నారు. దీంతో ఉద్యోగుల సంఖ్య కూడా తగ్గి ఉన్న కంపెనీలు కూడా వెనక్కి వెళ్లిపోతున్నాయి. ఇక ఖమ్మం తదితర ఐటీ హబ్‌ల్లో సరైన మౌలిక సదుపాయాలు కూడా లేవని రోజువారీ పారిశుధ్యం కూడా సక్రమంగా సాగడం లేదనే ఫిర్యాదులున్నాయి. అప్పట్లో టీఎస్ఐఐసీ కంపెనీలతో సంప్రదింపులు జరిపి ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ హబ్‌లను కూడా పర్యవేక్షించింది. కానీ క్రమంగా వీటిని పట్టించుకోవడం మానేసింది. శ్రద్ధ తగ్గడంతో హబ్‌ల ఏర్పాటు లక్ష్యం నీరుగారింది. ఇక 'టాస్క్'ఆధ్వర్యంలో ఇవ్వాల్సిన శిక్షణ కూడా కొరవడిందని ఉద్యోగులు తెలిపారు.

తగ్గిన కంపెనీలు.. ఉద్యోగులు



ఖమ్మం ఐటీ హబ్‌లో కంపెనీలు, ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 2020 డిసెంబర్ 7న మొదటి దశ కార్యకలాపాలు మొదలు కాగా 19 కంపెనీలు ఉండేవి. 720 మంది ఉద్యోగులు పనిచేసేవారు. ప్రముఖ కంపెనీలేవీ లేకపోగా, కొన్ని కంపెనీల బ్రాంచ్‌లే ఉండడంతో వేతనం తక్కువగా వస్తోందని ఉద్యోగులు ఇతర కంపెనీల బాట పట్టారు. ప్రస్తుతం 14 కంపెనీల్లో 400 మంది ఉద్యోగులే పనిచేస్తున్నారు. ఇక 2021 ఏప్రిల్ 2న రూ.36 కోట్ల వ్యయంతో రెండో దశ నిర్మాణాన్ని ప్రారంభించినా పనులు పూర్తి కాలేదు.

డంపింగ్ యార్డ్ సమీపంలో..



హనుమకొండ జిల్లా మడికొండలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను 2016లో ఏర్పాటు చేశారు. తొలుత సెయింట్ ఐటీ సంస్థ కార్యకలాపాలను ప్రారంభించింది. ఆపై జెన్‌ప్యాక్ట్ ఐటీ సంస్థ 200 మంది ఉద్యోగులతో నడుస్తోంది. గతంలో విన్‌టోస్, టెక్ మహీంద్రా, కాకతీయ సొల్యూషన్ కార్యాలాపాలు మొదలుపెట్టినా ఇప్పుడు పని చేయడం లేదు, టెక్ మహీంద్రా హైదరాబాద్‌కు తరలిపోయింది. ఐటీ సెంటర్‌కు దగ్గరగా డంపింగ్ యార్డు ఉండడం, సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఐటీ సంస్థలు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

కంపెనీలు ఉన్నా..

సిద్దిపేటలో 2023లో 12 కంపెనీలు, 278 మంది ఉద్యోగులతో ఐటీ హబ్ ప్రారంభం కాగా.. ప్రస్తుతం 13 కంపెనీలు ఉన్నా.. 181 మంది ఉద్యోగులే ఉన్నారు. అయితే, పలు కంపెనీలకు ప్రాజెక్టులు లేవు. మూడు నెలల క్రితం ఇంటర్‌నెట్ బిల్లు చెల్లించక పోవడంతో కనెక్షన్ తొలగించారు. 2 రోజుల పాటు అంతరాయం ఏర్పడటంతో పలు కంపెనీల ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోంకు పరిమితమయ్యారు.



ఇవి రెండూ అలంకారప్రాయమే..

నల్లగొండలో రూ.90 కోట్లతో నిర్మించిన ఐటీ హబ్‌ను గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. తొలుత 10 – 12 చిన్న కంపెనీలు రాగా.. 239 మంది ఉద్యోగులు పనిచేసేవారు. వచ్చిన కంపెనీలు వెళ్లిపోవడం, మరికొన్ని చిన్న కంపెనీలు రావడం తప్పితే పెద్దగా మార్పు లేదు. వేతనాలు తక్కువ ఇస్తుండటంతో చాలామంది పనిచేయడానికి ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అలాగే, సూర్యాపేట ఐటీ హబ్‌లో కార్యకలాపాలు కొనసాగడం లేదు. 2023 ఆగస్టులో మంత్రి కేటీఆర్ పాత కలెక్టరేట్‌లో దీన్ని ప్రారంభించారు. అప్పట్లో 15 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించగా.. మొదటి విడతలో 350 మందిని ఎంపిక చేసి మూడు నెలలు శిక్షణ ఇచ్చాయి. ఆ తర్వాత ఎన్నికలు రావడంతో కార్యకలాపాలు స్తంభించిపోయాయి.





ఆదిలాబాద్‌లో పూర్తి కాని భవనం

ఆదిలాబాద్ జిల్లాలో 2022లో హబ్ ప్రారంభమయ్యింది. ఎన్టీటీ బిజినెస్ డేటా సొల్యూషన్స్, బీడీ ఎన్టీ కంపెనీలు ఏర్పాటయ్యాయి. అయితే ఇక్కడ ఐటీ హబ్ ఇంకా నిర్మాణంలోనే ఉంది. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ కార్యాలయ భవనంలో తాత్కాలికంగా ఎన్టీటీ డేటా కంపెనీ ప్రారంభమైంది. మొదట్లో 87 మందితో మాత్రమే ప్రారంభమైన సంస్థలో ప్రస్తుతం 265 మంది ఉద్యోగులు ఉన్నారు.

11 కంపెనీలు. 42 మంది ఉద్యోగులు



నిజామాబాద్ జిల్లాలో 2023 సెప్టెంబర్ 23న ఐటీ హబ్ ప్రారంభమైంది. తొలుత 17 కంపెనీలు ఉండగా 436 మంది ఉద్యోగులు పనిచేశారు. ప్రస్తుతం 11 కంపెనీలు కొనసాగుతుండగా, 42 మంది ఉద్యోగులే మిగిలారు. ఎక్కువ మంది హైదరాబాద్‌లో ఉద్యోగానికి మొగ్గు చూపడంతో దశలవారీగా కంపెనీలను అక్కడకు మార్చారు.

అమ్మాయిలు అదరగొట్టారు

టెన్త్ ఫలితాల్లో టాప్ 10లో 8 మంది బాలికలే..

సాక్షి, హైదరాబాద్: పదో తరగతి పరీక్షల్లో అమ్మాయిలే పైచేయిగా నిలిచారు. అటు ఉత్తీర్ణతా శాతంలోనూ, ఇటు అత్యధిక మార్కుల్లోనూ అసాధారణ ప్రతిభను కనబర్చి ఔరా అనిపించారు. తొలి 10 స్థానాల్లో ఏకంగా 8 మంది అమ్మాయిలుండగా, ఇద్దరు మాత్రమే అబ్బాయిలున్నారు. మొత్తమ్మీద బాలురు 91.32 శాతం ఉత్తీర్ణులైతే, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణులయ్యారు. 'సాక్షి'కి అందిన సమాచారం ప్రకారం నిజామాబాద్ జిల్లాకు చెందిన సిర్ప కృతి, కామారెడ్డి జిల్లాకు చెందిన నిమ్మ అన్విత 600కు గాను 596 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలిచారు. టాప్–10 స్థానాల్లో నిలిచిన వారి మార్కుల మధ్య తేడా కేవలం రెండు మార్కులే కావడం గమనార్హం. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కన్నా గురుకులాలు ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషం. ఈమేరకు బుధవారం టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పరీక్షలకు 4,96,374 మంది రెగ్యులర్ విద్యార్థులు, 10,733 మంది ప్రైవేటు (కంపార్ట్‌మెంట్) విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల్లో మొత్తం 4,60,519 మంది పాస్ కాగా, 92.78 ఉత్తీర్ణత శాతం నమోదైంది.

మెమోలో గ్రేడింగ్‌తోపాటు మార్కులు

టెన్త్ ఫలితాల వివరాలను పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి వివరించారు. 4,629 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని, రెండు పాఠశాలల్లో సున్నా శాతం ఫలితం వచ్చిందన్నారు. మహబూబాబాద్ 99.29 శాతం ఫలితాలతో రాష్ట్రంలో ముందు వరుసలో ఉందని, వికారాబాద్ 73.97 శాతం ఫలితాలతో చివరి స్థానంలో ఉందని తెలిపారు. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.79 శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయని తెలిపారు. ఇతర ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ 92.78 శాతానికిపైగా ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. ఈసారి గ్రేడింగ్‌తో పాటు మార్కులను కూడా మెమోలో పొందుపర్చారు.

జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

టెన్త్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్య పరీక్షల విభాగం వెల్లడించింది. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ ప్రక్రియకు 15 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

టాప్-10 విద్యార్థులు...

విద్యార్థి (జిల్లా)	మార్కులు
సిర్ప కృతి (నిజామాబాద్)	596
నిమ్మ అన్విత (కామారెడ్డి)	596
సముద్రాల అద్వైత (రంగారెడ్డి)	595
శ్రీపాద సాయి సృజన (సూర్యాపేట)	595
ఎ.శ్రీమారెడ్డి (మేడ్చల్)	594
గాండు జోషిత (హైదరాబాద్)	594
ఎస్.ఆయుష్ ఇన్నాని (హైదరాబాద్)	594
వీరన్నగారి రాజశ్రీ (హైదరాబాద్)	594
మహ్మద్ వసీం ఖ్వాజా (రంగారెడ్డి)	594
గట్టుపల్లి శ్రీజ (రంగారెడ్డి)	594

రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత ఇలా

వివరాలు	2024	2025
హాజరైన వారు	494207	496374
ఉత్తీర్ణులు	451272	460519
ఉత్తీర్ణత శాతం	91.31	92.78

సబ్జెక్టుల వారీగా ...

సబ్జెక్టు	ఉత్తీర్ణులు
ప్రథమ భాష	489018
ద్వితీయ భాష	495069
తృతీయ భాష	491491
గణితం	477276
సామాన్య శాస్త్రం	480730
సాంఘిక శాస్త్రం	493392

మేనేజ్‌మెంట్ వారీగా బాలబాలికల ఉత్తీర్ణత ఇలా..

మేనేజ్‌మెంట్	హాజరైన వారు			ఉత్తీర్ణులు			ఉత్తీర్ణత శాతం		
	బాలురు	బాలిక	మొత్తం	బాలురు	బాలిక	మొత్తం	బాలురు	బాలిక	మొత్తం
రెసిడెన్షియల్	1040	1439	2479	1023	1426	2449	98.37	99.10	98.79
బీసీ వెల్ఫేర్	8393	9038	17431	8177	8869	17046	97.43	98.13	97.79
సోషల్ వెల్ఫేర్	6674	10766	17440	6446	10594	17040	96.58	98.40	97.71
ట్రైబల్ వెల్ఫేర్	2560	4029	6589	2497	3936	6433	97.54	97.69	97.63
మినీ రెసిడెన్స్	4630	4719	9349	4413	4615	9028	95.31	97.80	96.57
మోడల్	8640	7815	16455	8131	7552	15683	94.11	96.63	95.31
ఆశ్రమ	3499	4624	8123	3314	4403	7717	94.71	95.22	95.00
కేజీబీవీ	0	17818	17818	0	16824	16824	0	94.42	94.42
ప్రైవేటు	128925	128925	107386	236311	120090	222633	93.15	95.49	94.21
ఎయిడెడ్	2320	4131	6451	1981	3867	5848	85.39	93.61	90.65
జెడ్పీ	72734	63115	135849	63570	57519	121089	87.4	91.13	89.13
ప్రభుత్వ	10930	11149	22079	8966	9763	18729	82.03	87.57	84.83
మొత్తం	250345	246029	496374	228608	231911	460519	91.32	94.26	92.78

మేనేజ్‌మెంట్ వారీగా ఫలితాలు

మేనేజ్‌మెంట్	స్కూళ్లు	సున్నా శాతం	వంద శాతం
ఎయిడెడ్	148	0	28
ఆశ్రమ	227	0	126
బీసీ వెల్ఫేర్	261	0	143
గవర్నమెంట్	497	0	73
కేజీబీవీ	475	0	230
మోడల్	194	0	79
ప్రైవేటు	5063	2	207
రెసిడెన్షియల్	35	0	24
రెసిడెన్షియల్ మినీ	204	0	91
సోషల్ వెల్ఫేర్	231	0	108
ట్రైబల్ వెల్ఫేర్	103	0	45
జెడ్పీ	4116	0	1675

మీడియం వారీగా ఉత్తీర్ణులు

మీడియం	ఉత్తీర్ణులు	శాతం
తెలుగు	44,698	83.46
ఆంగ్లం	4,09,068	94.01
ఉర్దూ	6,362	87.72
ఇతరాలు	391	92.21



ఉపాధ్యాయుల తోడ్పాటుతో..

'ఉపాధ్యాయుల కృషి వల్లే నేను 596 మార్కులు సాధించాను. టీచర్ల తేలికైన బోధన.. ఒత్తిడి లేకుండా మార్కులు సాధించేందుకు దోహదపడింది. నేను భవిష్యత్తులో ఐఏఎస్ కావాలని కోరుకుంటున్నాను. దానికి తగినట్లుగానే ప్రణాళికబద్ధంగా చదువుతాను.

–కృతి (596),నిజామాబాద్



నా లక్ష్యం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

నా కష్టానికి తగిన ఫలితం లభించినందుకు సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధించాను. ఇంటర్‌లో ఎంపీసీ తీసుకుంటాను. సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలనేది నా లక్ష్యం.

–నిమ్మ అన్విత (596), కామారెడ్డి

ఐఐటీ సాధించడమే లక్ష్యం

టెన్త్‌లో మంచి మార్కులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. అమ్మా నాన్న చదువులో నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెప్పారు. ఐఐటీ సాధించడమే లక్ష్యం.

– శ్రీపాద సాయి సృజన (595), సూర్యాపేట



ఇంటర్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొదటి దశ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ మే 1వ తేదీ నుంచి మే 31 వరకు చేపట్టాలి. జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభించాలి. జూన్ 30వ తేదీ నాటికి మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియను ముగించాలి. రెండవ దశ షెడ్యూల్ తర్వాత ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, గురుకుల కళాశాలల ప్రిన్సిపల్స్‌కు బోర్డు పలు సూచనలు జారీ చేసింది. ప్రతి కళాశాలలో సీట్ల కేటాయింపులో రిజర్వేషన్లు పాటించాలని చేసింది. ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10%, బీసీలకు 29%, దివ్యాంగులకు 5%, ఎన్సీసీ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కేటగిరీకి 5%, మాజీ సైనికులు, రక్షణ సిబ్బంది పిల్లలకు 3%, ఈడబ్ల్యూఎస్‌కు 10% సీట్లు కేటాయించాలి. మొత్తం సీట్లలో 33.33% బాలికలకు రిజర్వ్ చేయాలి. అడ్మిషన్లు జీపీఏ, సబ్జెక్ట్–వైజ్ గ్రేడ్ పాయింట్ ఆధారంగా నిర్వహించాలి. ఎలాంటి పరీక్షలు నిర్వహించకూడదని బోర్డు స్పష్టం చేసింది. ప్రైవేట్, అన్ ఎయిడెడ్ కళాశాలలు సీట్ల సంఖ్య, సెక్షన్ల సంఖ్యను బోర్డుకు నివేదించాలి. అన్ ఎయిడెడ్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు చేయకూడదు.

చదువే మార్పునకు ఆయుధం

- జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా
- చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఓపెన్ స్కూల్ ప్రారంభం



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డాక్టర్ సౌమ్యమిశ్రా తదితరులు

కుషాయిగూడ: చదువే మార్పునకు శక్తివంతమైన ఆయుధమని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. జైళ్లశాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) సహకారంతో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ రీఫార్మేషన్, రిహాబిలిటేషన్, రీ–ఇంటిగ్రేషన్ అనే మూడు ఆర్‌లతో ఖైదీల జీవితాలు మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు పునరావాసం కల్పించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఆ దిశగానే మరో అడుగు ముందుకేసి ఓపెన్ స్కూల్‌ను ప్రారంభించి.. చదువుకు దూరమైన వారికి పదోతరగతి చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. దీనిని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖైదీలకు పునరావాసం, సంస్కరణలు, మార్పు కోసం తెలంగాణ జైళ్ల శాఖ చేస్తున్న కార్యక్రమాలను ఎన్ఐఓఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పరంప్రీత్‌సింగ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ అధికారులు వై.రాజేష్, ఎస్.మురళిబాబు, సంపత్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

2024లో ఎన్ఐఓఎస్‌తో ఒప్పందం

2024లో తెలంగాణ జైళ్లశాఖ ఎన్ఐఓఎస్‌తో ఒప్పందం చేసుకొని సెకండరీ కోర్సును ప్రవేశపెట్టింది. 2024–25 విద్యా సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జైళ్ల నుంచి ఖైదీలకు ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ కల్పించింది. చర్లపల్లి జైలులో 73, నిజామాబాద్‌లో 20, కరీంనగర్‌లో 5, మహబూబ్‌నగర్‌లో 2, హైదరాబాద్ మహిళా జైల్‌లో 8 మంది ఖైదీలు స్కూళ్లలో చేరారు.

ఐఏఎస్‌లు కావలెను!

▶ మొదటి పేజీ తరువాయి

కదలడం లేదన్న అభిప్రాయం ప్రభుత్వంలో ఉంది. క్షేత్రస్థాయిలో పర్యటించటం ఇష్టంలేనివారిని ఆయా పోస్టుల నుంచి తప్పిస్తామని సీఎం స్పష్టమైన సంకేతాలు కూడా ఇచ్చారు. మరోవైపు సచివాలయంలోని ఉన్నతాధికారులు కీలక సమాచారాన్ని ప్రతిపక్షానికి అందిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటీవల జరిగిన భూభారతి కార్యక్రమంలో కలెక్టర్లకు సీఎం చురకలంటించారు. 'మీరు కార్యాలయాలు వదలడం లేదని తెలుసు. ఏసీ రూముల్లో కూర్చోండి కానీ.. రోజూ సాయంత్రం వేళ రెండు మండలాల్లో భూభారతి సదస్సులో పాల్గొనండి. చట్టాన్ని అవగాహన చేసుకుని ప్రజలకు వివరించండి. రోజూ మీరు ఏం పని చేస్తున్నారో తెలియజేయాలని ఇదివరకే నిర్ణయించాం. కానీ ఈ మధ్య ఎవరూ సమాచారం ఇవ్వటంలేదు. మీ పనితీరును సమీక్షించి మే మొదటి వారంలో సమర్థత ఆధారంగానే పోస్టింగులు ఇస్తాం. పనిచేయని వారిని తప్పిస్తాం'అని స్పష్టం చేసినట్లు సమాచారం. చెప్పినట్లుగానే ఈ వారంలో దాదాపు 15 జిల్లాల కలెక్టర్లను మార్చడానికి కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది.

అనారోగ్యంతో మృతి చెందిన బాలిక స్కూల్ ఫస్ట్

పక్షం రోజుల కింద మరణించిన నాగచైతన్య



బోయినపల్లి (చొప్పదండి): ఆ విద్యార్థిని పదో తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్‌గా నిలిచింది. కానీ తన మార్కులు చూసుకొని మురిసిపోయేందుకు బాలిక బతికిలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్‌కు చెందిన ఆకుల నాగచైతన్య (15) అదే గ్రామ హైస్కూల్‌లో చదువుకుంది. పదో తరగతి పరీక్షలు రాసింది. ఏప్రిల్ 17న అనారోగ్యంతో మృతిచెందింది. అయితే బుధవారం విడుదలైన పరీక్షల ఫలితాల్లో 510 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈ విషయం తెలుసుకొని ఆ తల్లిదండ్రులు ఆకుల చిన్నరవి, రజిత కన్నీటిపర్యంతమవుతున్నారు.

టిక్.. టిక్... టిక్

తారస్థాయికి 'పహల్గాం' ఉత్కంఠ

- సిద్ధమైన ప్రతీకార వ్యూహం!
- 'సూపర్ కేబినెట్'లో నిర్ణయం?
- 'పుల్వామా' తర్వాత తొలి భేటీ
- రోజంతా వరుస కేబినెట్ భేటీలు
- రాత్రి మోదీ 'అత్యవసర' సైనిక సమీక్ష
- దోవల్, సీడీఎస్, ఆర్మీ చీఫ్‌తో చర్చలు
- 'ఆపరేషన్ పహల్గాం'కు సర్వం సిద్ధం

న్యూఢిల్లీ: ఓవైపు పాశవిక దాడి పట్ల దేశ ప్రజల ఆక్రోశం. నానాటికీ పెరిగిపోతున్న ఆగ్రహావేశాలు. అంతకంతా బదులు తీర్చుకోవాల్సిందేనంటూ నానాటికీ పెరుగుతున్న డిమాండ్లు. మరోవైపు ఒక్కో రోజూ గడుస్తున్న కొద్దీ భయంతో వణికిపోతున్న దాయాది. కసితో రగిలిపోతున్న భారత్ ఈసారి ఎలాంటి దెబ్బ కొట్టనుందో పాలుపోక బెంబేలు. ఏ క్షణమైనా తమపై యుద్ధానికి దిగడం ఖాయమని పాక్ మంత్రుల ముచ్చెమట వ్యాఖ్యలు. వ్యూహాత్మక మౌనంతో పాక్‌ను చెప్పలేనంతగా భయపెడుతున్న మోదీ సర్కారు పూర్తి యాక్షన్ మోడ్‌లోకి దిగింది. ప్రతీకారం విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తూ మంగళవారం నిర్ణయం తీసుకోగా బుధవారం మరిన్ని నిర్ణయాత్మక అడుగులు వేసింది. ఆ దిశగా రోజంతా కీలక పరిణామాలు జరిగాయి. ప్రధాని సారథ్యంలో వరుసగా అత్యున్నత స్థాయి సమావేశాలు జరిగాయి. జమ్మూకశ్మీర్‌లో తాజా పరిస్థితి, తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై ఉదయం భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీలో మంత్రివర్గ సహచరులతో మోదీ సమీక్షించారు. అనంతరం సూపర్ కేబినెట్‌గా పిలిచే రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశమై పలు అంశాలపై లోతుగా చర్చలు జరిపింది. తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగింది. అనంతరం సాయంత్రం మోదీ సారథ్యంలో పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం జరిగింది. ఉగ్రవాదులకు, దాయాదికి మర్చిపోలేని గుణపాఠం నేర్పేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశాల్లో లోతుగా చర్చించడమే గాక పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం బుధవారం రాత్రి ప్రధాని తన అధికార నివాసంలో అతి కీలకమైన 'సైనిక సమీక్ష' జరపడం ఎనలేని ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ తదితరులతో రాత్రి పొద్దుపోయేదాకా భేటీ కొనసాగింది. ప్రతీకార చర్యల వ్యూహానికి ఈ సందర్భంగా స్పష్టమైన తుదిరూపు ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ తారస్థాయికి చేరింది.

మోదీ రష్యా పర్యటన రద్దు

మే 8న రష్యా పర్యటనను మోదీ రద్దు చేసుకున్నారు. అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు రష్యా 'విక్టరీ డే' పరేడ్‌లో మోదీ పాల్గొనాల్సి ఉంది. ప్రధానికి బదులు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ వాటిలో పాల్గొంటారని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గాం ఉద్రిక్తతల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

విపక్షాల పూర్తి మద్దతు: రాహుల్

పహల్గాం ముష్కరులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. వారికి, దాయాదికి గుణపాఠం చెప్పేందుకు కేంద్రం తీసుకునే ఏ నిర్ణయానికైనా విపక్షాల పూర్తి మద్దతుంటుందని పునరుద్ఘాటించారు. ఈ విషయంలో మోదీ స్పష్టంగా, సమర్థంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

మన గగనతలం మూత

పాక్ పౌర, సైనిక విమానాలకు భారత గగనతలాన్ని పూర్తిగా మూసేస్తూ కేంద్రం బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నోటీసు జారీ చేసింది. ఇది మే 23 దాకా అమల్లో ఉంటుందని పేర్కొంది. దీని ప్రభావం పాక్ విమానయాన సంస్థలపై తీవ్రంగా ఉండనుంది. భారత్‌కు పాక్ ఇప్పటికే తన గగనతలాన్ని మూసేయడం తెలిసిందే.

సూపర్ కేబినెట్ భేటీయే కీలకం!

ప్రధాని అధికార నివాసంలో బుధవారం ఉదయం తొలుత సీసీఎస్ భేటీ జరిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్ అందులో పాల్గొన్నట్టు సమాచారం. భేటీ ఎజెండా, చర్చల వివరాలు తదితరాలను గోప్యంగా ఉంచారు. పహల్గాం దాడి అనంతరం ఈ వారం రోజుల్లోనే సీసీఎస్ సమావేశమవడం ఇది రెండోసారి కావడం విశేషం. అయితే అనంతరం జరిగిన సీసీపీఏ సమావేశమే బుధవారం నాటి భేటీల్లో అతి కీలకమని భావిస్తున్నారు. ప్రధాని, రక్షణ, హోం, ఆర్థిక, విదేశాంగ, వాణిజ్య, ఉపరితల రవాణా మంత్రులతో కూడిన ఈ కమిటీ అత్యంత కీలకమైన రాజకీయ, ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకుంటుంది. సీసీపీఏ సమావేశమవడం దాదాపు ఆరేళ్ల తర్వాత ఇదే తొలిసారి! చివరిసారి 2019లో ఈ కమిటీ భేటీ అయింది. అప్పుడు కూడా పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదుల పాశవిక ఆత్మాహుతి దాడి నేపథ్యంలోనే కావడం గమనార్హం. ఆ వెంటనే పాక్‌లోని బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరాలను వైమానిక దాడులతో నేలమట్టం చేయడమే గాక కనీసం 300 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టారు. పహల్గాం దాడికి ప్రతీకారం చేపట్టాల్సిన చర్యలపై సీసీపీఏ కీలక నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. వాటి రాజకీయ, ఆర్థిక పర్యవసానాలను మంత్రివర్గ సహచరులతో మోదీ కూలంకషంగా చర్చించినట్టు తెలుస్తోంది.

36 గంటల్లోపు భారత్ దాడి చేయొచ్చు



పాక్ సమాచార శాఖ మంత్రి తరార్ వ్యాఖ్య

ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రతీకారంతో రగిలిపోతున్న భారత్ దాడిచేయడం ఖాయమని పాకిస్తాన్ భావిస్తోంది. వచ్చే 24–36 గంటల్లోపు భారత్ తమ దేశంపై సైనిక చర్యకు దిగే ప్రమాదముందని పాకిస్తాన్ సమాచార శాఖ మంత్రి అతౌలాహ్ తరార్ బుధవారం తెల్లవారుజామున వ్యాఖ్యానించారు. బైసారన్ ఉదంతానికి ప్రతీకారంగా ఎక్కడైనా, ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు త్రివిధబలగాలకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించిన మరుసటి రోజే పాక్ మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ''పహల్గాం ఉదంతంలో భారత్ మాపై పూర్తి నిరాధార, అసంబద్ధ ఆరోపణలు చేస్తోంది. బైసారన్ ఘటనతో మాకు సంబంధం లేదు. అయినాసరే మాపై వచ్చే 24–36 గంటల్లోపు సైనిక చర్యకు భారత్ సిద్ధపడుతోందని మాకు విశ్వసనీయ సమాచారం అందింది. సైనికచర్యకు దిగితే భారత్ అందుకు తగ్గట్లు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని తరార్ హెచ్చరించారు. ఈమేరకు ఆయన తన సామాజిక మాధ్యమ ఖాతా 'ఎక్స్'లో బుధవారం ఒక పోస్ట్ పెట్టారు. '' మేం కూడా ఉగ్రవాదానికి బాధితులమే. ఆ బాధ మాకూ తెలుసు. ప్రపంచంలో అన్ని రూపాల్లో ఉన్న ఉగ్రవాదం సమసిపోవాలని మేం మొదట్నుంచీ కోరుకుంటున్నాం'' అని తరార్ వ్యాఖ్యానించారు.

'పశ్చిమ' ప్రయాణం భారం

- పాక్ గగనతలం మూతే కారణం
- పెరగనున్న ప్రయాణ సమయం
- అమెరికాకు 4 నుంచి 7 గంటలు
- యూరప్, పశ్చిమాసియాకు కూడా
- విమాన చార్జీల్లోనూ పెరుగుదల



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు పాక్ తన గగనతలాన్ని మూసేయడంతో అంతర్జాతీయ ప్రయాణాలపై గట్టి ప్రభావమే పడుతోంది. అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్, పశ్చిమాసియా దేశాలకు విమాన ప్రయాణం భారంగా మారింది. చుట్టూ తిరిగి ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాల్సి ఉండటంతో ప్రయాణ సమయం పెరిగిపోతోంది. దాంతో విమానయాన సంస్థలకు ఇంధనపరంగా, ఇతరత్రా నిర్వహణ భారం కూడా ఆ మేరకు పెరిగిపోతోంది. ''దాన్ని నేరుగా ప్రయాణికులపైనే వేయడం తప్ప విమానయాన సంస్థలకు మరో మార్గం లేదు. కనుక ఆ మార్గాల్లో విమాన చార్జీలు త్వరలో కనీసం 12 శాతం పెరగడం ఖాయం'' అని వైమానిక రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పాక్ నిర్ణయంతో భారత్, అమెరికా మధ్య విమాన ప్రయాణ సమయం సగటున నాలుగు నుంచి ఏడు గంటల మేరకు పెరిగింది. ఒక్క ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచే అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్, పశ్చిమాసియా దేశాలకు నెలకు సగటున 1,200 విమాన సర్వీసులు నడుస్తున్నాయి. ఢిల్లీ నుంచి షికాగోకు పాక్ గగనతలం మీదుగా 12,500 కి.మీ. ప్రయాణానికి 14 గంటల 47 నిమిషాలు పట్టేది. ఇప్పుడు పాక్ చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంతో ప్రయాణ దూరం మరో 2,500 కి.మీ. పెరిగింది. దాంతో ఇంధనం కోసం వియన్నా (ఆస్ట్రియా), లేదా కోపెన్‌హాగన్ (డెన్మార్క్)లో ఆగాల్సి వస్తోంది. ఫలితంగా 19 గంటలకు పైగా సమయం పడుతున్నట్టు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్–24 తెలిపింది. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఢిల్లీకి 15 గంటల 25 నిమిషాలు పట్టేది. ఇప్పుడు 20 గంటలకు పైగా పడుతోంది. ఢిల్లీ నుంచి ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌కు వెళ్లడానికి కేవలం 2 గంటల 18 నిమిషాలు పట్టేది. ఇప్పుడు ఇరాన్, తుర్క్‌మెనిస్తాన్ మీదుగా వెళ్తుండటంతో ఏకంగా 5 గంటల 30 నిమిషాలు పడుతోంది. పశ్చిమాసియా దేశాలకు కూడా ప్రయాణ సమయం కనీసం గంటపాటు పెరిగిపోయింది. తద్వారా ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్టు ఎయిరిండియా, ఇండిగో, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్ తదితర దేశీయ విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే ప్రయాణికులు పొడిగించిన మార్గాల్లో ప్రయాణించడం మినహా మరో మార్గం లేదన్నాయి. త్వరలో చార్జీల పెంపు తప్పదని కూడా సంకేతాలిచ్చాయి.

మధ్యవర్తుల నిర్ణయాలు కోర్టులు మార్చొచ్చు

సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ: వివాదాల పరిష్కారం విషయంలో మధ్యవర్తులు ఇచ్చిన ఆదేశాలను న్యాయస్థానాలు సవరించవచ్చని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ మేరకు బుధవారం 4:1తో మెజార్టీతో కీలక తీర్పు వెలువరించింది. కొన్ని సందర్భాల్లో కక్షిదారులు మధ్యవర్తుల ద్వారా వివాదాలను పరిష్కరించుకుంటారు. మధ్యవర్తులు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉంటామని అంగీకరిస్తారు. మధ్యవర్తిత్వం, రాజీపై 1996లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం .. ఇలాంటి ఆదేశాల్లో మార్పులు చేసే అధికారం కోర్టులకు ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. అయితే, మధ్యవర్తిత్వం ద్వారా కుదిరిన నిర్ణయాలను (ఆర్బిట్రల్ అవార్డులు) సవరించే విషయంలో కోర్టులు అప్రమత్తంగా వ్యవహరించాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు. ఆర్బిట్రల్ అవార్డులను సవరించే విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టుకు లభించిన ప్రత్యేక అధికారాలను సైతం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ అధికారాన్ని వాడుకొనే విషయంలో పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, రాజ్యాంగ పరిధిలోనే వ్యవహరించాలని స్పష్టంచేశారు. ఆర్బిట్రల్ అవార్డుల్లో మార్పులు చేసే విషయంలో 1996 నాటి చట్టంలోని 34, 37 సెక్షన్ల ప్రకారం కోర్టుకు పరిమిత అధికారాలే ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసీ ఆర్బిట్రల్ అవార్డుల్లో మార్పులకు సానుకూలంగా తీర్పు ఇవ్వగా, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ మాత్రం వ్యతిరేకించారు. ఇలాంటి అధికారం కోర్టులకు లేదని అభిప్రాయపడ్డారు.

లాహోర్ నడిబొడ్డున సయీద్ అడ్డా!

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదికి పాక్ పటిష్ట భద్రత

- స్వేచ్ఛగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే చీఫ్
- శత్రు దాడులు తప్పించుకోవడానికి జనావాసాల మధ్య నివాసం



హాఫీజ్ సయీద్.. కరడుగట్టిన పాకిస్తాన్ ఉగ్రవాది. లష్కరే తోయిబా అధినేతగా భారత్‌లో రక్తపుటేరులు పారిస్తున్నాడు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గతవారం జరిగిన ఉగ్రదాడికి కర్త, కర్మ, క్రియ అతడేనని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుపై అమెరికా ప్రభుత్వం 10 మిలియన్ డాలర్ల (రూ.84.58 కోట్లు) రివార్డు ప్రకటించింది. ఎన్నో ఉగ్రవాద దాడుల వెనుక మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన హాఫీజ్ సయీద్ పాకిస్తాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. పాక్ ప్రభుత్వం ఈగ కూడా వాలనివ్వడం లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా నిర్భయంగా తన పని తాను చేసుకుపోతున్నాడు. పాకిస్తాన్‌లో రెండో పెద్దనగరమైన లాహోర్‌లో ఓ ఖరీదైన ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ఈ ఇంటి శాటిలైట్ చిత్రాలను, వీడియోలను 'ఇండియా టుడే' వార్తాసంస్థ తాజాగా బహిర్గతం చేసింది. లాహోర్‌లో జోహర్ టౌన్ అనే ప్రాంతంలో ఉన్న ఈ భవనం సాధారణంగా ఉగ్రవాద నేతల ఇళ్ల కంటే భిన్నంగా కనిపిస్తోంది.

శత్రువులు దాడి చేయకుండా ఎత్తుగడ

అంతర్జాతీయ ఉగ్రవాదులైన అల్–ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్, జైషే మొహమ్మద్ అధినేత మసూద్ అజార్ సాధారణ జనావాసాలకు దూరంగా నివసించారు. ఒంటరి ఇళ్లలోనే వారు మకాం వేశారు. పాకిస్తాన్‌లోని అబోతాబాద్ ఇంటిపై అమెరికా సేనలు దాడి చేసి, లాడెన్‌ను అంతం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇంటి చుట్టూ ఖాళీ స్థలమే ఉండడం అమెరికా జవాన్లకు బాగా కలిసొచ్చింది. 2019లో పుల్వామా దాడికి కారకుడైన మరో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని బహల్వపూర్‌లో ఓ ఒంటరి ఇంట్లో నివసిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు పసిగట్టాయి. ప్రధాన రహదారి పక్కనే ఈ ఇల్లు ఉంది కానీ చుట్టూ జనావాసాలేవీ లేవు. సామాన్య ప్రజలకు దూరంగా రహస్య ప్రాంతాల్లో ఉండడానికి ఉగ్రవాదులు ఇష్టపడుతుండగా, హాఫీజ్ సయీద్ వ్యూహం మరోలా ఉండడం గమనార్హం. లాహోర్ నడిబొడ్డున అత్యంత రద్దీగా ఉండే చోట తన స్థావరం ఏర్పాటు చేసుకున్నాడు. శత్రువులు దాడి చేయకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్లు తెలుస్తోంది. సామాన్య ప్రజల నివాసాలు ఉన్నచోట దాడులు చేస్తే ప్రాణనష్టం అధికంగా జరిగే ప్రమాదం ఉంటుంది. ప్రపంచ దేశాల నుంచి విమర్శలు రావొచ్చు. అందువల్ల ప్రత్యర్థులు దాడులు చేయడానికి వెనుకాడవచ్చు. లాహోర్‌లో హాఫీజ్ సయీద్ ఇల్లు శత్రుదుర్భేద్యంగా కనిపిస్తోంది. ఇదొక కాంపౌండ్ అని చెప్పొచ్చు. ఈ ప్రాంగణంలోనే ఒక పాత భవనంతోపాటు మరికొన్ని ఇళ్లు, మసీదు, మదర్సా(హాఫీజ్ సయీద్ కార్యాలయం), ఒక ప్రైవేట్ పార్కు ఉన్నాయి. హాఫీజ్ కుటుంబం కూడా ఇక్కడే ఉంటోంది. అతడికి పాకిస్తాన్ సైన్యంతోపాటు సొంత ప్రైవేట్ సైన్యం పటిష్టమైన భద్రత కల్పిస్తున్నాయి. ఇక్కడి మసీదులోనే హాఫీజ్ సయీద్ ఎక్కువ సమయం గడుపుతుంటాడు. విద్యార్థుల ముసుగులో అతడి అనుచరులు సైతం ఇందులోనే ఆశ్రయం పొందుతున్నారు.

ఇంటి కింద బంకర్

లాహోర్‌లోని అల్–ఖదిసియా మసీదు గతంలో హాఫీజ్ సయీద్ కార్యకలాపాలకు అడ్డాగా ఉండేది. పుల్వామా ఉగ్రదాడి అనంతరం బాలాకోట్‌లో భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్ చేయడంతో అతడిలో భయం మొదలైంది. అల్–ఖదిసియా మసీదులో ఉండడం సురక్షితం కాదని ఇప్పుడున్న కాంపౌండ్‌కు మకాం మార్చాడు. 2021లో ఈ ఇంటికి సమీపంలో కారుబాంబు పేలుడు సంభవించింది. ముగ్గురు మరణించారు. దాంతో హాఫీజ్ సయీద్ భద్రతను మరింత పటిష్టం చేశారు. ఈ కాంపౌండ్ లోపల, బయట గట్టి నిఘా ఉంటుంది. సాయుధులు రోజంతా నిర్విరామంగా పహారా కాస్తుంటారు. స్థానికులను కాంపౌండ్ సమీపంలోకి కూడా అనుమతించరు. అనుమతి ఉన్న వ్యక్తులు రావాలంటే రకరకాల తనిఖీలు ఉంటాయి. అంతేకాదు ఇక్కడ డ్రోన్లు ఎగురవేయడం నిషేధించారు. ఫొటోలు, వీడియోలు చిత్రీకరించడం కుదరదు. హాఫీజ్ సయీద్ నివాసం కింద ఉక్కు కోట లాంటి బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది.

జైల్లో ఉన్నాడంటూ కల్లబొల్లి కబుర్లు

ఉగ్రవాద కార్యాకలాపాలకు నిధులు సమకూర్చిన కేసులో హాఫీజ్ సయీద్‌కు 31 ఏళ్ల జైలుశిక్ష పడిందని, జైల్లో పెట్టామని పాకిస్తాన్ పైకి నమ్మబలుకుతోంది. కానీ, అందులో ఎంతమాత్రం నిజం లేదని స్పష్టమతోంది. సయీద్‌ను ఐక్యరాజ్యసమితి, అమెరికా ప్రభుత్వం అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించాయి. అతడిపై చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఆదేశించాయి. అయినప్పటికీ ఫలితం శూన్యం. స్వయంగా పాక్ సైన్యమే అతడిని కంటికి రెప్పలా కాపాడుకుంటోంది. పహల్గాంలో ఉగ్రవాద దాడికి పాల్పడింది తామేనని లష్కరే తోయిబా ముసుగు సంస్థ ద రెసిస్టెన్స్ ఫోర్స్(టీఆర్ఎఫ్) స్వయంగా ప్రకటించింది. ఈ దాడి వెనుక అసలు సూత్రదారి హాఫీజ్ సయీద్ అని భారత దర్యాప్తు సంస్థలు ఇప్పటికే తేల్చాయి. ముష్కరుడి కోసం కోసం వేట మొదలుపెట్టినట్లు సమాచారం. ఒకవేళ లాహోర్‌లోని అతడి ఇంటిపై దాడి చేయాలన్నా అది సులభం కాదని చెబుతున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

బలాబలాలు

భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు యుద్ధాన్ని తలపిస్తున్న నేపథ్యంలో వాటి సైనిక పాటవం గురించి సర్వత్రా చర్చ జరుగుతోంది. సైనిక బలాబలాల విషయంలో భారత్ ముందు పాక్ ఏ మాత్రమూ తూగే పరిస్థితి లేదు. పైగా ఆర్థికంగా దాదాపుగా దివాలా తీసిన నేపథ్యంలో యుద్ధ భారాన్ని తట్టుకునే పరిస్థితుల్లో అసలే లేదు. కాకపోతే భారత్ నిర్ణాయక రీతిలో దాడికి దిగితే పరువు ప్రతిష్టల కోసమైనా పాక్ ఏదో రకంగా ప్రతిచర్యలకు దిగక తప్పకపోవచ్చు! ఈ నేపథ్యంలో ఇరుదేశాల సాయుధ పాటవాన్ని ఓసారి చూస్తే...

	భారత్	పాక్
రెగ్యులర్ సైన్యం	14.6 లక్షలు	6.5 లక్షలు
రిజర్వు బలగాలు	11.6 లక్షలు	5.5 లక్షలు
పారా మిలిటరీ	25.3 లక్షలు	5 లక్షలు

ఆర్మీ		
యుద్ధ ట్యాంకులు	4,201	2,627
సాయుధ వాహనాలు	1,48,594	17,516
ఆర్టిలరీ వాహనాలు	3,975	2,629



ఎయిర్‌ఫోర్స్	భారత్	పాక్
మొత్తం విమానాలు	2,229	1,399
ఫైటర్ జెట్లు	513	328
హెలికాప్టర్లు	899	373
అటాక్ హెలికాప్టర్లు	80	57
స్పెషల్ మిషన్ విమానాలు	74	27
ట్యాంకర్ విమానాలు	6	4
నావికా దళం		
యుద్ధ నౌకలు	239	121
విమానవాహక నౌకలు	2	0
జలాంతర్గాములు	18	8
డిస్ట్రాయర్లు	13	0
ఫ్రిగేట్లు	14	9
చిన్న యుద్ధనౌకలు	18	9
గస్తీ నౌకలు	135	69

(ఆధారం గ్లోబల్ ఫైర్‌పవర్ డేటాబేస్)



అంకెల్లో ఇరుదేశాలు

	భారత్	పాక్
జీడీపీ	4.2 లక్షల కోట్ల డాలర్లు	37,400 కోట్ల డాలర్లు
జనాభా	140 కోట్లు	30 కోట్లు
రక్షణ బడ్జెట్ (అంచనా)	7,700 కోట్ల డాలర్లు	760 కోట్ల డాలర్లు
విదేశీమారక నిల్వలు	67,784 కోట్ల డాలర్లు	1,560 కోట్ల డాలర్లు

సాక్షి, నేషనల్ డెస్క్

నియంత్రణ రేఖ వెంబడి ఆగని పాక్ కవ్వింపు చర్యలు

వరుసగా ఆరోరోజు సైతం కాల్పులు • తిప్పికొట్టిన భారత జవాన్లు



జమ్మూ: నియంత్రణ రేఖ(ఎల్ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. పాక్ సైనికులు భారత్ భూభాగంవైపు కాల్పులు జరుపుతున్నారు. బుధవారం సైతం కాల్పులు కొనసాగాయని, భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారని సైనికాధికారులు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయని తెలిపారు. ఎల్ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది వరుసగా ఆరోరోజు కావడం గమనార్హం. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. భారత జవాన్లు దీటుగా తిప్పికొడుతున్నారు. ప్రధానంగా జమ్మూ, రాజౌరి, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లో ఈ కాల్పులు జరుగుతున్నాయి. భారత్–పాక్ మధ్య 3,323 కిలోమీటర్ల సరిహద్దు ఉంది.

నో–ఫ్లై జోన్లుగా ఇస్లామాబాద్, లాహోర్

పీఓకేకు వెళ్లాల్సిన విమానాలు రద్దు



ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నానాటికీ ముదురుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత సైన్యం దాడులకు దిగొచ్చన్న అంచనాతో పాకిస్తాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు లాహోర్‌ను పాక్ ప్రభుత్వం నో–ఫ్లై జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు నోటీసు జారీ చేసింది. మే 2వ తేదీ దాకా రెండు నగరాల గగనతలంలో విమానాలు ప్రయాణించడానికి అనుమతి లేదని స్పష్టంచేసింది. మరోవైపు ఇస్లామాబాద్ నుంచి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని గిల్గిత్ మధ్య ప్రయాణించాల్సిన నాలుగు విమానాలను బుధవారం రద్దుచేశారు. భద్రతాపరమైన కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. ఇస్లామాబాద్ నుంచి పీఓకేలోని స్కర్దూకు వెళ్లాల్సిన రెండు ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ విమానాలను కూడా రద్దు చేసినట్లు సమాచారం. కరాచీ, లాహోర్ నుంచి స్కర్దూ వెళ్లాల్సిన రెండు విమానాలను, ఇస్లామాబాద్‌నుంచి స్కర్దూకు ప్రయాణించాల్సిన మరో రెండు విమానాలను పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసినట్లు స్థానిక ప్రసార మాధ్యమాలు వెల్లడించాయి. మొత్తంగా చూస్తే పది విమానాలు పీఓకేకు వెళ్లకుండా రద్దయినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌లో అన్ని విమానాశ్రయాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. దాడులు జరగొచ్చన్న అంచానతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత విమానాలు తమ గగనతలం గుండా ప్రయాణించకుండా పాక్ ప్రభుత్వం ఇప్పటికే నిషేధం విధించిన సంగతి తెలిసిందే.

'ఉల్లంఘన'పై భారత్ తీవ్ర హెచ్చరిక


పాక్ మిలటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ ఎదుట అభ్యంతరం వ్యక్తంచేసిన భారత్



శ్రీనగర్: గత ఆరు రోజులుగా సరిహద్దు వెంట కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురికావడంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ప్రతి మంగళవారం ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ల మధ్య జరిగే 'హాట్ లైన్' సంభాషణలో భారత్ ఈ మంగళవారం కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. నియంత్రణ రేఖ వెంబడి కవ్వింపు చర్యలకు పాల్పొడొద్దని భారత్ హెచ్చరించింది. మంగళవారం ఉదయం వరకు కేవలం నియంత్రణ రేఖ వెంబడే పాక్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. బుధవారం జమ్మూలోని పర్గ్వాల్ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్ద రేఖ వెంబడి సైతం కాల్పులు మొదలయ్యాయని భారత్ ఆగ్రహం వ్యక్తంచేసింది. భారత్ సైనికచర్యకు దిగొచ్చనే అంచనాతో పాక్ సైన్యం ఇలా తరచూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని సమాచారం. గగనతలంలో సాధారణ సన్నాహకాల్లో భాగంగా తమ సైనికవిమానాల సంచారాన్ని సైతం పాక్ దాదాపు 50 శాతం తగ్గించుకుంది. అత్యయిక మిషన్‌ల కోసమే పాక్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. భారత సైనికచర్యకు ప్రతిస్పందనగా తమ విమానాలు తిరుగుతున్నాయనే అపోహ కల్గకుండా, గందరగోళం తలెత్తకుండా ఉండేందుకే పాక్ ఈ చర్య చేపట్టినట్లు సమాచారం.

ఎన్ఎస్ఏబీ కొత్త చీఫ్‌గా అలోక్ జోషి

జాతీయ భద్రతా మండలి సలహా బోర్డ్‌ను పునర్వ్యవస్థీకరించిన కేంద్రం



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాల్లో జాతీయ భద్రతా మండలి సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ) సైతం పునర్వ్యవస్థీకరణ బాట పట్టింది. కొత్తగా ఆరుగురు సభ్యులు, నూతన చీఫ్‌తో ఎన్ఎస్ఏబీను ఏర్పాటుచేశారు. బోర్డ్‌కు నూతన చైర్మన్‌గా అలోక్ జోషిని నియమిస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలోక్ జోషి గతంలో రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్(రా)కు చీఫ్‌గా సేవలందించారు. ఎన్ఎస్ఏబీను పునర్వ్యవస్థీకరించడం 2018 తర్వాత ఇదే తొలిసారి. పునర్వ్యవస్థీకణలో భాగంగా ఎన్ఎస్ఏబీలో ఇకపై ఆరుగురు సభ్యులుగా ఉంటారు. వీరిలో ముగ్గురు భారత సైన్యం నుంచి, ఇద్దరు అఖిలభారత సర్వీస్ అయిన ఐపీఎస్ నుంచి, ఒక దౌత్య(ఐఎఫ్ఎస్)విభాగం నుంచి ఉంటారు. జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్సీఎస్)కు ఎన్ఎస్ఏబీ సలహాలు, సూచనలు అందిస్తుంది. గతంలో పశ్చిమ ఎయిర్‌చీఫ్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ దక్షిణ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్(రిటైర్డ్) మోంటీ ఖన్నాలను ఎన్ఎస్ఏబీలో నూతన సభ్యులుగా నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో దౌత్యవేత్తగా సేవలందించిన బి.వెంకటేశ్ వర్మ, విశ్రాంత ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్‌లనూ ఎన్ఎస్ఏబీలోకి తీసుకున్నారు. ఎన్ఎస్ఏబీను 1998 డిసెంబర్‌లో ఏర్పాటుచేశారు. జాతీయ భద్రతకు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించిన జాతీయ భద్రతా మండలి(ఎన్ఎస్సీ)కి అందించడం ఎన్ఎస్ఏబీ బాధ్యత. చివరిసారిగా రష్యాలో మాజీ భారత రాయబారి పీఎస్ రాఘవన్ సారథ్యంలో 2018లో ఎన్ఎస్ఏబీను ఏర్పాటుచేశారు.

కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

14 మంది మృతి.. 13 మందికి గాయాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రితూరాజ్ హోటల్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 14 మంది మృత్యువాత పడ్డారు. మరో 13 మంది గాయాలపాలయ్యారు. సెంట్రల్ కోల్‌కతాలో బుర్రాబజార్ ప్రాంతంలోని ఆరు అంతస్తుల ఈ హోటల్‌లో రాత్రిపూట మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో 42 గదుల్లో 88 మంది అతిథులు ఉన్నారు. మంటల కారణంగా బయటకు రాలేక వారంతా లోపలే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి, బాధితులను బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ కారణంగా 14 మంది అప్పటికే ఊపిరాడక మరణించారు. మృతుల్లో 11 మంది పురుషులు, ఒక మహిళ, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది దాదాపు పది గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించారు. ప్రధానమంత్రి జాతీయ విపత్తు నిధి(పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) బుధవారం వెల్లడించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సైతం మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించింది. రితూరాజ్ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై నిజాలు నిగ్గుతేల్చడానికి ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీం వివరించారు.

నూతన పీసీసీఎఫ్‌గా సువర్ణ

- తెలంగాణలో రెండో మహిళా పీసీసీఎఫ్ నియామకం
- ప్రస్తుత పీసీసీఎఫ్ డోబ్రియాల్ ఉద్యోగ విరమణ

సాక్షి, హైదరాబాద్: ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్)గా పూర్తి అదనపు బాధ్యతలను డాక్టర్ సువర్ణ చంద్రప్పగారి చేపట్టారు. కాగా, పూర్తిస్థాయి పీసీసీఎఫ్‌గా ఆమె నియమితులు కావడం లాంఛనమే. సువర్ణ కంటే సీనియర్లు.. సీఎం కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రస్తుతం వైల్డ్‌లైఫ్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు ఉన్నారు. కానీ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య సమాచార కమిషనర్‌గా నియమితులు కానుండగా, ఏలూసింగ్‌కు ఇంకా నాలుగునెలల సర్వీసే మిగిలి ఉంది. దీంతో సువర్ణ వైపు ప్రభుత్వం మొగ్గు చూపినట్టు అధికారవర్గాల సమాచారం. పీసీసీఎఫ్‌గా ఆమె 14 నెలల (2026 జూన్ వరకు) పాటు సర్వీస్‌లో కొనసాగనున్నారు.

దోబ్రియాల్‌కు వీడ్కోలు పలుకుతున్న సువర్ణ

రాబోయే రోజుల్లో అత్యంత కఠిన సవాళ్లు: డోబ్రియాల్

అటవీశాఖ ఉన్నతాధికారులు రాబోయే రోజుల్లో అత్యంత కఠిన సవాళ్లను ఎదుర్కొనాల్సి ఉంటుందని పీసీసీఎఫ్‌గా ఉద్యోగ విరమణ చేసిన రాకేష్ మోహన్ డోబ్రియాల్ స్పష్టం చేశారు. అరణ్యభవన్‌లో బుధవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో డోబ్రియాల్ మాట్లాడుతూ.. విధులు, బాధ్యతల్లో రాణించాలని కొత్త పీసీసీఎఫ్ సువర్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదటి పోస్టింగ్‌లో చేరాక.. అటవీశాఖలో 38 ఏళ్ల పాటు పనిచేసి పీసీసీఎఫ్‌గా రిటైర్ కావడం సంతృప్తినిచ్చిందన్నారు. గతంలో గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసిన తాను.. కేంద్ర ప్రభుత్వ మత్స్యశాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ.. మళ్లీ అటవీశాఖకు వచ్చేందుకు సంకోచించినట్లు పీసీసీఎఫ్ ఎఫ్ఏసీ డాక్టర్ సువర్ణ తెలిపారు. డోబ్రియాల్ సూచనతో మాతృశాఖకు వచ్చానని, పీసీసీఎఫ్‌గా తన నియామకానికి దోహదపడినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు, పీసీసీఎఫ్ (అడ్మిన్) సునీతా భగవత్, పీసీసీఎఫ్ స్కీమ్స్ జవహర్, సీసీఎఫ్‌లు రామలింగం, ప్రియాంక వర్గీస్, ఆర్వో ఐజీ త్రినాథరావు, వైల్డ్‌లైఫ్ ఓఎస్‌డీ శంకరన్ పాల్గొన్నారు. అనంతరం డోబ్రియాల్‌ను ఓపెన్‌టాప్ జీప్‌లో ఎఫ్ఆర్వోలు, సెక్షన్ ఆఫీసర్లు, యూనిఫామ్ ఆఫీసర్లు తాళ్లతో లాగుతూ ఊరేగిస్తూ లాంఛనంగా వీడ్కోలు పలికారు.

'కాళేశ్వరం' ఈఎన్సీ హరిరామ్ సస్పెన్షన్

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు గజ్వేల్ ఈఎన్సీ బి.హరిరామ్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇటీవల ఆయన్ను ఏసీబీ అరెస్టు చేసి జైలుకు పంపడంతో ఈ మేరకు చర్యలకు ఉపక్రమించింది. ఆయన స్థానంలో చీఫ్ ఇంజనీర్ పీవీపీ ప్రసాద్‌ను కాళేశ్వరం ప్రాజెక్టు గజ్వేల్ ఈఎన్సీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పీవీపీ ప్రసాద్ బుధవారం ఈఎన్సీ గజ్వేల్‌గా అదనపు బాధ్యతలు చేపట్టి సాయంత్రం ఉద్యోగ విరమణ చేయడం గమనార్హం.

అంగన్‌వాడీలకు వేసవి సెలవులు

- ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: అంగన్‌వాడీ కేంద్రాలకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ వేసవి సెలవులు ప్రకటించింది. రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ఈ మేరకు ఆ శాఖ నిర్ణయం తీసుకుంది. బుధవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ యూనియన్లతో సమావేశమయ్యారు. వేసవి తీవ్రత నేపథ్యంలో యూనియన్ల వినతి మేరకు ఈ సమావేశం నిర్వహించి చర్చించారు. ఎండలు అత్యధిక స్థాయిలో నమోదవుతుండడంతో మే నెలలో కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు. ఈమేరకు ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు టేక్‌హోం రేషన్ ద్వారా గుడ్లు, సరుకులు సరఫరా చేయాలని సూచించారు. సెలవు కాలంలో అంగన్‌వాడీ టీచర్లకు ఇతర విధులు కేటాయిస్తామన్నారు. ఈ నిర్ణయంపై ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు అంగన్‌వాడీ యూనియన్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ భూసేకరణ/ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ

ఫారం-VII

(సెక్షన్-సబ్-రూల్ (1) రూల్-25) మరియు (సెక్షన్-19(1) చట్టము 30/2013)

రూఢీ ప్రకటన (డిక్లరేషన్)

ఫైల్ నెం. **ఙ1/1552/2021** **తేదీ: 26-04-2025**

తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్ సంగారెడ్డి గారు ఈ దిగువ చూపబడిన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం, మామిడ్గి గ్రామములో దాదాపు ఎ. **1169.11** గుంటలు మరియు గణేశ్‌పూర్ గ్రామములో దాదాపు ఎ. 1.06 గుంటల విస్తీర్ణం గల భూమి ప్రజల ఉపయోగార్థము నిమ్జ్ ప్రాజెక్టు ఏర్పాటు నిమిత్తం అవసరం ఉన్నదని భావించడం జరిగింది.

తదనుగుణంగా పై ప్రాజెక్ట్ కోసం కొద్ది హెచ్చు తగ్గులతో సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మామిడ్గి గ్రామములో దాదాపు ఎ. 1169.11 గుం. మరియు గణేశ్‌పూర్ గ్రామములో దాదాపు ఎ. **1.06** గుంటల విస్తీర్ణం గల భూమి ఈ దిగువ చూపిన ప్రకారం సేకరించుటకు గాను డిక్లరేషన్ (రూఢీ ప్రకటన)ను జారీ చేయనైనది.

జిల్లా : సంగారెడ్డి మండలం : న్యాల్కల్ గ్రామం : మామిడ్గి

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	రకం: పట్టా	రకం: భూమి	సేకరణ చేయవలసిన విస్తీర్ణం ఎ. గుం.	ప్రయోజనం గల వ్యక్తి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: తూర్పు	పశ్చిమం	ఉత్తరం	దక్షిణం	చెట్లు: రకము	మొత్తము	నిర్మాణాలు: రకము	నిర్మాణముల స్వభావం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	29/అ	పట్టా	ఖుష్కి	1.12	అనంతప్ప తండ్రి హన్మంతప్ప	మల్లప్ప	రాంచందర్	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
2	29/ఆ	పట్టా	ఖుష్కి	7.34	తెలుగు మల్లప్ప తండ్రి మొగులప్ప	గణేష్ పూర్ శివార్	పర్వప్ప	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	1బోరు పైప్‌లైన్	0
3	29/ఇ	పట్టా	ఖుష్కి	7.34	నారాయణ తండ్రి మొగులప్ప	గణేష్ పూర్ శివార్	గుండ్ రెడ్డి	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	1బోరు పైప్‌లైన్	0
4	29/అ/2	పట్టా	ఖుష్కి	0.2650	తెలుగు రవికుమార్ తండ్రి తెలుగు రామ్‌చందర్	పర్వప్ప	శివ రాజ్	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
5	29/అ/2	పట్టా	ఖుష్కి	0.265	తెలుగు మోహన్ తండ్రి తెలుగు రామ్‌చందర్	పర్వప్ప	శివ రాజ్	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
6	29/అ	పట్టా	ఖుష్కి	1.1850	తెలుగు రవికుమార్ తండ్రి తెలుగు రామ్‌చందర్	రాచయ్య	నారాయణ	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
7	29/అ	పట్టా	ఖుష్కి	1.1850	తెలుగు మోహన్ తండ్రి తెలుగు రామ్‌చందర్	రాచయ్య	నారాయణ	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
8	29/అ	పట్టా	ఖుష్కి	1.00	గుండిరెడ్డి తండ్రి నాగిరెడ్డి	అనంతప్ప	అమ్మ	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
9	29/1	పట్టా	ఖుష్కి	1.13	కొండ శివరాజ్ తండ్రి ఎల్లయ్య	అమ్మ అనప్ప	సిద్దప్ప	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
10	29/అ	పట్టా	ఖుష్కి	1.18	టి. మహిపాల్ తం టి. అనంతప్ప	సిద్దప్ప	రాంచందర్	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
11	29/అ	పట్టా	ఖుష్కి	1.19	టి. శ్రీనివాస్ తం టి. అనంతప్ప	సిద్దప్ప	రాంచందర్	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
12	29/అ	పట్టా	ఖుష్కి	1.00	అనుశమ్మ భర్త టి. రాంచందర్	గండ్ రెడ్డి	అనంతప్ప	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	0	0
13	29/అ	పట్టా	ఖుష్కి	3.07	తెలుగు సిద్దమ్మ భర్త మాణిక్	అనంతప్ప	సర్వే నెం.24	ప్రభుత్వ భూమి	సర్వే నెం. 21	0	0	1బోరు పైప్‌లైన్	0
			మొత్తం	31.17									
14	28	అసైన్డ్ భూమి	ఖుష్కి	4.00	జేబిక్ తం హన్మప్ప	విశ్వనాథం	సిద్ధి రామ్	గాగప్ప	సర్వే నెం. 22	0	0	2బోర్లు పైప్‌లైన్	0
15	25/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	లక్ష్మయ్య తం నర్సప్ప	ఇస్మాయిల్	శోభా రాణి	జయ పాల్	అక్కమ్మ	0	0	0	0
16	25/2అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	ఐమ్మక్ తం నర్సయ్య	నమ్మ య్య	శోభా రాణి	శ్రీకాంత్	అక్కమ్మ	0	0	0	0
17	25/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	మంగి మొగులమ్మ భర్త బాబు	బాబు	శోభా రాణి	నర్సప్ప	మల్లప్ప	0	0	0	0
18	25/9	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.30	మంగి మొగులమ్మ భర్త బాబు	బాబు	శోభా రాణి	నర్సప్ప	మల్లప్ప	0	0	1బోరు బావి	0
19	25/4అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	తుల్జే అనిత భర్త రెడ్డి ఆనంద్‌రామ్	యూసుఫ్	గాగప్ప	అబ్బప్ప	మల్లప్ప	0	0	0	0
20	25/8	అసైన్డ్ భూమి	ఖుష్కి	3.00	బాలప్ప తండ్రి నర్సప్ప	పాషా	శోభా రాణి	శ్రీకాంత్	నారాయణ	0	0	0	0
21	25/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	బిస్మిల్ల తండ్రి యూసుఫ్ అలీ	సంగప్ప	శోభా రాణి	మెహబూబ్	నారాయణ	0	0	0	0
22	25/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	జి. విఠ్ఠలాప్ తండ్రి ఈరప్ప	నమ్మయ్య	శోభా రాణి	సంగప్ప	నారాయణ	0	0	1బోరు	0
23	25/5అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	యూసూఫ్ అలీ తం సుదర్శన్	మౌలానా	శోభా రాణి	మొయిన్ ఖాన్	రాం చందర్	0	0	1బోరు	0
24	25/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.14	ఇడ్లి సునిత భర్త శివరాజ్	నమ్మయ్య	శంకర రాం	పోచమ్మ	గండ్ రెడ్డి	0	0	0	0
25	25/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	సర్వయ్య తం సర్వయ్య	విశ్వనాథం	మణి అప్ప	సిరాజ్	శివ రాజ్	0	0	0	0
26	25/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	బడిసప్ప తం నర్సప్ప	సరిత	శోభారాణి	ఈరప్ప	అనుశమ్మ	0	0	0	0
27	25/7అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	కురుమ కళ్ళప్ప తం బక్కప్ప	రఫీక్	శోభారాణి	నర్సప్ప	పెద్దప్ప	0	0	బావి	0
28	25/21	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	శివరాజ్ తం సబిరప్ప	అబ్బాస్	అడివప్ప	రాజప్ప	సర్వే నెం. 24	0	0	0	0
29	25/5అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	మంగంబీ బీ భర్త సరదార్ అలీ	అశోక్	అడివప్ప	మౌలానా సాబ్	సర్వే నెం. 24	0	0	1బోరు	0
30	25/5	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	ఐబ్రాన్ అలీ తండ్రి మదర్సాబ్	లక్ష్మి	శోభారాణి	సంగప్ప	సర్వే నెం. 24	0	0	0	0
31	25/4	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	బశెట్టి తం మానిరప్ప	అంజయ్య	శోభారాణి	నర్సప్ప	సర్వే నెం. 24	0	0	0	0
32	25/13	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	కమ్మమ్మ భర్త జయప్ప	మంజులాదేవి	శోభారాణి	ఎల్లప్ప	సర్వే నెం. 24	0	0	0	0
33	25/10	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	లక్ష్మి భర్త జగన్నాథ్	పిస్తా బమ్మ	శోభారాణి	లక్ష్మప్ప	సర్వే నెం. 24	0	0	0	0
34	25/12	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	రాంతమ్మ భర్త ఇమ్మలప్ప	గుఱ్ఱప్ప	శోభారాణి	బాబు	సర్వే నెం. 24	0	0	1బోరు	0
35	25/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	నమ్మప్ప తం బాబు మైనర్ గార్డియన్ మొగులమ్మ	పాషా	శోభారాణి	అజీజ్ మియా	సర్వే నెం. 24	0	0	0	0
			మొత్తం	33.30									
36	26/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	చెన్న నాగమ్మ భర్త చంద్రయ్య	గణేష్ పూర్ శివార్	విశ్వ నాథం	జోసఫ్	జయశ్రీ	0	0	0	0
37	26/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	4.00	చంద్రకళ భర్త నర్సింలు	గణేష్ పూర్ శివార్	లింగప్ప	నర్సప్ప	జయశ్రీ	0	0	0	0
38	26/12	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.21	పుల్ర తిప్పమ్మ భర్త ఈశ్వరప్ప	గణేష్ పూర్ శివార్	సిద్దమ్మ	జోసఫ్	మోహన్	0	0	0	0
39	26/10	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.23	మల్లి సుశీలమ్మ భర్త మల్లి లక్ష్మప్ప	గణేష్ పూర్ శివార్	మోహన్	సిద్దప్ప	ఈశ్వరప్ప	0	0	0	0
40	26/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.26	నమ్మప్ప తం బాబు మైనర్ గార్డియన్ మొగులమ్మ	గణేష్ పూర్ శివార్	నర్సప్ప	నారాయణ	మల్లప్ప	0	0	0	0
41	26/18	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	నిహిషా బీ భర్త మహమ్మద్ షరీఫుద్దీన్	గణేష్ పూర్ శివార్	రాజప్ప	ప్రభుత్వ భూమి	నర్సప్ప	0	0	బావి	0
42	26/అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	కమ్మరావార మానిప్ప కమ్మరావార లాలప్ప	గణేష్ పూర్ శివార్	సిద్దమ్మ	స్టీ పోర్టర్	ప్రభుత్వ భూమి	0	0	1బోరు	0
43	26/అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.30	కమ్మరావార ఈరప్ప కమ్మరావార లాలప్ప	గణేష్ పూర్ శివార్	సిద్దమ్మ	స్టీ పోర్టర్	ప్రభుత్వ భూమి	0	0	0	0
44	26/8	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	లింగయ్య తండ్రి బాలయ్య	గణేష్ పూర్ శివార్	ప్రభుత్వ భూమి	సిద్దప్ప	లాలప్ప	0	0	0	0
45	26	అసైన్డ్ భూమి	ఖుష్కి	3.23	జయశ్రీ భర్త దత్తు	గణేష్ పూర్ శివార్	విఠల్	సిద్దప్ప	తిమ్మయ్య	0	0	0	0
46	26/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.08	సిద్దమ్మ భర్త నమ్మప్ప	గణేష్ పూర్ శివార్	జయశ్రీ	లాలప్ప	నర్సప్ప	0	0	0	0
47	26/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	చెన్న రత్నమ్మ భర్త హన్మంతు	గణేష్ పూర్ శివార్	తిమ్మయ్య	సిద్దప్ప	జయశ్రీ	0	0	0	0
48	26/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	చన్న రోజమ్మ భర్త చన్న శివప్ప	గణేష్ పూర్ శివార్	నర్సయ్య	జయశ్రీ	లింగయ్య	0	0	0	0
49	26/7అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	కమ్మరావార చంద్రప్ప తం రామప్ప	గణేష్ పూర్ శివార్	జోసఫ్	తిమ్మయ్య	సిద్దప్ప	0	0	0	0
50	26	అసైన్డ్ భూమి	ఖుష్కి	4.00	జి. జోసఫ్ తం నాగప్ప	గణేష్ పూర్ శివార్	జయశ్రీ	పర్వ తమ్మ	సంగప్ప	0	0	0	0
51	26/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	జయమ్మ తం బాలయ్య	గణేష్ పూర్ శివార్	సంగప్ప	జోసఫ్	దుర్గప్ప	0	0	0	0
52	26/6అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	దర్బార్ సంగమ్మ భర్త శివప్ప	గణేష్ పూర్ శివార్	దుర్గప్ప	కిష్టయ్య	హన్మయ్య	0	0	0	0
53	26/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.14	పర్వతి భర్త మాణిక్	గణేష్ పూర్ శివార్	జయమ్మ	సంగప్ప	విఠ్ఠల్	0	0	0	0
54	26	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.21	జి. విఠ్ఠల్ తం ఈరప్ప	గణేష్ పూర్ శివార్	పర్వతి	విఠ్ఠల్	జయమ్మ	0	0	0	0
			మొత్తం	34.10									
55	27/అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.30	రంగమ్మ భర్త హనుమంత్	జయ పాల్	రత్న మ్మ	రత్నప్ప	బాబు	0	0	0	0
56	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.06	సిద్దప్ప తం సిద్దప్ప	గణేష్ పూర్ శివార్	మొగు లప్ప	తత్త రమ్మ	దుర్గప్ప	0	0	0	0
57	27/12అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.12	దండు మొగులప్ప తం దండు బాలప్ప	గణేష్ పూర్ శివార్	ఎనప్ప	కిష్టప్ప	సిద్దప్ప	0	0	0	0
58	27/14అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	3.00	కమ్మరావార బాబు తం నర్సయ్య	రాజు	బాబు	కిష్టప్ప	చంద్ర రెడ్డి	0	0	0	0
59	28/అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.02	పెంటప్ప తం కీరప్ప	రాజప్ప	ప్రభుత్వ భూమి	జగన్నాథ్	శివరాజ్	0	0	0	0
60	27/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.12	దండు యేసప్ప తం బాలప్ప	గణేష్ పూర్ శివార్	ఎనప్ప	కిష్టప్ప	సిద్దప్ప	0	0	0	0
61	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.09	దిబ్బమ్మ భర్త తుక్కప్ప	సిద్దప్ప	రాజు	అంబప్ప	బాబు	0	0	0	0
62	27/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.03	సి.హెచ్. శివరాజ్ తం ఆడివప్ప	శంకుం తల	రాజప్ప	నర్సప్ప	పెంటప్ప	0	0	0	0
63	27/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.26	నర్సప్ప తం శంకరప్ప	సంగప్ప	దిబ్బమ్మ	మొగు లప్ప	చంద్ర య్య	0	0	0	0
64	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	రాజు తం మానెప్ప	గణేష్ పూర్ శివార్	దిబ్బమ్మ	మొగు లప్ప	చంద్ర య్య	0	0	0	0
65	27/4	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.02	సంగప్ప తం కీరప్ప	శివరాజ్	రాజప్ప	శివరాజ్	పెంటప్ప	0	0	0	0
66	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.01	నడిమిదొడ్డి అనిల్ తం ఏసప్ప	మొగు లప్ప	ఎల్లప్ప	శోభా శ్రీ	కిష్టప్ప	0	0	0	0
67	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.33	మంగలి పాండు తం నర్సప్ప	అంజ మ్మ	ఈశ్వ రమ్మ	జహిరా ఫ్యాతూ	మైనో ద్దీన్	0	0	0	0
68	27/11అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.02	మానెప్ప తండ్రి నమ్మప్ప	ఎల్లప్ప	ఏసప్ప	పిద్దప్ప	శోభా శ్రీ	0	0	0	0
69	27/అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.02	సి. శకుంతల భర్త ఆడివప్ప	లాలప్ప	ప్రభుత్వ భూమి	మొగప్ప	సింగప్ప	0	0	0	0
70	27/6	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.02	జగన్నాథ్ తం సింగప్ప	లాలప్ప	ప్రభుత్వ భూమి	శంకర్	పెంటప్ప	0	0	0	0
71	27/7అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.06	పెంతపెట్ట శంకర్ తం భీమప్ప	నారా యణ	లాలప్ప	జగ న్నాథ్	ప్రభుత్వ భూమి	0	0	0	0
72	27/7అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.06	నర్సప్ప తం భీమప్ప	నారా యణ	లాలప్ప	జగ న్నాథ్	ప్రభుత్వ భూమి	0	0	0	0
73	27/7అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	యం. ఈశ్వరమ్మ భర్త శంకర్	సంగప్ప	జయ పాల్	మైనో ద్దీన్	రత్న మ్మ	0	0	0	0
74	27/13అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	కళ్లి రాజు తం పెంటప్ప	ఏసప్ప	పాండు	నర్సప్ప	బాబు	0	0	0	0
75	27/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.20	హన్మప్ప తం రేవప్ప	ఈశ్వర మ్మ	జహిరా రమ్మ	జయ పాల్	అను శమ్మ	0	0	0	0
76	27/8అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.03	కళ్లి లాలప్ప తం పర్వప్ప	భాషా శ్రీ	నారా యణ	నాగ మణి	ఏశప్ప	0	0	0	0
77	27/1అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.33	యం. ఈశ్వరమ్మ భర్త శంకర్	పాండు	మైనో ద్దీన్	అంజ మ్మ	జహిరా ఫ్యాతూ	0	0	0	0
78	27/19అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.18	కె. నాగమణి భర్త నర్సప్ప	ఎల్లప్ప	నాగ మణి	సలీం	ఐం ద్రేజ్	0	0	0	0
79	27/9	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.19	సయ్యద్ భాషా సిస్తి తం సయ్యద్ చాంద్	నారా యణ	నాగ రాజు	మస్తాన	ఎల్లమ్మ	0	0	0	0
80	27/ఉ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.28	నడిమిదొడ్డి జైపాల్ తం శివప్ప	ఏశప్ప	ఐం ద్రేజ్	సర్వప్ప	జహిరా ఫ్యాతూ	0	0	0	0
81	27/ఉ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.25	జహిరాబ్యయా తండ్రి ఖాజామియా	పాండు	అంబప్ప	ఈశ్వప్ప	ముజహిద్	0	0	0	0
82	27/11అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.02	నడిమిదొడ్డి ఎల్లమ్మ భర్త చంద్రప్ప	భాషా శ్రీ	పిద్దప్ప	హన్మప్ప	ఎల్లప్ప	0	0	0	0
83	27/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.30	మంగలి ఈశ్వరమ్మ భర్త ఈశ్వప్ప	రంగా రెడ్డి	ఏసప్ప	రాజప్ప	ఈశ్వ రమ్మ	0	0	0	0
84	27/1అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.34	మంగలి అంజమ్మ తం నర్సప్ప	పాండు	జహిరా ఫ్యాతూ	ఈశ్వప్ప	మైనో ద్దీన్	0	0	0	0
85	27/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.25	బేగం బీ భర్త యండి. మోయిజుద్దీన్	హన్మప్ప	ఈశ్వ రమ్మ	అంబప్ప	జహిరా ఫ్యాతూ	0	0	0	0
86	27/8	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.03	కె. నాగప్ప తం నర్సప్ప	రంగా రెడ్డి	ఏసప్ప	రాజప్ప	ఈశ్వ రమ్మ	0	0	0	0
87	27/10	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.33	కె. నిర్మలమ్మ భర్త యూసూఫ్	రంగా రెడ్డి	ఏసప్ప	రాజప్ప	ఈశ్వ రమ్మ	0	0	0	0
			మొత్తం	46.17									
88	28/1	పట్టా	ఖుష్కి	0.14	అబ్దుల్ సలీం తం అబ్దుల్ సత్తార్	గణేష్ పూర్ శివార్	యండి ఆసిఫ్	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
89	28/1	పట్టా	ఖుష్కి	0.15	సయ్యద్ ముర్తుజా తం సయ్యద్ అబ్దుల్ సత్తార్	గణేష్ పూర్ శివార్	విశ్వ నాథం	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
90	28/1	పట్టా	ఖుష్కి	0.32	శీలాదేవి సరిత భర్త అజయ్‌కుమార్ సరిత	గణేష్ పూర్ శివార్	శీలా దేవి	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
91	28/2	పట్టా	ఖుష్కి	0.27	సయ్యద్ ముర్తుజా తం సయ్యద్ అబ్దుల్ సత్తార్	ప్రభుత్వ భూమి	శీలా దేవి	రోడ్డు	రోడ్డు	0	0	0	0
92	28/1	పట్టా	ఖుష్కి	1.18	బి. విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	గణేష్ పూర్ శివార్	శీలా దేవి	పర్వత శివార్	ప్రభుత్వ భూమి	0	0	0	0
93	28/2	పట్టా	ఖుష్కి	0.27	సయ్యద్ ముర్తుజా తం సయ్యద్ అబ్దుల్ సత్తార్	ప్రభుత్వ భూమి	శీలా దేవి	రోడ్డు	రోడ్డు	0	0	0	0
94	28/2	పట్టా	ఖుష్కి	0.06	మొహమ్మద్ ఆసిఫ్ అలీఖాన్ తం మొయిన్ అలీ	ప్రభుత్వ భూమి	శీలా దేవి	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
95	28/1	పట్టా	ఖుష్కి	1.32	సయ్యద్ ముర్తుజా తం సయ్యద్ అబ్దుల్ సత్తార్	గణేష్ పూర్ శివార్	శీలా దేవి	యండి ఆసిఫ్	వంశీకృష్ణ శివార్	0	0	0	0
96	28/2	పట్టా	ఖుష్కి	0.05	సయ్యద్ ముర్తుజా తం సయ్యద్ అబ్దుల్ సత్తార్	గణేష్ పూర్ శివార్	శీలా దేవి	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
97	28/1	పట్టా	ఖుష్కి	0.14	బి. విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	ప్రభుత్వ భూమి	ముర్తుజా	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
98	28/2	పట్టా	ఖుష్కి	0.05	బాచ్లి చంద్రకాంత్ తం గురుపాదప్ప	జయ పాల్	నర్సప్ప	రోడ్డు	రాజు	0	0	0	0
99	28/2	పట్టా	ఖుష్కి	2.05	రఫీ ఉల్లాఖాన్ తం అమానుల్లాఖాన్	రత్నమ్మ	శంకర్	రోడ్డు	శంకర్	0	0	0	0
100	28/1	పట్టా	ఖుష్కి	0.15	అబ్దుల్ అఫ్జర్ తం అబ్దుల్ అజీజ్	గౌరా క్రీన్	విశ్వ నాథం	బండి దారి	రోడ్డు	0	0	0	0
101	28/1	పట్టా	ఖుష్కి	0.14	మొహమ్మద్ ఆసిఫ్ అలీఖాన్ తం మొయిన్ అలీ	ఈశ్వర మ్మ	విశ్వ నాథం	బండి దారి	రోడ్డు	0	0	0	0
102	28/1	పట్టా	ఖుష్కి	0.15	మొహమ్మద్ ఇద్రిస్ తం మొహమ్మద్ ఫసియొద్దీన్	ఈశ్వర మ్మ	ముర్తు జా	బండి దారి	రోడ్డు	0	0	0	0
103	28/2	పట్టా	ఖుష్కి	0.05	అబ్దుల్ అహమ్మద్ తం అబ్దుల్ అజీజ్	ఈశ్వర మ్మ	లాలప్ప	రోడ్డు	నర్సప్ప	0	0	0	0
104	28/1	పట్టా	ఖుష్కి	4.37	శీలా దేవి భర్త శివరాజు	జయ పాల్	ఐం ద్రేజ్	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
			మొత్తం	15.06									
105	28/2	పట్టా	ఖుష్కి	0.03	మొహమ్మద్ ఆసిఫ్ అలీఖాన్ తం మొయిన్ అలీ	రఫీఉల్లా ఖాన్	సిటాడెల్ ఎస్టేట్	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
106	29/1	పట్టా	ఖుష్కి	3.12	తుక్కప్ప తం కల్లప్ప	నారా యణ	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	సంగప్ప	0	0	0	0
107	29/2	పట్టా	ఖుష్కి	1.05	నర్సమ్మ భర్త కల్లప్ప	సాయి కుమార్	సిటాడెల్ ఎస్టేట్	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
108	29/1	పట్టా	ఖుష్కి	3.12	నాగప్ప తం కల్లప్ప	సాయి కుమార్	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	సంగప్ప	0	0	0	0
109	29/2	పట్టా	ఖుష్కి	0.03	అబ్దుల్ సలీం తం అబ్దుల్ సత్తార్	సాయి కుమార్	సిటాడెల్ ఎస్టేట్	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
110	29/1	పట్టా	ఖుష్కి	0.19	అబ్దుల్ సలీం తం అబ్దుల్ సత్తార్	సాయి కుమార్	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	లక్ష్మప్ప	0	0	0	0
111	29/2	పట్టా	ఖుష్కి	0.03	మొహమ్మద్ ఇద్రిస్ తం మొహమ్మద్ ఫసియొద్దీన్	సాయి కుమార్	సునీత	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
112	29/2	పట్టా	ఖుష్కి	0.03	బి. విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	సుశీల	సునీత	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
113	29/1	పట్టా	ఖుష్కి	0.19	మొహమ్మద్ ఇద్రిస్ తం మొహమ్మద్ ఫసియొద్దీన్	సుశీల	సునీత	రోడ్డు	లక్ష్మప్ప	0	0	0	0
114	29/2	పట్టా	ఖుష్కి	0.03	బి. విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	సుశీల	సునీత	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
115	29/1	పట్టా	ఖుష్కి	0.29	బి. విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	సుశీల	సునీత	రోడ్డు	లక్ష్మప్ప	0	0	0	0
116	29/2	పట్టా	ఖుష్కి	0.03	అబ్దుల్ అహమద్ తం అబ్దుల్ అజీజ్	సుశీల	సిటాడెల్ ఎస్టేట్	పర్వత శివార్	లక్ష్మప్ప	0	0	0	0
117	29/1	పట్టా	ఖుష్కి	0.20	అబ్దుల్ అహమద్ తం అబ్దుల్ అజీజ్	సుశీల	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	లక్ష్మప్ప	0	0	1బోరు పైప్‌లైన్	0
118	29/ఇ	పట్టా	ఖుష్కి	4.11	యునుసొద్దీన్ తం నసీరొద్దీన్	సుశీల	సునీత	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
119	29/2అ	పట్టా	ఖుష్కి	0.27	యునుసొద్దీన్ తం నసీరొద్దీన్	విశ్వ సుందరి	సునీత	పర్వత శివార్	రోడ్డు	0	0	0	0
120	29/1	పట్టా	ఖుష్కి	3.00	యునుసొద్దీన్ తం నసీరొద్దీన్	గాయ త్రీదేవి	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	1బోరు పైప్‌లైన్	0
121	29/1అ	పట్టా	ఖుష్కి	0.39	యునుసొద్దీన్ తం నసీరొద్దీన్	గాయ త్రీదేవి	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
122	29/1అ/1	పట్టా	ఖుష్కి	0.19	మొహమ్మద్ ఆసిఫ్ అలీ ఖాన్ తం మొయిన్ అలీ	శివ రాజ్	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
123	29/1అ	పట్టా	ఖుష్కి	3.11	శివరాజ్ తం కళ్ళప్ప	అశోక్	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
124	29/1	పట్టా	ఖుష్కి	0.29	బి.విశ్వసుందరి భర్త బి. చంద్రకాంత్	సంగప్ప	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	0	0
125	29/1అ1	పట్టా	ఖుష్కి	0.35	మల్లి సావిత్రమ్మ భర్త శామప్ప	సునీత	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	1బోరు	0
126	29/1అ2	పట్టా	ఖుష్కి	0.35	చింతల సరిత భర్త జగన్నాథ్ రెడ్డి	విశ్వ సుందరి	సిటాడెల్ ఎస్టేట్	రోడ్డు	ప్రభుత్వ భూమి	0	0	1బోరు	0
			మొత్తం	25.20									
127	30/5	అసైన్డ్ భూమి	ఖుష్కి	5.04	లక్ష్మప్ప తం బాగప్ప	పర్వప్ప	కిష్టప్ప	సాయి కుమార్	రత్నమ్మ	0	0	0	0
128	30/13	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	పుల్ర లక్ష్మప్ప తం హనుమప్ప	ప్రభుత్వ భూమి	బండి దారి	ప్రభుత్వ భూమి	నారా యణ	0	0	0	0
129	30/4అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.17	దండు జయరాజ్ తం దండు సంగప్ప	సంగప్ప	ప్రతాప్ రెడ్డి	లక్ష్మప్ప	డేవిడ్	0	0	0	0
130	30/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.16	దండు పవన్‌కుమార్ తం దండు సామేల్	సంగప్ప	ప్రతాప్ రెడ్డి	లక్ష్మప్ప	డేవిడ్	0	0	0	0
131	30/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.16	గోవింద్ తం దండు అంతప్ప	సంగప్ప	ప్రతాప్ రెడ్డి	లక్ష్మప్ప	డేవిడ్	0	0	0	0
132	30/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	దేవిడ్ తం హనుమయ్య	ప్రభుత్వ భూమి	సవిత	ప్రభుత్వ భూమి	మౌలాన బీ	0	0	0	0
133	30/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.09	దండు యేసప్ప తం గండప్ప	సంగప్ప	ప్రతాప్ రెడ్డి	లక్ష్మప్ప	డేవిడ్	0	0	0	0
134	30/1/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	వినోదమ్మ భర్త శంకర్	ప్రభుత్వ భూమి	బండి దారి	ప్రభుత్వ భూమి	నారా యణ	0	0	0	0
135	30/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	సంగప్ప తం సిద్దప్ప	ప్రభుత్వ భూమి	శివ రాజ్	శివ రాజ్	ప్రభుత్వ భూమి	0	0	0	0
136	30/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.10	శివప్ప తం సిద్దప్ప	కిష్టప్ప	జగన్నాథ్ రెడ్డి	లక్ష్మప్ప	డేవిడ్	0	0	0	0
137	30/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.01	మల్లి సావిత్రమ్మ భర్త శామప్ప	ప్రభుత్వ భూమి	శివ రాజ్	సంగప్ప	ప్రభుత్వ భూమి	0	0	0	0
			మొత్తం	15.13									
138	31/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	శ్రీరప్ప తం బాలయ్య	శ్రీకాంత్	అబ్బప్ప	ఆయప్ప	నమ్మప్ప	0	0	0	0
139	31/9	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	బిసాతా బీ తం మహమ్మద్ షరీఫుద్దీన్	హనీఫ్	అజీజ్ మియా	మౌలానా	శివరాజ్	0	0	0	0
140	31/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	శ్రీపతి తం బాబుగొండ	కిష్టప్ప	శంక రమ్మ	అబ్బప్ప	జయ పాల్	0	0	0	0
141	31/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.14	జయప్ప తం బాలయ్య	కిష్టప్ప	శంక రమ్మ	అబ్బప్ప	జయ పాల్	0	0	0	0
142	31/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	సంగప్ప తం నమ్మప్ప	కిష్టప్ప	శంక రమ్మ	అబ్బప్ప	జయ పాల్	0	0	0	0
143	31/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	అంజమ్మ భర్త గణప్ప	కిష్టప్ప	శంక రమ్మ	అబ్బప్ప	జయ పాల్	0	0	0	0
144	31/7అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	మల్లి సావిత్రమ్మ భర్త శామప్ప	పార్వమ్మ	బాబు	హనీఫ్	లింగ రెడ్డి	0	0	0	0
145	31/అ2	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	నమ్మప్ప తం బాగయ్య	శంక రమ్మ	లక్ష్మప్ప	సంగ ప్ప	యూద ప్ప	0	0	0	0
146	31/అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	శంకరమ్మ భర్త లింగయ్య	నమ్మ ప్ప	లక్ష్మప్ప	యూద ప్ప	సంగ ప్ప	0	0	0	0
147	31/6అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	బాయికాడి పోచమ్మ భర్త నర్సయ్య	లాలప్ప	కిష్టప్ప	శ్రీకప్ప	సంగ ప్ప	0	0	0	0
148	31/3అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.14	యూదప్ప తం మారుతి	కిష్టప్ప	శంక రప్ప	అంజ మ్మ	జయ పాల్	0	0	0	0
149	31/10/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	మౌలానా బీ భర్త బాబుమియా	శిరోజ్ ద్దీన్	హనీఫ్	హనీఫ్	అజీ జ్మియా	0	0	0	0
150	31/1/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.07	కె. నాగమణి భర్త నర్సప్ప	శంకర్	శ్రీకాంత్	నమ్మప్ప	లాలప్ప	0	0	0	0
151	31/5	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	పుల్ర లాలమ్మ భర్త లాలయ్య	లక్ష్మప్ప	సంగప్ప	ఆయప్ప	శ్రీకాంత్	0	0	0	0
152	31/7	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	సంగప్ప తం సిద్దప్ప	పార్వమ్మ	బాబు	హనీఫ్	సింగా రెడ్డి	0	0	0	0
153	31/12	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	శిరాజ్ తం ఖాజామియా	మౌలానా	శిరాజ్	అజీ జ్మియా	శిరోజ్ ద్దీన్	0	0	0	0
154	31/4అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.13	ఏసప్ప తం బాలప్ప	యూద ప్ప	లాల మ్మ	ఏసప్ప	లాల మ్మ	0	0	0	0
155	31/8	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	హనీఫ్ తం ఖాజామియా	పార్వమ్మ	శర్ల ప్ప	సంగ ప్ప	శిరోజ్ ద్దీన్	0	0	0	0
156	31/6అ1	అసైన్డ్ భూమి	ఖుష్కి	2.00	జంగిలి సుశీలమ్మ భర్త ఆడివప్ప	బాబు	లాల మ్మ	శర్ల ప్ప	శిరోజ్ ద్దీన్	0	0	0	0
157	31/6అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.20	బాబు తం సింగయ్య	బాబు	లాల మ్మ	శర్ల ప్ప	శిరోజ్ ద్దీన్	0	0	0	0
158	31/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.00	జంగిలి కమలమ్మ భర్త లక్ష్మప్ప	నమ్మప్ప	ఏసప్ప	శంక రమ్మ	సంగ ప్ప	0	0	0	0
159	31/2అ	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.01	జంగిలి కమలమ్మ భర్త లక్ష్మప్ప	నమ్మప్ప	ఏసప్ప	శంక రమ్మ	సంగ ప్ప	0	0	0	0
160	31/11	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.08	అజీజ్‌మియా తం ఖాజామియా	శిరాజ్	మౌలానా	శిరోజ్ ద్దీన్	హనీఫ్	0	0	0	0
			మొత్తం	32.21									
161	32/3/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.26	నర్సప్ప తం తుక్కప్ప	ప్రభుత్వ భూమి	మన్నప్ప	ప్రభుత్వ భూమి	లాలప్ప	0	0	0	0
162	32/3/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.27	మనప్ప తం తుక్కప్ప	నర్సప్ప	ప్రభుత్వ భూమి	నర్సప్ప	ప్రభుత్వ భూమి	0	0	0	0
163	32/2/1	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.33	నడిమిదొడ్డి అంజమ్మ భర్త నడిమిదొడ్డి తుక్కప్ప	ప్రభుత్వ భూమి	సత్యమ్మ	ప్రభుత్వ భూమి	పోలప్ప	0	0	0	0
164	32/2/2	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.33	నడిమిదొడ్డి లక్ష్మప్ప తం ఆడివయ్య	ప్రభుత్వ భూమి	సత్యమ్మ	ప్రభుత్వ భూమి	పోలప్ప	0	0	0	0
165	32/2/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	0.34	నడిమిదొడ్డి భాస్కర్ తం బీదప్ప	ప్రభుత్వ భూమి	సత్యమ్మ	ప్రభుత్వ భూమి	పోలప్ప	0	0	0	0
166	32/4	అసైన్డ్ భూమి	ఖుష్కి	3.38	సత్యమ్మ భర్త నమ్మప్ప	లాలప్ప	ప్రభుత్వ భూమి	నర్సప్ప	ప్రభుత్వ భూమి	0	0	0	0
167	32/3/3	అసైన్డ్ భూమి	ఖుష్కి	1.27	లాలప్ప తం తుక్కప్ప	నర్సప్ప	పోలప్ప	కిష్టప్ప	ప్రభుత్వ భూమి	0	0	0	0
			మొత్తం	11.18									
168	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	3బోర్లు పైప్‌లైన్	0
169	33/[illegible]	పట్టా	ఖుష్కి	3.39	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
170	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	సిద్దాపూర్ గంగమ్మ భర్త చంద్రప్ప	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
171	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.18	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
172	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.16	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
173	33/[illegible]	పట్టా	ఖుష్కి	0.39	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
174	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.20	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
175	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.18	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	ప్రభుత్వ భూమి	శోభా రాణి	0	0	0	0
176	33/[illegible]	పట్టా	ఖుష్కి	11.12	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	ప్రభుత్వ భూమి	శోభా రాణి	0	0	0	0
177	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	తులశారాం తం లాల్గొండ	శోభా రాణి	బండి దారి	ఆడి వప్ప	శోభా రాణి	0	0	0	0
178	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	మానిశప్ప తం లాలప్ప	శోభా రాణి	బండి దారి	దేవేంద రేఖప్ప	శోభా రాణి	0	0	0	0
179	33/[illegible]	పట్టా	ఖుష్కి	0.20	ఆడివప్ప తం శివప్ప	శోభా రాణి	బండి దారి	ఆడి వప్ప	శోభా రాణి	0	0	1బోర్ పైప్‌లైన్	0
180	33/[illegible]	పట్టా	ఖుష్కి	0.20	ఆడివప్ప తం శివప్ప	శోభా రాణి	బండి దారి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
181	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	ఆడివప్ప తం శివప్ప	శోభా రాణి	బండి దారి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
182	33/[illegible]	పట్టా	ఖుష్కి	0.20	ఆడివప్ప తం శివప్ప	శోభా రాణి	బండి దారి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
183	33/[illegible]	పట్టా	ఖుష్కి	0.20	ఆడివప్ప తం శివప్ప	శోభా రాణి	బండి దారి	ఆడి వప్ప	శోభా రాణి	0	0	1బోర్ పైప్‌లైన్	0
184	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	దేవేంద్రప్ప తం లాల్గొండ	ఆడివ ప్ప	బండి దారి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
185	33/[illegible]	పట్టా	ఖుష్కి	3.12	శరణమ్మ భర్త సంపత్‌కుమార్	శోభా రాణి	శోభా రాణి	ప్రభుత్వ భూమి	శోభా రాణి	0	0	0	0
186	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
187	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.18	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
188	33/[illegible]	పట్టా	ఖుష్కి	1.00	యం. శోభారాణి భర్త రాఘవరెడ్డి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	శోభా రాణి	0	0	0	0
			మొత్తం	36.34									
189	34/7	పట్టా	ఖుష్కి	1.26	యం. రాఘవరెడ్డి తం మల్లారెడ్డి	శికం	రంజిత్ దాస్	శోభా రాణి	వరాయి	0	0	0	0
190	34/1	పట్టా	ఖుష్కి	5.12	యం.వి. రఫీక్ తం దావాసాబ్	శికం	సౌంద ర్య	శోభా రాణి	వరాయి	0	0	0	0
191	34/3	పట్టా	ఖుష్కి	1.11	శరీఫ్ మియా తం చోటుమియా	శికం	సౌంద ర్య	శోభా రాణి	వరాయి	0	0	0	0
192	34/6	పట్టా	ఖుష్కి	4.00	యం. రాఘవరెడ్డి తం మల్లారెడ్డి	శికం	కిష్టయ్య	శోభా రాణి	వరాయి	0	0	0	0
193	34/5	పట్టా	ఖుష్కి	1.20	కోతాబాద్ బాయజీమియా తం బాజుమియా	శికం	కిష్టయ్య	శోభా రాణి	వరాయి	0	0	0	0
194	34/1అ	పట్టా	ఖుష్కి	0.25	కోతాబాద్ బాయజీమియా తం బాజుమియా	శికం	కిష్టయ్య	శోభా రాణి	వరాయి	0	0	బావి	0
195	34/[illegible]	పట్టా	ఖుష్కి	0.08	రజాక్ మియా తం కౌసర్ అలీ	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
196	34	పట్టా	ఖుష్కి	3.00	కోతాబాద్ పర్వీన్‌బీ భర్త చోటుమియా	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
197	[illegible]	పట్టా	ఖుష్కి	0.10	ఇస్మాయిల్‌సాబ్ తం మహబూబ్‌సాబ్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
198	[illegible]	పట్టా	ఖుష్కి	0.08	యండి.షరీఫ్ తం యండి. మహబూబ్‌సాబ్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
199	[illegible]	పట్టా	ఖుష్కి	0.016	మొహమ్మద్ జబ్బార్ తం మహబోద్దీన్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
200	[illegible]	పట్టా	ఖుష్కి	0.08	దావోజాలి ఏజాజ పాష తం ఖాసిం అలీ	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
201	[illegible]	పట్టా	ఖుష్కి	0.016	దబదబే సత్తార్ మియా తం మొయినోద్దీన్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
202	[illegible]	పట్టా	ఖుష్కి	0.016	మొహమ్మద్ రఫీయోద్దీన్ తం మొహమ్మద్ మైనోద్దీన్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
203	[illegible]	పట్టా	ఖుష్కి	0.016	దావావాలే ఖాజామియా తం దావావాలే మైనోద్దీన్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
204	[illegible]	పట్టా	ఖుష్కి	0.016	మొహమ్మద్ బోతేమియా తం మొహమ్మద్ మైనోద్దీన్	శికం	రేవణ ప్ప	శోభా రాణి	వరాయి	0	0	0	0
205	34/అ2/2	పట్టా	ఖుష్కి	0.08	మొహమ్మద్ మొక్తార్ తం సర్దార్	శికం	శరవ మ్మ	శోభా రాణి	వరాయి	0	0		0
206	34/అ2	పట్టా	ఖుష్కి	5.12	ఫర్జాన బేగం భర్త గఫూర్ అలీ	శికం	శరవ మ్మ	శోభా రాణి	వరాయి	0	0	1బోరు పైప్‌లైన్	0
207	34/అ4	పట్టా	ఖుష్కి	1.20	కుత్తబాద్ సబేర బేగం భర్త హమీద్ మియా	శికం	వరాయి	శోభా రాణి	వరాయి	0	0	0	0
208	34/అ1	పట్టా	ఖుష్కి	1.10	సంగం వలే జైనబి భర్త సంగం వలే ఇస్మాయిల్	శికం	వరాయి	శోభా రాణి	వరాయి	0	0	0	0
209	34/అ	పట్టా	ఖుష్కి	0.25	కుత్తబాద్ సబేర బేగం భర్త హమీద్ మియా	శికం	వరాయి	శోభా రాణి	వరాయి	0	0	0	0
210	34/అ3	పట్టా	ఖుష్కి	5.00	యం. రాఘవరెడ్డి తం మల్లారెడ్డి	శికం	వరాయి	శోభా రాణి	వరాయి	0	0	0	0
			మొత్తం	32.11									
211	36/అ1	పట్టా	ఖుష్కి	9.16	అంబదాస్ తం నారాయణ	రాఘవ రెడ్డి	ప్రతాప్ రెడ్డి	విద్యాధర్	వరాయి	0	0	0	0
212	36/అ1	పట్టా	ఖుష్కి	4.16	ఆవటి చంద్రయ్య తం నారాయణ	రాఘవ రెడ్డి	పెంట రెడ్డి	సిరాజ్	వరాయి	0	0	0	0
213	36/అ	పట్టా	ఖుష్కి	1.00	జాన్ వెస్లీ తం మనిశప్ప	రశీద్	ముస్తఫా జీ	బాబు	వరాయి	0	0	0	0
214	36/1/1	పట్టా	ఖుష్కి	6.36	ఆవటి తిప్పయ్య తం నారాయణ	రజాక్	నాగరాజు	రాయుడు	వరాయి	0	0	0	0
215	36/2	పట్టా	ఖుష్కి	2.20	తమ్మలి ద్రౌపది భర్త తమ్మలి రవప్ప	అర్షద్	కిష్టప్ప	రూప్ కమల్	వరాయి	0	0	1బోరు పైప్‌లైన్	0
216	36/1/2	పట్టా	ఖుష్కి	2.20	శరణమ్మ భర్త రాజప్ప	రాఘవ రెడ్డి	అబ్బప్ప	ఏసప్ప	వరాయి	0	0	0	0
217	36/1/2	పట్టా	ఖుష్కి	2.00	ముసిపోటిల్ అనిత భర్త రాజాంరెడ్డి	ఐలిల్ సాబ్	సతీ ఫ్య	జయ పాల్రెడ్డి	వరాయి	0	0	1బోరు	0
218	36/[illegible]	పట్టా	ఖుష్కి	3.00	మండల నృపతిరెడ్డి భర్త మండల సంజీవరెడ్డి	ఫర్జానా బేగం	నాగి రెడ్డి	పుల్లప్ప	వరాయి	0	0	1బోరు పైప్‌లైన్	0
			మొత్తం	31.28									

(మిగతా 8వ పేజీలో...)

ఇక తెలంగాణ కూడా 'సారథి'లో భాగమే

సారథి పరివాహన్ పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం



సారథి పరివాహన్ పోర్టల్ ప్రారంభోత్సవంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

బొల్లారం: దేశవ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, నవరణల ప్రక్రియను ఏకీకృతం చేసే సారథిలో తెలంగాణ కూడా ఇక భాగం కాబోతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుమలగిరిలోని ఆర్టీఏ నార్త్‌జోన్ కార్యాలయంలో సారథి పరివాహన్ పోర్టల్, ఆధునీకరించిన ఆర్టీఏ కార్యాలయాన్ని అధికారులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. అగ్నివీర్‌లకు లైసెన్స్‌లతో పాటు హెల్మెట్‌లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రవాణాశాఖను ఫెడరల్ సిస్టంలో కేంద్రం, రాష్ట్రం కలిసి సమన్వయంతో నడుపుతున్నాయని పేర్కొన్నారు. సారథి పరివాహన్ పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, దేశంలో ఇప్పటికే 28 రాష్ట్రాలు 'సారథి'అమలు చేస్తున్నాయని వెల్లడించారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకొని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్‌గా సారథి పోర్టల్‌ను తిరుమలగిరిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, రవాణాశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, కంటోన్మెంట్ సీఈవో మధుకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ చైర్మన్‌గా అతుల్ జైన్



అతుల్ జైన్‌ను సన్మానిస్తున్న ఈఎన్సీ అనిల్‌కుమార్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ అతుల్ జైన్.. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్‌గా అదనపు బాధ్యతపై నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే 5 నుంచి 3 నెలల పాటు ఈ అదనపు బాధ్యతల్లో ఆయన కొనసాగనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ జి.అనిల్‌కుమార్ బుధవారం జలసౌధలో అతుల్ జైన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అంతర్రాష్ట్ర జల విభాగం ఎస్ఈ ఎస్.విజయ్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీఏకు హైకోర్టులో ఊరట

- సింగిల్ జడ్జి ఉత్తర్వులపై ఏసీజే ధర్మాసనం స్టే



సాక్షి, హైదరాబాద్: రోజువారీ ఖర్చులు, వేతనాలు తప్ప ఇతర నిధుల వినియోగంపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)కు హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే ఇస్తూ ఏసీజే ధర్మాసనం మధ్యంతర ఆదేశాలిచ్చింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని, దీనిపై సీబీఐ దర్యాప్తు చేయించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ.. హైకోర్టులో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. రోజువారీ ఖర్చులు, వేతనాలు తప్ప ఇతర నిధుల వినియోగంపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని హెచ్‌సీఏను ఆదేశించారు. దీన్ని సవాల్ చేస్తూ హెచ్‌సీఏ అప్పీల్ దాఖలు చేసింది. ఈ అప్పీల్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలుపుదల చేసింది.

రూ.442 కోట్లతో ఎస్ఎల్‌బీసీ హైలెవల్ కాల్వ లైనింగ్

- పరిపాలనాపరమైన అనుమతుల జారీ

సాక్షి, హైదరాబాద్: ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఏఎంఆర్ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టు హైలెవల్ ప్రధాన కాల్వకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులను రూ.442 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేశారు. ఈమేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వను 23.5 కిలోమీటర్ల నుంచి 136.15 కిలోమీటర్ల వరకు లైనింగ్ చేయడానికి అనుమతించారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 1983లో 42 ఏళ్ల క్రితం ఈ కాల్వను నిర్మించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కరించడంలో భాగంగా 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 516 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేందుకు పుట్టంగండి వద్ద పంప్‌హౌస్ నిర్మించి కాల్వను తవ్వారు. మెయిన్ కాల్వ సిమెంట్ పనులు త్వరగా పూర్తి చేసి ఎక్కువ ఆయకట్టును అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

కాలేజీల నిజనిర్ధారణ కమిటీ తనిఖీలు పూర్తి

కేపీహెచ్‌బీకాలనీ (హైదరాబాద్): ఏటా అఫిలియేషన్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే నిజ నిర్ధారణ కమిటీ తనిఖీలు ముగిశాయి. ఈ విద్యా సంవత్సరం జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని 133 ఇంజనీరింగ్, 71 ఫార్మసీ, 6 ఎంబీఏ అఫిలియేటెడ్, అటానమస్ కళాశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ఏప్రిల్ 16న ప్రారంభమై బుధవారంతో విజయవంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు. నివేదికలను పరిశీలించిన తరువాత అర్హత పొందిన కళాశాలలకు అనుబంధంగా మంజూరు చేయనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు తెలిపారు. తనిఖీలను అఫిలియేటెడ్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఎస్.తార కల్యాణి, అటానమస్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్రారెడ్డి సమన్వయంతో నిర్వహించామని ఆయన వెల్లడించారు.

'గుట్ట' ఆలయ సన్నిధిలో బాలిక అనుమానాస్పద మృతి



ఆలయ కల్యాణకట్ట సమీపంలో మృతిచెందిన గుర్తుతెలియని బాలిక

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కొండకు దిగువన ఉన్న కల్యాణ కట్ట సమీపంలో బుధవారం గుర్తుతెలియని బాలిక అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఆలయ ఆధ్యాత్మిక వాడలోని కల్యాణకట్ట వద్ద మెట్ల పక్కన ఉన్న స్థలంలో సుమారు పది సంవత్సరాల బాలిక మృతి చెంది ఉంది. గత వారం రోజుల నుంచి ఆ బాలిక తన తల్లిదండ్రులతో కలిసి కల్యాణకట్ట సమీపంలోనే ఉంటోందని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చెబుతున్నారు. బుధవారం ఉదయం 7 గంటల సమయంలో బాలిక పడిపోయిందని గమనించిన స్థానికులు వెళ్లి చూడగా అప్పటికే మృతిచెందింది. వెంటనే ఆలయాధికారులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై ఉదయ్ కిరణ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలిక తల్లిదండ్రులు అక్కడ కనిపించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారు ఎక్కడికెళ్లారు అనే విషయాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

(...7వ పేజీ తరువాయి)

219	38/అ/ఎ	పట్టా	ఖుష్కి	3.00	పండిత్ విక్రాంత్ తం చంద్రప్ప	తొఘా రాజి	సైదప్	[illegible] ప్రకాష్	అంజ దాన్	0	0	2బోర్లు	0
220	[illegible]	పట్టా	ఖుష్కి	1.07	కె. వందన భర్త మహేందర్	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
221	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	[illegible] తం పండిత్	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
222	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible] తం ఎనప్ప	తొఘా రాజి	[illegible]	[illegible]	పెంట య్య	0	0	1బోరు బావి	0
223	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	పుత్ర సురేశ్ తం ఎనప్ప	తొఘా రాజి	[illegible]	[illegible]	పెంట య్య	0	0	1బోరు బావి	0
224	[illegible]	పట్టా	ఖుష్కి	2.03	పుత్ర రాములు తం జాజప్ప	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	1బోరు పైప్‌లైన్	0
225	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	[illegible] తం నర్సయ్య	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
226	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	పండిత్ విక్రాంత్ తం చంద్రప్ప	తొఘా రాజి	[illegible] రెడ్డి	[illegible]	[illegible]	0	0	1బోరు పైప్‌లైన్	0
227	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible]	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
228	[illegible]	పట్టా	ఖుష్కి	0.04	[illegible]	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	1బోరు పైప్‌లైన్	0
229	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	పుత్ర సునీల్ తం [illegible]	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
230	[illegible]	పట్టా	ఖుష్కి	1.36	[illegible] రెడ్డి తం [illegible] రెడ్డి	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible] రెడ్డి	0	0	2బోర్లు	0
231	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible] భర్త ఎనప్ప	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
232	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible] భర్త ఎనప్ప	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
233	[illegible]	పట్టా	ఖుష్కి	1.00	[illegible] భర్త [illegible]	తొఘా రాజి	[illegible]	[illegible]	పెంట య్య	0	0	0	0
234	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible] తం [illegible]	తొఘా రాజి	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0
235	[illegible]	పట్టా	ఖుష్కి	2.00	[illegible]	తొఘా	[illegible]	[illegible]	[illegible]	0	0	0	0

(మిగతా 9వ పేజీలో...)

పిచ్చికుక్కల స్వైర విహారం

- 13 మందికి గాయాలు



శాయంపేట: హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో బుధవారం పిచ్చికుక్కలు స్వైర విహారం చేసి 13 మందిని గాయపరిచాయి. గ్రామంలోని దళిత కాలనీకి చెందిన గూడెల్లి భద్రమ్మ, బొచ్చు సారమ్మ, మామిడి రవి, తెప్ప సుమలత, బండ మల్లయ్య, మామిడి పూర్ణికతోపాటు మరో ఏడుగురిని పిచ్చికుక్కలు కరిచాయి. వారిలో గూడెల్లి భద్రమ్మ, బొచ్చు సారమ్మల చేతులు, కాళ్లు, తలపై తీవ్రంగా గాయపరచడంతో స్థానికులు 108 వాహనంలో పరకాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడినుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మిగతా వారు ప్రైవేట్ వాహనంలో పరకాల ఏరియా ఆస్పత్రికి వెళ్లారు. గ్రామంలో చికెన్ వ్యాపారులు వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేయడంతో.. వాటిని తిన్న కుక్కలు మనుషులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు.

జిల్లా : సంగారెడ్డి మండలం : న్యాల్కల్ గ్రామం : గణేష్‌పూర్

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	రకం		సేకరణ కొరకు ప్రతిపాదించిన విస్తీర్ణం	ప్రయోజనం గల వ్యక్తి పేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు		నిర్మాణాలు		రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
1	77/	పట్టా	ఖుష్కి	0.23	మదన్‌మోహన్ రాజు తం అంజయ్యరాజు	ప్రభుత్వ భూమి	మామిడి శివారు		శశోల్ శివార్	0	0	0	0	
2	77/	పట్టా	ఖుష్కి	0.23	శివరాం రాజు తం విశ్వనాథ్ రాజు	ప్రభుత్వ భూమి	మామిడి శివారు		శశోల్ శివార్	0	0	0	0	
			మొత్తం	1.06										
			మొత్తం	1.06										

భూసేకరణ చట్టం–30/2013 లోని సెక్షన్ 15ను అనుసరించి, ప్రాథమిక ప్రకటనలో ఉన్న భూములకు సంబంధించిన వ్యక్తుల అభ్యంతరాలను విని విచారణ జరిపిన పిదపనే, ఈ ప్రకటనను జారీ చేయడమైనది. ఈ భూసేకరణ ప్రక్రియ వల్ల ఎవరూ నిర్వాసితులు కావడం లేదు.

భూసేకరణలో తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, రాతి ఫలక మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షంలో వాటిని సేకరించడం జరుగుతుంది. లేనిచో సేకరించబడవు.

భూసేకరణ చేయుచున్న పైభూముల యొక్క ప్లాను భూసేకరణ అధికారి/ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ నిమ్జ్ ప్రాజెక్ట్ జహీరాబాద్ వారి కార్యాలయములో ఏదైనా పని దినము నాడు పని వేళలో చూసుకోవచ్చును.

సం/– తహశీల్దార్ న్యాల్కల్ | సం/– ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (ఎల్‌ఏ)–నిమ్జ్ జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా | సం/– అదనపు కలెక్టర్ సంగారెడ్డి జిల్లా | సం/– కలెక్టర్ సంగారెడ్డి జిల్లా

DIPR R.O.No.61/LA/PP/ADVT/AGENCY/2025-26

క్లుప్తంగా...

త్వరలో గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు

- మేడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే'సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని... ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు–2025ను త్వరలో తీసుకొస్తామన్నారు.

తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం కార్యవర్గం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గుడిమళ్ల సందీప్ కుమార్, కార్యదర్శిగా రావుల విద్యాసాగర్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యానశాఖ చరిత్రలో తొలిసారిగా.. రాష్ట్ర స్థాయి ఉద్యాన అధికారుల సంఘం ఎన్నికలు బుధవారం నాంపల్లిలోని టీజీవో భవనంలో జరిగాయి. రాష్ట్ర టీజీవో సంఘ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో పి.శ్రీరామ్‌రెడ్డి ఎన్నికల అధికారిగా, శ్రీనిష్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 155 మంది ఉద్యాన అధికారులు ఈ ఎన్నికల్లో పాల్గొనగా, ఏకాభిప్రాయంతో సంఘంలోని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సంఘం సహాయ అధ్యక్షునిగా పి.అనంత్‌రెడ్డి, కోశాధికారిగా జి.జలంధర్, మహిళా అధ్యక్షురాలిగా అనిత శ్రీ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత కొత్తగా ఎన్నికైన నాయకులు ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషాను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఉద్యాన పంటల సాగు ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఉద్యాన అధికారుల పోస్టులను రెట్టింపు చేయాలన్నారు. ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులను సృష్టించాలని, అధికారులకు వాహన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రమశక్తి అవార్డుల జాబితా విడుదల

- ఇందులో 11 సంస్థలకు, 37 మందికి వ్యక్తిగత అవార్డులు

సాక్షి, హైదరాబాద్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న శ్రమశక్తి అవార్డుల జాబితా బుధవారం విడుదలైంది. సంస్థలకు, వ్యక్తిగత కేటగిరీలో ఈ అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 11 సంస్థలతో పాటు 37 మందికి వ్యక్తిగత కేటగిరీలో అవార్డులు ప్రకటించింది. అయితే ఈ జాబితాపై కార్మిక సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐఎన్టీయూసీకి ఏకంగా 23 అవార్డులు ప్రకటించారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఒక సంఘానికి, మరికొన్నింటిని ఇతర కార్మిక సంఘాలకు కేటాయించారు. అయితే ఈ జాబితాలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సంఘాలు లేకపోవడం గమనార్హం. అలాగే ఇతర జాతీయ పార్టీలకు చెందిన ప్రధాన కార్మిక సంఘాలకు అవకాశం దక్కకపోవడంతో కార్మిక వర్గాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీస అర్హతలు లేని కొందరికి అవార్డులు ఇచ్చారని, మరి కొందరికి అధికారుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం అవార్డులు ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అవార్డుల జాబితా రూపకల్పనకు విచారణ చేపట్టాలని వేద కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.


మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో షాక్

సాక్షి, న్యూఢిల్లీ: సినీ నటుడు మంచు మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో విచారణ నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు వేసిన పిటిషన్‌లో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. శుక్రవారం విచారణాధికారి ముందు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టంచేసింది. మోహన్‌బాబు పిటిషన్‌ను జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం మరోసారి విచారించింది. టీడీపీ ప్రభుత్వం తమ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని 2019 మార్చి 22న తిరుపతి–మదనపల్లె జాతీయ రహదారిపై మోహన్‌బాబు కుటుంబం అనుమతి తీసుకోకుండా ధర్నా చేసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ధర్నా సమయంలో మోహన్‌బాబు అక్కడ ఉన్నారు కదా? అని న్యాయవాది గోయల్‌ని జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఆయన కాలేజీ నడుపుతున్నారని, తనకు 75 ఏళ్లని, ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల నియమావళి వర్తించదని గోయల్ వాదించారు.

కర్రి గుట్టలపై బేస్ క్యాంప్!

గుట్టలపై జాతీయ జెండాను ఎగురవేసిన జవాను

- హెలికాప్టర్ ద్వారా సామగ్రి చేరవేత.. రాత్రీ పగలు పహారా
- ఆపరేషన్‌లో పాల్గొంటున్న బలగాల మధ్య సమన్వయ లోపం !
- శాంతి చర్చల డిమాండ్లపై భగ్గుమన్న ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్‌శర్మ



ల్యాండ్ అవుతున్న హెలికాప్టర్



జాతీయ జెండాతో జవాన్



గుట్టలపై జవాన్లు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: కర్రి గుట్టలపై భద్రతా దళాలు బేస్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఆపరేషన్‌లో భాగంగా గుట్టలపైకి చేరుకున్నాక, ఓ జవాన్ అక్కడ జాతీయ జెండాను ఎగురవేయడం ఇందుకు బలం చేకూరుస్తోంది. తెలంగాణ కమిటీ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సెంట్రల్ రీజనల్ బ్యూరోలతోపాటు పీఎల్‌జీఏ కంపెనీ–1కు చెందిన మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో ఏప్రిల్ 21 సాయంత్రం కర్రి గుట్టలు బచావో ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎట్టకేలకు ఏప్రిల్ 28, 29 తేదీల్లో గుట్టలపైకి చేరుకున్నాయి. వారు పహారా కాసేందుకు అవసరమైన సామగ్రిని హెలికాప్టర్ ద్వారా చేరవేశారు. దీంతో కర్రి గుట్టలపై ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్‌ఓబీ)ని భద్రతా దళాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఈ మేరకు కర్రి గుట్టలపై త్రివర్ణ పతాకం పట్టుకొని నడుస్తున్న జవాన్‌తోపాటు బేస్ ఏర్పాటు, కూంబింగ్‌కు సంబంధించిన వీడియోలు బుధవారం వెలుగు చూశాయి.

రాత్రీపగలు పహారా..

ఆపరేషన్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు కర్రి గుట్టలపై మావోయిస్టుల అలజడి లేదు. సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలు, నీటి వనరులతోపాటు మావోలు ఏర్పాటు చేసుకున్న బంకర్లు ఇక్కడ విరివిగా ఉన్నట్టు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. దీంతో తమ అధీనంలోకి తెచ్చుకున్న ప్రాంతంలోకి తిరిగి మావోయిస్టులు రాకుండా ఉండేందుకు ఇక్కడ ఎఫ్ఓబీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తోంది. తద్వారా రాత్రీ పగలు పహారా కాసేందుకు అవకాశం చిక్కుతుంది. ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడిన తర్వాత మరిన్ని దళాలను కొండపైకి రప్పించి, క్రమక్రమంగా ఈ గుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకోవాలనేది భద్రతా దళాల వ్యూహంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంపై పూర్తి స్థాయిలో పట్టు చిక్కేవరకు వాయుసేవలను ఉపయోగించుకోనున్నారు. అంతేకాదు.. ప్రస్తుతం ఏర్పాటవుతున్న ఎఫ్‌వోబీలు, భవిష్యత్‌లో రాబోయే క్యాంపులకు అవసరమైన జవాన్ల కోసం అదనపు బలగాలను కూడా ఇక్కడకు రప్పిస్తున్నట్టు తెలుస్తోంది. గెరిల్లా యుద్ధతంత్రంలో ఆరితేరిన మావోయిస్టులు ఒక వైపు, జంగిల్ వార్‌ఫేర్‌లో శిక్షణ పొందిన భద్రతా దళాలు మరోవైపు అతి సమీపంలో మకాం వేయడంతో కర్రి గుట్టలపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

సమన్వయ లోపం !


ఈ ఆపరేషన్‌లో పాల్గొనేందుకు తెలంగాణ నుంచి స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ దళాలు, మహారాష్ట్ర నుంచి సీ –60 కమాండోలు, ఒడిశా నుంచి స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ దళాలు కర్రి గుట్టల ప్రాంతానికి చేరుకున్నట్టు సమాచారం. అయితే ఈ ఆపరేషన్‌ను పూర్తిగా తమ బలగాలైన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, ఎస్‌టీఎఫ్‌లతోపాటు సీఆర్‌పీఎఫ్ సహకారంతో చేస్తామని ఛత్తీస్‌గఢ్ పోలీసులు చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర సరిహద్దులకే పరిమితమైన తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా ప్రత్యేక బలగాలు తిరుగు ప్రయాణం అయ్యాయనే ప్రచారం సాగుతోంది. ఆపరేషన్ కర్రి గుట్టలు బచావోలో తెలంగాణ పోలీసులు లేరని ఇటీవల ఐజీ చంద్రశేఖరరెడ్డి ప్రకటించడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది. మరోవైపు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) చీఫ్ తపన్ దేకా దగ్గరుండి ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నట్టు సమాచారం.

వాళ్లకు ఏం సంబంధం..?

మావోలతో ప్రభుత్వం చర్చలు జరపాలంటున్న తెలంగాణ (సీఎం రేవంత్‌రెడ్డి, కేసీఆర్, శాంతి కమిటీలు, మేధావులు, ప్రజాసంఘాలు)పై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం, హోంశాఖ మంత్రి విజయ్‌శర్మ మండిపడ్డారు. 'శాంతి చర్చలు జరపాలని అడగడానికి వారెవరు.. ఛత్తీస్‌గఢ్‌లో హింసకు పాల్పడుతున్న వారితో వీరికి ఏం సంబంధం'అని ప్రశ్నించారు. కర్రి గుట్టల ఆపరేషన్ మొదలుకాగానే వీరు బాధను వ్యక్తం చేస్తూ చర్చలు జరపాలని మాట్లాడుతుండటం అనుమానాలకు (దాల్ మే కుచ్ కాలా హై) తావిస్తోందన్నారు. వీరు తమ మాటల ద్వారా దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వారిలో ఎక్కువ మంది తెలంగాణ వారే ఉండటం, వారిలో ఎక్కువ మంది కర్రి గుట్టలపై ఉన్నట్టు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో విజయ్‌శర్మ మీడియా ముఖంగా బుధవారం రాయ్‌పూర్‌లో చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం సంతరించుకుంది.

నిర్లక్ష్యం జరిగితే సహించం

- గ్రూప్–1తో వేలాది మంది భవిష్యత్ ముడిపడి ఉంది: హైకోర్టు
- మూల్యాంకన సిబ్బందికి జవాబు పత్రాలు ఇచ్చారా?:
- తెలుగులో రాసిన వారిలో ఎంతమంది ఎంపికయ్యారు?.. వివరాలు సమర్పించాలని టీజీపీఎస్సీకి ఆదేశం



సాక్షి, హైదరాబాద్: 'గ్రూప్–1.. ఇది చాలా సీరియస్ అంశం. ఇప్పటికే రెండుసార్లు రద్దయింది. మళ్లీ నిర్వహిస్తున్నారు. వేలాది మంది నిరుద్యోగుల జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి. ఆస్తులు అమ్ముకుని కొందరు, కుదవపెట్టుకుని మరికొందరు ఏళ్లుగా శిక్షణ పొందుతున్నారు. ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా న్యాయస్థానం సహించదు'అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష ముల్యాంకనం చేసిన వారికి జవాబు పత్రాలు ఇచ్చారా?.. దిద్దిన వారిలో తెలుగు భాషపై పట్టున్న వారెందరు?.. తెలుగులో రాసిన వారెందరు ఎంపికయ్యారు?.. దీనిపై పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ని ఆదేశించారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష నిర్వహణ, మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లలో హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం విచారణ చేపట్టింది. గ్రూప్–1 పత్రాల మూల్యాంకనంలో అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట శివనగర్‌కు చెందిన కె.పర్శరాములుతోపాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు బుధవారం మరోసారి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాదులు సురేందర్, విద్యాసాగర్ వాదనలు వినిపించారు. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

ఆ సెంటర్లను ఎలా ఎంపిక చేశారు..

'ప్రిలిమ్స్, మెయిన్స్‌కు హాల్ టికెట్లు మార్చారు. కొందరికి అనుకూలంగా సెంటర్లు వేయడం కోసమే ఇలా చేశారు. ఇది చట్టవిరుద్ధం. ఎక్కడ ఏ పరీక్ష నిర్వహించినా ఇలా హాల్‌టికెట్ల నంబర్లలో మార్పు ఉండదు. ఎంపిక చేసిన మహిళా అభ్యర్థులను సెంటర్ నంబర్ 18, 19లో వేశారు. ఈ రెండు సెంటర్లలో మహిళా అభ్యర్థులను ఎలా ఎంపిక చేసి, సెంటర్లు ఇచ్చారో చెప్పాలి. మరికొన్ని చోట్ల మహిళా కాలేజీల్లో సెంటర్లు కేటాయించినా అక్కడ పురుషులు, మహిళా అభ్యర్థులను వేశారు. మొత్తం పోస్టుల్లో 4 సెంటర్ల నుంచి ఎక్కువ మంది ఉత్తీర్ణత సాధించగా, కొన్ని సెంటర్ల నుంచి ఒకరిద్దరు కూడా అర్హత పొందలేదు. 16, 17, 18, 19లో పరీక్ష రాసిన వారు ఎక్కువ శాతం అర్హత సాధించారు. పక్కపక్కనే కూర్చున్న వందలాది మందికి ఒకేలా మార్కులొచ్చాయి. అధికారిక వెబ్‌సైట్‌లో మొత్తం మార్కుల జాబితా మార్చి 10న పెట్టగా.. పేపర్లవారీగా మార్కులను మాత్రం వారం తర్వాత పెట్టారు. ఇదంతా అవకతవకలు జరిగాయని చెప్పడానికి ఆస్కారం ఇస్తోంది'అని పిటిషనర్ల న్యాయవాదులు పేర్కొన్నారు.

జవాబు పత్రాలు ఇవ్వడం సాధ్యం కాదు

తెలుగు, ఆంగ్లం, ఉర్దూ.. మీడియం వారీగా దిద్దేవారికి జవాబు పత్రాలు ఇచ్చారా అని టీజీపీఎస్సీ కౌన్సెల్ రాజశేఖర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. మెయిన్స్ వ్యాస రూపంలో జరుగుతుందని, ఈప్రశ్నలకు జవాబు పత్రాలు ఇవ్వడం సాధ్యంకాదని బదులిచ్చారు. సబ్జెక్టు నిపుణులే పేపర్లు దిద్దుతారని.. వారికి జవాబుపై పూర్తి అవగాహన ఉంటుందన్నారు. తెలుగు మీడియం అభ్యర్థులు గతంలో కంటే ఎక్కువ మందే అర్హులైతే అభినందించాలని ఆయన కోరగా.. న్యాయమూర్తి తప్పుకుండా అని సమాధానమిచ్చారు. పిటిషన్లు వేసిన వారు నిరుద్యోగులు కాదని, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులని రాజశేఖర్ చెప్పారు. కాగా, గ్రూప్–1 నియామకాలను నిలిపివేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ టీజీపీఎస్సీ దాఖలుచేసిన అప్పీల్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం తోసిపుచ్చింది.

ప్రభాకర్‌రావు పిటిషన్‌లో తీర్పు రిజర్వు

సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. అంతకుముందు ఇరు పక్షాల నుంచి సుదీర్ఘ వాదనలు విన్నది. తనను అన్యాయంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించారని, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ప్రభాకర్‌రావు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు బుధవారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభాకర్‌రావు తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'బెయిల్ పిటిషన్‌లో సంధ్య కన్వెన్షన్ ఎండీ ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతించొద్దు. దర్యాప్తునకు సహకరించేందుకు ప్రభాకర్‌రావు సిద్ధంగా ఉన్నారు. అరెస్టు కాకుండా షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ఇవ్వాలి. పోలీసులు చార్జిషీట్ కూడా దాఖలు చేశారు'అని చెప్పారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. 'మిలిటరీ దేశం తరఫున పలు యుద్ధాల్లో పాల్గొని పరమ విశిష్ట సేవా, అతి విశిష్ట సేవా పతకాలు పొందుతారు. ఇలా పొందిన షాబెగ్ సింగ్ ఆ తర్వాత పంజాబ్ తీవ్రవాద సంస్థతో కలిసి పనిచేశారు. బ్లూస్టార్ ఆపరేషన్‌లో హతమయ్యారు. పతకాలు వచ్చాయని చెప్పి ప్రభాకర్‌రావును కరుణించడానికి వీల్లేదు'అని చెప్పారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరావు వాదనలు వినిపిస్తూ.. 'ఫోన్ ట్యాపింగ్ వెనుక ఎవరున్నారో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. కేసు నమోదు గురించి ముందే తెలిసి అమెరికా పారిపోయారంటే ఆయన పాత్ర ఏమిటో అర్థం చేసుకోవచ్చు. పతకాలు, వయసు, అనారోగ్యం.. అని కుంటిసాకులు చెబుతున్నారు. గత ఏడాది మార్చి నాటికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నివేదికలు చెబుతున్నాయి. ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయాలి'అని చెప్పారు.


గ్రూప్–1పై సందేహాలు తీర్చండి

- వారంలోగా పూర్తి సమాచారం ఇవ్వండి
- టీజీపీఎస్సీ చైర్మన్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

సాక్షి, హైదరాబాద్: గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, ఫలితాల విషయంలో అభ్యర్థులు వ్యక్తంచేస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)పై ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్–1లో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిపై వారంలోగా వివరణ ఇవ్వాలని కోరుతూ టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు బుధవారం లేఖ రాశారు. ఉద్యోగాలకు ఎంపికైన మొత్తం 563మంది పూర్తి మార్కుల జాబితాను (పేర్లతోసహా) అందించాలని కోరారు. పరీక్ష పేపర్ల మూల్యాంకనంలోని మొత్తం దశలు.. ప్రతి దశలో మూల్యాంకనం జరిగిన రోజుల సంఖ్య, కేంద్రాలు లేదా పేపర్ వారీగా సమాచారం తెలియజేయాలని సూచించారు. పేపర్ వారీగా, మీడియం వారీగా పరీక్షకు అభ్యర్థుల హాజరు వివరాలు, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం పాటించారా లేదా తెలియజేయాలని కోరారు. ఒక టెలిగ్రామ్ గ్రూప్‌లో 450కి పైగా మార్కులు పొందిన అభ్యర్థుల సంఖ్య (618)ను పోస్టు చేశారని, సున్నితమైన డేటా లీక్‌కు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కోఠి ఉమెన్స్ కాలేజీ (సెంటర్లు 18, 19) నుంచి ఎంత మంది మెయిన్స్ పరీక్ష రాశారు? వారిలో ఎంతమందికి టాప్ 500లోపు ర్యాంకులు వచ్చాయో తెలపాలని కోరారు. సమాధాన పత్రాల కోడింగ్ విధానం, పేరు, జిల్లా కోడ్, పుట్టిన తేదీ వంటి వివరాలను ఎలా నిర్వహించారో వివరించాలని సంజయ్ లేఖలో కోరారు.

సాగర్‌కు ఓనర్ తెలంగాణే

- ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టీకరణ
- వాలంతరిలో ఆయనతో ఈఎన్సీ నేతృత్వంలో అధికారుల భేటీ



సాక్షి, హైదరాబాద్: జాతీయ ఆనకట్టల భద్రత చట్టం–2021 ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చైర్మన్ అనిల్‌జైన్ స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏకు సంబంధించిన 'డ్యామ్ హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ మానిటరింగ్ అప్లికేషన్' వెబ్‌సైట్ (http://dharma.cwc.gov.in)లో డ్యామ్ ఓనర్‌గా ఎవరి పేరుతో ఉంటే.. వారే ఓనర్‌గా ఉంటారని తెలిపారు. దీని ప్రకారం సాగర్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని తేల్చి చెప్పారు. ఏపీ పర్యటన ముగించుకొని తెలంగాణ పర్యటనకు వచ్చిన అనిల్‌జైన్‌తో బుధవారం ఈఎన్సీ జి.అనిల్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారుల బృందం వాలంతరిలో సమావేశమైంది. రాష్ట్రంలో జాతీయ ఆనకట్టల భద్రత చట్టం అమలు తీరును అనిల్‌జైన్ అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి డ్యామ్‌కు సంబంధించిన డ్యామ్ బ్రేక్ అనాలసిస్ తయారు చేస్తున్నామని ఈఎన్సీ అనిల్‌కుమార్ తెలియజేశారు. వర్షాలకు ముందు, తర్వాత డ్యామ్‌లకు తనిఖీలు నిర్వహించి నివేదికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రతి డ్యామ్, బరాజ్‌కు సంబంధించిన ప్రత్యేక నిర్వహణ, పర్యవేక్షణ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) నియమావళి (మాన్యువల్)ని సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అనిల్‌జైన్ సూచించారు. నాగార్జునసాగర్ డ్యామ్‌కు మరమ్మతులు చేయకపోతే డ్యామ్ భద్రత ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ విభజన తర్వాత నాగార్జునసాగర్ నిర్వహణ తెలంగాణకు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీకి వెళ్లిందని అనిల్‌కుమార్ జైన్‌కు వివరించారు. 2023 నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం పోలీసు బలగాలతో బలవంతంగా నాగార్జునసాగర్ కుడివైపు భాగాన్ని తన అధీనంలోకి తీసుకుందని తెలిపారు. దీంతో డ్యామ్‌కు మరమ్మతుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చట్ట ప్రకారం సాగర్ డ్యామ్ ఓనర్ తెలంగాణ రాష్ట్రమేనని ఎన్డీఎస్ఏ చైర్మన్ బదులిచ్చారు.

ప్రమాదంలో శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, దిగువన ప్రమాదకర స్థాయిలో ప్లంజ్ పూల్ విస్తరించిందని, వర్షాలు ప్రారంభానికి ముందే మరమ్మతులు నిర్వహించాలని ఈఎన్సీ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని అనిల్‌జైన్ బదులిచ్చారు. నాగార్జునసాగర్ స్పిల్‌వేకు శాశ్వత మరమ్మతుల కోసం టవర్ క్రేన్ ఏర్పాటు చేశామని అనిల్‌కుమార్ చెప్పారు. సాగర్ కట్టపై ఏపీ ఆక్రమణను తొలగించి, మరమ్మతులకు సహకరించాలని కోరారు.

కాళేశ్వరం బరాజ్‌లపై దిశానిర్దేశం చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ చర్యలకు ఎన్డీఎస్ఏ తుది నివేదికలో ఎలాంటి సిఫారసులు చేయలేదని ఈఎన్సీ అనిల్‌కుమార్ అన్నారు. ఈ అంశంపై చర్చించడానికి ఢిల్లీకి వస్తే నిపుణుల కమిటీని పిలిపించి తగిన సిఫారసులు చేయిస్తామని అనిల్‌జైన్ బదులిచ్చారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) టి.శ్రీనివాస్, రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డి, కొత్తగూడెం సీఈ ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆనందాన్ని చూసి వారికి కడుపుమంట

- ప్రజలు ఉద్యోగం ఊడగొట్టారని కేసీఆర్‌కు దుఃఖం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి/వనపర్తి/చిన్నచింతకుంట: రాష్ట్రంలో పేదలు ఆనందంగా ఉండడాన్ని చూసి మాజీ సీఎం కేసీఆర్‌కు కడుపు మండుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి, వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌లో ఆయన బుధవారం పర్యటించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో పాటు పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. ఇటీవల ఎల్కతుర్తి సభలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను చూస్తే దుఃఖం వస్తోందని చెప్పారని.. ఆయన పదవి ఊడగొట్టినందుకు దుఃఖం వస్తోందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నామని చెబుతుండటంతో బీఆర్‌ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. రైతుల కష్టాలు దూరం చేసేందుకు తీసుకొచ్చిన భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

నలుగురి స్వార్థంకోసం 'ధరణి' తెచ్చారు.

15 నెలలు ఫామ్‌హౌస్‌లో పడుకుని.. ఇటీవల రజతోత్సవాల సభ పేరుతో బయటికి వచ్చిన కేసీఆర్‌కు దుఃఖం ఎందుకొచ్చిందని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని ప్రజామోద సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకా..? ప్రజలు సీఎం ఉద్యోగాన్ని ఊడగొట్టినందుకా అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బుధవారం వనపర్తి జిల్లాకేంద్రంతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌లో రైతులకు భూ భారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సదస్సుల్లో మంత్రి మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టానికి ఎలాంటి రూల్స్ లేవని, దొర నోట ఏ మాటవస్తే అదే రూల్ అని విమర్శించారు. అందుకే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో తోసి.. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన భూభారతి–2025 చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఆయా సదస్సుల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి నిలువెల్లా విషం

- అందుకే కేసీఆర్‌పై పిచ్చి ప్రేలాపనలు: హరీశ్



సాక్షి, హైదరాబాద్: సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి జయంతి, పదో తరగతి ఫలితాల వెల్లడిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్న ఏకైక వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పదోతరగతి ఫలితాల వెల్లడి తేదీలు మార్చి విద్యార్థుల జీవితాలను తన రాజకీయ అవసరాలకు వాడుకున్నాడని బుధవారం హరీశ్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. 'విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్నది ముఖ్యమంత్రి రేవంత్ ఒక్కరే. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి ఆయనకు నిద్రపట్టడం లేదు. అందుకే నిలువెల్లా విషం నింపుకుని ఈ రోజు బయటకు కక్కాడు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేశాడు. ప్రజలు కష్టాల్లో ఉంటే కేసీఆర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తూనే, ప్రజాపాలనలో జనానికి కష్టాలు లేవని వింత విమర్శలు చేస్తున్నడు. పదేళ్లు అధికారంలో ఉంటానని పగటి కలలు కంటున్న రేవంత్‌రెడ్డి మరో మూడేళ్లు తన కుర్చీ ఉండేలా చూసుకోవాలి' అని హరీశ్‌రావు మండిపడ్డారు.

కాంగ్రెస్, బీజేపీలు ఎప్పటికీ బద్ధ శత్రువులే

ఆ రాజకీయ పరిజ్ఞానం కూడా హరీశ్‌కు లేదా?: టి. జగ్గారెడ్డి



సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్ ట్రబుల్ షూటర్‌గా పేరు తెచ్చుకున్న మాజీమంత్రి హరీశ్‌రావు చిన్నపాటి రాజకీయ లాజిక్కులు ఎలా మిస్సయ్యారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి చేసిన రాజకీయ ప్రేరేపిత చర్యలో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందన్న హరీశ్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. 'స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ శత్రువులు. ఓ వైపు కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ కుటుంబం, మరో వైపు ఆర్‌ఎస్ఎస్, బీజేపీలు బద్ధ శత్రువులనేది జగమెరిగిన సత్యమని, ఈ మాత్రం రాజకీయ పరిజ్ఞానం కూడా హరీశ్‌రావుకు లేదా'అని ప్రశ్నించారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన కేసీఆర్, హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి అనే ముగ్గురు తోపుల నియోజకవర్గాలున్నాయని, అలాంటప్పుడు అక్కడ బీజేపీ ఎలా గెలిచిందో హరీశ్‌రావు ముందు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇచ్చిన నివేదికనే సాగునీటి శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యతతో ప్రజలకు వివరించారని, దాన్ని కూడా హరీశ్ చిలువలుపలువలు చేస్తున్నారన్నారు.

గవర్నర్‌తో మండలి చైర్మన్ భేటీ

సాక్షి, హైదరాబాద్: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో.. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లిన గుత్తా.. దాదాపు అర్ధగంట పాటు గవర్నర్ వర్మతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మను సత్కరించారు. గుత్తా వెంట తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహాచార్యులు కూడా ఉన్నారు.

ఎస్‌బీఐ ఏజీఎం అరెస్టు

సాక్షి, హైదరాబాద్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.సంజయ్‌ను గచ్చిబౌలిలోని సైబరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్‌లో సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. నకిలీ భూ పత్రాలను తాకట్టు పెట్టి రూ. 27 కోట్ల రుణాన్ని ఆదర్శ్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ఆంజనేయులు, ఆయన భార్య మణికొండ రీటాలు తీసుకునేలా సహకరించారన్న అభియోగంపై అదుపులోకి తీసుకొని, ఎల్‌బీనగర్ కోర్టులో హాజరుపరిచినట్టు సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ బుధవారం ఒక ప్రకటనలో వివరించారు. 2009–11 మధ్యకాలంలో సంజయ్ బాలానగర్‌లోని ఎస్‌బీఐ ఎస్ఎంఈ బ్రాంచిలో రిలేషన్‌షిప్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌గా పనిచేస్తున్న సమయంలో హైపోథికేషన్, మార్టిగేజ్ డీడ్స్‌ను పెట్టి రూ.27 కోట్ల రుణం తీసుకున్న తర్వాత 2013 నుంచి వారు పత్తా లేకుండా పోయారని ఆమె వివరించారు. ఫోర్జరీ డాక్యుమెంట్లు అని తెలిసీ కూడా బ్యాంకుకు నష్టం చేకూరేలా సంజయ్ వ్యవహరించారని శిఖాగోయల్ చెప్పారు.

మల్టీలెవల్ మార్కెటింగ్ మోసం

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన లలిత్‌మోహన్ వర్మ మాయా కేర్ వెల్ఫేర్ సొసైటీ ఆన్‌లైన్ వెబ్ మార్కెటింగ్ బిజినెస్‌ను ప్రారంభించి అమాయకులైన యువకుల నుంచి అధిక రిటర్న్ వస్తాయని చెప్పి 400 మంది నుంచి దాదాపు ఐదు కోట్ల రూపాయలు వసూలు చేశారని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ తెలిపారు. భూపాలపల్లికి చెందిన కోడెల భద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోహన్‌వర్మ చేస్తున్న మల్టీలెవల్ మార్కెటింగ్ మోసంపై సీఐడీ డీజీ ఆదేశాల మేరకు సీఐడీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ఆయన బృందం కాన్పూర్‌లో అరెస్టు చేసి.. వరంగల్ కోర్టులో ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ఈ కేసులో మరికొందరు నిందితులను త్వరలోనే పట్టుకోనున్నట్టు శిఖాగోయల్ తెలిపారు.

సాక్షి
హైదరాబాద్

గురువారం ▪ 1 ▪ మే ▪ 2025



144 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

నగర కమిషనరేట్‌లో భారీ స్థాయిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి. మొత్తం 144 మందికి స్థాన చలనం కలిగింది.

-12లో



థాయ్‌లాండ్‌లో హ్యాండ్లర్!

హెచ్- న్యూ అధికారులు అరెస్టు చేసిన డ్రగ్స్ ముఠా కేసు దర్యాప్తు ముమ్మరమైంది. 'హెచ్‌హెచ్ హ్యాండ్లర్' థాయ్‌లాండ్‌లో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించారు.

-12లో

గరిష్టం/కనిష్టం
38.0/26.0

వాతావరణం

నగరంలో గురువారం ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గరిష్టంగా 38, కనిష్టంగా 26 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది.







జూలో.. కూల్‌కూల్..



భానుడు భగ్గుమంటున్నాడు. వేసవి తీవ్రత తారస్థాయికి చేరింది. మనుషులతో పాటు పశు పక్ష్యాదులు ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో నగరంలోని నెహ్రూ జూ పార్కులోని వన్య ప్రాణులకు చల్లదనం అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. స్ప్రింక్లర్లు, ఎయిర్ కూలర్లు, షెడ్లను వినియోగించి జూలోని జంతువులను వేసవి తాపం నుంచి సంరక్షిస్తున్నారు.



జూన్ 26 నుంచి బోనాలు

లక్డీకాపూల్: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. నగరంలో జూన్ 26 నుంచి బోనాల సందడి మొదలు కానుంది. ప్రతి ఏడాది ఆషాఢ మాసం తొలి గురు లేదా ఆదివారంతో బోనాలు ప్రారంభమవుతాయి. గోల్కొండలోని జగదాంబిక మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తొలి బోనం సమర్పిస్తుంది. ఆ తర్వాత రెండో బోనం బల్కంపేట రేణుక ఎల్లమ్మ గుడిలో, మూడో బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఎత్తుతారు. మళ్లీ గోల్కొండలోని చివరి బోనంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఏడాది ఆషాఢమాసం ప్రారంభమైన తర్వాత జూన్ 26న గురువారం తొలి బోనంతో ప్రారంభమై జూలై 24న గురువారం తుది బోనంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం



అర్చన (ఫైల్)

మేడ్చల్‌రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యార్థిని మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం నల్లమడుగుల తండాకు చెందిన ధనావత్ అర్చన (16) సోదరుడితో కలిసి మంగళవారం సాయంత్రం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎప్‌సెట్ పరీక్ష రాసేందుకు వచ్చింది. పరీక్ష రాసిన అనంతరం రాత్రి కండ్లకోయలో తమ బంధువుల ఇంట్లో ఉండి బుధవారం తెల్లవారుజామున వీరు తమ స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మేడ్చల్‌లోని 44వ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అర్చన అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అర్చన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫస్ట్ డే.. ఓల్డ్ సిటీ!

- పర్యటించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్
- మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో చార్మినార్ పరిసరాల పరిశీలన

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన ఆర్‌వీ కర్ణన్.. బుధవారం మొదటి క్షేత్రస్థాయి పర్యటన పాతబస్తీలో చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ వేదిక కావడంతో పోటీల్లో పాల్గొనే వారితోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున వారు సందర్శించే ప్రాంతాలను ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు అలంకరణలు తదితరాలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దనున్నారు. ప్రత్యేక థీమ్‌తో కూడిన లైటింగ్స్‌తో పాటు ఇతరత్రా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో చార్మినార్, లాడ్‌బజార్ ప్రాంతాలను పరిశీలించారు. సంబంధిత పనులు సత్వరం పూర్తి చేయాల్సిందిగా చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు ఆయన సూచించారు. అనంతరం ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్, శాస్త్రిపురం ఆర్‌ఓబీ పనులను పరిశీలించారు. ఆరాంఘర్ ఫ్లై ఓవర్ అప్, డౌన్ ర్యాంపుల నిర్మాణాలకు భూసేకరణను సత్వరం పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



మళ్లీ పదిపోయే..

ఎస్సెస్సీ ఫలితాల్లో మరోసారి నిరాశే..



- రాష్ట్రంలోనే దిగువ స్థాయిలో గ్రేటర్ జిల్లాలు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు 28వ స్థానం
- 30, 31వ స్థానాల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు

గ్రేటర్ పరిధిలో పదో తరగతి ఫలితాలు ఇలా...

జిల్లా	మొత్తం విద్యార్థులు	ఉత్తీర్ణులైన విద్యార్థులు	శాతం
	2025లో..		
హైదరాబాద్	73,911	65,436	88.53
రంగారెడ్డి	51,671	45,386	87.84
మేడ్చల్-మల్కాజిగిరి	47,235	42,870	90.76
	2024లో		
హైదరాబాద్	73,202	63,511	86.76
రంగారెడ్డి	50,811	46,245	91.01
మేడ్చల్-మల్కాజిగిరి	46,736	41,879	89.61
	2023లో		
హైదరాబాద్	68,468	54,971	80.92
రంగారెడ్డి	47,551	41,488	87.35
మేడ్చల్-మల్కాజిగిరి	43,319	39,299	90.72
	2022లో		
హైదరాబాద్	73,957	58,889	79.63
రంగారెడ్డి	47,157	42,460	90.04
మేడ్చల్-మల్కాజిగిరి	42,968	37,084	86.31

సాక్షి, సిటీబ్యూరో:

పదో తరగతి ఫలితాల్లో మళ్లీ వెనకబాటు తప్పలేదు. ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే గ్రేటర్ పరిధిలోని రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు దిగువ నుంచి 3, 4, 6 స్థానాలకే పరిమితమయ్యాయి. మూడు జిల్లాల విద్యా శాఖ పరిధిలో పదో తరగతి పరీక్షలకు 1,72,817 మంది విద్యార్థులు హాజరు కాగా.. వీరిలో 1,53, 692 మంది ఉత్తీర్ణత సాధించారు. 89.04 శాతం ఉత్తీర్ణత లభించింది. గత ఏడాది కంటే 0.8 శాతం ఉత్తీర్ణత తగ్గింది. అన్ని రంగాల అభివృద్ధితో విశ్వ నగరంగా రూపాంతరం చెందుతున్న మహా హైదరాబాద్ ఎప్పటి మాదిరిగానే ఈసారి కూడా వెనకపడటం విస్మయానికి గురి చేస్తోంది. రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ గతేడాది మాదిరిగా 30వ స్థానంలో నిలవగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 27వ స్థానం నుంచి 28కి పడిపోయింది. రంగారెడ్డి జిల్లా 24వ స్థానం నుంచి 31వ స్థానానికి దిగజారింది.

బాలికలదే హవా..

- పదో తరగతి పరీక్ష ఫలితాల్లోనూ బాలికల హవానే కొనసాగింది. గ్రేటర్ మొత్తమ్మీద 91.20 శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది పోల్చితే 0.55 శాతం ఉత్తీర్ణత తగ్గుముఖం పట్టింది. జిల్లాల వారీగా పరిశీలిస్తే హైదరాబాద్‌లో బాలికలు 91.37 శాతం, బాలురు 85.55 శాతం, రంగారెడ్డి జిల్లాలో బాలికలు 89.65 శాతం, బాలురు 86.18 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో బాలికలు 92.59 శాతం, బాలురు 89.06 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సర్కారు బడుల్లో ..

- హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణ శాతం 84.98 శాతం లభించింది. గతేడాది కంటే 6.09 శాతం పెరిగింది. మొత్తం మీద 7,362 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 6,256 మంది ఉత్తీర్ణత సాధించారు. రాజ్ భవన్ జీహెచ్‌ఎస్‌కు చెందిన హర్షిణి 574 మార్కులు సాధించింది. మేనేజ్‌మెంట్ వారీగా పరిశీలిస్తే.. ఎయిడెడ్ విద్యా సంస్థలు 90.94, బీసీ సంక్షేమం 92.09, మైనారిటీ గురుకులాలు 96.79, ప్రైవేటు 88.43, ఆశ్రమ పాఠశాలలు 96.15, సాంఘిక సంక్షేమ గురుకులాలు 96.15 శాతం ఉత్తీర్ణత సాధించాయి.
- రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 65.31 శాతం లభించింది. గతేడాది కంటే బాగా వెనకబడింది. మేనేజ్‌మెంట్ వారీగా పరిశీలిస్తే జెడ్పీ 71.65, మోడల్ 84.80, కేజీబీవీ 75, ఎయిడెడ్ 87.18, ఆశ్రమ పాఠశాలలు 76.60, బీసీ పాఠశాలలు 95.25, ప్రైవేటు 93.14, మైనారిటీ పాఠశాలలు 91.87, సాంఘిక సంక్షేమ 94.97, గిరిజన సంక్షేమ విద్యా సంస్థలు 93.68 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించాయి.

ఠాణా మారే'నయా'

సిటీ కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణ

- కొత్తగా టోలిచౌకీ పోలీసుస్టేషన్ ఏర్పాటు
- ప్రతి జోన్‌కో మహిళా భద్రత విభాగం
- సైబర్ క్రైమ్ సెల్‌కు రూపమిచ్చిన కొత్వాల్



సాక్షి, సిటీబ్యూరో: నగర పోలీసు కమిషనరేట్‌ను మరోసారి పునర్వ్యవస్థీకరించారు. సుదీర్ఘకాలం తర్వాత 2023లో కొత్త ఠాణాలు, డివిజన్లు, జోన్లు ఏర్పడ్డాయి. వాటికి సంబంధించి ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కమిషనర్ సీవీ ఆనంద్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటికి ఆమోద ముద్ర పడినట్లు ఆయన బుధవారం ప్రకటించారు. దీని ప్రకారం నగరంలో కొత్తగా మరో ఠాణా అందుబాటులోకి రాగా.. ఒక డివిజన్‌తో పాటు మూడు పోలీసుస్టేషన్ల పేర్లు మారాయి. ప్రతి జోన్‌కు కొన్ని ప్రత్యేక యూనిట్లు రావడంతో పాటు ట్రాఫిక్ విభాగంలోనూ అనేక మార్పులు జరిగాయి. దీనిపై నగర కొత్వాల్ సీవీ ఆనంద్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివరాలు వెల్లడించారు.



మూడు ఠాణాల్లోని కొన్ని ప్రాంతాలతో..

2023లో జరిగిన పునర్వ్యవస్థీకరణతో కొత్తగా సౌత్ వెస్ట్ జోన్ ఏర్పడింది. దీని పరిధిలోనే ఇప్పుడు కీలక మార్పులు చేర్పులు జరిగాయి. ఇందులో ఉన్న ఫిల్మ్‌నగర్, హుమాయున్ నగర్, గోల్కొండ పోలీసుస్టేషన్ల పరిధిలో కొన్ని ప్రాంతాలను వేరు చేశారు. వీటిలో టోలిచౌకీ ఠాణా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోపక్క గోల్కొండ డివిజన్ పేరును టోలిచౌకీ డివిజన్‌గా మార్చారు. ఇకపై హుమాయున్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను మెహిదీపట్నం పోలీసుస్టేషన్‌గా, షాహినాయత్‌గంజ్ ఠాణాను గోషామహల్ ఠాణాగా వ్యవహరించనున్నారు. సెంట్రల్ జోన్ పరిధిలోని సెక్రటేరియట్ ఠాణాను లేక్ ఠాణాగా మార్చారు. స్థానిక పరిస్థితులు, పరిధిలో ఉన్న ప్రాంతాలను బట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు.

ట్రాఫిక్ ఠాణాల్లో మార్పుచేర్పులు ఇలా...

ప్రస్తుతం శాంతిభద్రతల విభాగం- ట్రాఫిక్ ఠాణాల పరిధిలోని వచ్చే ప్రాంతాల విషయంలో గందరగోళం నెలకొంది. నగరంలో 28 శాంతిభద్రతల విభాగం డివిజన్లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలు ఓ శాంతిభద్రతల విభాగం డివిజన్ పరిధిలో ఉంటే... మరో ట్రాఫిక్ ఠాణా పరిధిలోకి వెళ్తున్నాయి. ఈ ఇబ్బందిని సరిచేస్తూ ట్రాఫిక్ ఠాణా మొత్తం ఓ లా అండ్ ఆర్డర్ డివిజన్ పరిధిలోకి వచ్చేలా పునర్వ్యవస్థీకరించారు. ప్రస్తుతం ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీసుస్టేషన్లను రద్దు చేశారు. ఆ ప్రాంతాలను చుట్టుపక్కల ఉన్న ట్రాఫిక్ ఠాణాల్లోకి కలిపారు. నాంపల్లి, అంబర్‌పేట్, లంగర్‌హౌస్, బహదూర్‌పురా, నల్లకుంట ట్రాఫిక్ పోలీసస్టేషన్ల పేర్లను గాంధీనగర్, ఉస్మానియా యూనివర్సిటీ, కుల్సుంపుర, ఛత్రినాక, సైదాబాద్ ట్రాఫిక్ ఠాణాలుగా మార్చారు.

మహిళా భద్రత, సైబర్ నేరాల నిరోధానికి..

నగరంలో మహిళ భద్రత పెంచడానికి, సైబర్ నేరాల నిరోధం, బాధితులకు ఊరట ఇవ్వడానికి కొత్వాల్ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో ఏడు జోన్లు ఉండగా.. ప్రతి జోన్‌లోనూ మహిళ ఠాణా ఉన్నట్లే మహిళ భద్రత విభాగాన్నీ ఏర్పాటు చేశారు. ఇందులో ఒక ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ఎనిమిది మంది సిబ్బంది ఉంటారు. ప్రస్తుతం సీసీఎస్‌కే పరిమితమైన జువైనల్ బ్యూరో యూనిట్‌ను ప్రతి జోన్‌కు విస్తరించారు. ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో పని చేసే ఈ యూనిట్‌లో ఏడుగురు సిబ్బంది ఉంటారు. ప్రతి జోన్‌కు ఉండే సైబర్ క్రైమ్ సెల్‌లో ఒక సబ్-ఇన్‌స్పెక్టర్, ఐదుగురు కానిస్టేబుళ్లు ఉండనున్నారు. ఈ మార్పుల కోసం ప్రభుత్వం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసింది.

ఎర్లీబర్డ్..
రూ. 891 కోట్లు

బల్దియా ఖజానాకు కాసుల పంట

- ఏడాది ఆస్తిపన్నులో సింహభాగం ఒక్క నెలలోనే..



సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీకి 'ఎర్లీబర్డ్' ద్వారా ఏప్రిల్ ఒక్క నెలలోనే దాదాపు రూ.891 కోట్ల ఆదాయం వచ్చింది. ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ నెలలోనే ఆస్తిపన్ను మొత్తం ఒకే పర్యాయం చెల్లించే వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీనివ్వడమే 'ఎర్లీబర్డ్' పథకం ఉద్దేశం. ఎర్లీబర్డ్ అవకాశానికి చివరి రోజైన బుధవారం ఒక్కరోజే రాత్రి 10 గంటల వరకు రూ.93.33 కోట్లు జీహెచ్‌ఎంసీ ఖజానాకు జమయ్యాయి. పథకం ప్రారంభమైన ఏప్రిల్ ఒకటి నుంచి రూ.891.52 కోట్లు జమయ్యాయి. గత సంవత్సరం ఎర్లీబర్డ్ ద్వారా రూ. రూ.831 కోట్లు రాగా, ఈసారి అంతకంటే ఎక్కువ రావడం గమనార్హం.

ఆన్‌లైన్ చెల్లింపులకు విరామాలు..

- ఆస్తిపన్ను చెల్లించేవారికి రాయితీ ఉన్న ఈ పథకానికి చివరి రోజు కావడంతో ఎక్కువ మంది ఆన్‌లైన్ ద్వారా చెల్లించడంతో జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్‌పై ఎంతో లోడ్ పెరిగింది. విదేశాల నుంచి సైతం ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తుండటంతో సర్వర్‌పై ఓవర్ లోడ్ పడుతుండటం గుర్తించిన అధికారులు.. మధ్య, మధ్య కొంతసేపు వెబ్‌సైట్‌ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులకు విరామమిచ్చారు. దీంతో చాలామంది ఎలా చెల్లించాలా? అని ఆందోళన వ్యక్తం చేశారు. సేవల్ని పునరుద్ధరించడంతో ఊపిరి పీల్చుకున్నారు.
- జీహెచ్‌ఎంసీకి ఆస్తిపన్ను ద్వారా సంవత్సరానికి దాదాపు రూ.2వేల కోట్లు వసూలవుతుండగా, అందులో సింహభాగం 'ఎర్లీబర్డ్' ద్వారానే వసూలవుతుండటం విశేషం. చాలా వరకు సామాన్య, మధ్య తరగతి వారే ఈ స్కీమ్‌ను ఎక్కువగా వినియోగించుకుంటారు. జీహెచ్‌ఎంసీలో ఆస్తిపన్ను చెల్లింపుదారులు దాదాపు 20 లక్షల మంది ఉండగా, వారిలో ఏడున్నర లక్షల మంది ఎర్లీబర్డ్ ద్వారా చెల్లించారు. ఏటా దాదాపు 14 లక్షల మంది మాత్రమే ఆస్తిపన్ను చెల్లిస్తుంటారు.

చీకట్లా.. వెలుగులా?

- సెలవులో అడిషనల్ కమిషనర్
- కొత్తగా వచ్చిన కమిషనర్ కర్ణన్
- ఈ ప్రక్రియ సజావుగా సాగేనా..

నేటి నుంచి జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వీధి దీపాల నిర్వహణ

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ నగరంలో వీధిదీపాలు నిర్వహించే ఈఈఎస్ఎల్ (ఎనర్జీ ఎఫీషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్) గడువు బుధవారంతో ముగిసింది. గురువారం నుంచి రెండు మూడు నెలల వరకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలోనే నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. ఊహించని విధంగా ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా కమిషనర్‌గా ఉన్న ఇలంబర్తి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆర్‌వీ కర్ణన్ కొత్తగా వచ్చారు. ఆయన బాధ్యతలు స్వీకరించిందే మంగళవారం. వీధిదీపాల నిర్వహణ .. ఈఈఎస్ఎల్ ఒప్పందం.. కొత్తగా నిర్వహణ వంటి విషయాలపై ఆయనకు ఏమాత్రం అవగాహన ఉందో తెలియదు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వీధి దీపాల నిర్వహణ ప్రక్రియ వెలుగులనిస్తుందో మరి చీకట్లను తలపిస్తుందో వేచిచూడాల్సిందే.

కినుక వహించిన ఏసీ సెలవులో..

జీహెచ్‌ఎంసీలో ఎస్ఎన్‌డీపీ (వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకం), చెరువులు, గృహ నిర్మాణం, భూసేకరణ విభాగాలతో పాటు విద్యుత్ విభాగం బాధ్యతలు నిర్వహిస్తున్న కిల్లు శివకుమార్‌నాయుడు.. తన కంటే జూనియర్ అయిన కర్ణన్ కమిషనర్‌గా రావడంతో మనస్తాపంతో సెలవుపై వెళ్లినట్లు తెలుస్తోంది. వీధిదీపాల వ్యవస్థను గాడిలో పెట్టేందుకు, జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు సరిదిద్దేందుకు ఇలంబర్తి, శివకుమార్‌నాయుడు ఎంతో శ్రద్ధ వహించారు. ప్రతి వీధిదీపం వెలిగే సమయం నుంచి మొదలు పెడితే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో వంటి వివరాలు తెలుసుకునేందుకూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని నిర్ణయించారు.

నేటి నుంచి జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలోనే..

- ఈఈఎస్ఎల్ ఒప్పందం ముగిసిపోవడంతో గురువారం నుంచి జీహెచ్‌ఎంసీయే వీధిదీపాలను నిర్వహించనుంది. జీహెచ్‌ఎంసీలో విద్యుత్ విభాగం ఎస్ఈగా కూడా ప్రస్తుతం ఈఈనే అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిర్వహణపై ఎక్కువ శ్రద్ధ వహించాల్సి ఉంది. వీధిదీపాల నిర్వహణకు సంబంధించి ఇలంబర్తి, శివకుమార్‌నాయుడు ఇప్పటికే తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఉన్నందున దానికనుగుణంగా పనులు చేయనున్నట్లు తెలుస్తోంది.
- రెండు మూడు నెలల పాటు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించాలని, అనంతరం ప్రభుత్వ నిర్ణయానికనుగుణంగా నిర్వహించాలనుకున్నారు. ఈఈఎస్ఎల్‌కు థర్డ్‌పార్టీగా సేవలందించిన కాంట్రాక్టు ఏజెన్సీలనే జీహెచ్‌ఎంసీ కూడా నియమించుకున్నట్లు తెలిసింది. జీహెచ్‌ఎంసీ ఈఈఎస్ఎల్‌కు ఒక్కో వీధిదీపం నిర్వహణకు రూ.22లు చెల్లించగా, కాంట్రాక్టు ఏజెన్సీలకు రూ.18లు చెల్లించనున్నారు. ఈఈఎస్ఎల్ నిర్వహణలో పలు ప్రాంతాలు అంధకారంలో కొట్టుమిట్టాడాయి. జీహెచ్‌ఎంసీ కందే ఫిర్యాదుల్లో వీధిదీపాలవే అత్యధికం. ఇప్పుడిక జీహెచ్‌ఎంసీ నిర్వహణతోనైనా ఈ ఫిర్యాదులు తగ్గుతాయో, వీధిదీపాలు సవ్యంగా వెలుగుతాయో చూడాలి మరి.



స్టాండింగ్ కమిటీ ముందుకు..

ఈ అంశాన్ని గురువారం జరగనున్న స్టాండింగ్ కమిటీ సమావేశం ముందుంచే అవకాశం ఉంది. జీహెచ్‌ఎంసీలో 5.40 లక్షల వీధిదీపాలు వెలుగుతున్నట్లు కాగితాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో ఎన్ని స్తంభాలున్నాయో కూడా లెక్కలేదు. దీంతో ఇటీవలే సర్వే చేపట్టారు. దాదాపు 2.40 లక్షల వీధిదీపాల సర్వే పూర్తయినట్లు సమాచారం.

గోల్ఫ్ అసోసియేషన్ కేసు సీసీఎస్‌కు బదిలీ

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్‌లో (హెచ్‌జీఏ) నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి గోల్కొండ ఠాణాలో నమోదైన కేసు దర్యాప్తు నిమిత్తం సీసీఎస్‌కు బదిలీ అయింది. అసోసియేషన్‌కు చెందిన సీనియర్ సభ్యుడి ఫిర్యాదు మేరకు ఈ నెల 16న గోల్కొండ ఠాణాలో ఈ కేసు నమోదైంది. రూ.1.7 కోట్లకు సంబంధించిన కాంట్రాక్టును అవసరమైన విధానాలు పాటించకుండా కట్టబెట్టారని, రూ.50 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించారనేది ప్రధాన ఆరోపణ. ఇందులో హెచ్‌జీఏ ప్రెసిడెంట్, సెక్రటరీ సహా కీలక సభ్యులపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో దీని దర్యాప్తును సీసీఎస్‌కు అప్పగిస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. గోల్కొండ ఠాణా నుంచి వచ్చిన కేసును రీ-రిజిస్టర్ చేసిన సీసీఎస్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

సీజీఎం సేవలు ప్రశంసనీయం



పదవీ విరమణ చేసిన రవీందర్ రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

సాక్షి, సిటీబ్యూరో: జలమండలి ట్రాన్స్‌మిషన్ చీఫ్ జనరల్ మేనేజర్, జలమండలి క్రికెట్ జట్టు కెప్టెన్ రవీందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని బోర్డు ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఇంజనీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన రవీందర్ రెడ్డిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సమయం గడపాలని, జీవితం హాయిగా గడవాలని ఎండీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్‌లతో పాటు సీజీఎంలు, జీఎంలు, ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బెట్టింగ్ భూతానికి యువకుడి బలి



రాహుల్ (ఫైల్)

మేడ్చల్ రూరల్: అప్పులు చేసి ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడగా..డబ్బులు పోవడంతో మనస్తాపంతో చెందిన యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ యాదగిరి రెండో కుమారుడు రాహుల్ (24) ఇంటర్ వరకు చదివి ఓ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యం తాగడం, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన రాహుల్ అలియాస్ సన్నీ కొన్ని రోజులుగా అప్పులు చేసి ఐపీఎల్ బెట్టింగ్‌లో డబ్బులు పెట్టగా నష్టం వచ్చింది. దీంతో రూ.4 లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రాహుల్ సోమవారం రాత్రి ఇంట్లో పై పోర్షన్‌లోని తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని కుటుంబీకులు మంగళవారం గమనించి కన్నీరుమున్నీరయ్యారు.

థాయ్‌లాండ్‌లో హ్యాండ్లర్!

ఓజీ కుష్ అతడే పండిస్తున్నట్లు అనుమానాలు

- పోలీసు నిఘాకు చిక్కకుండా జరుగుతున్న దందా
- హవాలా ఆపరేటర్లు ఎవరనేది ఆరా తీస్తున్న పోలీసులు
- డ్రగ్స్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు



నిందితుల్ని చూపిస్తున్న పోలీసులు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు మంగళవారం అరెస్టు చేసిన అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా కేసు దర్యాప్తు ముమ్మరమైంది. ఈ దందాలో కీలక వ్యక్తిగా భావిస్తున్న 'హెచ్‌హెచ్ హ్యాండ్లర్' థాయ్‌లాండ్‌లో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించారు. హవాలా నెట్‌వర్క్ మీద దృష్టి పెట్టిన పోలీసులు సహకరించిన వారి కోసం ఆరా తీస్తున్నారు. తదుపరి విచారణ నిమిత్తం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న అభిషేక్, హర్షవర్ధన్, ధావల్, రాహుల్‌లను పోలీసు కస్టడీలోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి అనుమతి కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

ఓజీ కుష్ పండించేదీ అతడేనా..?

ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్, మారువానా, హైడ్రాపోనిక్ గాంజా, ఓజీ కుష్ ఇలా వివిధ పేర్లతో పిలిచే గంజాయితో పాటు మ్యాజిక్ మష్రూమ్స్‌ను 'హెచ్‌హెచ్ హ్యాండ్లర్' సరఫరా చేస్తున్నాడు. ఈ గంజాయి థాయ్‌లాండ్‌లోనే ఎక్కువగా పండుతుంది. జబల్‌పూర్‌కు చెందిన హర్షవర్ధన్‌కు ఓడల ద్వారా చేరింది కూడా థాయ్‌లాండ్ నుంచే. దీన్నిబట్టి ఈ ఓజీ కుష్‌ను హ్యాండ్లరే పండించాడని పోలీసులు అనుమానిస్తున్నారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ నుంచి ఈ ఓజీ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు ఎగుమతి అవుతోంది. హైడ్రోఫోనిక్ టెక్నిక్ విధానంలో కృత్రిమ కాంతితో పండిస్తుంటారు. ఆన్‌లైన్‌లో విత్తనాలు ఖరీదు చేసి, ఎల్‌ఈడీ లైట్లను ఉపయోగించి గంజాయి మొక్కలను పెంచుతారు. ఏమాత్రం మట్టితో అవసరం లేకుండా ప్రత్యేకంగా తయారు చేసిన కుండీలు, ట్రేల్లో ఇసుక, కంకర లేదా నీటిలో అదనపు పోషకాలతో ఉపయోగించి సాగు చేస్తుంటారు. కొందరు మాత్రం కొబ్బరి పొట్టు నారలు, గులక రాళ్లు కూడా వాడతారు. నేలమీద పండే గంజాయి కంటే ఈ ఓజీ నాణ్యత ఎక్కువగా ఉంటుందని చెప్తుంటారు. ఈ మొక్కలు ఓపెన్-రూట్ వ్యవస్థ ద్వారా పోషకాలు, ఆక్సిజన్‌ను నేరుగా తీసుకోవడమే దీనికి కారణం.

వ్యవస్థీకృతంగా సాగుతున్న వ్యాపారం...

ఈ డ్రగ్స్ క్రమవిక్రయాల దందా మొత్తం పక్కా వ్యవస్థీకృతంగా సాగుతోందని పోలీసులు చెప్తున్నారు. ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా ఇండియా నుంచి తనకు వచ్చిన ఆర్డర్ల విషయాన్ని 'హెచ్‌హెచ్ హ్యాండ్లర్' ఆయా యాప్స్ ద్వారానే హర్షవర్ధన్‌కు చేరవేస్తాడు. ఇతడు జబల్‌పూర్‌లో ఉన్న హవాలా ఏజెంట్‌కు ఆ కస్టమర్ వివరాలు పంపిస్తాడు. అతగాడు సదరు కస్టమర్ నివసించే ప్రాంతానికి చెందిన మరో హవాలా ఏజెంట్‌కు ఇవి అందిస్తాడు. ఆ వినియోగదారుడిని సంప్రదించే ఈ ఏజెంట్ డబ్బు ముట్టిన తర్వాత జబల్‌పూర్ ఏజెంట్‌కు బదిలీ చేస్తాడు. అతడి ద్వారా విషయం తెలుసుకునే హర్షవర్ధన్ విషయాన్ని 'హెచ్‌హెచ్ హ్యాండ్లర్'కు చెప్తాడు. ఔన్స్ (28.34 గ్రాములు) డ్రగ్‌కు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు క్రిప్టో కరెన్సీ రూపంలో అతడికి పంపిస్తాడు. ఆపై డ్రగ్ హ్యాండ్లర్ నుంచి హర్షవర్ధన్‌కు వచ్చి... అక్కడ నుంచి డీటీడీసీ, శ్రీ తిరుపతి, శ్రీ ఆంజనేయులు కొరియర్స్‌లో కస్టమర్‌కు చేరుతుంది. హర్షవర్ధన్ కూడా పోలీసుల నిఘాకు చిక్కకుండా ఈ పార్శిల్ బుక్ చేస్తున్నాడు. అక్కడ కస్టమర్ చిరునామా, ఫోన్ నెంబర్ తప్పుగా ఇస్తాడు. దాని ట్రాకింగ్ ఐడీని వినియోగదారుడికి పంపిస్తాడు. దీని ద్వారా ట్రాక్ చేసే కస్టమర్ ఆ పార్శిల్ కొరియర్ ఆఫీసుకు చేరిందని గుర్తించిన వెంటనే అక్కడకు వెళ్లి తీసుకుంటారు. ఈ హవాలా, కొరియర్ నెట్‌వర్క్ పైనా హెచ్-న్యూ దృష్టి పెట్టింది. ఈ ముఠాలో కీలక పెడ్లర్‌గా ఉన్న హర్షవర్ధన్‌కు చెందిన క్రిప్టో వాలెట్‌లో రోజుకు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు విలువైన బిట్‌కాయిన్లు డిపాజిట్ అవుతున్నట్లు గుర్తించామని అధికారులు చెప్తున్నారు.

నగరంలో 144 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

- 42 ఠాణాలకు కొత్త ఇన్‌స్పెక్టర్ల నియామకం
- టోలిచౌకీ తొలి ఎస్‌హెచ్‌ఓగా రమేష్ నాయక్



రమేష్ నాయక్

సాక్షి, సిటీబ్యూరో: నగర కమిషనరేట్‌లో భారీ స్థాయిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి. మొత్తం 144 మందికి స్థానచలనం కల్పించిన కొత్వాల్ సీవీ ఆనంద్..సస్పెన్షన్‌లో ఉన్న ముగ్గురికీ పోస్టింగ్స్ ఇచ్చారు. 42 శాంతిభద్రతల పోలీసుస్టేషన్లకు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్‌హెచ్‌ఓ) మారగా...కొత్తగా ఏర్పడిన టోలిచౌకి ఠాణా తొలి ఎస్‌హెచ్‌ఓగా లావూరి రమేష్ నాయక్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం రెయిన్‌బజార్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ విభాగాల్లోనూ కీలక మార్పులు జరిగాయి. ఇన్‌స్పెక్టర్ బదిలీల్లో ముఖ్యమైనవి ఇలా...

పేరు	పోస్టింగ్
కె.నర్సింహ	సుల్తాన్‌బజార్
పి.భరత్‌కుమార్ గౌడ్	బేగంబజార్
ఎన్.బోస్ కిరణ్	గాంధీనగర్
బి.కోటయ్య	సైఫాబాద్
ఎం.అప్పలనాయుడు	ఉస్మానియా వర్సిటీ
కె.నారాయణరెడ్డి	నాంపల్లి
టి.కిరణ్‌కుమార్	అంబర్‌పేట్
ఎం.మధుకుమార్	గోపాలపురం
ఎ.మధుసూదన్‌రెడ్డి	వారాసిగూడ
కె.బ్రహ్మమురారి	చాదర్‌ఘాట్
ఎన్.తిరుపతిరాజు	బోయిన్‌పల్లి
వి.రామ్‌చందర్	మార్కెట్
పి.శ్రీకాంత్‌రెడ్డి	తుకారాంగేట్
ఎ.ఆంజనేయులు	హుస్సేనిఆలం
వై.కమల్‌కుమార్	కంచన్‌బాగ్
ఎం.రామకృష్ణ	కామాటిపురా
పి.మహేష్ గౌడ్	శాలిబండ
ఎం.ప్రవీణ్‌కుమార్	బహదూర్‌పురా
ఎండీ ఖలీల్‌పాషా	కాలాపత్తర్
ఎం.రవికుమార్	రెయిన్‌బజార్
కె.గుర్నాథ్	బండ్లగూడ
ఆర్.గోపి	చంద్రాయణగుట్ట
పి.ఆంజనేయులు	మాదన్నపేట
ఎన్.ఆనంద్	ఆసిఫ్‌నగర్
టి.పురుషోత్తంరావు	హబీబ్‌నగర్
బి.వెంకట రాములు	లంగర్‌హౌస్
ఎం.శ్రీనివాసులు	గోషామహల్
ఎస్.సంతోషం	ఫిల్మ్‌నగర్
బి.అభిలాష్	టప్పాచబుత్రా
ఎ.ప్రవీణ్‌కుమార్	మాసబ్‌ట్యాంక్
ఎండీ షకీర్ అలీ	మధురానగర్
పి.రాఘవేంద్ర	నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్
జి.సంతోష్‌కుమార్	సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్
ఎన్.రంజిత్‌కుమార్ గౌడ్	సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్
సీహెచ్ యుగంధర్	వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్
ఎస్.బాలస్వామి	హెచ్-న్యూ

దేవరయాంజల్‌కు హైడ్రా 'దారి' చూపింది!

- నేరుగా ఎన్‌హెచ్ నెం.44కు చేరుకునే అవకాశం
- కండ్లకోయ నివాసులకు ఉపయుక్తంగా రహదారి



సాక్షి, సిటీబ్యూరో: శామీర్‌పేట మండలంలోని దేవరయాంజల్, కండ్లకోయ ప్రజలు నేరుగా జాతీయ రహదారి నెం.44కు చేరుకునే అవకాశం హైడ్రా కల్పించింది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న రహదారిని రోడ్డుకు అడ్డంగా గేట్లు పెట్టి, కొంత మేర తవ్వి ఆటంకాలు సృష్టించారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న హైడ్రా బుధవారం ఆ అడ్డంకుల్ని తొలగించింది. దేవరయాంజల్ విలేజికి ఉండే ప్రధాన రహదారిని మూసేశారంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రోడ్డుకు అడ్డంగా గేట్లు పెట్టి రాకపోకలకు ఆటంకాలు కలిగిస్తున్నారని నిర్ధారించుకుంది. కండ్లకోయ 135, 136 సర్వే నంబర్లలో జిల్లా న్యాయస్థాన సముదాయానికి కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. అలాగే ఇవే సర్వే నంబర్లలో మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మేడ్చల్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ నిర్మాణానికి కూడా కొంత స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణం జరగాల్సి ఉండగా ఇప్పటికే ఈ మార్గంలో కొన్ని పరిశ్రమలు కూడా ఉన్నాయి. వీటితో పాటు కండ్లకోయ - దేవరయాంజల్ నివాసితులు కూడా ఇదే రోడ్డును వినియోగిస్తున్నారు. ప్రస్తుతం మట్టి రోడ్డు ఉండగా త్వరలో 40 అడుగుల విస్తీర్ణంలో దాంబరు రోడ్డు నిర్మించేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బండకుంట నరసింహారెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసి, రహదారిపై అడ్డంకులు సృష్టించడంపై స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాత హైడ్రా అక్కడ నిర్మించిన గేట్లతో పాటు రోడ్డు మీద అడ్డంగా వేసిన బండరాళ్లను తొలగించింది. కందకం మాదిరి తవ్విన చోట మట్టిని నింపి రాకపోకలను పునరుద్ధరించింది. గూండాగిరితో రాకపోకలకు అంతరాయం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని హైడ్రాను స్థానికులు కోరారు. ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే ఆటంకాలను తొలగించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

అరెస్ట్ చేసిన బాలుడు ఎక్కడ?

- పూర్తి నివేదిక సమర్పించండి
- సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

సిటీ కోర్టులు: ఎలాంటి తప్పు చేయని తన కుమారుడిని పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి అక్రమంగా నిర్బంధించారని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ మహిళ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌కు బుధవారం ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన కమిషన్..పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పోలీసులను ఆదేశిస్తూ మే 5వ తేదీకి వాయిదా వేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..ఏప్రిల్ 28న మహబూబ్‌నగర్ జిల్లా కద్తాల్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీసులు తన కమారుడు మేకల కళ్యాణ్‌పై ఎలాంటి కేసు నమోదు చేయకుండా, నోటీసులు ఇవ్వకుండా, కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం కూడా ఇవ్వకుండా బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపిస్తూ అలివేలు అనే మహిళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేసింది. పోలీసులు అక్రమ కస్టడీకి తీసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చూడగా అక్కడ తన కుమారుడు కనిపించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తర్వాత మూడు గంటల సమయంలో తన కుమారుడి ఫోన్ నుంచి కాల్ రాగా అతన్ని కోర్టులో హాజరు పరుస్తున్నామని చెప్పిన పోలీసులు కోర్టు ఎదుట కూడా హాజరు పర్చకుండా ఎక్కడికి తీసుకెళ్లారో కూడా సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో న్యాయవాది అమర్‌నాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేస్తూ తనకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కమిషన్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ ఈ కేసుపై విచారణ జరిపించి మే 5వ తేదీలోపు పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఆ రోజుకు వాయిదా వేసింది.

ధ్యానంతో ఆరోగ్యకర జీవనం

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ఆవులకు ఆహారం పెడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నందిగామ: ధ్యానంతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమ్లేష్ డి.పటేల్ ఆధ్వర్యంలో కన్హా శాంతివనంలో కొనసాగుతున్న బాబూజీ మహరాజ్ జయంతి వేడుకలకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. నిశ్శబ్దం అరుదైన విలాసమని తెలిపారు. కన్హా శాంతివనం ఆహ్లాదకరంగా, అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. అంతకు ముందు గురూజీతో కలిసి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

భావితరాలకు స్ఫూర్తి వాజ్‌పేయి

ఎంపీ ఈటల రాజేందర్



నాగారంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

మహేశ్వరం: దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మండల పరిధిలోని నాగారంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదీష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వాజ్‌పేయి సంస్మరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వాజ్‌పేయి తీసుకున్న నిర్ణయాలు జాతిని ముందుకు నడిపించాయని గుర్తుచేశారు. సుస్థిర, సుపరిపాలన అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, రాష్ట్ర నాయకులు జయప్రకాశ్, కాశీనాథ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు



ప్రమాదానికి కారణమైన కారు

అబ్దుల్లాపూర్‌మెట్: ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా కారును నడుపుతూ అతి వేగంగా వచ్చి రోడ్డుపై అలజడి సృష్టించాడు. మరో కారుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడడంతో పలువురికి గాయాలైన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గచ్చిబౌలి గోపన్‌పల్లిలో నివాసముండే ముత్తవరపు వెంకటరమణ తన భార్యతో కలిసి బుధవారం ఉదయం 11గంటలకు తమ బెలోనో కారులో సొంతూరు సూర్యాపేట జిల్లా కోదాడకు వెళ్తున్నారు. మార్గమధ్యలో పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు కూడలి దాటిన తర్వాత చౌటుప్పల్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న క్రేటా కారు డ్రైవర్ అతి వేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న కారుతోపాటు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. ఈ ఘటనలో వెంకటరమణతో పాటు అతని భార్య ప్రదీపకు, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న లింగస్వామి, అతని భార్య నవనీత వారి ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. వీరితో పాటు మరో యాక్టీవ వాహనంపై వెళ్తున్న మల్లారెడ్డి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నళినీ పద్మావతికి హౌసింగ్ బాధ్యతలు

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ నళినీ పద్మావతికి హౌసింగ్, హెరిటేజ్ విభాగాల బాధ్యతలప్పగించారు. చాలా రోజులుగా పోస్టింగ్ కోసం ఆమె వెయిటింగ్‌లో ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండటంతో ఇప్పటి వరకు ఆమెకు పోస్టింగ్ ఇవ్వలేదు. పాత కమిషనర్ ఇలంబర్తి జీహెచ్‌ఎంసీ నుంచి రిలీవ్ అయ్యేముందు ఈమేరకు పోస్టింగ్ ఇచ్చిన విషయం ఆలస్యంగా తెలిసింది. ప్రస్తుతం అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు వద్ద హౌసింగ్‌తో పాటు పలు విభాగాల బాధ్యతలుండటం తెలిసిందే.

దంత వైద్యుడి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న మహర్షి

సనత్‌నగర్: బై పోలార్ డిజాస్టర్ అనే మానసిక వ్యాధితో బాధపడుతున్న దంత వైద్యుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నగర శివారు మల్లంపేటకు చెందిన దంత వైద్యుడు కొమ్మ మహర్షి (30) గత కొంతకాలంగా బైపోలార్ డిజాస్టర్ అనే మానసిక సమస్యతో బాధపడుతున్నాడు. అప్పుడప్పుడు తాను చనిపోవాలని అనుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు, మిత్రులకు చెప్పేవాడు. ఇదే క్రమంలో బేగంపేటలో ఉండే తన సోదరుడికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పగా, మహర్షిని బేగంపేటకు తీసుకువచ్చి తన పర్యవేక్షణలో ఉంచుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు సోదరుడు పని మీద బయటకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహర్షి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత ఇంటికి వచ్చిన సోదరుడికి గదిలో ఫ్యాన్‌కు మహర్షి వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేద్దాం

- ఇదే థీమ్‌తో కాలుష్య నియంత్రణ మండలి పోటీలు..
- ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహణ

సనత్‌నగర్: జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' అనే థీమ్‌తో ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. నృత్యం, స్కిట్స్, పెయింటింగ్ అంశాల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. మే 21న టీజీపీసీబీ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెయింటింగ్, 22న నృత్య పోటీలు, 23న స్కిట్స్/ డ్రామా పోటీలు ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను హైలెట్ చేసే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాల్సిందిగా పీసీబీ అధికారులు తెలిపారు. భూమి, నీరు, గాలి, ప్లాస్టిక్, కాలుష్య నియంత్రణతో పాటు ఎనర్జీ, నీటి సంరక్షణ, మొక్కలు పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంచడం వంటి ఇతివృత్తంతో ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు సనత్‌నగర్ టీజీపీసీబీ ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు మీడియా కో-ఆర్డినేటర్ సోమేశ్‌కుమార్ (99081 79676), ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వరరావును (91773 03127) సంప్రదించాలన్నారు.

దాడి కేసులో వ్యక్తికి రిమాండ్

యాచారం: ఓ మహిళపై దాడి చేసిన ఘటనలో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగలిగడ్డ తండాలో శాంతి అనే మహిళపై ఇదే తండాకు చెందిన భార్యాభర్తలు శారద, చందర్ దాడి చేశారు. శాంతికి తీవ్ర గాయాలు కావడంతో గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం చందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ తేజంరెడ్డి తెలిపారు.

ప్రభుత్వ భూముల జోలికి రావద్దు

మొయినాబాద్: ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారం రెవెన్యూ సర్వే నంబర్ 218లో రెండెకరాల ప్రభుత్వ భూమి చుట్టూ అక్రమంగా నిర్మించిన ఫెన్సింగ్, టిఫిన్ సెంటర్ డబ్బాలను బుధవారం రెవెన్యూ అధికారులు జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ భూముల జోలికొస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రజలు సైతం రెవెన్యూ అధికారులకు సహకరించాలని, ఈ విషయాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేసినవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కూల్చివేతల్లో ఆర్‌ఐ రోజా, సిబ్బంది బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



ఘనంగా బసవేశ్వర జయంతి



బసవేశ్వర జయంతిలో పాల్గొన్న విజయారెడ్డి

ఖైరతాబాద్: ఖైరతాబాద్ లైబ్రరి చౌరస్తాలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం పూజలో పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ



బంజారాహిల్స్: జలమండలి ఎల్లారెడ్డిగూడ సెక్షన్ పరిధిలో బుధవారం జీఎం హరిశంకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భద్రతాప్రమాణాలు పాటించకుండా విధులు నిర్వర్తించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బందికి హెల్మెట్, గ్లౌజస్, షూస్ లేకుండా పనిచేయిస్తున్న చియాన్ ఎన్విరో ఇంజినీరింగ్ ఏజెన్సీకి రూ.10 వేల జరిమానా విధించారు. ఇక ముందు భద్రతా ప్రమాణాలు పాటించకుండా విధులు నిర్వర్తిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఎర్రగడ్డ రైతుబజార్ కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: కిలో టమాట రూ.15, నల్లవంకాయ.18, పొడుగువంకాయ.18, బెండకాయ.35, పచ్చిమిర్చి.35, బజ్జీమిర్చి.40, క్యాప్సికం.55, పచ్చికాకరకాయ.35, పందిరిబీర.35, క్యాబేజీ.08, క్యారెట్.19, దొండకాయ.28, గుండు బీన్నీస్.75, గింజచిక్కుడు.55, గోకరకాయ.35, కీర.23, దోసకాయ.18, బీట్‌రూట్.21, ఉల్లిగడ్డ.14, ఆలుగడ్డ.27, చామగడ్డ.35, మొరంగడ్డ.18, కందగడ్డ.75, క్యాలిఫ్లవర్ 23, సొరకాయ.09, పొట్లకాయ.18, అరిటికాయ.10, మునగకాయ.4, మామిడికాయ.35, ముల్లంగి.4-5, ఉల్లిపొరక.28. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకూ అందుబాటులో ఉంటాయి.

- రెండు పాఠశాలల్లో వంద శాతం
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ఖైరతాబాద్‌లో 90.5 శాతం ఉత్తీర్ణత



బంజారాహిల్స్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఖైరతాబాద్ జోన్ పరిధిలో 90.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కన్నా ఈ సారి రెండు శాతం మెరుగైన ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను పదో తరగతి బోర్డు ఇచ్చింది. విద్యాశాఖ ఖైరతాబాద్‌జోన్ పరిధి కిందకు వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, షేక్‌పేట, యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగల్‌రావునగర్, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్‌పేట్ డివిజన్ల పరిధిలో ఉన్న 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పరిధిలో మొత్తం 1289 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. పంజగుట్ట పదవ హైస్కూల్ ఇంగ్లిష్ మీడియంలో, యూసుఫ్‌గూడ ఉర్దూ మీడియంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాజ్‌భవన్ హైస్కూల్‌లో హాసిని అనే విద్యార్థిని 574 మార్కులతో జోన్ పరిధిలోనే టాపర్‌గా నిలిచింది. ఇదే స్కూల్‌లో చదువుతున్న అనిల్ 566 మార్కులతో, ప్రభవ్ రాజ్ 563 మార్కులతో టాపర్లుగా నిలిచారు. దాదాపు అన్ని పాఠశాలల్లోనూ గతేడాది కన్నా అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రౌండ్‌టేబుల్ స్కూల్ టాపర్‌గా..

బంజారాహిల్స్: ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్‌గా 520 మార్కులు సాధించి గౌరారం అభినయ్ టాపర్‌గా నిలిచాడు. ఈ పాఠశాలలో మొత్తం 174 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 141 మంది ఉత్తీర్ణత అయ్యారు.



గౌరారం అభినయ్ (520)

గతి స్కూల్‌లో..

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం-7లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం 77 మంది పరీక్ష రాయగా 67 మంది ఉత్తీర్ణులయ్యారు. స్కూల్ టాపర్‌గా గుగులోతు బిందు 549 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంగిష్ మీడియం నుంచి 66 మంది రాయగా 57 మంది, ఉర్దూ మీడియంలో 11 మంది పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

పాఠశాల	మీడియం	ఉత్తీర్ణత శాతం
ఖైరతాబాద్ ప్రాక్టీసింగ్ స్కూల్	ఇంగ్లిష్	76.92
పంజగుట్ట ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	100
పంజగుట్ట ప్రభుత్వ పాఠశాల	తెలుగు	77.78
ఎంఎస్ మక్తా ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	69.23
ఎంఎస్ మక్తా ప్రభుత్వ పాఠశాల	ఉర్దూ	80
రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	95.69
చింతల్‌గూడ ప్రభుత్వ పాఠశాల	తెలుగు	66.67
ప్రభుత్వ పాఠశాల సోమాజిగూడ, శ్రీరాంనగర్	ఇంగ్లిష్	93.22
ప్రభుత్వ పాఠశాల ఎల్లారెడ్డిగూడ-2	ఉర్దూ	96.43
ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	89.13
యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల	తెలుగు	91.67
యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	88.03
యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల	ఉర్దూ	100
అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాల	ఉర్దూ	93.02
బోరబండ ప్రభుత్వ పాఠశాల	తెలుగు	72.41
బోరబండ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	76.60
జవహర్ నగర్‌ప్రభుత్వ పాఠశాల	తెలుగు	82.35
జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	92.98
షేక్‌పేట ప్రభుత్వ పాఠశాల	తెలుగు	80
షేక్‌పేట ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	93.75
గతి స్కూల్, బంజారాహిల్స్	ఉర్దూ	90.91
గతి స్కూల్ బంజారాహిల్స్	ఇంగ్లిష్	86.36
ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	81.03
ఎన్బీటీ నగర్ ప్రభుత్వ పాఠశాల	తెలుగు	87.50
ఎన్బీటీ నగర్ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	95.38
చౌరాజన్‌సీ ప్రభుత్వ పాఠశాల	ఉర్దూ	91.67
చౌరాజన్‌సీ ప్రభుత్వ పాఠశాల	ఇంగ్లిష్	84.62

నలందా టాపర్స్‌తో డైరెక్టర్ సూర్య కశ్యప్



నలందా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో..

వెంగళరావునగర్ : వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని నలందా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ సూర్యనారాయణ కశ్యప్ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాలను పాటిస్తూ భవిష్యత్‌కు సిద్ధంగా ఉండే పౌరులను తీర్చిదిద్దుతూ ముందుకు సాగుతున్నామన్నారు.

శ్రీసాయిరాం హైస్కూల్స్‌లో..

యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయిరాం హైస్కూల్స్‌ల్లో మొత్తం 722 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. వీరందరినీ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, హెచ్ఎం, టీచర్లు అభినందించారు.



సాయిరాం స్కూల్ టాపర్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

4న పుస్తకావిష్కరణ

శ్రీనగర్‌కాలనీ: అమీర్‌పేట గ్రీన్‌ల్యాండ్స్ బీపీఆర్ విఠల్ ఆడిటోరియంలో ఈ నెల 4న రచయిత, వ్యాఖ్యాత చిల్లగట్టు శ్రీకాంత్‌కుమార్ రచించిన చరిత్రవాహినిలో ఉత్తరాంధ్ర కాపులు అనే పుస్తకావిష్కరణ జరుగనున్నట్లు నిర్వాహకులు శ్రీనవయుగ ఈవెంట్స్ తెలిపారు. బుధవారం శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల పలు రంగాల ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని పుస్తకావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. చరిత్రలో ఉత్తరాంధ్ర కాపులు చేసిన ఉద్యమాలు, సాంఘిక, సామాజిక, సాహిత్య, రాజకీయాల్లో విశేషంగా రాణించిన మహారథుల విశేషాలను ఈ పుస్తకంలో రచయిత చిల్లగట్టు శ్రీకాంత్‌కుమార్ విపులంగా వివరించినట్లు తెలిపారు.

జూన్ 15న అందాజ్- ఏ- హింద్ సాహితీ సంబురం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహ్మద్ ఆల్ ఖురేషి

బంజారాహిల్స్: ఓవర్సీస్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 15న హైదరాబాద్‌లో అందాజ్-ఏ-హింద్ పేరుతో కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అల్ ఖురేషి, ఏఈహెచ్ అధ్యక్షుడు డాక్టర్ సుజహత్ అలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెనడా, మిడిల్ ఈస్ట్ అమెరికా తదితర దేశాల్లో సాంస్కృతిక, వ్యాపార, సేవా కార్యక్రమాలు నిర్వహించే ఓవర్సీస్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వారసత్వాన్ని పలు దేశాల్లో ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందన్నారు. సామాజిక అభివృద్ధికి తోడ్పడుతున్న వ్యక్తులకు తహజీబ్ ఏ ఆదాబ్ పేరుతో అవార్డులు అందిస్తున్నామన్నారు. దీంతో పాటు అందాజ్ ఏ హింద్ ముషైరా కార్యక్రమంలో భాగంగా భారత్‌లోని పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖ కవులు ఈ వేడుకలో పాల్గొంటారన్నారు. హైదరాబాద్ గాట్ టాలెంట్ సహకారంతో తెలంగాణ యువ కవిత్వ ప్రతిభా ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇర్ఫాన్, అజీజ్ పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన విద్యార్థిని

ఫోన్‌ట్రాక్‌తో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగింత

ఖైరతాబాద్: తక్కువ మార్కులు రావడంతో ఓ విద్యార్థిని ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటనలో పోలీసులు ఫోన్ ట్రాకింగ్ ఆధారంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహ్మద్ అజహరుద్దీన్ కుమార్తె బీ-ఫార్మసీ చదువుతోంది. పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని 29న కళాశాలకు వెళ్లిన ఆమె సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ఫోన్ నెంబర్ ట్రాక్ చేసి బస్సులో వెళ్తున్నట్లు గుర్తించి అన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో దింపి అక్కడకి కుటుంబ సభ్యులను పంపి అప్పగించామన్నారు.



'కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం'



ఆళ్ల రామకృష్ణ

హిమాయత్‌నగర్: దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, 22 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలించిందన్నారు. 2021లో జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీంకోర్టులో కేసు వేసి అన్ని సంఘాలను సమన్వయం చేసుకొని పోరాటం కొనసాగించానని పేర్కొన్నారు.

ఐపీసీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుధాకర్



సుధాకర్‌కు నియామకపత్రం అందజేస్తున్న కేబీ శ్రీధర్

హిమాయత్‌నగర్: ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాదెండ్ల సుధాకర్‌ను నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పుష్పాంజలి చేతుల మీదుగా సుధాకర్‌కు ఆయన నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అడ్వైజర్ చిత్ర, కో ఆర్డినేటర్ సెల్వరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఆకారపు పద్మిని దేవి, పార్టీ ఇన్‌చార్జి నంది కొండలరావు, యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎడవల్లి సరిత, పీఆర్‌ఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యానికి ప్రజాదరణ



మాట్లాడుతున్న నందకుమార్‌రెడ్డి

వెంగళరావునగర్: ఆదరణ లేదనుకున్న ఆయుర్వేద వైద్యానికి ప్రజాదరణ పెరిగిపోతుందని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ డాక్టర్ వి.నందకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యాన్ని గ్రామీణ స్థాయి నుంచి తిరిగి జీవం పోస్తున్న ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. మన వైద్యాన్ని మనమే కాపాడుకోవాలని, క్షేత్రస్థాయిలో ఇంకా గుర్తింపు రావాల్సి ఉందన్నారు. అల్లోపతి ద్వారా తగ్గించలేని దీర్ఘకాలిక రోగాలను సైతం పూర్తిస్థాయిలో నయం చేయగల సత్తా ఆయుర్వేద వైద్యానికి మాత్రమే ఉందని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. భవిష్యత్ తరం విద్యార్థులందరూ ఆయుర్వేద వైద్యం చదవడానికి, వైద్యాన్ని ప్రజలకు అందించడానికి ఎంతో ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా కేవలం మూలికలు, చెట్ల ద్వారా పురాతన వైద్యానికి ఆధునికతను జోడిస్తూ వైద్యాన్ని అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హోమియో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.లింగరాజు, ఎర్రగడ్డ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ లక్ష్మీకాంతం, డాక్టర్ ఉమా శ్రీనివాస్, స్టూడెంట్స్ ఎడ్వైజర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ వి.నరసింహా, ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమత పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాల కూల్చివేత




వినాయకానగర్‌లో నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

రహమత్‌నగర్: రహమత్‌నగర్, బోరబండ డివిజన్లలోని పలు అక్రమ నిర్మాణాలను బుధవారం అధికారులు కూల్చివేశారు.రహమత్‌నగర్ డివిజన్ వినాయకనగర్, బోరబండ డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ సర్కిల్-19 టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ ప్రసీధా, ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో కూల్చివేశారు.

విశ్వేశ్వరయ్య భవన్‌లో హోమియో ఫెస్ట్

ఖైరతాబాద్: హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శ్యామ్యూల్ హనిమన్ జయంతిని పురస్కరించుకొని హోమియో పతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎంఏటీ)ఆధ్వర్యంలో బుధవారం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ఒక రోజు హోమియో ఫెస్ట్-2025 నిర్వహించారు. కె.ఎన్.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పి.వి.నందకుమార్ రెడ్డి, సీబీ మాజీ ఉప సంచాలకులు వి.వి.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హోమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు సృజనాత్మక శక్తి, పోటీ తత్వాన్ని అలవాటు చేయడమే ఈ హోమియో ఫెస్ట్ ఉద్దేశమని డాక్టర్ కె.గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు.

మహిళ అదృశ్యం



సుప్రియ

ఖైరతాబాద్: ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఇందిరానగర్‌లో తల్లితో పాటు ఉంటున్న సుప్రియ(25) మద్యానికి బానిసై తరచూ గొడవలు పడేది. ఇటీవల రెండు రోజులు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి మళ్లీ వచ్చేసింది. ఈ నెల 26న వెళ్లిన సుప్రియ ఎంతకీ రాకపోవడంతో తల్లి మీరాబాయి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె విరమణ



సమ్మె విరమించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు

బంజారాహిల్స్: యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన నిరవధిక సమ్మెను బుధవారం విరమించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి సూచన మేరకు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతో అకాడమిక్ డైరెక్టర్ పుష్ప చక్రపాణి, యూజీసీ డీఈబీ డైరెక్టర్ పల్లవి కాబ్డే, పీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిలు చర్చలు జరిపారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపిందని తెలిపారు. స్పష్టమైన హామీ మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రతినిదులు పేర్కొన్నారు. ముందుగా కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టైం స్కేల్ ఉద్యోగుల సంఘం, ఎస్సీ, స్టేటస్ ఉద్యోగుల సంఘం సభ్యులు సంఘీభావం తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు అవినాష్, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, సలహాదారులు యాదగిరి కంభంపాటి, కాసం విజయ్, ఈసీ సభ్యులు మగ్దుం మొయియుద్దీన్, కాంట్రాక్ట్ అధ్యాపకులు నాగరాజు, కోటేశ్వరరావు, విజయ ఉషశ్రీ, సిద్ధాంతి అరుణ, పడాల లక్ష్మణ్, సునీల్‌క్షకుమార్, కురుమేటి దయాకర్, రాధాకృష్ణ, నర్సయ్య భట్టు పాల్గొన్నారు.

సీఎం హామీతో ఉస్మానియాలో సమ్మె విరమణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాలను పర్మనెంట్ చేయమని, ఉద్యోగ భద్రత, యూజీసీ పే స్కేల్ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీతో వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం విరమించారు. గత 12 రోజులుగా రాష్ట్రంలోని 12 వర్సిటీలలో విధులు బహిష్కరించి కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఓయూలో 25 ఏండ్లుగా తక్కువ వేతనానికి పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు ఉద్యోగాల పర్మనెంట్ కోసం దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్సిటీల అధ్యాపక ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కాంట్రాక్టు అధ్యాపకులు అన్ని వర్సిటీలలో ఆందోళన బాట పట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 12 వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు ఒకే సారి నిరవధిక సమ్మె చేయడంతో ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకుల నాయకులతో సంప్రదింపులు జరిపి ఉద్యోగ భద్రత, యూజీసీ పే స్కేల్ అమలు చేస్తామని అంగీకరించడంతో సమ్మెను తాత్కాలికంగా ముగించినట్లు అధ్యాపకులు పేర్కొన్నారు.

పార్క్ హయత్‌లో ఇండిగ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్టివల్



మాట్లాడుతున్న అనుపమ కోనేరు

బంజారాహిల్స్: ప్రతిష్టాత్మక మూడో ఇండిగ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్టివల్ బుధవారం బంజారాహిల్స్ రోడ్డునెంబర్-3లోని పార్క్ హయత్ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా విద్య, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఆవిష్కరణలపై ఆలోచింపజేసే చర్చలు జరిగాయి. హెల్త్‌కేర్ ఎడ్యుకేషన్‌ను మరింత విస్తృతం చేయడం, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సుల్తాన్-ఉల్-ఉలూమ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరు హాజరై హెల్త్ కేర్ ఇండస్ట్రీ అవసరాలు, వాటిని తీర్చడంలో విద్యా సంస్థలపై పాత్రపై మాట్లాడారు. నైపుణ్య ఆధారిత విద్య, పరిశ్రమ-విద్యా ఏకీకరణ, పాఠ్యాంశాల నవీకరణ అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. వైద్య రంగంలో రోబోటిక్ టెక్నాలజీ అవసరాన్ని తెలియజేశారు.

ఎల్‌ఓసీ పత్రాల అందజేత

సనత్‌నగర్: పేదరికం కారణంగా మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇద్దరికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అండగా నిలిచారు. రాంగోపాల్‌పేట డివిజన్ చుట్టాల బస్తీకి చెందిన మహేష్, బన్సీలాల్‌పేట డివిజన్ అరుణ్‌జ్యోతి కాలనీకి చెందిన ఇల్లందుల పావనిలు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి కోరారు. ఎమ్మెల్యే చొరవతో వారికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది. బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, నాయకులు ప్రేమ్‌కుమార్, అబ్బాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

రేపు సమతాస్ఫూర్తి కేంద్రంలోకి ఉచిత ప్రవేశం

శంషాబాద్ రూరల్: శ్రీ భగవద్రామానుజుల 1008వ జయంతి ఉత్సవాల సందర్భంగా మండలం ముచ్చింతల్ శివారులోని స్ఫూర్తి కేంద్రం సందర్శనకు మే 2వ తేదీన ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్ఫూర్తి కేంద్రంలో ఉన్న 108 దివ్య క్షేత్రాలను భక్తులు ఉచితంగా దర్శించుకోవచ్చన్నారు. ఉదయం 6 నుంచి 9 గంటలలోపు భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో రావాలని, పురుషులు ధోతి, ఉత్తరీయం, స్త్రీలు చీర ధరించాలని సూచించారు. వీరికి మాత్రమే సువర్ణ రామానుజ సన్నిధిలో జరిగే అభిషేక పూజలకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మే 4న సామూహిక ఉపనయన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

శ్రీశ్రీ అక్షరం ప్రజలకు ఆయుధం


శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భూపతి వెంకటేశ్వర్లు తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అక్షరాలతో అగ్గిరవ్వలు పుట్టించి చందస్సు సంకెళ్లను తెంచేసి, ఆధునిక కవిత్వానికి, అంటుకట్టిన ప్రజాకవి శ్రీశ్రీ అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. అక్షరాన్ని ఆయుధం చేసి కార్మికులకు అందించిన లోకకవి శ్రీశ్రీ అని కొనియాడారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్కే ఆధ్వర్యంలో శ్రీశ్రీ 115వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయన మాట పీడిత పక్షం అని, ఆయన బాట ప్రజామార్గం అని కొనియాడారు. సమాజంలో ఉన్న దోపిడి సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయంగా ముందుకు తెచ్చిన సిద్ధాంతం కమ్యూనిజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. బాలకృష్ణ, జి. నరేష్, విజయ్‌కుమార్, పొన్నం రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరిపించాలి

హిమాయత్‌నగర్: భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి హయాంలో జరిగిన అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆల్ ఇండియా సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహదేవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూదాన్ భూములను స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని, భూదాన్ యజ్ఞ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరె అరవిందరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు తోలుపులూరి కృష్ణ గౌడ్, డా.వెదిరె ప్రమోద్ చంద్రారెడ్డిలతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వం భూదాన్ భూముల అన్యాక్రాంతంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిందని, ఈ ప్రభుత్వం ఈ విచారణ వివరాలను వెల్లడించాలని అన్నారు. భూదాన్ యజ్ఞ బోర్డు లేకపోవడం వల్లే అనేక అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూదాన్ భూములు లక్ష ఎకరాల వరకు ఉన్నాయని, వాటిలో అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రైతు కూలీలు, దళితులు, నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. కొంతమంది ఆంధ్రప్రదేశ్ భూదాన్ యజ్ఞ బోర్డు కార్యాలయాన్ని తెరిచి భూదాన్ భూములు ఇస్తామని పేదల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భూదాన్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో భూదాన్ ఉద్యమంలో భూదాన్ భూములు పొందిన కుటుంబాలకు చెందిన వారు శ్రీమంత్ గిరి, నరేష్, రాజు, కొమ్ము లక్ష్మణ్, కె.దానయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నేడు

- శ్రీనగర్ కాలనీలోని శ్రీసత్యసాయి నిగమాగమంలో ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు నేషనల్ సిల్క్ ఎక్స్‌పో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో డైరెక్ట్ వీవర్స్ 50 శాతం రాయితీపై అమ్మకాలు నిర్వహించనున్నారు.
- మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో క్విస్ట్ లైట్ పేరిట చిత్ర ప్రదర్శన ఉదయం 11 నుంచి రాత్రి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.
- మాదాపూర్ శిల్పారామం సమీపంలోని ఇందిరా మహిళాశక్తి బజార్‌లో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.
- కేపీహెచ్‌బీ కాలనీలో లులు మాల్‌లో లులు బిగ్ చాకో డేస్ ఫెస్టివల్ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు కోకో మిలన్ యాక్టివిటీస్, చిన్నారులకు పెయింటింగ్, డ్రాయింగ్, త్రీడీ యానిమేషన్ చిత్రాలు, వీడియోలతో ఇంగ్లిష్ పద్యాలు, పాటలపై శిక్షణ అందుబాటులో ఉంటుంది.
- మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో ఫుడ్ ఇండియా ఎక్స్–2025 ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది.

గ్రేటర్ సిటీ నలుమూలలా ప్రతిరోజూ నిర్వహించే ఈవెంట్ల వివరాలను ఒక రోజు ముందే మాకు పంపండి. 'సాక్షి' ఎంగేజ్‌మెంట్ కాలం (నగరంలో నేడు)లో ప్రచురిస్తాం. మీ ఈవెంట్ల వివరాలను sakshiupdates123@gmail.com కు మెయిల్ చేయగలరు.

స్పెషల్ డ్రైవ్ చేపట్టి.. షెల్టర్ హోమ్‌కు చేర్చి..!

- మరో బృహత్తర కార్యక్రమానికి నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం
- ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్‌పాత్‌లపై గడిపే, భిక్షాటన చేసేవారి గుర్తింపు
- 26 మందికి పునరావాసం
- ఆత్మాభిమానంతో బతికేందుకు షెల్టర్ హోం దోహదం : ఏసీపీ శంకర్‌రాజు


భిక్షాటన చేసే వారితో మాట్లాడుతున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

సనత్‌నగర్: నార్త్‌జోన్ ట్రాఫిక్ పోలీసులు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిన్న మొన్నటి వరకు 'ఆపరేషన్ రోప్'తో రోడ్లను క్లియర్ చేశారు. తాజాగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, ఫుట్‌పాత్‌లపై గడుపుతూ భిక్షాటన చేసే వారికి పునరావాసం కల్పించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు నేతృత్వంలో బుధవారం ఈ డ్రైవ్‌ను ప్రారంభించి వీధుల్లో భిక్షాటన చేస్తున్న 18 మందిని జీహెచ్‌ఎంసీ షెల్టర్ హోమ్‌కు తరలించారు. వారికి పునరావాసం కల్పించేవిధంగా చొరవ తీసుకున్నారు. సామాజిక బాధ్యతతోపాటు పట్టణ నిర్వహణ దిశగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నార్త్‌జోన్ ట్రాఫిక్ పరిధిలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రతిరోజూ భిక్షాటన చేస్తూ ఫుట్‌పాత్‌లపై గడుపుతూ అక్కడే నిద్రిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలో వారు కష్టాలు పడటమే కాకుండా ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్డు మధ్యలోకి వచ్చి యాచించే క్రమంలో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాంటి వారి వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కూడా ఏర్పడటాన్ని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వారికి మంచి వసతి కల్పించడంతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడమే లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ, రాంజీ దీపక్ ఎన్జీఓ సంస్థ సహకారంతో నార్త్‌జోన్ ట్రాఫిక్ పోలీసులు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.

తొలిరోజు కీలక జంక్షన్ల వద్ద..

తొలిరోజు సంగీత్, వైఎంసీఏ, సీటీఓ జంక్షన్లతోపాటు నార్త్‌జోన్ ట్రాఫిక్ పరిధిలోని పలు కీలక జంక్షన్ల వద్ద ఈ డ్రైవ్‌ను కొనసాగించి 18 మంది పురుషులు, 8 మంది మహిళలను గుర్తించి బేగంపేట బ్రాహ్మణవాడి బ్రిడ్జి కింద ఉన్న షెల్టర్ హోంకు తరలించారు. వారికి ఆశ్రయం కల్పించడంతోపాటు ఆహారం, వైద్య సేవలను అందించనున్నారు. వారంతా ఇక్కడ ఆశ్రయం, ఉపాధిని పొందుతూ తమ కాళ్లపై తాము నిలబడవచ్చని ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు తెలిపారు. ఆత్మాభిమానంతో జీవితాన్ని గడిపే అవకాశం షెల్టర్ హోం కల్పిస్తుందని, ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నార్త్‌జోన్ ట్రాఫిక్–1 ఏసీపీ శంకర్‌రాజు, గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాములు, బేగంపేట ట్రాఫిక్ ఎస్ఐలు శివరాజ్, ఆనంద్‌కుమార్, జీహెచ్‌ఎంసీ యూసీడీ విభాగం డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నీరజ, కమ్యూనిటీ ఆఫీసర్ యాదగిరిలతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.


బేగంపేట షెల్టర్ హోంకు తరలించిన దృశ్యం

బసవేశ్వరుడి ఆశయాలు అనుసరణీయం

– అదనపు కలెక్టర్ డాక్టర్ ముకుంద రెడ్డి


ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

లక్డీకా పూల్ : గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా నేటి తరం నడుచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ జి.ముకుందరెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ సికింద్రాబాద్ హాల్‌లో చదువుకొని ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు బి.నందు, జె.కేదార్‌నాథ్, ఎం.శివకుమార్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ముకుందరెడ్డి మాట్లాడుతూ తోటివారికి సహాయం చేయాలని, అప్పుడే బసవేశ్వరుడి ఆశీస్సులు అందుతాయని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో చాలా మంచి విద్య లభిస్తుందని, ఇంకా బాగా చదివి ఉన్నత చదువులకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతి, ఎం. రాధిక పాల్గొన్నారు.

3 నుంచి హైదరాబాద్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పో

లక్డీకాపూల్: మెహదీపట్నం గుడి మల్కాపూర్‌లోని కింగ్స్ క్రౌన్ (కోహినూర్) ఏసీ కన్వెన్షన్‌లో ఈ నెల 3, 4 తేదీలలో ఎడ్యుకేషన్ ఎక్స్‌పో–2025 నిర్వహించనున్నామని ఎక్స్‌పో నిర్వాహకులు ఏజాజ్ అహ్మద్ తెలిపారు. మీడియాప్లస్ ఆడిటోరియంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది హైదరాబాద్‌లో నిర్వహించనున్న రెండవ ఎడ్యుకేషన్ ఎక్స్‌పో అని చెప్పారు. ఇందులో పాల్గొనున్న 150 కంటే ఎక్కువ విద్యా సంస్థలు పాల్గొంటాయన్నారు.

15న మత్స్యకారుల మహాధర్నా


మత్స్యకార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతున్న పిట్టల రవీందర్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఉచిత చేపపిల్లల కోసం మత్స్యకార సొసైటీల ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేస్తూ మే 15న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేశాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎకరాల జల వనరులను మత్స్య సంపద ఉత్పత్తికి ఉపయోగించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. మత్స్యకారుల 17 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అఖిల భారత మత్స్యకారుల సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నరసింహ, మెట్టు ధనరాజ్, విజయ్‌కుమార్, గొరిగె శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 'త్రివేణి' హవా


విద్యార్థులను అభినందిస్తున్న బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ అధినేత, ఎమ్మెల్యే నారాయణరెడ్డి


సాక్షి, సిటీబ్యూరో: పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో త్రివేణి స్కూల్ విద్యార్థులు టాప్ మార్కులు సాధించి ప్రతిభను చాటారు. త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీల్లోని తమ విద్యార్థులు 600 మార్కులకుగాను 593 మార్కులు సాధించి టాప్‌గా నిలిచారని తెలిపారు. వరుసగా 593, 590, 587, 587, 587, 586, 586, 586, 586, 584, 583, 583, 583, 582, 582, 581, 581, 581, 581, 580, 580, 580 మార్కులతో అగ్రగామిగా నిలిచారని పేర్కొన్నారు. 570 మార్కులకుపైగా 61 మంది విద్యార్థులు, 550 మార్కులకుపైగా 200 మంది, 500లకుపైగా మార్కులను 686 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణతతో మరోసారి తెలంగాణ నెం.1గా త్రివేణి నిలిచిందని తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెంలలోని బ్రాంచీల నుంచి విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

టెన్త్‌లో ప్రతిభ చూపిన బ్రిలియంట్ విద్యార్థులు

మలక్‌పేట: ఎస్ఎస్‌సీ ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారని ఆ విద్యాసంస్థల అధినేత, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ స్కూల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు పూలబొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు 1,607 మంది విద్యార్థులు హాజరు కాగా.. 587, 582, 580 అధిక మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 550పైగా మార్కులతో 680 మంది, 500పైగా మార్కులతో 850, 500లోపు మార్కులతో 77 మంది ఉత్తీర్ణులయ్యారని వెల్లడించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు.

సమాజ హితమే విశ్వవిద్యాలయాల ధ్యేయం

కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ రాజిరెడ్డి



ఏజీ వర్సిటీ: విశ్వవిద్యాలయాలు సమాజహితం కోసం పనిచేయాలని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కారం దిశగా శాస్త్రవేత్తల పరిశోధనలు జరగాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ దండ రాజిరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్ఏసీ అక్రిడిటేషన్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌పై ఫ్యాకల్టీ ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరిస్తూ విశ్వవిద్యాలయాలు గ్రేడింగ్‌ను పెంచుకోవాలని సూచించారు. పరిశోధనల ఫలితాలు ఎప్పటికప్పుడు సమాజానికి అందేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాస్త్రవేత్తలదేనని అన్నారు. సమాజంలో వేగంగా వస్తున్న పద్ధతులు, నూతన సాంకేతికతను జోడించి బోధనలు చేపట్టాలని, ప్రతి ప్రొఫెసర్ ఒక పరిశోధన ప్రాజెక్టు చేపట్టాలని సూచించారు. దేశంలో ఉద్యాన విద్యార్థులకు అడ్మిషన్లలో మొదటి చాయిస్‌గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దామని, ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని హార్టికల్చర్ డీన్ డాక్టర్ చీనా నాయక్ అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, విజయ్, పోతరాజు, ప్రశాంత్, కే వీరాంజనేయులు, మోజర్ల ఉద్యాన కళాశాల డీన్ పిడగం సైదయ్య పాల్గొన్నారు.

నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల మనసులో స్థానం


పదవీ విరమణ పొందిన మొహమ్మద్ జహురుద్దీన్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ అనుదీప్ తదితరులు

హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సాక్షి,సిటీబ్యూరో: నిబద్ధత, కష్టపడి పనిచేసే అధికారులు చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలిచిపోతారని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన కె. ప్రసూనాంబ, మొహమ్మద్ జహురుద్దీన్, ఎస్.అశోక్ తదితర రెవెన్యూ అధికారుల వీడ్కోలు సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నుంచి నాలుగు దశాబ్దాలుగా రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో నిబద్ధత, కష్టపడి సేవలు అందించారని కొనియాడారు. రెవెన్యూ సంబంధించిన కార్యక్రమాలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు, పలు పరీక్షలను దిగ్విజయంగా చేపట్టామని అన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులు పదవీ విరమణ పొందడం బాధగా ఉన్నా, ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పదని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ముకుందరెడ్డి, డీఆర్‌ఓ వెంకటాచారి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒకరు అనాథ.. మరొకరు అంధురాలు..

- మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన 'శివ – లీల'
- ఆదర్శ వివాహం జరిపించిన శ్రీమాతా సేవా సమితి


శివ, లీలకు ఆదర్శ వివాహం జరిపించిన శ్రీమాతా సేవా సమితి ప్రతినిధులు

సనత్‌నగర్: అతడు అనాథ.. ఆమె అంధురాలు.. ఒకరికొకరై మూడు ముళ్లతో ఒక్కటయ్యారు. వివరాలు... శ్రీనగర్‌కాలనీలోని సోచ్ బ్లైండ్స్ హోంలో ఆశ్రయం పొందుతున్న లీలకు వివాహం జరిపించాల్సిందిగా ఆ సంస్థ ప్రతినిధులు శ్రీమాతా సేవా సమితి వ్యవస్థాపకురాలు కుసుమ విజయను కోరారు. దీంతో ఆమె చొరవ తీసుకుని మరో హోంలో ఆశ్రయం పొందుతున్న అనాథ యువకుడు శివను సంప్రదించారు. ఆయన కూడా ఈ పెళ్లికి ఒప్పుకున్నాడు. సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి సహకారంతో స్థానిక హనుమాన్ దేవాలయం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ నాయుడు, ప్రధాన అర్చకులు పరాశరం రవీంద్రాచార్యుల పర్యవేక్షణలో కన్నుల పండువగా శివ–లీలల వివాహం జరిపించారు. హనుమాన్ దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వధువు తరఫున గోనె శ్రీనివాస్–శ్రీదేవి తల్లిదండ్రులుగా మారి కన్యాదానం చేశారు. తాళిబొట్టు సమకూర్చడంతో పాటు వివాహ భోజనాలు పెట్టించి ఉదారతను చాటుకున్నారు. ఈ ఆదర్శ వివాహ మహోత్సవానికి పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు


బసవేశ్వరుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుడి విగ్రహం వద్ద జయంతి ఉత్సవం

కవాడిగూడ: సమాజం బాగుండాలని, సమాజం బాగుంటే అందరూ బాగుంటారనే భావజాలం కలిగిన మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ట్యాంక్‌బండ్‌పై బుధవారం రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం, వీరశైవ సమాజం సికింద్రాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు, తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ మాడపు వీరమల్లేష్ హాజరై బసవేశ్వర విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు జగత్ గురువుగా చూపిన మార్గంలో నడుస్తూ, అందరూ బాగుండాలని, అందరూ పరస్పరం గౌరవించుకోవాలని ఆయన ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. బసవేశ్వరుడి చరిత్ర ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 800 ఏళ్ల క్రితమే కుల వివక్ష, వర్గ విభేదాలకు తావులేకుండా కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. లింగాయత్ సామాజిక వర్గం ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, ఉప సంచాలకులు జి.ఆశన్న, లింగాయత్ ప్రతినిధులు కోటా గుండప్పలతోపాటు నాయకులు, కార్యకర్తలు, వీరశైవ లింగాయత్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీలో 13 మంది ఉద్యోగ విరమణ

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన బల్దియా



వినయ్ కపూర్‌కు వీడ్కోలు పలుకుతున్న అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్

లక్డీకాపూల్: ఉద్యోగ జీవితంలో అందించిన ఉత్తమ సేవలతోనే ప్రతి ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని వివిధ కేటగిరీలలో పనిచేసిన 13 మంది ఉద్యోగుల పదవీ విరమణ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం సహచర ఉద్యోగులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు సహచర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, కుటుంబసభ్యులతో గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారిలో జాయింట్ కమిషనర్(లీగల్) వినయ్ కపూర్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ పి.ప్రకాశం, టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ బి.నర్సింగ్‌రావు, లైసెన్స్ విభాగం ఏఎంసీ వి.మాధురి, స్పోర్ట్స్ విభాగం గేమ్స్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్ రెడ్డితోపాటు ఎం.డి.అహ్మద్ మాన్ మజ్హార్, ప్రకాష్, పి.వెంకటయ్య, కె.రాజు, పి.గజేంద్ర బాబు, పద్మ, యాదమ్మ, కె.వెంకటేశ్వర్ ఉన్నారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, ఏఎంసీలు జీవన్ కుమార్, శారద, సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీజేపీ నేత డాక్టర్ ఎన్.గౌతంరావు, అధికారులు

అంబర్‌పేట: మే 5వ తేదీన ప్రారంభించనున్న అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులను బీజేపీ నేతలు, ఆర్ అండ్ బీ అధికారులు పరిశీలించారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, జి.కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో చేపట్టే ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన అంశాలను బీజేపీ నేతలు అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు, నేతలు అజయ్‌కుమార్, నాగభూషణం చారి, నరేష్‌గౌడ్, ప్రవీణ్, సునీల్, అధికారులు కృష్ణప్రసాద్, ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.

గిరిజన కళల ప్రత్యేక కవర్ విడుదల



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ గిరిజన కళలు, చేతి పనుల ప్రత్యేక తపాలా కవర్‌ను తెలంగాణ తపాలా శాఖ విడుదల చేసింది. బుధవారం అబిడ్స్‌లోని డాక్ సదన్‌లోని శ్రద్ధా కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యాక్రమంలో కేంద్ర పోస్టల్ సర్వీసెస్ బోర్డు సభ్యురాలు వీణా ఆర్. శ్రీనివాస్ పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పి.వి.ఎస్, పోస్ట్ మాస్టర్ జనరల్ ఎన్.ఆర్. విసాలాచ్చి, డైరెక్టర్(పోస్టల్ సర్వీసెస్) బి. అరుముగం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ప్రైవేటు ఉద్యోగి మృతి

మియాపూర్: ద్విచక్ర వాహనాన్ని వాటర్ ట్యాంకర్ వెనక నుండి ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడమంచి గ్రామానికి చెందిన బి.అశోక్(42) భార్య బిందు, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడితో కలిసి ఫిరోజ్‌గూడలో ఉంటూ కార్గోలో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగ పనుల నిమిత్తం బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరాడు. 7 గంటల సమయంలో మియాపూర్ మదీనాగూడా జీఎస్ఎల్ ముందు జాతీయ రహదారిపైకి రాగానే వెనక నుంచి వాటర్ ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ వెనక నుంచి అశోక్ వెళ్తున్న స్కూటీని ఢీకొట్టింది. దీంతో అశోక్ కిందపడగా అతనిపై నుంచి ట్యాంకర్ వెళ్లడంతో తీవ్ర గాయాల అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ అశోక్ మృతికి కారణం అయ్యాడని అతనిపై చర్యలు తీసుకోవాలని మృతుడి సోదరుడు శ్రీశైలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అశోక్ తండ్రి పోచయ్య ఈ నెల 9 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. 20 రోజుల్లోనే కుమారుడు అశోక్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

కావసాకీ వారి కీలుగుర్రం

1949లో విడుదలైన శోభనాచల పిక్చర్స్ వారి 'కీలుగుర్రం'ఆకాశంలో ఎగురుతుంది! మూడు సముద్రాలు దాటి రాకుమారి ఉన్న దీవికి చేరుకుంటుంది! రాజ్యాన్ని కాపలా కాస్తుంది. విక్రమసేనుణ్ని అంగరాజ్య సేనాధిపతిని చేస్తుంది. 76 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు అలాంటి కీలుగుర్రమే సోషల్ మీడియాలో స్వారీ చేస్తోంది! కొండలపైకి ఎక్కుతోంది. వాగుల్ని వంకల్ని దాటుతోంది. లోయల పైనుంచి గెంతుతోంది. చిరుతపులిలా ఒళ్లు సాగతీసుకుంటూ గాల్లోకి లేస్తోంది. అరణ్యాలలో పరుగులు పెడుతోంది. ఇవన్నీ కూడా పైన ఒక మనిషిని మోస్తూనే చేస్తోంది. ఈ కీలుగుర్రాన్ని 'సృష్టించింది" కావసాకీ'వారు. గుర్రం పేరు 'కోర్లియో'.

- (సాక్షి, స్పెషల్ డెస్క్)

నడిచే, ఎగిరే, దూకే 4 కాళ్ల రోబో వాహనం

మనిషి ఆలోచన, యంత్ర మేధల సమన్వయం.. కావసాకీ కంపెనీ సృష్టించిన 'కోర్లియో'

2050 నాటికి ఆవిష్కృతమయ్యే అవకాశం

కంప్యూటర్ జనరేటెడ్ కాన్సెప్ట్

'కోర్లియో'అనే ఈ కీలుగుర్రం. నిజానికింకా జీవం పోసుకోనే లేదు. ఇదొక కంప్యూటర్ జనరేటెడ్ కాన్సెప్ట్. రోబో కీలు గుర్రాన్ని సృష్టిస్తే అదెలా పని చేస్తుంది? ఎన్ని విధాలుగా మానవ జీవితాన్ని సౌకర్యవంతం చేస్తుంది? అని ఊహిస్తూ కావసాకీ విడుదల చేసిన వీడియోనే ఇప్పుడు వైరల్ అవుతోంది. జపాన్‌లోని ఒసాకాలో ప్రస్తుతం జరుగుతున్న 'కాన్సాయ్ ఎక్స్‌పో 2025'లో కావసాకీ ఈ 'కోర్లియో'కీలుగుర్రం కాన్సెప్ట్‌ను ప్రదర్శించింది. కోర్లియో కాన్ఫిగరేషన్‌లలో ప్రధానమైనది దృఢమైన నాలుగు రోబో కాళ్లు. అవి స్థిరంగా ఉండి, పరుగెత్తటానికి, దుమకటానికి; ముందుకు, వెనక్కు కదలటానికి అనువైన సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉంటాయి.

విప్లవాత్మకమైన చలనశీలత!

రోబోలు ముందు వెనుకలకు కదలటం, వివిధ రంగాలలో సేవలు అందించటం, సైన్యంలో వ్యూహాలకు అనుగుణంగా టాస్క్‌లను చక్కబెట్టటం వంటివి మామూలే. కానీ 'కోర్లియో'ప్రత్యేకమైనది. సాఫీగా లేని మార్గాలలో అది సొంత తెలివితో ప్రయాణిస్తుంది. అనువు కాని చోట కూడా ముందుకు సాగుతుంది. రోబోల సృష్టిలో మునుపెన్నడూ లేని విప్లవాత్మకమైన చలనశీలత ఇది. వాహనాలు వెళ్లలేని మార్గాలలో సైతం కోర్లియో మనిషిని సురక్షితంగా మోసుకెళుతుంది.

'కోర్లియో'ఫార్ములా వెనుక

రోబో అనేది రెండు ప్రధాన భాగాలతో కూడిన సంక్లిష్టమైన యంత్రం. ఒకటి శరీరం, ఇంకొటి సమాచార ప్రాసెసింగ్ యూనిట్. వీటిని పని చేయించటానికి యాక్యుయేటర్లు (శక్తిని భౌతిక చలనంగా మార్చే పరికరాలు), సెన్సర్‌లు ఉంటాయి. అయితే చక్రాల వాహనాలతో పోలిస్తే కాళ్ల రోబోలు తమను తాము నిరంతరం సమతుల్యం చేసుకుని, తమ బరువును తామే భరించాల్సి ఉంటుంది. తమ పైన కూర్చున్నవారికి కుషనింగ్ అందించే స్థాయి సస్పెన్షన్‌ను కూడా అందించవలసి ఉంటుంది. కోర్లియోకైతే మరింత శక్తిశీలమైన, బలమైన యాక్యులేటర్‌లు అవసరం అవుతాయి. వాటిని వృద్ధి చేస్తే.. కొండలెక్కే, జలాలపై నుంచి ఎగిరి దుమికే కీలు గుర్రాన్ని తయారు చేయవచ్చునని కావసాకీ ఆలోచన.



కోర్లియోపై ప్రస్తుత అంచనాలు - ప్రత్యేకతలు

- 2050 నాటికి ఆవిష్కరణ, పూర్తిగా కాలుష్యరహితం
- ఇంటెలిజెంట్ డిజైన్
- యంత్రంలా కంటే మనిషిలానే ఎక్కువగా పనిచేస్తుంది
- హైడ్రోజన్ పవర్‌తో నడుస్తుంది
- ప్రతి కాలిలోనూ హైడ్రోజన్ ఇంజిన్
- కొండలు, గుట్టల్లో అనువైన ప్రయాణం
- చిరుతపులిని పోలిన ఫ్లెక్సిబిలిటీ.. 4 పాదాలకు రబ్బరు డెక్కలు
- బాడీ కదలికలే హ్యాండిల్‌బార్స్
- రాత్రి వేళల్లో కదలికలకు గైడింగ్ మార్కర్స్
- మనిషి ఆలోచన/ప్రవృత్తి, యంత్ర మేధల సమన్వయం

అనుకున్నంత తేలికేనా?

కోర్లియో అనేది ఇప్పటికైతే ఒక భావన. అదింకా ఉనికిలో లేదు. ఒక ఉత్పత్తిగా, ఆఫ్-రోడ్ ఉపయోగం కోసం నాలుగు పెద్ద టైర్లు కలిగిన క్వాడ్ బైక్‌కు ఒక సమర్థవంతమైన వెర్షన్‌గా దీనిని భావించవచ్చు. ఇది మారుమూల ప్రాంతాలలో రవాణా, పర్యాటక వ్యాపారాలు, ఆర్థికంగా స్థోమత ఉన్న వారికి ఒక స్వారీ అభిరుచిగా, క్రీడలకు కూడా కొత్త అవకాశాల తలుపులు తెరుస్తుంది. అంతేకాదు, దివ్యాంగులకు సహాయక పరికరాల అభివృద్ధికి ఈ సాంకేతిక రోబో పరిజ్ఞానం తోడ్పడే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ జరిగితే తప్పకుండా ఒక అద్భుతమే. అయితే ఈ పనులన్నీ చేయగల కీలుగుర్రం... కీలుగుర్రం ఆకారంలోనే నాలుగు కాళ్లతో మాత్రమే ఉండాలనేముంది అని 'కాన్సాయ్ ఎక్స్‌పో 2025'కి వచ్చిన రోబోటిక్ నిపుణులు కొందరు సరదాగా వ్యాఖ్యానించటం విశేషం. ఇక అసలైన సవాలు ఏమిటంటే.. అడవిలో నడవడానికి, సమర్థవంతమైన లోకోమోషన్ అల్గారిథమ్‌లను అమలు చేయడానికి, వాహనానికి అవసరమైన భద్రతా చలన శీలతను కోర్లియోకు కలిగించటానికి ఇంకా ఎంత సమయం పడుతుందో కచ్చితంగా తెలియకపోవటం.

దైవ సాక్షిగా..

మళ్లీ భక్తులే బలి

హడావుడిగా కట్టిన నాసిరకం గోడ కూలి సింహాచలంలో ఏడుగురు భక్తులు సజీవ సమాధి

కాలమ్స్ లేకుండా ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మాణం.. గాలి వానకే క్యూలైన్‌లో వెళుతున్న భక్తులపై కూలిన గోడ

చందనోత్సవ వేళ అప్పన్న సన్నిధిలో తెల్లవారు జామున పెను విషాదం

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: టీడీపీ కూటమి సర్కారు పాపాలు భక్తులకు యమపాశాలుగా మారుతున్నాయి! తిరుపతిలో తొక్కిసలాట ఘటన మరువక ముందే.. సింహాచలంలో మరో విషాదం చోటు చేసుకుంది. నాడు వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులు తిరుపతిలో మృత్యువాత పడగా.. నేడు వరాహ లక్ష్మీ నృసింహ స్వామి నిజరూప దర్శనం కోసం సింహాచలం వచ్చిన వారు నిర్జీవులుగా మారారు. సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం ఏర్పాట్లలో సర్కారు నిర్లక్ష్యం ఏడు నిండు ప్రాణాలను బలి తీసుకుంది! అత్యంత నాసిరకంగా, కాలమ్స్ లేకుండా ఫ్లైయాష్‌తో కట్టిన గోడ గాలివానకు కూలిపోయి భక్తులను సజీవ సమాధి చేసింది. బుధవారం తెల్లవారుజామున ఈ విషాదం చోటు చేసుకుంది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండగా వీరిలో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న యువ దంపతులున్నారు. చనిపోయిన వారిలో అంబాజీపేటకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు(29), పత్తి దుర్గాస్వామినాయుడు (30), విశాఖ వాసులు ఎడ్ల వెంకటరావు(58), పిల్లా ఉమా మహేశ్వరరావు(30), పిల్లా శైలజ (27), గుజ్జారి మహాలక్ష్మి, పైలా వెంకట రత్నం(45) ఉన్నారు. తమవారి ప్రాణాలు తీసేందుకే నాణ్యత లేని గోడ కట్టారని బాధిత కుటుంబాలు ఆక్రోశిస్తున్నాయి. ఈ విషాదం అందరినీ కలచి వేస్తుండగా విశాఖ ఎంపీ శ్రీభరత్ ఏమాత్రం చలించకుండా చందనోత్సవ దర్శనం చేసుకుని చల్లగా జారుకోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. తనకేమీ పట్టనట్లుగా ఆయన ఢిల్లీ వెళ్లిపోయారు. ఇక టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విశాఖ విడిచి పత్తా లేకుండా పోయారు.

ప్రచారం ఘనం.. ఏర్పాట్లు శూన్యం

ఏడాదికోసారి జరిగే సింహాచలం చందనోత్సవ నిర్వహణ ఏర్పాట్లు ఈసారి భక్తులకు చుక్కలు చూపించాయి. కొండపైకి వెళ్లేందుకు బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక దర్శనానికి 5 నుంచి 8 గంటల పాటు క్యూలైన్లలో నరకయాతన అనుభవించారు. చందనోత్సవం వేడుకను తిలకించేందుకు దాదాపు రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేయగా నిర్వహణ ఏర్పాట్ల కోసం ఐదుగురు మంత్రులతో కమిటీని నియమించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చిన్న చిన్న అంశాలను సైతం పరిగణలోకి తీసుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. అప్పన్న నిజరూప దర్శనం వేళ.. ఏర్పాట్లలో డొల్లతనం బయట పడింది. చందనోత్సవం నిర్వహణ ఏర్పాట్ల విషయంలో మంత్రుల కమిటీ నిర్లక్ష్యం భక్తుల ప్రాణాలను బలి తీసుకుంది. ఏటా చందనోత్సవం రోజు వర్షం పడడం సాధారణం అయినప్పటికీ అందుకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఫలితంగా వారం క్రితం నిర్మించిన నాసిరకం గోడ కూలి ఏడు ప్రాణాలను బలి తీసుకుంది. అంత ఎత్తు గోడ కట్టినప్పుడు ఫ్లైయాష్ ఇటుక వాడవచ్చా? నీరు దిగేందుకు వీలుగా గోడకు పైపులు ఎందుకు అమర్చలేదు? ఇంజనీరింగ్ డిజైన్ ఇచ్చిందెవరు? అక్కడ ఉన్న షాపులు తొలగించమని ఎవరు చెప్పారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

వీఐపీల దర్శనం, టికెట్ల అమ్మకాలపైనే దృష్టి

పవిత్ర చందనోత్సవ వేడుకల సమయంలో సైతం సింహాచలం దేవాలయానికి ప్రభుత్వం ఈవోను నియమించకపోవడం గమనార్హం. కేవలం ఇన్‌చార్జ్ ఈవోతో ఇంత భారీ కార్యక్రమాన్ని ముగించేందుకు సిద్ధమైంది. ఇన్‌చార్జ్ ఈవోను డమ్మీగా మార్చి ప్రభుత్వ పెద్దలు ఇష్టారీతిలో వ్యవహరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాసుల జారీ మొదలుకుని.. టికెట్ల అమ్మకాలు, చందనోత్సవం కోసం చేపట్టిన వివిధ కాంట్రాక్టు పనులన్నింటిలోనూ అధికార పార్టీ నేతలు జోక్యం చేసుకున్నారు. వీఐపీల దర్శనం, టికెట్ల అమ్మకాలపై దృష్టి సారించి సాధారణ భక్తుల భద్రతను గాలికొదిలేసినట్లు స్పష్టమవుతోంది.

"మా పిల్లలు.. బంధువులను ప్రభుత్వమే చంపేసింది! చందనోత్సవం పుణ్యమా అంటూ ప్రభుత్వం మమ్మల్ని రోడ్డు పాల్జేసింది. మా కుటుంబాలలో విషాదం నింపింది...!"

"దగ్గరుండి బంధువులందరితో తెలుగుదేశంకు ఓటు వేయించాడు. ఆ ప్రభుత్వమే మా కొడుకు.. కోడలిని పొట్టనబెట్టుకుంది. ఇంటి దిక్కును కోల్పోయాం...!"

"చేతికి అందివచ్చిన కుమారుడికి త్వరలోనే పెళ్లి చేయాలనుకున్నా...!" "నాకు పెద్ద దిక్కు అనుకున్న అన్నయ్య నన్ను వదిలి వెళ్లిపోయాడు..!"

- కేజీహెచ్ మార్చురీ వద్ద మృతుల బంధువుల ఆక్రోశం ఇదీ!



గోడ కూలిన ప్రదేశం

మరిన్ని వార్తలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

హడావుడిగా తాత్కాలిక గోడ

కేశ ఖండనం, గాలి గోపురానికి వెళ్లే భక్తులు నడిచేందుకు ఆలయం పక్కన దారి ఉంది. అక్కడి నుంచి కిందకు వెళ్లేందుకు ఉన్న మెట్ల మార్గం పక్కనే గోడ నిర్మాణం జరుగుతోంది. వాస్తవానికి ఈ గోడకు బదులుగా గతంలో రిటైనింగ్ వాల్ ఉంది. పై నుంచి మట్టి ఊడిపడితే కింద వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ రిటైనింగ్ వాల్ కాపాడేది. అయితే, ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా పాత రిటైనింగ్ వాల్ స్థానంలో కొత్త రిటైనింగ్ వాల్ నిర్మించాల్సి ఉంది. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సమయం పడుతుందని చందనోత్సవం సందర్భంగా హడావుడిగా తాత్కాలిక గోడను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ 16వ తేదీన ఈ తాత్కాలిక గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. పునాదులు, కాంక్రీట్, స్టీల్, రెయిన్‌ఫోర్స్‌మెంట్ స్ట్రక్చర్ లేకుండా కేవలం ఫ్లైయాష్ బ్రిక్స్‌తో భారీ గోడను నిర్మించేశారు. ఇటుకకు ఇటుకకు మధ్య కనీసం సిమెంటు లేకుండా ఇసుక ఎక్కువ పాలు వేసి అత్యంత నాసిరకంగా నిర్మించారనే విషయం చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. పాత రిటైనింగ్ వాల్ ఉండి ఉంటే ఈ ప్రమాదం తప్పేదని.. కనీసం గోడ నిర్మాణ సమయంలో ప్రభుత్వం నాణ్యతను పరిశీలించినా ఇంత పెను ప్రమాదం జరిగి ఉండేది కాదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగూ తాత్కాలిక గోడే కదా అనే నిర్లక్ష్యం.. పర్యవేక్షణ లోపంతో నాసిరకంగా నిర్మించడంతో చిన్నపాటి వర్షానికే కూలిపోయి భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

ముందస్తు జాగ్రత్తలేవి?

లక్షల మంది భక్తులు తరలివచ్చే ఈ వేడుకల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రమాదం జరిగిన తరువాత కూడా సహాయక చర్యలు అందించడంలో తీవ్ర జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మించిన రిటైనింగ్ వాల్ వైపు రూ.300 టికెట్ల క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఒక్క సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచలేదు. ప్రమాదం జరిగిందన్న విషయం భక్తుల హాహాకారాలు చేస్తే గానీ అధికారుల దృష్టికి వెళ్లలేదు. భారీగా భక్తులు తరలివచ్చే కార్యక్రమాలకు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అంబులెన్సులు, పారా మెడికల్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. కానీ ఇక్కడ ఆ పరిస్థితి కనిపించలేదు. దుర్ఘటన తెల్లవారుజామున సుమారు 3.05 గంటలకు జరగగా అధికారులు 3.30 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ తరువాత ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రప్పించారు. అప్పటికే దారుణం జరిగిపోయింది. ఇటుకల కింద ఏడుగురు భక్తులు సమాధి అయిపోయారు.

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకే పెద్దపీట!

ఒకవైపు ఆలయ ఇన్‌చార్జ్ ఈవోను డమ్మీని చేసి అన్ని నిర్ణయాలను కలెక్టరేట్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ఇంటి నుంచే ప్రభుత్వం అమలు చేసింది. ఎవరికి ఎన్ని వీఐపీ టికెట్లు ఇవ్వాలనే విషయాన్ని వారే నిర్ణయించారు. టీడీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫారసు లేఖలకు ఎన్ని కావాలంటే అన్ని పాస్‌లు కేటాయించారు. వారికి మాత్రమే కారు పాస్‌లు మంజూరు చేశారు. బీజేపీ నేతలకు సైతం వీఐపీ, రూ.1,500 టికెట్లు దక్కలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సాధారణ భక్తులు రూ.300, రూ.1,000 టికెట్లను కొనుగోలు చేసేందుకు బ్యాంకులు, కౌంటర్ల వద్దకు వెళితే లేవని తిప్పి పంపేశారు. టికెట్లను తమ బంధువులు, అనుచరుల కోసం టీడీపీ నేతలు తీసేసుకున్నారు. సాధారణ భక్తులు దేవస్థానం బస్సుల్లోనే కొండపైకి చేరుకోవాల్సి వచ్చింది. బస్సులు తగినంతగా లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. గంటల పాటు వేచి చూడలేక పలువురు నడక మార్గంలో ఘాట్ రోడ్డు ద్వారా కొండపైకి చేరుకున్నారు. ఘాట్ రోడ్‌లో నడక దారిలో కిలోమీటరు మేర బారులు తీరి కనిపించారు.

పవిత్ర క్షేత్రాల్లో వరుస అపచారాలు

పవిత్ర పుణ్యక్షేత్రాలు, దేవాలయాల్లో గత 11 నెలలుగా వరుసగా చోటు చేసుకుంటున్న అపచారాలు, అనూహ్య ఘటనలు భక్తకోటిని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతూ వారి భద్రత పట్ల సర్కారు తీవ్ర నిర్లక్ష్యాన్ని బట్ట బయలు చేస్తున్నాయి. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో ప్రభుత్వమే 'కల్తీ'ప్రచారానికి తెర తీయడం మొదలు.. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తిరుపతి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరుగురు భక్తులు మరణించడం.. టీటీడీ గోశాలలో గోవుల మృతి ఘటనను కప్పిపుచ్చుతూ సీఎం చంద్రబాబు నిస్సిగ్గుగా బుకాయించడం.. దశాబ్దాలుగా హైందవ ధర్మం, దాతృత్వానికి ప్రతీకగా నిలిచిన కాశీ నాయన ఆశ్రమాన్ని ప్రభుత్వమే నేలమట్టం చేయడం.. శ్రీకూర్మం గుడిలో తాబేళ్లు చనిపోవడం లాంటి ఘటనలన్నీ భక్తుల మనోభావాలను కలచి వేస్తున్నాయి. గతంలోనూ చంద్రబాబు సర్కారు కృష్ణా పుష్కరాల పేరుతో విజయవాడలో పలు ఆలయాలను నేల కూల్చిందని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కనీసం ఓ గోడ కూడా కట్టలేక అప్పన్న సాక్షిగా భక్తుల ప్రాణాలను బలి తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మృతుల వివరాలు..

1. కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు(29), ఎస్/ఓ శ్రీనివాసరావు, అంబాజీపేట, కోనసీమ అంబేద్కర్ జిల్లా.
2. పత్తి దుర్గా స్వామినాయుడు(30), ఎస్/ఓ దత్తుడు, అంబాజీపేట, కోనసీమ అంబేద్కర్ జిల్లా.
3. ఎడ్ల వెంకటరావు(58), ఎస్/ఓ దేముడు, పాత అడవివరం, విశాఖపట్నం.
4. పిల్లా ఉమా మహేశ్వరరావు(30), ఎస్/ఓ అప్పలనాయుడు, మధురవాడ, విశాఖపట్నం.
5. పిల్లా శైలజ(27), డబ్ల్యూ/ఓ మహేష్, మధురవాడ, విశాఖపట్నం.
6. గుజ్జారి మహాలక్ష్మి(65), డబ్ల్యూ/ఓ ప్రసాదరావు, హెచ్‌బీ కాలనీ, విశాఖపట్నం
7. పైలా వెంకట రత్నం(45), డబ్ల్యూ/ఓ కనకారావు, హెచ్‌బీ కాలనీ, విశాఖపట్నం

క్షతగాత్రుడు..

1. పైలా ప్రవీణ్ కుమార్ (విమ్స్‌లో చికిత్స పొందుతున్నారు)ఆరిలోవ, విశాఖపట్నం

ఇన్‌చార్జ్ ఈవోనే దిక్కు...!

ఏడాదికి ఒకసారి జరిగే చందనోత్సవంతో పాటు గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తుతారు. అప్పన్న నిజరూప దర్శన వేడుకను తిలకించేందుకు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఒడిశా నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఈవోదే ప్రధాన బాధ్యత. అయితే చందనోత్సవం వేళ రెగ్యులర్ ఈవోను ప్రభుత్వం నియమించలేదు. రెగ్యులర్ ఈవోగా ఉన్న వి.త్రినాథరావు వ్యక్తిగత కారణాలతో మూడు నెలల పాటు సెలవులో వెళ్లారు. అప్పటి నుంచి ఇన్‌చార్జ్ ఈవోగా కె.సుబ్బారావు కొనసాగుతున్నారు. ఏప్రిల్ 30వ తేదీన చందనోత్సవం ఉందని తెలిసినప్పటికీ రెగ్యులర్ ఈవోను నియమించపోవడం ఇష్టారాజ్యంగా వ్యవహరించేందుకేననే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పోస్టుమార్టంలోనూ రాజకీయం...

ఒకవైపు తమ కుటుంబ సభ్యులను కోల్పోయి విషాదంలో కూరుకుపోయిన బాధిత కుటుంబాల నుంచి కనీసం అనుమతి తీసుకోకుండానే పోస్టుమార్టంను హడావుడిగా నిర్వహించారనే విమర్శలున్నాయి. చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వస్తున్నారని తెలియడంతో హోంమంత్రి అనిత, అధికారపార్టీ ఎమ్మెల్యేలు హడావుడిగా పోస్టుమార్టం పూర్తి చేసి బాధిత కుటుంబాలను అక్కడి నుంచి పంపాలంటూ ఒత్తిడి తెచ్చారు. అయితే, తమకు న్యాయం చేసే వరకూ శవ పరీక్షకు ఒప్పుకునేది లేదని బాధిత కుటుంబాలు స్పష్టం చేశాయి. తమ మీద నమ్మకం ఉంచాలని, వెంటనే సంతకాలు చేయాలంటూ స్వయంగా హోంమంత్రి వారిపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. తమకు ఏం న్యాయం చేస్తారో స్పష్టంగా మీడియా ముందు ప్రకటిస్తేనే శవ పరీక్షకు అంగీకరిస్తామని, అసలు తమ సంతకాలు లేకుండా పోస్టుమార్టం ఎలా నిర్వహిస్తారని బాధిత కుటుంబాలు నిలదీశాయి. ఈ క్రమంలో వైఎస్ జగన్ రాకకు ముందుగానే కేజీహెచ్ నుంచి మృతదేహాలను తరలించారు. ఒకవైపు తమ కుటుంబ సభ్యులను కోల్పోయి బాధిత కుటుంబాలు పెను విషాదంలో ఉంటే కూటమి సర్కారు ఇక్కడ కూడా కుటిల రాజకీయాలకు తెర తీయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



చంద్రబాబే బాధ్యుడు

సింహాచలం ఘటనపై వైఎస్ జగన్ మండిపాటు

కాంక్రీట్‌తో కట్టాల్సిన గోడను ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మిస్తారా?

కేవలం చంద్రబాబు నిర్లక్ష్య వైఖరితో అనేక మంది ప్రాణాలు బలి

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: సింహాచలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోడ కూలి ఏడుగురు మృతి చెందిన ఘటనలో పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. దాదాపు ఏడాది కాలంగా గుడులు, గోపురాల్లో జరుగుతున్న ఘటనలన్నింటిలో చంద్రబాబే అసలు దోషి అని మండిపడ్డారు. వైకుంఠ ఏకాదశి, చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ముందే తెలిసినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ధ్వజమెత్తారు. సింహాచలం ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు రోజుల క్రితం 70 అడుగుల పొడవు, 10 అడుగుల ఎత్తున గోడ నిర్మించడం మొదలు పెట్టి.. రెండు రోజుల క్రితం పూర్తి చేశారని.. ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ధ్వజమెత్తారు. 'ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసు కోలేదు? మంత్రుల పర్యవేక్షణ ఏమైంది? ఐదుగురు సభ్యుల కమిటీ ఏం చేసింది? టెండర్లు పిల వకుండానే ఇంత పెద్ద గోడ ఎలా నిర్మించారు? కాంక్రీట్ గోడ (రీ ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ వాల్) కట్టాల్సిన చోట ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు. ఎక్కడా కాలమ్స్ లేవు. ఏ మాత్రం నాణ్య త పాటించ లేదు'అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

బాబు పాలనలో అన్నీ దారుణాలే..

చంద్రబాబు పాలన ప్రారంభమైనప్పటి నుంచి అన్నీ దారుణాలే జరుగుతున్నాయి. రాజకీయాల కోసం తిరుమల శ్రీవారి ప్రసాదంపై దుష్ప్రచారం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడం వల్లే తిరుపతిలో భక్తుల మధ్య తొక్కిసలాట జరిగి ఆరుగురు చనిపోయారు. గోశాలలో ఆవులు పెద్ద ఎత్తున మృత్యువాత పడ్డాయి. వైఎస్సార్ జిల్లా కాశినాయన క్షేత్రాన్ని కలెక్టర్ సమక్షంలోనే బుల్డోజర్లతో కూల్చి వేశారు. శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలో తాబేళ్లు మృత్యువాత పడ్డాయి. చంద్రబాబు గత పాలనలో గోదావరి పుష్కరాల సందర్భంగా ఆయన ప్రచార ఆర్భాటం కోసం భక్తులను గుంపుగా వదలడం వల్ల తొక్కిసలాట జరిగి 29 మంది మృత్యువాత పడ్డారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు చంద్రబాబు వస్తారు.. ఎంక్వైరీ వేస్తున్నామంటారు. తీరా ఎలాంటి చర్యలూ ఉండవు. ఎందుకంటే ఆయా ఘటనలన్నింటికీ చంద్రబాబే బాధ్యుడు కాబట్టి.

పశ్చాత్తాపం ఉండాలి

ప్రతీదీ డైవర్షన్ పాలిటిక్సే.. ఎక్కడా కూడా తప్పు చేశామన్న పశ్చాత్తాపం వీళ్లలో కనిపించడం లేదు. చంద్రబాబులో అది ఎక్కడా కనిపించదు. నేను ఇక్కడకు వస్తున్నానని తెలుసుకుని మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం, ఒక ఉద్యోగం ప్రకటించారు. ఎల్‌జీ పాలిమర్స్ ఘటనలో ఒక్కొక్క కుటుంబానికి రూ.కోటి ఇచ్చి ఆదుకున్నాం. ప్రభుత్వం చేసిన తప్పు వల్ల ఈ ఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి నువ్వేం చేస్తున్నావ్ చంద్రబాబూ? నేను ఒకటే చెబుతున్నా.. మీరు ఇచ్చినా.. ఇవ్వకపోయినా.. ఈ కుటుంబాల్ని గుర్తు పెట్టుకుంటున్నాను. మేం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.కోటికి మిగిలిన బ్యాలెన్స్ నేను ఇప్పిస్తాను. జగన్ ఇచ్చే లోపే ఆ కుటుంబాలకు రూ.కోటి ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నా.

రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

సాక్షి, న్యూఢిల్లీ: సింహాచలం క్షేత్రం వద్ద చోటుచేసుకున్న దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. 'తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా' అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రధాని స్పందిస్తూ 'విశాఖపట్నంలో గోడ కూలిన ఘటనలో జరిగిన ప్రాణనష్టం చాలా బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం. మృతుల బంధువులకు ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50వేలు అందజేస్తాం' అని ప్రకటించారు.

రాహుల్ విచారం

ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై తీర్పు రిజర్వ్

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచేందుకు పునర్విభజన ప్రక్రియ ప్రారంభించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను బుధవారం విచారించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్–26ను అమలు చేసేలా ప్రతివాదులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించి, కొత్తగా రూపొందించిన జమ్మూ, కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలను మాత్రమే పునర్విభజన చేయడం అసమంజసమైన వర్గీకరణను సృష్టించిందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ వాదించారు. కాగా.. 2022లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిస్పందనలను దేశ అత్యున్నత న్యాయస్థానం కోరిన విషయం తెలిసిందే.



మ్యాక్స్‌వెల్ అవుట్... గాయంతో ఐపీఎల్‌కు దూరమైన ఆసీస్ ఆల్‌రౌండర్

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఐపీఎల్ టి20 క్రికెట్ టోర్నమెంట్ 18వ సీజన్‌కు దూరమయ్యాడు. వేలికి గాయం కావడంతో ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు మ్యాక్స్‌వెల్ అందుబాటులో ఉండడని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ వేలంలో పంజాబ్ ఫ్రాంచైజీ మ్యాక్స్‌వెల్‌ను రూ. 4 కోట్ల 20 లక్షలకు కొనుగోలు చేసుకోగా... 7 మ్యాచ్‌లాడిన అతను 48 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో 4 వికెట్లు తీశాడు. చెన్నైతో మ్యాచ్‌కు ముందు పంజాబ్ సారథి శ్రేయస్ మాట్లాడుతూ... 'అనుకోకుండా మ్యాక్స్‌వెల్ గాయపడ్డాడు. అతడి వేలు విరిగింది. మ్యాక్స్‌వెల్ స్థానంలో ఎవరిని తీసుకోవాలనేది ఇంకా నిర్ణయించలేదు' అని అన్నాడు. ప్లే ఆఫ్స్ బెర్త్‌లు ఖరారయ్యే ముందు మ్యాక్స్‌వెల్ జట్టుకు దూరమవడంతో పంజాబ్ కింగ్స్ జట్టు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టింది. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రోస్టన్ ఛేజ్, దక్షిణాఫ్రికా యువ ఆటగాడు లెస్ డు ప్లోయ్, అఫ్గానిస్తాన్ ఆల్‌రౌండర్ వకార్ సలామ్ ఖైల్‌లో ఒకరిని ఎంపిక చేసుకునే అవకాశాలున్నాయి.



భారత బాక్సర్ల పసిడి పంచ్

ఆసియా అండర్-15 బాక్సింగ్ టోర్నీలో ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్ సొంతం

అమ్మాన్ (జోర్డాన్): ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్ అండర్-15 విభాగంలో భారత బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 స్వర్ణాలు, మూడు రజతాలు, 11 కాంస్యాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)... బాలుర విభాగంలో సంస్కార్ వినోద్ (35 కేజీలు) బంగారు పతకాలు గెల్చుకున్నారు. బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజీత్ (61 కేజీలు), లక్షయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడిపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.

ఏడాదిన్నర క్రితమే విడాకులు

ధ్రువీకరించిన భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ ● వదంతులు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి



న్యూఢిల్లీ: భారత దిగ్గజ బాక్సర్, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత మేరీకోమ్ తన వైవాహిక బంధం గురించి వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించింది. తన భర్త కరుంగ్ ఓన్‌కోలర్‌తో దాదాపు ఏడాదిన్నరే క్రితమే విడిపోయినట్లు ఆమె ధ్రువీకరించింది. పెద్దల సమక్షంలో విడాకుల ప్రక్రియ కూడా పూర్తయినట్లు అధికారికంగా ప్రకటించింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన 43 ఏళ్ల మేరీకోమ్ ఇటీవల తరచుగా వ్యక్తిగత అంశాలతో వార్తల్లో నిలిచింది. భర్తతో విడాకులతో పాటు హితేశ్ చౌధరీ అనే వ్యాపార్తవేత్తతో ఆమె సంబంధం గురించి కూడా తరచుగా కథనాలు వస్తున్నాయి. వీటన్నింటికి సమాధానమిస్తున్నట్లుగా తన లాయర్ ద్వారా ఆమె ఒక బహిరంగ ప్రకటనను విడుదల చేసింది. 'మేరీకోమ్‌కు, ఓన్‌కోలర్‌కు మధ్య ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదు. 2023 డిసెంబర్ 20న ఇద్దరి అంగీకారంతో 'కోమ్ చట్టాల ప్రకారం' కుటుంబసభ్యులందరి మధ్య వీరిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. పెళ్లి అంతా ముగిసిన గతం కాబట్టి దానిపై ఏమీ వ్యాఖ్యానించదల్చుకోలేదు. మరోవైపు హితేశ్‌తో గానీ మరో బాక్సర్ భర్తతో గానీ ఆమెకు వ్యక్తిగత సంబంధం ఉన్నట్లుగా వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదు. ఇకపై ఎవరూ దీనిని ప్రస్తావించరాదు. మేరీకోమ్ ఫౌండేషన్ వ్యవహారాలు చూసే వ్యక్తిగా హితేశ్‌తో వృత్తిపరమైన సంబంధం మాత్రమే ఉంది. ఇకపై మేరీకోమ్‌కు సంబంధించి ఎలాంటి తప్పుడు వార్తలు రాయరాదని, ప్రచారం కల్పించరాదని విజ్ఞప్తి చేస్తున్నాం' అని మేరీకోమ్ తరఫున ఆమె న్యాయవాది రజత్ మాథూర్ ప్రకటించారు. మేరీకోమ్, కరుంగ్ ఓన్‌కోలర్ వివాహం 2005లో జరిగింది. వీరిద్దరికి ముగ్గురు మగ పిల్లలు కాగా... 2018లో కరుంగ్ ఓన్‌కోలర్ ఒక పాపను దత్తత తీసుకున్నాడు.

చెన్నై ఖేల్ ఖతం

సొంతగడ్డపై వరుసగా ఐదో మ్యాచ్‌లో పరాజయంతో ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కథ ముగిసింది. పేలవ ప్రదర్శనతో ఎనిమిదో ఓటమిని తమ ఖాతాలో వేసుకున్న ఐదు సార్లు చాంపియన్ మరో నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లే ఆఫ్స్ రేసుకు దూరమైంది. మరోవైపు సమష్టి ప్రదర్శనతో పంజాబ్ కింగ్స్ కీలక విజయాన్ని నమోదు చేసింది. ముందుగా చహల్ 'హ్యాట్రిక్'...బ్యాటింగ్‌లో శ్రేయస్, ప్రభ్‌సిమ్రన్ కలిసి జట్టును గెలిపించారు.

'ప్లే ఆఫ్స్' రేసు నుంచి నిష్క్రమించిన సీఎస్‌కే
- 4 వికెట్లతో పంజాబ్ కింగ్స్ విజయం
- శ్రేయస్ అర్ధ సెంచరీ



చెన్నై: ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతోంది. బుధవారం జరిగిన పోరులో పంజాబ్ 4 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటైంది. స్యామ్ కరన్ (47 బంతుల్లో 88; 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, బ్రెవిస్ (26 బంతుల్లో 32; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. యుజువేంద్ర చహల్ (4/32) ఒకే ఓవర్లో 'హ్యాట్రిక్' సహా నాలుగు వికెట్లు పడగొట్టడం విశేషం. అనంతరం పంజాబ్ కింగ్స్ 19.4 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులు చేసి గెలిచింది. శ్రేయస్ అయ్యర్ (41 బంతుల్లో 72; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ (36 బంతుల్లో 54; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధసెంచరీలు సాధించారు.

ఒకే ఓవర్లో 26 పరుగులు...

చెన్నైకి ఓపెనర్లు సరైన ఆరంభం ఇవ్వలేకపోయారు. ఆంధ్ర ఆటగాడు షేక్ రషీద్ (11) తనకు లభించిన మరో అరుదైన అవకాశాన్ని వృథా చేసుకోగా, ఆయుశ్ మాత్రే (7) విఫలమయ్యాడు. హర్‌ప్రీత్ ఓవర్లో జడేజా (17) మూడు ఫోర్లు కొట్టినా అదే ఓవర్లో వెనుదిరిగాడు. ఈ దశలో కరన్, బ్రెవిస్ భాగస్వామ్యంలో జట్టు నిలదొక్కుకుంది. కరన్ చెలరేగిపోగా, బ్రెవిస్ కొన్ని ఆకట్టుకునే షాట్లు ఆడాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 50 బంతుల్లో 78 పరుగులు జోడించారు. 15 ఓవర్లలో జట్టు స్కోరు 134/4. సూర్యాంశ్ షెడ్గే వేసిన తర్వాతి ఓవర్లో కరన్ చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో కరన్ వరుసగా 6, 6, 2 (నోబాల్), 2, 4, 4, 1 బాదడంతో మొత్తం 26 పరుగులు రావడం విశేషం. ఈ జోరులో కరన్ సెంచరీ, సీఎస్‌కే 200 దాటడం ఖాయంగా అనిపించాయి. అయితే చివరకు ఈ రెండూ జరగలేదు. యాన్సెన్ బౌలింగ్‌లో కరన్ అవుట్ కాగా...చహల్ వేసిన 19వ ఓవర్‌తో అంతా మారిపోయింది. 11 బంతుల వ్యవధిలో చెన్నై 6 వికెట్లు కోల్పోయింది.

కీలక భాగస్వామ్యాలు...

పంజాబ్ ఇన్నింగ్స్ మెరుగ్గా మొదలైంది. ప్రియాన్ష్ ఆర్య (15 బంతుల్లో 23; 5 ఫోర్లు), ప్రభ్‌సిమ్రన్ చక్కటి షాట్లతో 28 బంతుల్లో 44 పరుగులు జోడించారు. తొలి 6 ఓవర్లలో స్కోరు 51 పరుగులకు చేరింది. ప్రభ్‌సిమ్రన్, శ్రేయస్ రెండో వికెట్‌కు 50 బంతుల్లో 72 పరుగులు జత చేశారు. నూర్ ఈ జోడీని విడదీయగా, వధేరా (5) విఫలమయ్యాడు. మరోవైపు కరన్ ఓవర్లో సిక్స్, ఫోర్‌తో శ్రేయస్ 32 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. ప్రభ్‌సిమ్రన్ వెనుదిరిగినా...శశాంక్ (23; 1 ఫోర్, 2 సిక్స్‌లు)తో కలిసి శ్రేయస్ జట్టును గెలుపు దిశగా నడిపించాడు.



చహల్ 'హ్యాట్రిక్'

యుజువేంద్ర చహల్ తన తొలి 2 ఓవర్లలో 23 పరుగులిచ్చాడు. ఆ తర్వాత ఇన్నింగ్స్ 19వ ఓవర్ వేసే అవకాశం దక్కింది. వైడ్‌తో ఓవర్ మొదలు పెట్టగా తొలి బంతిని ధోని (11) సిక్సర్‌గా మలిచాడు. అయితే తర్వాతి బంతికే ధోని వెనుదిరగ్గా, మూడో బంతికి హుడా 2 పరుగులు తీశాడు. ఓవర్ చివరి మూడు బంతుల్లో వరుసగా హుడా (2), కంబోజ్ (0), నూర్ (0)లను చహల్ అవుట్ చేశాడు. 'హ్యాట్రిక్' పూర్తి కాగానే తనపై ఎన్నో మీమ్‌లకు కారణమైన ట్రేడ్ మార్క్ పొజిషన్‌లో కూర్చొని అతను సంబరాలు చేసుకున్నాడు. ఐపీఎల్‌లో చహల్ 'హ్యాట్రిక్' తీయడం ఇది రెండోసారి. 2022 సీజన్‌లో రాజస్తాన్ తరఫున ఆడుతూ కోల్‌కతాపై అతను హ్యాట్రిక్ నమోదు చేశాడు. ఐపీఎల్‌లో ఒకటికంటే ఎక్కువసార్లు హ్యాట్రిక్ తీసిన మూడో ఆటగాడిగా అతను నిలిచాడు. గతంలో అమిత్ మిశ్రా 3 సార్లు, యువరాజ్ 2 సార్లు హ్యాట్రిక్ సాధించారు.

స్కోరు వివరాలు

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: రషీద్ (సి) శశాంక్ (బి) అర్ష్‌దీప్ 11; ఆయుశ్ (సి) శ్రేయస్ (బి) యాన్సెన్ 7; స్యామ్ కరన్ (సి) ఇన్‌గ్లిస్ (బి) యాన్సెన్ 88; జడేజా (సి) ఇన్‌గ్లిస్ (బి) హర్‌ప్రీత్ 17; బ్రెవిస్ (బి) అజ్మతుల్లా 32; శివమ్ దూబే (సి) శశాంక్ (బి) అర్ష్‌దీప్ 6; ధోని (సి) వధేరా (బి) చహల్ 11; హుడా (సి) ఆర్య (బి) చహల్ 2; కంబోజ్ (బి) చహల్ 0; నూర్ (సి) యాన్సెన్ (బి) చహల్ 0; ఖలీల్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 16; **మొత్తం (19.2 ఓవర్లలో ఆలౌట్) 190. వికెట్ల పతనం:** 1-21, 2-22, 3-48, 4-126, 5-172, 6-184, 7-186, 8-186, 9-186, 10-190. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 3.2-0-25-2, యాన్సెన్ 4-0-30-2, అజ్మతుల్లా 4-0-39-1, హర్‌ప్రీత్ 2-0-21-1, చహల్ 3-0-32-4, సూర్యాంశ్ 3-0-40-0. **పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్:** ప్రియాన్ష్ (సి) ధోని (బి) అహ్మద్ 23; ప్రభ్‌సిమ్రన్ (సి) బ్రెవిస్ (బి) నూర్ 54; శ్రేయస్ (బి) పతిరణ 72; వధేరా (సి) జడేజా (బి) పతిరణ 5; శశాంక్ (సి) బ్రెవిస్ (బి) జడేజా 23; ఇన్‌గ్లిస్ (నాటౌట్) 6; సూర్యాంశ్ (సి) నూర్ (బి) అహ్మద్ 1; యాన్సెన్ (నాటౌట్) 4; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (19.4 ఓవర్లలో 6 వికెట్లకు) 194. వికెట్ల పతనం:** 1-44, 2-116, 3-136, 4-180, 5-188, 6-190. **బౌలింగ్:** ఖలీల్ 3.4-0-28-2, కంబోజ్ 2-0-20-0, జడేజా 3-0-32-1, నూర్ 4-0-39-1, స్యామ్ కరన్ 3-0-27-0, పతిరణ 4-0-45-2.

ఐపీఎల్-2025 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	ర.రే
బెంగళూరు	10	7	3	0	14	0.521
పంజాబ్	10	6	3	1	13	0.199
ముంబై	10	6	4	0	12	0.889
గుజరాత్	9	6	3	0	12	0.748
ఢిల్లీ	10	6	4	0	12	0.362
లక్నో	10	5	5	0	10	-0.325
కోల్‌కతా	10	4	5	1	9	0.271
రాజస్తాన్	10	3	7	0	6	-0.349
హైదరాబాద్	9	3	6	0	6	-1.103
చెన్నై	10	2	8	0	4	-1.211

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ఫ.తే- ఫలితం తేలనివి, పా-పాయింట్లు, ర.రే- రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

రాజస్తాన్ × ముంబై
వేదిక: జైపూర్
రాత్రి 7: 30 గంటల నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

వినోదరంగంలో 'వేవ్స్'

● నేటి నుంచి ముంబైలో అంతర్జాతీయ సదస్సు ● ప్రారంభించనున్న ప్రధాని మోదీ

WAVES
WORLD AUDIO VISUAL & ENTERTAINMENT SUMMIT
Connecting Creators, Connecting Countries.

'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్' (వేవ్స్) - 2025 గురువారం ముంబైలో ప్రారంభం కానుంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్‌గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. తన మానస పుత్రిక అయిన ఈ సదస్సును ప్రధాని మోదీయే స్వయంగా ప్రారంభించనున్నారు. సినిమాలు, ఓటీటీ, గేమింగ్, కామిక్స్, డిజిటల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొదలైన అన్నింటిని ఒకే వేదికపై అనుసంధానిస్తూ మీడియా - వినోద రంగంలో మన దేశ సత్తాను చాటడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. 'కనెక్టింగ్ క్రియేటర్స్... కనెక్టింగ్ కంట్రీస్' అన్న ట్యాగ్ లైన్‌తో ఈ 'వేవ్స్'ను నిర్వహిస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి సృజనాత్మక కళాకారులు, స్టార్ట్ అప్‌లు, సినీవినోద రంగ ప్రముఖులు, విధాన నిర్ణేతలు ఇందులో పాల్గొంటున్నారు.

90కి పైగా దేశాల నుంచి పదివేల మందికి పైగా ప్రతినిధులు, 300కి పైగా కంపెనీలు, 350కి పైగా స్టార్ట్ అప్‌లు ఈ భారీ సదస్సులో పాలు పంచుకుంటున్నాయి. ఇప్పటికే లక్ష మందికి పైగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఈ 'వేవ్స్ 2025'లో 1100 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. వివిధ సమావేశాలు, ప్రదర్శనలు, చర్చాగోష్ఠులు సాగే ఈ సదస్సుకు నటులు చిరంజీవి, నాగార్జున, రజనీకాంత్, దర్శకుడు రాజమౌళి, ఆస్కార్ అవార్డు గ్రహీతలైన సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్, కీరవాణి తదితరులు ప్రత్యేక ఆకర్షణ కానున్నారు. సినిమాలు, డిజిటల్ మీడియా, బ్రాడ్ కాస్టింగ్ తదితర విభిన్న రంగాలపై లోతుగా చర్చలు జరగనున్నాయి. ఈ 'వేవ్స్'లో భాగంగా దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రిత్వ శాఖ ప్రతినిధులు పాల్గొనే 'గ్లోబల్ మీడియా డైలాగ్' (జి ఎం డి) కి మన దేశం తొలిసారిగా ఆతిథ్యం ఇస్తుండడం మరో పెద్ద విశేషం.

అడవి పిలిచింది!



● తమన్నా

'అడవి పిలిచింది... నేను సమాధానం చెప్పాను' అని అంటున్నారు హీరోయిన్ తమన్నా. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా అరుణబ్ కుమార్-దీపక్ మిశ్రా దర్శకత్వంలో 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే మైథలాజికల్ మూవీ తెరకెక్కుతోంది. బాలాజీ మోషన్ పిక్చర్స్, ది వైరల్ ఫీవర్ మోషన్ పిక్చర్స్ సంస్థలు ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో తమన్నా నటిస్తున్నట్లుగా వెల్లడించి, ఆమె పాత్ర తాలూకు ప్రీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రాత్రి వేళ ఎర్రటి చీర ధరించిన తమన్నా కారు దిగి, అడవిలోకి వెళ్లి, అక్కడ ఓ దీపం వెలిగించడం, అక్కడ ఏదో దృశ్యాన్ని చూసి కళ్లు పెద్దవి చేయడం వంటి విజువల్స్ ఈ వీడియోలో కనిపించాయి. ''అడవి పిలిచింది. నేను సమాధానం చెప్పాను. 'వ్వాన్'లో భాగం కావడం థ్రిల్లింగ్‌గా ఉంది'' అంటూ 'ఎక్స్'లో పేర్కొన్నారు తమన్నా. ఈ సినిమా 2026లో విడుదల కానుంది.


కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తీ తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్'. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. 'ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది', 'మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?' 'పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తీ తరేజా, జాకీ పాత్రలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ- ''నాలో ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తూ, నన్ను సపోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం'' అని తెలిపారు. ''దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులైపోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి'' అని చెప్పారు యుక్తీ తరేజా. ''ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది'' అని పేర్కొన్నారు శశి. ''ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను'' అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.



● కేకే, దీక్షిత్ శెట్టి, యుక్తీ తరేజా, శశి ఓదెల

ఇరవై ఎకరాల్లో భోగి



● శర్వానంద్

ఇరవై ఎకరాల్లో శర్వానంద్ 'భోగి' ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి 'భోగి' టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా 'ఫస్ట్ స్పార్క్' అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు 'భోగి' టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. ''1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో 'భోగి' సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు'' అని చిత్రబృందం పేర్కొంది.

యాక్షన్... థ్రిల్



● జ్యోతి పూర్వాజ్

'శుక్ర, మాటరాని మౌనమిది, ఎ మాస్టర్ పీస్' సినిమాలతో ఆకట్టుకున్న డైరెక్టర్ పూర్వాజ్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'కిల్లర్'. ఈ సినిమాలో జ్యోతి పూర్వాజ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి తెలుగు, కన్నడ భాషల్లో నిర్మిస్తున్నారు. 'కిల్లర్' మూవీ గ్లింప్స్‌ని బుధవారం విడుదల చేశారు. హీరో, దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ- ''యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న చిత్రం 'కిల్లర్'. లవ్, రొమాన్స్, ప్రతీకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలు ఈ సినిమాలో ఉంటాయి. వీఎఫ్ఎక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. చిత్రీకరణ తుది దశకు చేరుకుంటున్న మా సినిమాని త్వరలోనే విడుదల చేస్తాం'' అని తెలిపారు. ఈ చిత్రానికి కెమేరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: ఆషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం.

హిట్ 3 చూడాలని ప్రేక్షకులు ఫిక్స్ అయ్యారు

- నాని



''హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన 'హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్' రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. 'హిట్: 3'లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి'' అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు.

● 'హిట్ 3' షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. 'హిట్ 3' చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్టర్బ్ చేసేలా ఉండదు. 'సలార్' సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు 'హిట్ 3' యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే 'ఏ' సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను.

● వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. 'జెర్సీ, హాయ్ నాన్న, దసరా'... ఇప్పుడు 'హిట్ 3'... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. 'హిట్ 3' వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు.

● శైలేష్ కొలను 'హిట్' లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. 'హిట్ 3' అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది.

● మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా 'ప్యారడైజ్' కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

సరికొత్త ప్రేమకథతో...



● భాను

సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను తొలి సారి తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథని తెరకెక్కించారు. సుమారు డెబ్భైఐదు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్‌గా చేసిన అబ్బాయి హీరోగా, పదహారణాల తెలుగు అమ్మాయి హీరోయిన్‌గా నటించారు. వరలక్ష్మి పప్పుల సమర్పణలో ఐబీఎం ప్రొడక్షన్ హౌస్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ''సరికొత్త ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. యువతను విపరీతంగా ఆకట్టుకునేలా ఉంటుంది. 49 రోజులు నాన్‌స్టాప్‌గా షూటింగ్ జరుపుకున్న మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఐదు అద్భుతమైన సాంగ్స్ మా సినిమాలో ఉన్నాయి. త్వరలో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేయబోతున్నాం. అదే విధంగా జూన్‌లో చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అని భాను తెలిపారు. ఈ చిత్రానికి నిర్వాహణ: మల్రి రవికుమార్.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11:30 ముగింపు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
46	2
80,242	24,334

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	17,282	▽	179
డోజోన్స్	40,375	▽	153
ఎఫ్‌టీఎస్ఈ 100	8,495	△	31
డాక్స్	22,497	△	71
షాంఘై	3,279	▽	8
నికాయ్	36,045	△	205

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

	కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	84.90	85.92
£	బ్రిటన్ పౌండ్	112.10	115.02
€	యూరో	95.67	98.37
¥	జపాన్ యెన్ (100)	58.85	60.39
AU$	ఆస్ట్రేలియా డాలర్	53.46	55.65
S$	సింగపూర్ డాలర్	62.52	67.92
SAR	సౌదీ రియాల్	21.79	23.32
UAE D	యూఏఈ దిర్హామ్	22.27	24.03
¥	చైనా యువాన్	10.78	12.60

మెటా ఏఐ యాప్

మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో జుకర్‌బర్గ్ చర్చ

కాలిఫోర్నియా: ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీకి పోటీగా మెటా ప్లాట్‌ఫామ్స్ తాజాగా ప్రత్యేక ఏఐ (కృత్రిమ మేధ) యాప్‌ను ప్రవేశపెట్టింది. తమ లామా 4ఏఐ సిస్టం ఆధారంగా దీన్ని నిర్మించింది. ఇందులో ఇతరులు ఏవిధంగా ఏఐతో ఇంటరాక్ట్ అవుతున్నారో తెలుసుకునేందుకు ఉపయోగపడే ఫీడ్ 'డిస్కవర్', వాయిస్ మోడ్ మొదలైన ఫీచర్లు ఉంటాయి. యూజర్లు దీనికి తమ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లను కూడా లింక్ చేసుకోవడం ద్వారా వ్యక్తిగత స్థాయిలో కూడా ఫలితాలను పొందవచ్చు. దీన్ని ఓపెన్–సోర్స్ ప్రొడక్టుగా ఉచితంగా అందిస్తున్నట్లు మెటా వెల్లడించింది. లామాకాన్ పేరిట నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఏఐ పురోగతి, టెక్నాలజీలపై మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ చర్చించారు.

రూ. 300 కోట్లతో తెలంగాణలో లోహియా గ్రూప్ బిస్కెట్ ఫ్యాక్టరీ



హైదరాబాద్: డైవర్సిఫైడ్ లోహియా గ్రూప్ తాజాగా తెలంగాణలోని మేడ్చల్‌లో బిస్కెట్ ఫ్యాక్టరీని నెలకొల్పింది. ప్రతి నెలా 1,000 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్లు, దీన్ని 5,000 టన్నుల వరకు విస్తరించవచ్చని లోహియా కన్ఫెక్షనరీ ఎండీ మనీషా లోహియా లాహోటీ తెలిపారు. ఈ ప్లాంటుపై నాలుగేళ్లలో రూ. 300 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనితో సుమారు 6,000 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం సిబ్బందిలో నలభై శాతం మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్లాంటుకు అవసరమైన ముడిసరుకులను స్థానికంగానే సోర్సింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

ఐటీఆర్ ఫారంలను నోటిఫై చేసిన కేంద్రం	కోరమాండల్ లాభం మూడు రెట్లు అప్

పసిడి 'ధరహాసం!

అమ్మకాలు అక్షయం!



- అక్షయ తృతీయ.. జోరుగా కొనుగోళ్లు!
- విలువ పరంగా విక్రయాల్లో 35 శాతం వృద్ధి
- మంగళసూత్రాలు, చైన్‌లు, కాయిన్లకు గిరాకీ
- దక్షిణాదిన అధిక డిమాండ్

న్యూఢిల్లీ: అక్షయ తృతీయ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆభరణాల విక్రయాలు సానుకూలంగా నమోదైనట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. బంగారం, వెండి ధరలు గరిష్ట స్థాయిలో ఉన్నప్పటికీ అక్షయ తృతీయ రోజున పసిడి కొంటే కలిసొస్తుందన్న విశ్వాసం అమ్మకాలకు అండగా నిలిచింది. విలువ పరంగా 35 శాతం అధిక అమ్మకాలు ఉంటాయని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యుయలరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ రాజేష్ రోక్డే తెలిపారు. పరిమాణం పరంగా గతేడాది మాదిరే 20 టన్నులుగా ఉండొచ్చని పేర్కొన్నారు. మరోపక్క, బుధవారం బంగారం, వెండి ధరలు కాస్త శాంతించడం కూడా కలిసొచ్చింది. దక్షిణాదిన జ్యుయలరీ దుకాణాలకు ఉదయం నుంచే వినియోగదారులు క్యూకట్టారు. ఉత్తరాదిన మధ్యాహ్నం నుంచి వినియోగదారులు రావడం పెరిగింది. అయినప్పటికీ దక్షిణ భారత్‌లోనే కస్టమర్ల రాక అధికంగా ఉన్నట్టు సమాచారం. ముఖ్యంగా మంగళసూత్రాలు, చైన్‌లు, వెండి ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగినట్టు వర్తకులు తెలిపారు. వివాహాల సీజన్ ఆరంభం కావడంతో మంగళసూత్రాల కొనుగోలుకు కస్టమర్లు ఆసక్తి చూపించినట్టు చెప్పారు. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు ధోరణి సాధారణంగా దక్షిణాదిన కనిపించేది. క్రమంగా ఇది ఉత్తరాదికీ విస్తరించినట్టు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 25–40 ఏళ్ల వయసులోని కస్టమర్లు సైతం బంగారం కొనుగోళ్లకు ముందుకొచ్చినట్టు రోక్డే తెలిపారు. ముఖ్యంగా ఆభరణాలు, కాయిన్లు, బార్లు కొనుగోలుకు ఆసక్తి చూపించినట్టు చెప్పారు. ''ధరల పెరుగుదలతో కొనుగోలు శక్తిపై ప్రభావం పడింది. అయినప్పటికీ అక్షయ తృతీయ రోజున బలమైన కొనుగోళ్ల సెంటిమెంట్ ఉంది'' అని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా సీఈవో సచిన్ జైన్ తెలిపారు. 2024 అక్షయ తృతీయ రోజున రూ.72,300గా ఉన్న 24 క్యారెట్ల పసిడి ధర ఇటీవలే రూ. లక్ష స్థాయిని అధిగమించి... ప్రస్తుతం 99,000 స్థాయిలో ఉంది. అంటే దాదాపు 37 శాతం ఎగసింది.

పాత ఆభరణాల మార్పిడి..

అక్షయ తృతీయ రోజున అమ్మకాల్లో 50 శాతం మేర పాత బంగారం మార్పిడితోనే ఉన్నట్టు పీఎన్‌జీ జ్యుయలర్స్ చైర్మన్ సౌరభ్ గాడ్గిల్ తెలిపారు. ధరల పెరుగుదలతో వినియోగదారులు బడ్జెట్ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చినట్టు చెప్పారు. మొత్తం మీద గతేడాది అక్షయ తృతీయతో పోల్చి చూస్తే అమ్మకాలు 10–15 శాతం పెరిగాయని కామా జ్యుయలర్స్ ఎండీ కొలిన్‌షా తెలిపారు. దేశవ్యాప్తంగా కీలక మార్కెట్లలో స్టడెడ్ జ్యుయలరీ అమ్మకాలు పెరిగినట్టు జీఎస్ఐ ఇండియా ఎండీ రమిత్ కపూర్ వెల్లడించారు.

దిగొచ్చిన బంగారం ధర

అక్షయ తృతీయ రోజున బంగారం ధరలు తగ్గడం కొనుగోలుదారులకు కలిసొచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాములకు (99.9 శాతం స్వచ్ఛత) రూ.900 తగ్గి రూ.98,550 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు ఒకదశలో 43 డాలర్ల వరకు క్షీణించి 3,274 డాలర్లను తాకింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆటో టారిఫ్‌ల ప్రభావం తగ్గించే దిశగా ఆదేశాలు జారీ చేయడం.. పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి చర్చల్లో పురోగతి ఉందని ప్రకటించడం బంగారం ధరలు తగ్గేందుకు కారణమైనట్టు కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కేనత్ చైన్‌వాలా తెలిపారు.

వేదాంతా లాభం హైజంప్

క్యూ4 లాభం రూ. 3,483 కోట్లు



న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా గతేడాది(2024–25) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 154 శాతం దూసుకెళ్లి రూ. 3,483 కోట్లను తాకింది. ఉత్పత్తి వ్యయాలు తగ్గడం, అమ్మకాల పరిమాణం పుంజుకోవడం ఇందుకు సహకరించాయి. అంతక్రితం ఏడాది(2023–24) ఇదే కాలంలో కేవలం రూ. 1,369 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 36,093 కోట్ల నుంచి రూ. 41,216 కోట్లకు జంప్ చేసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి వేదాంతా నికర లాభం భారీ వృద్ధితో రూ. 14,988 కోట్లకు చేరింది. 2023–24లో కేవలం రూ. 4,239 కోట్ల లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 1,46,988 కోట్ల నుంచి రూ. 1,56,643 కోట్లకు ఎగసింది. 2025 మార్చి 31 కల్లా స్థూల రుణ భారం రూ. 73,853 కోట్లుగా నమోదైంది. మరోసారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అరుణ్ మిశ్రాను బోర్డు ఎంపిక చేసినట్లు వేదాంతా పేర్కొంది. వివిధ బిజినెస్‌లను ప్రత్యేక కంపెనీలుగా విడదీసే ప్రణాళికలను సెప్టెంబర్ చివరికల్లా పూర్తి చేయనున్నట్లు వేదాంతా సీఎఫ్‌వో అజయ్ గోయెల్ తాజాగా వెల్లడించారు.

ఫలితాల నేపథ్యంలో వేదాంతా షేరు బీఎస్ఈలో 0.7 శాతం లాభంతో రూ. 419 వద్ద ముగిసింది.

ఇండస్‌ఇండ్‌లో ఎగ్జిక్యూటివ్‌ల కమిటీ ఏర్పాటు



న్యూఢిల్లీ: డెరివేటివ్స్ అకౌంటింగ్ అవకతవకల నేపథ్యంలో సీఈవో సుమంత్ కథ్పాలియా రాజీనామాతో కార్యకలాపాల పర్యవేక్షణ కోసం ఎగ్జిక్యూటివ్‌ల కమిటీని బోర్డు నియమించినట్లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వెల్లడించింది. కొత్త ఎండీ, సీఈవో బాధ్యతలు చేపట్టే వరకు లేదా మూడు నెలల వరకు ఈ కమిటీ ఉంటుందని పేర్కొంది. దీనికి బోర్డ్ చైర్మన్ సారథ్యం వహిస్తారు. ఆడిట్ కమిటీ, కాంపన్సేషన్, నామినేషన్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీ, రిస్క్ మేనేజ్‌మెంట్ కమిటీ నుంచి సభ్యులు ఉంటారు. డెరివేటివ్స్ పోర్ట్‌ఫోలియో లెక్కింపులో తప్పుడు అకౌంటింగ్ విధానం కారణంగా బ్యాంకుపై సుమారు రూ. 1,960 కోట్ల మేర ప్రతికూల ప్రభావం పడుతుందనే అంచనాల నడుమ, నైతిక బాధ్యత వహిస్తూ సీఈవో మంగళవారం నాడు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

ఐవోసీ లాభం జూమ్




- క్యూ4లో రూ. 7,265 కోట్లు
- ఆదాయం రూ. 2.17 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: ఇంధన రంగ ప్రభుత్వ దిగ్గజం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ) గతేడాది (2024–25) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో స్టాండెలోన్ నికర లాభం 50 శాతం జంప్‌చేసి రూ. 7,265 కోట్లను తాకింది. ఎల్‌పీజీ విక్రయాలపై నష్టాలను నిల్వలపై నమోదైన లాభాలు అధిగమించడం సానుకూలించింది. అంతక్రితం ఏడాది (2023–24) ఇదే కాలంలో కేవలం రూ. 4,838 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం నామమాత్ర వెనకడుగుతో రూ. 2.17 లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా.. ప్రతీ బ్యారల్‌పై స్థూల చమురు శుద్ధి మార్జిన్లు 8.39 డాలర్ల నుంచి 7.85 డాలర్లకు నీరసించినట్లు కంపెనీ చైర్మన్ ఏఎస్ సాహ్నీ పేర్కొన్నారు. దేశీయంగా ఎల్ఎన్‌జీకి పెరుగుతున్న డిమాండుకు అనుగుణంగా ట్రాఫిగురాతో 2.5 మిలియన్ టన్నుల(ఎంటీ) కొనుగోలుకి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఐవోసీ పేర్కొంది. డీల్ విలువ 1.3–1.4 బిలియన్ డాలర్లుగా తెలిపింది.

ఒడిదుడుకులు.. స్వల్ప నష్టాలు

మార్కెట్‌పై భారత్ పాక్ సరిహద్దుల్లో యుద్ధ అలజడి ప్రభావం



ముంబై: భారత్–పాక్ సరిహద్దుల్లో యుద్ధ అలజడి, బజాజ్ ద్వయం షేర్ల పతన ప్రభావంతో స్టాక్ సూచీలు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఇంట్రాడేలో 646 పాయింట్ల పరిధిలో ఒడిదుడుకులతో ట్రేడైన సెన్సెక్స్ చివరికి 46 పాయింట్ల నష్టంతో 80,242 వద్ద స్థిరపడింది. నిఫ్టీ రెండు పాయింట్లు కోల్పోయి 24,334 వద్ద నిలిచింది. ఇండస్ట్రియల్స్, సర్వీసెస్, కమోడిటీస్, విద్యుత్, వినిమయ, ఫైనాన్స్ సర్వీసెస్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. టెలికమ్యూనికేషన్స్, ఆటో, రియల్టీ, ఐటీ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా గురువారం (మే 1న) స్టాక్ ఎక్స్ఛేంజీలకు సెలవు.

- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ పబ్లిక్ ఇష్యూకు చివరిరోజు పూర్తయ్యేసరికి మొత్తం 1.43 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించింది. రిటైల్ విభాగం 1.78 రెట్లు, క్యూఐబీ కోటా 1.70 రెట్లు, సంస్థాగత పోర్షన్ 66% సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఐపీఓ ఇదే.

42 పైసలు బలపడిన రూపాయి

డాలర్ మారకంలో రూపాయి విలువ 42 పైసలు బలపడి 84.54 వద్ద స్థిరపడింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశలు, విదేశీ ఇన్వెస్టర్ల వరుస కొనుగోళ్లు దేశీయ కరెన్సీ బలపడేందుకు తోడ్పడ్డాయి.

భవిత — స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం–ఇండియన్ పాలిటీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం–ఫిజిక్స్
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం–జనరల్ స్టడీస్– టీజీ హిస్టరీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం–ఇంగ్లిష్

సముద్రంపై ఉద్యోగం చేయాలనే ఆసక్తి, ప్రపంచం మొత్తం తిరగాలనే కోరిక ఉంటే.. ఇందుకు ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఐఎంయూ–సెట్) సరైన మార్గం. ఈ యూనివర్సిటీలో సీటు దక్కించుకొని.. కోర్సు పూర్తి చేసుకుంటే.. ఆకర్షణీయమైన వేతనంతో చిన్న వయసులోనే చాలెంజింగ్ కెరీర్‌ను అందుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ అందించే కోర్సులు, ప్రవేశ ప్రక్రియ, కెరీర్ అవకాశాలపై ప్రత్యేక కథనం..



కల్లోల కడలిలో.. నిలకడైన కొలువు

మన దేశంలో అధిక శాతం సరుకుల రవాణాకు జలమార్గమే ఆధారం. నిత్యావసరాల నుంచి లగ్జరీ వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సముద్ర మార్గం ద్వారానే జరుగుతున్నాయి. వాణిజ్యంతోపాటు ప్రయాణికుల రవాణాకు క్రూయిజ్, పాసింజర్ వంటి షిప్‌లు ఉంటాయి. వీటిల్లో ఏ తరహా సేవలకైనా మర్చంట్ నేవీనే కీలకం. సముద్రయానంపై ఆసక్తి ఉండి, ప్రపంచాన్ని చుట్టేయాలనుకునే వారికి ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ కోర్సులు చక్కటి మార్గం. ఈ వర్సిటీలో యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

» ఇండియన్ మారిటైమ్ వర్సిటీలో ప్రవేశాలు
» కొనసాగుతున్న దరఖాస్తు ప్రక్రియ
» మారిటైమ్ కోర్సులతో ఉజ్వల కెరీర్ అవకాశాలు

ఐదు క్యాంపస్‌లు

షిప్పింగ్ రంగంలో శిక్షణ అందించడానికి కేంద్ర ప్రభుత్వం చెన్నైలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీని నెలకొల్పింది. దీనికి నవీ ముంబై, ముంబై పోర్టు, కోల్‌కతా, విశాఖపట్నం, కొచ్చిలలో క్యాంపస్‌లు ఏర్పాటు చేశారు. వీటితోపాటు దేశవ్యాప్తంగా అనుబంధ కళాశాలలూ ఉన్నాయి. వీటిల్లో పలు కోర్సులు అందిస్తున్నారు. ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ చూపిన వారికి ప్రవేశం లభిస్తుంది. కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఆకర్షణీయమైన వేతనాలుంటాయి. మర్చంట్ నేవీలో నావికుడు, క్రూయిజ్ క్షిపణిలో ఆతిథ్య సిబ్బంది, సముద్ర జీవ శాస్త్రవేత్త, సముద్ర పరిశోధనలో పని చేసే అవకాశం లభిస్తుంది. స్వదేశంతోపాటు విదేశంలోనూ పని చేసే అవకాశం దక్కించుకోవచ్చు. కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ప్రైవేటు సంస్థలు సైతం భారీ ప్యాకేజీలు అందజేస్తున్నాయి.

కోర్సుల వివరాలు

అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు

- **బీటెక్:** నేషనల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజినీరింగ్, నావల్ ఆర్కిటెక్చర్ అండ్ షిప్ బిల్డింగ్, మెరైన్ ఇంజనీరింగ్.
- **బీబీఏ:** లాజిస్టిక్, రిటైలింగ్ అండ్ ఈ కామర్స్, మారిటైమ్ లాజిస్టిక్స్. ■ **బీఎస్సీ:**నాటికల్ సైన్స్.
- **డిప్లొమా:** నాటికల్ సైన్స్(కోర్సు వ్యవధి ఏడాది కాలం). ■ **అర్హత:** బీఎస్సీ, బీటెక్, డిప్లొమా కోర్సులకు ఇంటర్ ఎంపీసీ గ్రూపు 60 శాతం మార్కులతో పాసవ్వాలి. పదో తరగతి లేదా ఇంటర్మీడియెట్ ఇంగ్లిష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి. బీబీఏ కోర్సులకు 60 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ అన్ని గ్రూపుల విద్యార్థులూ అర్హులే.

పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు

- **ఎంటెక్:** నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్,డ్రెడ్జింగ్ అండ్ హార్బర్ ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, మెరైన్ టెక్నాలజీ.
- **ఎంబీఏ:** ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, పోర్ట్ అండ్ షిప్పింగ్ మేనేజ్‌మెంట్, పోర్ట్ అండ్ షిప్పింగ్ లాజిస్టిక్స్,మారిటైమ్ మేనేజ్‌మెంట్ (ఆన్‌లైన్).
- **అర్హత:** ఎంటెక్ కోర్సులకు సంబంధిత లేదా అనుబంధ బ్రాంచ్‌లో 60 శాతం మార్కులతో బీటెక్ ఉండాలి. ఎంబీఏ కోర్సులకు 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ పాసవ్వాలి.
- **పీజీ డిప్లొమా:** మెరైన్ ఇంజనీరింగ్ (కోర్సు వ్యవధి సంవత్సరం). ■ **అర్హత:** బీఈ/బీటెక్ 50 శాతం మార్కులతో మెకానికల్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ ఉత్తీర్ణులవ్వాలి.

ప్రవేశం ఇలా

మెరైన్ యూనివర్సిటీ అందించే కోర్సుల్లో సీట్లకు వివిధ మార్గాల్లో ప్రవేశం పొందవచ్చు. బీబీఏ కోర్సులకు సీయూఈటీ యూజీ/ఇంటర్ మార్కులతో అవకాశం కల్పిస్తారు. పీజీలో కొన్ని కోర్సులకు సీయూఈటీ పీజీ/గేట్ స్కోరుతో అడ్మిషన్ పొందొచ్చు. క్యాట్/సీమ్యాట్/మ్యాట్ స్కోరుతో ఎంబీఏ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సంస్థ నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఐఎంయూ సెట్) తోనూ అవకాశం కల్పిస్తారు. కొన్ని కోర్సులకు అకడమిక్ మార్కుల మెరిట్‌తోనూ చేర్చుకుంటారు.

ఐఎంయూ సెట్

- యూజీ కోర్సుల ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. జనరల్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో 10+2 స్థాయి ప్రశ్నలు వస్తాయి.
- ఎంబీఏ కోర్సులకు 120 ప్రశ్నలు ఉంటాయి. డేటా ఇంటర్ ప్రెటేషన్, క్వాంటిటేటివ్ ఎబిలిటీ, రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ అంశాల్లో ప్రశ్నలు అడుగుతారు.
- ఎంటెక్ కోర్సుల ప్రశ్నపత్రం 120 మార్కులకు ఉంటుంది. మ్యాథ్స్, ఇంగ్లిష్‌తోపాటు మెకానికల్/నేవల్ ఆర్కిటెక్చర్/మెరైన్ /సివిల్ వీటిలో ఏదో ఒక విభాగాన్ని ఎంచుకోవాలి.
- అన్ని పరీక్షలూ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు. రెండు సెట్ల మోడల్ ప్రశ్నాపత్రాలు వెబ్‌సైట్‌లో ఉంచారు. వాటిని పరిశీలిస్తే పరీక్షపై అవగాహన వస్తుంది. ఐఎంయూ ఎంఎస్ రీసెర్చ్, పీహెచ్‌డీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సులనూ అందిస్తోంది. వీటిలో ప్రవేశానికి ప్రత్యేకంగా ప్రకటన వెలువడుతుంది. పరీక్ష, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తారు.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్‌దరఖాస్తులకు చివరి తేదీ:** 2025, మే 2
- **పరీక్ష తేదీ:** 2025, మే 24
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, అనంతపురం, తిరుపతి, రాజమహేంద్రవరం,విజయవాడ,విశాఖపట్నం
- **వెబ్‌సైట్: https://www.imu.edu.in/imunew/admissions-2025-26**

జేఈఈ మెయిన్ తర్వాత ఇలా!

» జేఈఈ–మెయిన్ ఫలితాలు విడుదల
» జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2.5లక్షల మంది ఎంపిక
» మే 18న దేశవ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ పరీక్ష
» తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయంగా ఈఏపీసెట్

జాతీయ స్థాయిలో ఐఐటీలు, నిట్‌ల్లో ప్రవేశాలకు నిర్వహించిన.. జేఈఈ- మెయిన్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షకు దాదాపు 13 లక్షల మందికిపైగా హాజరైతే 2.5 లక్షల మందికి అడ్వాన్స్‌డ్‌కు అర్హత లభించింది! వీరంతా ఇప్పుడు ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్దేశించిన అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవుతున్నారు! అడ్వాన్స్‌డ్‌కు అవకాశం లభించని విద్యార్థులు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్‌లతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఈఏపీసెట్‌ను సైతం లక్ష్యంగా చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. జేఈఈ-మెయిన్‌లో అర్హత సాధించిన విద్యార్థుల కోసం జోసా కౌన్సెలింగ్ వివరాలు..

జేఈఈ–మెయిన్ ఉత్తీర్ణులు తమ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. ఐఐటీల్లో సీటు లక్ష్యంగా అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవ్వాలి. పరిమిత సీట్ల కారణంగా చాలా కొద్ది మందికే వీటిల్లో అడుగుపెట్టే అవకాశం లభిస్తుంది. మొత్తం 23 ఐఐటీల్లో దాదాపు 17 వేల మందికి మాత్రమే అడ్మిషన్ లభిస్తుంది. కాబట్టి మిగతా విద్యార్థులు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, జీఎఫ్‌టీఐలు లక్ష్యంగా కౌన్సెలింగ్‌కు సన్నద్ధం కావాలి.

జోసాతో సీట్ల భర్తీ ప్రక్రియ

ఐఐటీలు, నిట్‌ల్లో సీట్ల భర్తీకి జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ(జోసా) ద్వారా ఆన్‌లైన్ విధానంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జేఈఈ–మెయిన్‌కు మాత్రమే హాజరై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తదుపరి దశలో నిట్, ట్రిపుల్ ఐటీలు, సీఎఫ్‌టీఐల ప్రవేశ వివరాలను తెలుసుకోవాలి. ఆయా క్యాంపస్‌లలో ఉన్న సదుపాయాల గురించి ఇప్పటి నుంచే అన్వేషణ సాగించాలి. ఫ్యాకల్టీ, ల్యాబ్, ఇతర సౌకర్యాల గురించి తెలుసుకోవాలి. ఇందుకోసం సీనియర్లను, అక్కడి ఫ్యాకల్టీ సభ్యులను, అడ్మిషన్ విభాగం అధికారులను సంప్రదించొచ్చు.

జోసా కౌన్సెలింగ్

ఎన్ఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జోసా కౌన్సెలింగ్ ప్రక్రియపై ఇప్పటి నుంచే అవగాహన ఏర్పరచుకోవాలి. ఈ ఏడాది ఆరు రౌండ్లలో జోసా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఐఐటీలు, నిట్‌లు, ఇతర ఇన్‌స్టిట్యూట్‌ల్లో కూడా కౌన్సెలింగ్‌లో పాల్గొనే అర్హత లభిస్తుంది. జేఈఈ–మెయిన్‌లో మాత్రమే ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు (జీఎఫ్‌టీఐలు)కు తమ ప్రాధాన్యతను పేర్కొనేందుకు అవకాశం ఉంటుంది. ఇలా.. అభ్యర్థులు ఇచ్చిన ప్రాథమ్యాల ఆధారంగా.. ఆయా ఇన్‌స్టిట్యూట్‌ల్లో అందుబాటులో ఉన్న సీట్లు, అభ్యర్థులకు వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ తదితర వివరాల ఆధారంగా సీట్ అలాట్‌మెంట్ చేస్తారు.

ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్

జేఈఈ–మెయిన్, అడ్వాన్స్‌డ్ ఉత్తీర్ణులు జోసా వెబ్‌సైట్ ద్వారా తాము ప్రాధాన్యం ఇస్తున్న ఇన్‌స్టిట్యూట్, బ్రాంచ్ వివరాలను వరుస క్రమంలో పేర్కొనాల్సి ఉంటుంది. దీన్నే ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ అని పేర్కొంటున్నారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌లో తమకు లభించిన బ్రాంచ్, ఇన్‌స్టిట్యూట్‌లను తదుపరి దశల్లో మార్చుకునే వీలుంది. ఇందుకోసం ఆన్‌లైన్ ఛాయిస్ ఫిల్లింగ్ సమయంలోనే.. 'ఫ్రీజ్', 'ఫ్లోట్','స్లైడింగ్' అనే ఆప్షన్లను అందుబాటులో ఉంచుతారు.



ఎన్ఐటీల్లో 'హోమ్ స్టేట్' కోటా

ఎన్ఐటీల్లో సీట్లు పొందాలనుకునే విద్యార్థులకు 'హోమ్ స్టేట్' కోటా విధానం అందుబాటులో ఉంది. ఈ విధానం ప్రకారం–సదరు ఎన్ఐటీ ఉన్న రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు 50 శాతం సీట్లను రిజర్వ్ చేస్తారు. ఉదాహరణకు వరంగల్ ఎన్ఐటీనే పరిగణనలోకి తీసుకుంటే.. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు ఉంటాయి. మిగతా 50 శాతం సీట్లను అదర్ స్టేట్ కోటా పేరుతో ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు.

బ్రాంచ్, ఇన్‌స్టిట్యూట్ ఎంపిక

ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ, జీఎఫ్‌టీఐలు లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు..ఇప్పటినుంచే బ్రాంచ్, ఇన్‌స్టిట్యూట్ ఎంపికపై కసరత్తు ప్రారంభించాలి. ఆయా ఇన్‌స్టిట్యూట్‌ల ప్రొఫైల్స్‌ను, అదే విధంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో సదరు ఇన్‌స్టిట్యూట్‌లకు లభించిన ర్యాంకులు, గత ప్లేస్‌మెంట్స్ ఆధారంగా సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్

కొన్ని ఇన్‌స్టిట్యూట్స్‌లో అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ + ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిని ప్రాథమ్యంగా పేర్కొనే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. బీటెక్, ఎంటెక్ రెండు సర్టిఫికెట్లు ఇచ్చే విధానం ఉందో? లేదో? గమనించాలి. అదే విధంగా జీఎఫ్‌టీఐల్లో సెంట్రల్ యూనివర్సిటీలు, రాష్ట్రాల స్థాయిలో నెలకొల్పిన యూనివర్సిటీలు కూడా ఉన్నాయి. వీటిని ఎంపిక చేసుకునే క్రమంలో సదరు యూనివర్సిటీలకు ఉన్న గుర్తింపును పరిగణనలోకి తీసుకోవాలి.

ఐఐటీలే లక్ష్యంగా.. అడ్వాన్స్‌డ్ దిశగా

జేఈఈ–మెయిన్ ర్యాంకుతో నిట్ క్యాంపస్‌లు, ట్రిపుల్ ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇతర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్రవేశాలు కల్పిస్తారు. ఐఐటీల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించే జేఈఈ–అడ్వాన్స్‌డ్‌కు.. జేఈఈ–మెయిన్ స్కోర్ ఆధారంగా 2.5 లక్షల మందికి అర్హత కల్పించిన విషయం తెలిసిందే. విద్యార్థులు మే 18న నిర్వహించనున్న అడ్వాన్స్‌డ్‌కు ప్రణాళికబద్ధంగా సన్నద్ధం కావాలి. ప్రస్తుత సమయంలో రివిజన్ టెస్ట్‌లు, మాక్ టెస్ట్‌లు, గ్రాండ్ టెస్ట్‌లకు హాజరు కావాలి.

జూన్ 3 నుంచి జోసా

- జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ ఆధారంగా 23 ఐఐటీల్లో 17,740 సీట్లు.
- జేఈఈ–మెయిన్ స్కోర్‌తో ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, జీఎఫ్‌టీఐల్లో ప్రవేశం లభిస్తుంది.
- దేశ వ్యాప్తంగా 32 నిట్ క్యాంపస్‌ల్లో అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య 24,299.
- దేశంలోని 26 ట్రిపుల్ ఐటీల్లోని సీట్ల సంఖ్య 9,546.
- సెంట్రల్ యూనివర్సిటీలు సహా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 33 టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో 9,402 సీట్లు.
- జోసా ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు ప్రక్రియ.
- జూన్ 3 నుంచి జోసా–2025 ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రారంభమయ్యే అవకాశం.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034.
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.

SR's EXEMPLARY EXCELLENCE AND EXTRAORDINARY RESULTS IN SSC-2025, TELANGANA.

50 Years of Educational Excellence

Groomed by SR from School to College
Joined our SR School in 7th Class

99.99 PERCENTILE

PHYSICS 100 PERCENTILE

ALL INDIA RANK **5**

V.NAGA SIDDHARTHA
APP. 250310222429

Groomed by SR from School to College
Joined our SR School in 8th Class

99.93 PERCENTILE

ALL INDIA RANK **88**

Y.BHARANI SHANKAR
APP. 250310247992

Marks	Name
586/600	S.SHIVA PRIYA, Ht.No. 2504105992
586/600	D.DEEKSHITH REDDY, Ht.No. 2513100052
585/600	S.MANASWINI, Ht.No. 2513101076
584/600	SHIVA CHARAN
584/600	M.VARDHAN
584/600	V.HASINI
583/600	T.ANSHIKA CHARV
583/600	L.MAHAVEER
583/600	C.SRINIKA
582/600	M.SAI DHANUSH
582/600	G.SIRI CHANDANA
582/600	V.AKSHARA
582/600	M.NIKSHAN
582/600	C.KARTHIKEYA
581/600	U.VEDIKA
581/600	V.SAHITHYA
581/600	G.MANOJ
581/600	K.PARINI
581/600	V.RASHMITHA
581/600	B.JEEVAN KRISHNA
580/600	B.CHIKOTI
580/600	A.JYOTHIKA
580/600	G.KARTHIKA

SR PRIME SCHOOLS BATTUPALLY, ADIBATLA & PUNNELU

BATTUPALLY, Hanamkonda.



SR PRIME SCHOOL - CBSE (Residential)
Shyampet Jagir (V), Battupally Road, Hanamkonda.
M: 9133 278246, 88868 68661, 88868 66060.
1st to 10th Std (EM) (Recognized by Govt. of Telangana)

ADIBATLA, Hyderabad.



SR PRIME SCHOOL (Residential)
No 413 & 414, Mangalpally, Hayath Nagar, Near Adibatla, TCS, Ibrahimpatnam.
M: 91751 44061
6th to 10th Std (EM) (Recognized by Govt. of Telangana)

PUNNELU, Warangal.



SR PRIME SCHOOL (Day & Residential)
H.No.1-1/1, Punnelu (V) G.Panchayath, Innavole (M), Hanamakonda (Dist)
M: 96421 17374
4th to 10th Std (EM) (Recognized by Govt. of Telangana) Proposed CBSE School

Re-launching

Coaching your way to success

SR Edu-Centre Pvt. Ltd.

Classes 6th to 10th

FOCUS
NAKKALAGUTTA, HANAMAKONDA
8712021658

PRIME Program for IIT and Medical Entrance Examinations

An outgoing student of SR should carry with him the profound knowledge of the fundamentals of the subject that will enable him to get a brilliant rank in the competitive exams like JEE (MAIN), JEE (ADVANCED), NEET, AIIMS, EAPCET etc...

INTEGRATED FOUNDATION PROGRAM Syllabus conceived from NCERT / STATE / CBSE / ICSE

PRIME PROGRAM WITHOUT DISTURBING THE REGULAR CURRICULUM FOR SURE SUCCESS

SHARP
- An integrated foundation program which gives a head start at the intermediate level to face the competitive exams like JEE (Main), JEE (Advanced), NEET, AIIMS, EAPCET... confidently for assured success.

SPARK
- A solid foundation program designed to score ranks below 1000 in JEE (Main) & JEE (Advanced)
- Emphasis on fostering critical thinking and problem solving skills

FOCUS
- An excellent coaching program for securing ranks below 100 in JEE MAIN and JEE Advanced
- Program for super achievers and brainy students

MEDICUS
- An excellent medical foundation program, exploring concepts in Biology, Physics and Chemistry. Program framed for NEET, AIIMS, JIPMER, and AIPMT aspirants

OUR FEATURES: ▸ Integrated curriculum that draws the best NCERT/STATE/CBSE/ICSE SYLLABUS ▸ Meticulously planned micro schedules to cover all the syllabus in structural manner ▸ Every weekend examination and analysis across the nation ▸ Focused on achieving top ranks in exams like RMO, NTSE, AMTI & all Olympiads

SR DIGI SCHOOLS - HYDERABAD - AS Rao Nagar - T: 8688950710, Boduppal - T: 8886609253, Hemanagar - T: 8886609259, Tarnaka - T: 8886609280, Nacharam - T: 8886609269, Dilsukhnagar - T: 8886609256, Alkapuri - T: 8886609248, Karmanghat - T: 8886609262, Champapet - T: 8886609254, Balapur - T: 8886609252, Meerpet - T: 8886609268, Vanasthalipuram - T: 8886609281, Hayatnagar - T: 8886609258, ECIL - T: 9160807070, Neredmet - T: 8886609271, Dammaiguda - T: 8886609255, Kompally - T: 8886609265, 9160907070, Old Bowenpally - T: 8886779000, New Bowenpally - T: 8886609272, Khanajiguda - T: 8886609263, Alwal - T: 8886609249, Kukatpally - T: 8886609264, Subhodaya Colony - T: 8886609279, Sardarpatel Nagar - T: 8886609276, KPHB - T: 8886077977, Nizampet - T: 8886609273, Jubilee Hills - T: 8886077877, Manikonda - T: 8886782000, Shivarampally - T: 8886887000, Attapur - T: 8886609251, Shamshabad - T: 8886774000, Ibrahimpatnam - T: 8886609260

WARANGAL - Balasamudram - T: 8886609806, T: 9642117736, Bheemaram - T: 9642117381, Gopalapur - T: 8886090001, MGM Hospital - T: 9121009470, Snehanagar - T: 9642117353, Pochamma Maidan - T: 9121226690, Padmakshi Nagar - T: 9154981744, Ramnagar - T: 9154981745, **BHUPALPALLY** - T: 8886090006, **PARKAL** - T: 9642722022, **ADILABAD** - T: 8886090004, T: 9154989353, **MANCHERIAL** - T: 9642722322, **NIRMAL** - T: 8886090003, 9154989349, **KARIMNAGAR** - T: 9515512007, **KHAMMAM** - T: 8367667070, **KOTHAGUDEM** - T: 9642222999, **SIDDIPET** - T: 7075032182, **MIRYALAGUDA** - T: 8886090002, 9642112301, **NIZAMABAD** - T: 9642110777, **NIZAMABAD** - T: 8886993066 , **VIZAG** - T: 0891-2747070, 0891-2547070.

Cambridge Assessment International Education
Cambridge International School

SR PRIME SCHOOL START YOUNG. STAY AHEAD.

SR digi SCHOOL *Experience a new joy of learning!*

ADMISSIONS OPEN: NURSERY to 10th | www.srprimeschool.com • www.srdigischool.com

SR PRIME SCHOOLS - HYDERABAD - Keesara Boys - M: 9100518070, 9642115667, Keesara Girls - M: 9642115667, 9100518070, Bolarum - M: 9160503030, Adibatla - M: 91751 44061, Battupally - M: 8886866060, 8886868661, Battupally Cambridge - M: 9133278246, Warangal - M: 9642117374, Punnelu - M: 9642117374, **NALGONDA** - M: 9573927070, 9573827070, **NIZAMABAD** (Resi) - M: 9642110025, 9642111315, **NIZAMABAD** (Day) - M: 7702444398, 9642112356, **KARIMNAGAR** - M: 9985756563, 9154989352, **KURIKYAL** - M: 9121307171, 9052222237, **NIRMAL** - M: 9642117835, 9642111226, **ADILABAD** - M: 9154854690, 9642114476, **KHAMMAM** - M: 9154981736, 9121155002, **KOTHAGUDEM** - M: 9121226698, 9515516007, **KODAD** - M: 9154854714, **ANDHRA PRADESH** - **ANANTAPURAMU** - M: 9154854691, **KAKINADA** - M: 9154854703, **KURNOOL** - M: 9154854695, **MACHILIPATNAM** - M: 9154854704, **RAJAHMUNDRY** - M: 9154854693, 8008948442, **SRIKAKULAM** - M: 91548 54697, **TIRUPATI** - M: 9154854699, **VIZAG** - M: 9154854707, 9052222274, Boyapalem - M 9154854707, 9052222274, **WEST GODAVARI** - M: 9642223762, **WEST GODAVARI** - M: 7331122589, **KARNATAKA** - Chikkabanavara - M: 9154854710, Chikkabanavara - M: 79756411100, Chikkamagaluru - M: 9154854709, 9515514007, Hosapete - M: 9154854708, 9515514007, Banglore - M: 9154854712, 7022799536.

TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA

ప్రపంచ నిర్మాణంలో శ్రామికులది కీలకపాత్ర. వారు లేనిదే ఏ సమాజమూ అభివృద్ధి సాధించినట్టు చరిత్రలో లేదు. కార్మికులను గుర్తించని ఏ రాజ్యమూ మనుగడ సాగించలేదు. నిప్పుల కొలిమిలో స్వేదం కక్కినా.. ఆకాశహర్మ్యాలపై సాహస కృత్యాలు చేసినా.. నిలువెల్లా కరిగిపోతూ సమాజ వికాసానికి పాటుపడినా కష్టజీవికే సాధ్యం.. అందుకే నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రమయేవ జయతే అని నినదిద్దాం.. కార్మికునికి పట్టం కడదాం..

శ్రమేవ జయతే



గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలో రోడ్డు పక్కన కొలిమి పనులు చేస్తున్న కార్మికులు

గుంటూరు లాంఫాం రోడ్డులో రోళ్లు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధుడు





అనంతపురం సమీపంలో ఇటుకల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు

సమగ్ర శిక్ష ప్రాజెక్టు మరో ఐదేళ్లు పొడిగింపు!

సాక్షి, అమరావతి: పాఠశాల విద్యలో పలు కార్యక్రమాల అమలుకు ప్రారంభించిన సమగ్ర శిక్ష ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం మరో ఐదేళ్లు పొడిగించింది. ఈమేరకు గత ఐదేళ్లల్లో అమలు చేసిన కార్యకలాపాలు, తీసుకొచ్చిన మార్పులతో పాటు వచ్చే ఐదేళ్లలో చేయాల్సిన అంశాలపై రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులు, ఎస్పీడీలతో కేంద్రం చర్చించనున్నట్టు సమాచారం. దీనిపై సూచనలు, సలహాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో మే 16, 17 తేదీల్లో నిర్వహించే సమావేశాలకు గాజరు కావాలని కేంద్రం సూచించినట్టు తెలిసింది. వాస్తవానికి సమగ్ర శిక్ష ప్రాజెక్టు 2025–26 ఆర్థిక సంవత్సరంతో ముగియనుండగా, దీన్ని 2030–31 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగించారు. జాతీయ విద్యా విధానం–2020 అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఇకపై ప్రాజెక్టు అమలులో కీలకమైన మార్పులు ఉండొచ్చని అంచనా.

యానాంలో జిప్‌మెర్ ఆస్పత్రికి సాయం

సాక్షి, అమరావతి: యానాంలో జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో సేవల కల్పనకు సాయం అందిస్తామని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో భాగమైన యానాంలో జిప్‌మెర్(జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించినట్టు వివరించారు. పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి బుధవారం సచివాలయంలో మంత్రితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. దీంతో ఏపీలోని జిల్లాల నుంచి యానాంకు వచ్చే వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర వైద్య శాఖ కార్యదర్శి కృష్ణబాబు, డీఎంఈ డాక్టర్ నరసింహం పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌రెడ్డి పిటిషన్ మూసివేత

- తదుపరి దర్యాప్తునకు సైతం సహకరిస్తామని వెల్లడి
- లేకుంటే చర్యలు తీసుకుంటామన్న ఏసీబీ.. అంగీకరించిన హైకోర్టు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ప్రకటనల జారీ, బిల్లుల చెల్లింపునకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ విజయ్‌కుమార్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు మూసివేసింది. దర్యాప్తునకు సహకరిస్తామన్న విజయ్‌కుమార్ వాదనను నమోదు చేసిన హైకోర్టు, ఈ వ్యాజ్యంలో తదుపరి విచారణ అవసరం లేదని అభిప్రాయపడింది. దర్యాప్తునకు సహకరించకుంటే తదుపరి చర్యలు తీసుకునేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు వెలుసుబాటు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ముగిసిన ఎన్జీరంగా వర్సిటీ వజ్రోత్సవాలు

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం బుధవారం వర్సిటీలో ఘనంగా జరిగింది. ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు పాల్గొని మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో రైతులు తెగుళ్ల, నీటి సమస్యలతో అధికంగా పంట నష్టాలు చవిచూస్తున్నారని, ప్రత్యామ్నాయ పంటలను చూపి ఆదుకోవాలని శాస్త్రవేత్తలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. శాస్త్రవేత్తలు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

మెప్మా సభ్యులకు పర్యాటక రంగంలో ఉపాధి

మెప్మా ఎండీ తేజ్ భరత్

సాక్షి, అమరావతి: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో సభ్యులుగా ఉన్న స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు పర్యాటక రంగంలో ఉపాధి కల్పించనున్నారు. సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు టూర్ గైడ్, హౌస్ కీపింగ్, పారిశుద్ధ్యం, క్లీనింగ్, తృప్తి కాంటీన్స్, హోమ్ స్టే, ఫొటోగ్రఫీతో పాటు పర్యాటక ప్రాంతాల్లో చేతి ఉత్పత్తుల ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు మెప్మా ఎండీ తేజ్ భరత్ తెలిపారు. ఈమేరకు మహిళా సభ్యులకు, మెప్మా సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్టు వివరించారు. 2025–26లో పర్యాటక రంగంలో 4 వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించేలా కార్యాచరణ చేపట్టినట్టు వివరించారు.

ఏడుగురు ఈఈలకు ఉద్యోగోన్నతి

సాక్షి, అమరావతి: పురపాలక పట్టణాభివృద్ధి శాఖలో ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న ఏడుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సూపరింటెండెంట్ ఇంజినీర్లుగా పదోన్నతి కల్పించారు. అలాగే వారిని ఎస్ఈలుగా నియమిస్తూ బుధవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి నారాయణ

తాడికొండ: ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి నారాయణ పలువురు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు.వర్షం వస్తే వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు 5 లక్షలకు పైగా జనాభా వచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రి వెంట ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పలువురు అధికారులు ఉన్నారు.

రూ. 557.22 కోట్లతో 402 పీఆర్ రోడ్లు

సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.557.22 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని 402 రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. నాబార్డు ఆర్ఐడీఎఫ్ కార్యక్రమంలో ఈ రోడ్లు నిర్మించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

దేవదాయశాఖ ట్రిబ్యునల్ సభ్యుడిగా చంద్రకుమార్

సాక్షి, అమరావతి: దేవదాయశాఖ ట్రిబ్యునల్ సభ్యుడిగా ప్రస్తుతం ఆ శాఖ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్–1గా పనిచేస్తున్న చంద్రకుమార్‌ను ప్రభుత్వం నియమించింది.

డిప్యూటీ సీఎంకు పంగ‘నామం’

- రాజధాని పునర్నిర్మాణం ఆహ్వాన పత్రంలో పవన్ పేరేదీ?
- తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జనసేన కార్యకర్తలు
- మళ్లీ పేరు చేర్చి పత్రాలు ముద్రణ



అమరావతి ఆహ్వాన పత్రిక

సాక్షి, అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం ఆహ్వానపత్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు ముద్రించకపోవడం వివాదాస్పదంగా మారింది. దీనిపై జనసేన శ్రేణులు సోషల్ మీడియాలో విరుచుకుపడడంతో మళ్లీ ఆయన పేరును చేర్చి ఆహ్వాన పత్రాలు ముద్రించారు. అయితే ఇప్పటికే 90శాతం ఆహ్వాన పత్రాల పంపిణీ జరిగిపోయింది.

మోదీ, బాబు పేర్లు మాత్రమే..!

ఈ నెల 2న వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణం పేరుతో భారీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి సంబంధించి సీఆర్‌డీఏ నాలుగు పేజీల ఆహ్వానపత్రాన్ని ముద్రించి అందరికీ పంపిణీ చేసింది. మొదటి పేజీ, చివరి పేజీలో అమరావతి డిజైన్లు, ప్రభుత్వ రాజముద్ర, 2వ పేజీలో ఇంగ్లిష్, 3వ పేజీలో తెలుగులో ఆహ్వాన పత్రాన్ని ముద్రించారు. అందులో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు పేర్లు మాత్రమే ముద్రించారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పేరు లేదు. ఈ ఆహ్వానపత్రికలను ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వీఐపీలు, వీవీఐపీలు, ముఖ్యులకు పంపించారు. ఆహ్వానపత్రికలో పవన్ పేరు లేదని ఆలస్యంగా గుర్తించిన జనసేనపార్టీ మిన్నకుండిపోయింది. పవన్ కళ్యాణ్ కూడా సర్దుకుపోయారు. అయితే జనసేన శ్రేణులు మాత్రం తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై నిప్పులుచెరిగారు. తమ నేతను కరివేపాకులా తీసి పారేశారంటూ ఆవేదన వెళ్లగక్కారు. తమ పార్టీ లేకపోతే చంద్రబాబు సీఎం అయ్యేవారు కాదని, తమ నేతకే పంగనామాలు పెడతారా? అంటూ పోస్టులు పెట్టారు. దీనికి టీడీపీ శ్రేణులూ కౌంటర్ ఇచ్చాయి. రెండుపార్టీల మధ్య సోషల్‌మీడియా వార్ జరుగుతోంది.

మరిచిపోయినట్టు నటించి దిద్దుబాటు చర్యలు

ఇది చిలికిచిలికి గాలివానలా మారుతోందని గుర్తించిన టీడీపీ పెద్దలు పేరు మరిచిపోయినట్టు నటించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. దీంతో సీఆర్డీఏ అధికారులు ఆహ్వానపత్రంలో మొక్కుబడిగా పవన్ పేరు చేర్చి మళ్లీ ముద్రించి విడుదల చేశారు. అయితే ఇప్పటికే 90శాతం పత్రికల పంపిణీ పూర్తయినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనతో కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ ప్రాధాన్యంపై సర్వత్రా చర్చ మొదలైంది. పవన్ కళ్యాణ్.. చంద్రబాబుకు తలొగ్గి అన్ని విషయాల్లో బేషరతుగా మద్దతు ఇస్తున్నా ప్రభుత్వంలో ఆయనకు ఏమాత్రం విలువ లేదని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

టీటీడీ టెండర్ నోటిఫికేషన్‌పై స్టేకు హైకోర్టు నో

- ప్రక్రియ కొనసాగించుకోండి
- ఆదేశాలకు లోబడే టెండర్ ఖరారు చేయాలి
- హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: టీటీడీ పరిధిలోని ఆస్పత్రులకు మందుల సరఫరాకు సంబంధించి టీటీడీ సెంట్రల్ డ్రగ్ స్టోర్ జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌పై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. టెండర్ ప్రక్రియను కొనసాగించుకునేందుకు టీటీడీకి అనుమతినిచ్చింది. ఖరారు మాత్రం తామిచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. మందుల సరఫరా టెండర్ విషయంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని టీటీడీని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్‌కు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మందులు, సర్జికల్ ఐటమ్స్, ల్యాబ్ ఉపకరణాల సరఫరా టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు టీటీడీ కొన్ని బ్రాండ్ల ఔషధ కంపెనీలకే ప్రాధాన్యతనిస్తోందని, అన్నీ కంపెనీలకు సమ ప్రాధాన్యత ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమంటూ ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బలరాముడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది జేయూఎంవీ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ, మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా టెండర్ల విషయంలో టీటీడీ సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ మెడికల్ ఆఫీసర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అన్ని కంపెనీలకు సమాన అవకాశం ఇవ్వకపోతే సరఫరా చేసే మందుల రేట్లను అమాంతం పెంచేసే అవకాశం ఉందన్నారు. టీటీడీ తరఫు న్యాయవాది ప్రభాకర్ శర్మ వాదనలు వినిపిస్తూ, టెండర్ ప్రకియ మొత్తం పారదర్శకంగానే ఉంటుందన్నారు.

ఆ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయండి

పలు రాష్ట్రాల సీఎస్‌లకు ప్రధాని ఆదేశాలు

సాక్షి, అమరావతి: పలు జాతీయ, అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ఫిర్యాదుల పరిష్కారం, తుమకూరు–రాయదుర్గం వయా కళ్యాణదుర్గం నూతన రైల్వే లైను ప్రాజెక్టు, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన అమలు తదితర ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ప్రధాని మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి మాతృ వందన యోజనకు సంబంధించిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ యోజన విజయవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ, కర్ణాటక రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని సకాలంలో రైల్వే లైను నిర్మాణాన్ని పూర్తి చేయాలని రైల్వే శాఖకు సూచించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ..తుమకూరు–రాయదుర్గం వయా కళ్యాణదుర్గం కొత్త లైన్ (206 కి.మీ) ప్రాజెక్టుకు 2009లో ఆమోదం లభించిందని ప్రధానికి వివరించారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.970.34 కోట్లు కాగా ఈ పనులను 2015 నాటికి పూర్తి చేయాల్సి ఉందని ఆలస్యం కారణంగా సవరించిన వ్యయం రూ.2,495.86 కోట్లకు చేరిందని వివరించారు. పనులు పూర్తి చేయాల్సిన సమయం 2027కు పెంచారని తెలిపారు. ఈ రైల్వే లైనుకు సంబంధించి ఏపీలో 93 కి.మీ లకు గాను 75 కి.మీలు మేర ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 18 కి.మీ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్‌లో గ్యాస్ లీకేజీ

నలుగురు ఉద్యోగులకు అస్వస్థత

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో బుధవారం గ్యాస్ లీకయ్యి నలుగురు ఉద్యోగులు అస్వస్థతకు గురయ్యారు. ఒకటో బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో ట్యూయర్ ప్లాట్‌ఫారంపై హోస్‌పైపు మార్చే క్రమంలో పైపు నుంచి గ్యాస్ లీకయింది. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న యాదవ్ (సీనియర్ మేనేజర్), ఎ.వెంకటేశ్వరరావు(ఫోర్‌మెన్), రామరాజు (ఫోర్‌మెన్), అప్పలరాజు (కాంట్రాక్ట్ కార్మికుడు) గ్యాస్ ఉద్ధృతికి అస్వస్థతకు లోనయ్యారు. ఇది గమనించిన తోటి ఉద్యోగులు వారిని హుటాహుటిన ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఎ.వెంకటేశ్వరరావును మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ముగ్గురూ ఉక్కు జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తిరుమలలో మాంగల్య పూజ పేరిట మోసం

- తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర మోసగాడు అరెస్ట్
- రూ.13 లక్షల విలువ చేసే 132 గ్రాముల బంగారు స్వాధీనం

తిరుమల: తిరుమలలో మాంగల్య పూజల పేరిట భక్తులను మోసం చేసే ఘరానా దొంగను తిరుమల వన్ టౌన్ పోలీస్ బుధవారం అరెస్ట్‌చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.13 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రం మదురైకి చెందిన మురుగన్ నాగరాజు అలియాస్ శంకరరావుకు మార్చి 29న తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై ప్రాంతానికి చెందిన ఉచిమహాలి అనే మహిళ తిరుమలలో పరిచయమైంది. మాంగల్య పూజ చేస్తే భర్తకు, కుటుంబానికి మేలు జరుగుతుందంటూ శంకరరావు నమ్మబలికాడు. ఆమెను మినీ షాపింగ్ కాంప్లెక్స్ వద్దకు తీసుకెళ్లి రెండు డజన్ల మట్టి గాజులు ఇచ్చాడు. ఆమె వద్ద ఉన్న 40 గ్రాముల బంగారు మాంగళసూత్రం, లక్ష్మీ డాలర్ చైన్, రెండు సెల్‌ఫోన్లు తీసుకున్నాడు. ఆమెను పుష్కరిణికి వెళ్లి స్నానం చేసి ఆలయం ముందుకు మాంగల్య పూజకు రమ్మని చెప్పి అక్కడి నుంచి పరారయ్యాడు. మార్చి 14న కోయంబత్తూరు ప్రాంతానికి చెందిన శరణ్య అనే మహిళా భక్తురాలిని మోసం చేసి ఆమె వద్ద నుంచి 80 గ్రాముల బంగారం అపహరించి వెళ్లిపోయాడు. అదేవిధంగా గత నెల 18న తిరువళ్లూరు జిల్లాకు చెందిన లక్ష్మి అనే మహిళకు మాయ మాటలు చెప్పి 12 గ్రాముల బంగారు గొలుసు తీసుకుని మాయమయ్యాడు. ఈ మూడు సంఘటనలపై తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. తిరుమల వన్ టౌన్ ఎస్ఐలు రమేష్ బాబు, చలపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ముమ్మరంగా దర్యాప్తు చేపట్టింది. విచారణలో మదురైకి చెందిన మురుగన్ నాగరాజు ఈ మోసాలకు పాల్పడినట్టు గుర్తించి బుధవారం అతన్ని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.13 లక్షల విలువై 132 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల్లో సుమారు 20 కి పైగా కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

నరసరావుపేట: రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఎ) సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక రాయబారం, ధర్నా నిర్వహించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో సుదీర్ఘ కాలంగా 20వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వేతనాలు పెరుగుతాయని, పదోన్నతులు అమలు చేస్తారని ఆశించి భంగపడ్డారన్నారు.


ఆలయాల భద్రతపై నిర్లక్ష్యం



ఆలయాలలో భద్రతా వైఫల్యాలకు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. తిరుపతి వైకుంఠ దర్శనం టికెట్ క్యూ లైన్లలో తొక్కిసలాట ఘటన మరవకముందే సింహాద్రి అప్పన్న క్షేత్రంలో అలాంటి ఘటనే జరగడం దారుణం.

– మద్దిల గురుమూర్తి, వైఎస్సార్‌సీపీ ఎంపీ, తిరుపతి


రూ.కోటి పరిహారం ఇవ్వాల్సిందే



సింహగిరి దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం, ఆ కుటుంబాల్లో ఒక్కొక్కరికి ఉద్యోగం ఇవ్వాలి. చందనోత్సవానికి లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రభుత్వ నిర్లక్ష్యం.. చేతగానితనం ఈ ఘటనతో తేటతెల్లమైంది. ప్రభుత్వం దీనిని కూడా రాజకీయం చేయడం దారుణం.

– గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత


కనీవినీ ఎరుగని దుర్ఘటన ఇది



కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే చందనోత్సవంలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. దేవస్థానం చరిత్రలో కనీవినీ ఎరుగని దారుణం ఇది. కూలిన గోడను పరిశీలిస్తే ఇసుక తప్ప ఏమీ లేదు. మంత్రులు నెల రోజులు హడావుడి చేసి చివరకు భక్తుల ప్రాణాలు బలిగొన్నారు.

– వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ


సింహాచలం ఘటన బాధాకరం



సింహాచలం దేవస్థానం వద్ద గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోవడం బాధాకరం. తిరుపతి తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన ఘటన మరువకముందే సింహాచలంలో ప్రమాదం జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. ఆలయాల్లో భక్తుల రక్షణకు పక్కా చర్యలు చేపట్టాలి.

– గొల్ల బాబూరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీ


కూటమిదే పూర్తి బాధ్యత



సింహాద్రి అప్పన్న సన్నిధిలో దుర్ఘటనకు కూటమి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత. స్వామి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తుల కోసం దేవస్థానం, కూటమి ప్రభుత్వం సరైన వసతులు కల్పించడంలో విఫలమయ్యాయి.

– కూరాకుల నాగ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు


ప్రకృతి వైపరీత్యం వల్లే ప్రమాదం



సింహాచల క్షేత్రంలో దుర్ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరం. చందనోత్సవ సమయంలో భారీ గాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొండల మీద నుంచి జలపాతాల్లా నీరు ప్రవహించి ఆలయ మాడవీధులకు అవతల వైపు ఉండే కొత్త నిర్మాణ గోడను జలపాతం తాకడంతో మెత్తటి మట్టి కరిగి క్యూలైన్‌కి వెళ్లే మార్గంలో భక్తులపై కూలిపోయింది.

– ఆనం రామనారాయణరెడ్డి, దేవదాయ శాఖ మంత్రి


సింహాచలం ఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది



సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా.

– భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర మంత్రి

ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే



చందనోత్సవ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం, యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. రోజూ సమీక్షలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల బృందం ఈ ఘటనపై ఏం సమాధానం చెబుతుంది. భక్తుల ప్రాణాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.


– మజ్జి శ్రీనివాసరావు, భీమిలి సమన్వయకర్త, వైఎస్సార్‌సీపీ

నిర్లక్ష్యమే దారుణానికి కారణం

చందనోత్సవం కోసం చేపట్టిన ఆదరాబాదరా పనుల్లో భాగంగా బలహీనంగా గోడ నిర్మించారు. దేవస్థానం నిర్లక్ష్యం వల్ల దేవుడిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. దుర్ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

– బి.అప్పారావు, అధ్యక్షుడు, స్టీల్ ఓబీసీ అసోసియేషన్


సీఎం వైఫల్యం వల్లే..



సీఎం చంద్రబాబు నిర్లక్ష్యం, పాలనలో వైఫల్యం వల్లే సింహాచలం ఘటన చోటుచేసుకుంది. ఈ క్షేత్రంలో వెయ్యేళ్లనాటి గోడలు చెక్కు చెదరలేదు కానీ.. నాలుగు రోజుల క్రితం కట్టిన గోడ కూలిపోవడం విచిత్రం. దీనికి దేవదాయ శాఖతోపాటు ఎన్ని శాఖలు బాధ్యత వహిస్తాయి. కూటమి పాలనలో దైవ క్షేత్రాల్లో వరుస ఘటనలు జరగడం దారుణం.

– దాడిశెట్టి రాజా, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ


ప్రభుత్వమే బాధ్యత వహించాలి



చందనోత్సవం సందర్భంగా గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మృతుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి.

– బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎంపీ

ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే కారణం



కూటమి ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, వైఫల్యమే సింహాచలం క్షేత్రంలో దుర్ఘటనకు కారణం. గోడను నాసిరకంగా నిర్మించడం వల్లే కూలిపోయింది. పాసులు పంచుకోవడంపై పెట్టిన దృష్టి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై పెట్టకపోవడం దారుణం. ప్రజల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి అంత చులకనా?

– చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి



ధర్మదేవతల ఆవాసం ధర్మస్థలం

● పుణ్యతీర్థం







ఏ శివాలయంలోనైనా వైష్ణవ పూజారులను చూడగలమా? ఏ విష్ణ్వాలయంలోనైనా జైన మతాధికారులు కనిపిస్తారా... అయితే కర్ణాటక రాష్ట్రంలోని ఓ పురాతన శైవక్షేత్రానికి మాత్రం ఈ ప్రత్యేకత ఉంది. ఈ క్షేత్రానికి ఆ ప్రత్యేకత ఎలా వచ్చిందో తెలుసుకుందాం.

కర్ణాటక రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ధర్మస్థల ఒకటి. అందుకే భక్తులందరూ కర్ణాటకలోని ధర్మస్థలను ఒక్కసారైనా సందర్శించి, ధర్మదేవతలను దర్శించుకుని, మంజునాథుని మనసారా చూసుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఏదైనా పని మీద బెంగళూరు వచ్చిన వారు ధర్మస్థలను సందర్శించడాన్ని విధిగా పెట్టుకుంటారు.

స్థలపురాణం...

పూర్వం కుడుమ అనే పట్టణం ఉండేది. ఆ పట్టణంలో జైన సైనికాధికారి బిర్మన్న, ఆయన భార్య అంబుబల్లాతి నివసించే వారు. నిరాడంబరులుగా, నిజాయితీపరులుగా, అతిథి సేవ, సాటివారికి సాయం చేసే ఆదర్శప్రాయులైన దంపతులుగా వారిని అందరూ గౌరవించేవారు. ధర్మ పరాయణులుగా, ఆపదలలో ఉన్న వారిని ఆదుకునే వారిగా వారికి ఎంతో మంచి పేరుండేది. వారి కీర్తి దేవతల వరకు వెళ్లడంతో నిజంగా వారెంతటి ధర్మనిష్ఠాపరులో తెలుసుకుని, వారు గనక సరైన వారేనని తేలితే, వారి ద్వారా ధర్మపరిరక్షణ, ధర్మ ప్రచారం చేయిద్దామని ఇద్దరు ధర్మదేవతలు ఒక రాత్రిపూట వాళ్ల ఇంటికి నిరుపేద వృద్ధదంపతుల రూపంలో వచ్చారు. హెగ్గడే దంపతులు వారిని సాదరంగా ఆహ్వానించి, అతిథి సత్కారాలు చేశారు. ధర్మదేవతలు వారితో తమకు ఆ ఇల్లు ఎంతో నచ్చిందని, ఇల్లు ఖాళీ చేసి తమకు ఇవ్వమని అడిగారు. వారు క్షణం కూడా ఆలస్యం చేయకుండా ముక్కూముఖం తెలియని వారి కోసం ఆ ఇంటిని ఖాళీ చేసి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. వారి ఔదార్యానికి సంతోషించిన ధర్మదేవతలు నిజ రూపంలో వారికి సాక్షాత్కరించారు. హెగ్గడే దంపతులు ఎంతో సంతోషంతో వారికి ఆ ఇంటిని అప్పగించి, వారికి పూజలు చేశారు. ఆ ఇంటిని అందరూ నెలియాడిబీడు అని పిలవసాగారు.

కాలక్రమేణా ఆ ఇల్లు కాస్తా ఆలయంగా రూపు దిద్దుకుంది. ఆ ధర్మదేవతలకు ఇద్దరు పిల్లలు పుట్టారు. వారందరూ అక్కడే ఉండి, ధర్మపరిరక్షణ చేయసాగారు. కొంతకాలానికి వారందరూ విగ్రహాల రూపంలో ఆ ఇంటిలోనే కొలువు తీరారు. అక్కడి ఆలయ పూజారికి ఒకరోజున పూనకం వచ్చి, ఆ దేవతల సన్నిధిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి, పూజించవలసిందిగా గ్రామ ప్రజలను ఆదేశించాడు. దాంతో హెగ్గడే దంపతుల వంశీకుడైన అణ్ణప్ప హెగ్గడే అనే అతను మంగుళూరు పక్కనున్న కద్రి నుంచి శివలింగాన్ని తీసుకు వచ్చి ధర్మదేవతల సన్నిధి పక్కనే లింగాన్ని ప్రతిష్ఠించాడు. ఆ లింగమే మంజునాథుడుగా పూజలందుకుంటున్నాడు. అనంతరం ఓ వైష్ణవుడు తన ఆస్తిపాస్తులన్నింటినీ అమ్ముకుని ఆలయానికి అంగరంగవైభవంగా కుంభాభిషేకం జరిపించాడు. అప్పటినుంచి ఈ పుణ్యస్థలాన్ని అందరూ ధర్మస్థల అని పిలవసాగారు.

అన్ని విశ్వాసాలకూ, మతాలకూ చెందిన భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. ఇక్కడి దేవతలను దర్శించుకుంటారు. మొక్కులు తీర్చుకుంటారు.

ఆలయ వర్ణన...

చెక్కస్తంభాలతో నిర్మితమైన ఈ ఆలయం అందమైన కళాకృతులతో శోభిల్లుతుంటుంది. ఆలయాన్ని చేరుకోగానే విశాలమైన ముఖద్వారం భక్తులకు స్వాగతం పలుకుతుంటుంది. ఆలయ ప్రాంగణంలో ఒక సన్నిధిలో మంజునాథుడు, మరో సన్నిధిలో నరసింహ స్వామి దర్శనమిస్తారు. మరో సన్నిధిలో పార్వతీ దేవి, ధర్మ దేవతలు కొలువై ఉంటారు. ధర్మస్థల క్షేత్రానికి వెళ్లిన భక్తులు ముందుగా ఇక్కడకు సుమారు ఒక టిన్నర కిలోమీటర్ల దూరంలోని నేత్రావతి నదిలో స్నానమాచరించి, మంజునాథుని, అమ్మవారిని, నలుగురు ధర్మదేవతలను, గణపతిని, అణ్ణప్పదేవుని సందర్శించుకుని, ఆలయంలో ఇచ్చే తీర్థప్రసాదాలను స్వీకరించడం ఆనవాయితీ. అనంతరం ఆలయానికి బయట గల పురాతన రథాలను, వాహన ప్రదర్శనశాలను పుష్పవాటికను, వసంత మహల్‌ను సందర్శించుకుంటారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఆలయంలో జరిగే నిత్యాన్నదానంలో అన్ని కులాలు, మతాలవారూ తృప్తిగా భోజనం చేయవచ్చు. అవసరం అయితే ఆశ్రయం పొందవచ్చు.గోమటేశ్వరుడు కొలువుదీరిన శ్రావణ బెళగొళ ఇక్కడికి సమీపంలోనే ఉంటుంది.

ఈ ఆలయంలో నిత్యం పదివేలమందికి అన్నదానం, ఆధునిక వైద్యవిజ్ఞాన శాస్త్రానికి సైతం అంతుపట్టని పలు వ్యాధులకు ఔషధ దానాలతోబాటు వేలూ, లక్షలూ వెచ్చించి చదువుకొనలేని పేద విద్యార్థులకు సలక్షణమైన, నాణ్యమైన విద్యాదానమూ జరుగుతుంది. అంతేకాదు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అభాగ్యులు తలదాచుకునేందుకు వీలుగా ఇక్కడ ఆశ్రయమూ లభిస్తుంది. అదే బెంగళూరు నుంచి సుమారు డెబ్బై కిలోమీటర్ల దూరంలో గల ధర్మస్థల.


ఎలా చేరాలంటే..?

బెంగళూరు నుంచి ధర్మస్థలకు చేరుకోవడం సులువు. దేశంలోని అన్ని ప్రధాన నగరాలనుంచి ధర్మస్థలకు నేరుగా బస్సులున్నాయి. మంగుళూరు వరకు రైలులో వెళితే అక్కడినుంచి బస్సులో లేదా ప్రైవేటు వాహనాలలో ధర్మస్థలకు వెళ్లవచ్చు. మంగుళూరు ఏర్‌పోర్ట్ నుంచి కూడా నేరుగా ధర్మస్థలకు బస్సులున్నాయి.

– డి.వి.ఆర్.

● నిర్మల వాణి

సహజ యోగంతో ఆత్మసాక్షాత్కారం



ఒకప్పుడు ఋషులు, మహర్షులు కఠోరమైన తపస్సులు చేస్తేనే కానీ సాధ్యం కాని కుండలినీ శక్తి జాగృతి నేడు సాధారణమైన గృహస్థ జీవితం గడుపుతున్న సామాన్యులకు ఎలా సాధ్యమయిందని అడిగితే శ్రీ మాతాజీ నిర్మలా దేవి ఇలా వివరిస్తారు 'ఇప్పుడు ఆ సమయం ఆసన్నమయింది. మొత్తం మానవాళి తమ పరిణామ క్రమంలో తదుపరి దశ అయిన మానవాతీత స్థాయిని చేరుకోవలసిన సమయం ఆసన్నమయ్యింది. అనాది కాలంగా అరణ్యాలు, పర్వతాలలో తపస్సులు చేసి భగవంతుని కోసం పరితపించిన ఋషి పుంగవులంతా నేడు సామాన్యులుగా జన్మించి ఆత్మ సాక్షాత్కారం పొందుతున్నారు. వారి పూర్వ జన్మల పుణ్యఫలం నేడు అనుభవిస్తున్నారు. వారి లోపల ఉన్న దానినే వారికి పరిచయం చేశాను కానీ నేను కొత్తగా ఏమీ ఇవ్వడం లేదు' అని చెప్పారు.

ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాలలో ఉన్న సహజ యోగ సాధకులు వివిధ రకాల వ్యాధులను, అవి ఇంకా భౌతిక శరీరానికి రావడానికి ముందే చైతన్య తరంగాల సహాయంతో సూక్ష్మ శరీరంలోనే వాటిని గుర్తించి, నయం చేసుకోగలుగుతున్నారు. ఈ విధంగా సహజ యోగం మరింతగా వ్యాప్తి చెందితే, మానవులకు ఇక ఆసుపత్రుల అవసరం ఉండదు అనేది సత్యదూరం కాదు.

ఇప్పటికే పలు విశ్వవిద్యాలయాలు 'సహజ యోగం' మీద జరిపిన పరిశోధనకి గాను డాక్టరేట్ డిగ్రీలు ప్రదానం చేయడం జరిగింది. ఢిల్లీ విశ్వవిద్యాలయం వారు దీనిని ఒక 'ప్రత్యామ్నాయ వైద్యం'గా గుర్తించి గౌరవించారు. ఇంకా శ్రీ మాతాజీ నిర్మలాదేవి చెప్పిన పలు విషయాల మీద పరిశోధన జరుగుతుంది. రష్యాలో శాస్త్రవేత్తలు 'వెగా మెషీన్' అనే మెషీన్ ద్వారా సహజ యోగ ధ్యానం చేయటానికి ముందు, ఆ తర్వాత మనిషి శరీరంలో జరుగుతున్న మార్పులను నమోదు చేసి ఆసక్తికరమైన ఫలితాలను వెల్లడించారు. భవిష్యత్తులో సహజ యోగం మరింతగా వ్యాప్తి చెంది, భృగు మహర్షి తెలియజేసిన విధంగా మొత్తం మానవాళి బ్రహ్మానంద అనుభూతిలో ఓలలాడుతుందని ఆశిద్దాం.

1990 లలో మహారాష్ట్ర లోని అరేబియా సముద్రం ఒడ్డున గల రత్నగిరి అనే జిల్లాలో గణపతి పూలే అనే ప్రదేశంలో శ్రీ మాతాజీ నిర్మలా దేవి ఆధ్యాత్మిక సమావేశాలు నిర్వహించేవారు. ఆ సమావేశాలకు మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సహజ యోగులందరూ హాజరు అయ్యేవారు. ఈ సహజ యోగ సాధకులందరూ సాధారణమైన గృహస్థ జీవనం గడుపుతున్న సామాన్యులు. వారి జీవితాలలో కుండలినీ శక్తి జాగృతి వలన జరిగిన అద్భుతాలను చూసి సహజ యోగాన్ని ఆచరించడం మొదలు పెట్టారు. అలా ఒకరి నుండి మరొకరికి తెలియడం ద్వారా సహజ యోగం నేటికి 120 దేశాలలో వ్యాప్తి చెందింది.




శ్రీ మాతాజీ నిర్మలాదేవి

– డా. పి. రాకేశ్
(పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ప్రవచనాల ఆధారంగా)

● కథానీతి

ఇదొక భిన్నమైన సమాధి



ముల్లా నజీరుద్దీన్ ఇరాన్‌లో జన్మించారు. ఆయన సమాధి ఈ దేశంలోనే ఉంది. అదేమీ పెద్ద విషయం కాకపోవచ్చు. కానీ ఈ సమాధి ప్రపంచంలో ఇంకెక్కడా లేని రీతిలో భిన్న తరహాలో ఉంది. కోట్లాది సమాధులు ఉన్నప్పటికీ ముల్లా సమాధికున్న ప్రత్యేకత వేరు. ఈ సమాధిపై ఓ తాళంకప్పతో ఓ తలుపు కనిపిస్తుంది. ఆ తాళం కప్ప విషయమై ముల్లా చనిపోయే ముందు తనంతట తానే అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు.

"మీరు ఆ తాళం కప్ప తాలూకు తాళాన్ని మాత్రం నాతో పాటు పాతిపెట్టండి. అప్పుడెవరూ ఈ తలుపును తెరవలేరు" అని చెప్పుకున్నాడు ముల్లా, అప్పట్లో ఇరాన్ చక్రవర్తి ఈ సమాధిని చూసి "ఏమిటీ పిచ్చితనం... మనమందరం ఈయనను తెలివైనవాడని అనుకున్నాం... కానీ ఈయనలో కాస్తంత మూర్ఖత్వం ఉంది" అని ముల్లా శిష్యులలో ఒకరిని చూసి వ్యాఖ్యానించారు. ఏమిటీ విషయం" అని అడిగారు చక్రవర్తి.

అప్పుడతను "ఇది కొత్తేమీ కాదండి. ఆయన ఎక్కడకు వెళ్ళినా ఈ తలుపును తీసుకునే పోయే వారు. ఎందుకిలా మోసుకుపోతున్నారని మేమందరం అడిగాం... నేను తలుపును మోసుకుపోతే ఇంకెవరూ తన ఇంట్లోకి ప్రవేశించలేరని జవాబిచ్చారు. ఎవరైనా తలుపుగుండానే కదా లోపలికి ప్రవేశించాలి... ఇంటిని కాపాడుకోవటానికే నేనీ తలుపుని నాతో తీసుకుపోతుంటాను అని వివరించారు. మరణించినప్పుడు ఈ తలుపును నా సమాధిపై అమర్చండి అని మాతో చెప్పారు. అందుకే ఈ తలుపు ఇక్కడ ఏర్పాటు చేశాం. అయితే తాళం మాత్రం ఆయనతోపాటే పాతిపెట్టాం. నాకెప్పుడైనా స్వచ్ఛమైన గాలి పీల్చాలనుకుంటానో అప్పుడు తలుపు తెరచుకుని బయటకు రావడానికి వీలుంటుంది'' అని చెప్పారన్నాడు.

ఆ మాటలన్నీ విన్న చక్రవర్తి ఇదేం మూర్ఖత్వం అని చెప్పారు. అయినా చక్రవర్తికి కూడా ముల్లా అంటే ఎంతో ఇష్టం. ఇక్కడో విషయం చెప్పుకోవాలి. తాను మరణించినట్టు ఎవరూ అనుకోవద్దన్నారు ముల్లా. నా దేహాన్ని మాత్రమే మీరు సమాధిలో పాతిపెట్టారు. నేనింకా ప్రాణంతో ఉన్నాను. నా జీవితం నాశం లేనిదని ముల్లా చెప్పుకునే వారన్నాడు శిష్యుడు.

అంతేకాదు, ముల్లా ఇంకా ఇలా అన్నారు..."మీకు చెప్తున్నాను... వినండి... బయటి ప్రపంచంలో మీరు తెలివితక్కువ వారుగా నడచుకోండి... దానివల్ల ఏ గొడవా ఉండదు. నష్టమూ ఉండదు... అంతేకాదు, మీరేదీ కోల్పోరు కూడా... కానీ లోలోపల తెలివిగా ఉండండి. చైతన్యవంతులై ఉండండి... కచ్చితంగా మీ జీవితంలో అద్భుతం జరుగుతుంది" అనేవారు ముల్లా శిష్యులతో.

– యామిజాల జగదీశ్

● సువార్త

ఆత్మ సంబంధ ప్రేమ

యేసు సిలువ ఎక్కాడని అందరికి తెలుసు. తాను ఒక్కడే ప్రేమించే కళకు ప్రాణం పోసి చరిత్ర కెక్కాడన్నది చాలా మందికి లోతుగా తెలియదు. చేయి చాచితే చెలిమి. చేతులు చాచితే ప్రేమ అన్నది యేసుక్రీస్తు పాద యాత్రలో ఈ ప్రపంచానికి సరికొత్తగా పరిచయమైంది. తన అసాధారణ ప్రేమను బట్టి లోకానికి ఆయన ప్రాణ స్నేహితుడు.

లోబడనొల్లని ప్రజల వైపు దినమంతయు చేతులు చాచిన దేవుని సొంత ప్రేమగా చెప్పబడే క్రీస్తు సుమధుర ప్రేమ ఈ భూమి మీదకు నేరుగా వచ్చి తాకింది. ఆ రోజున చాచిన చేతులతో చేతలలో చూపిన క్రీస్తు సాహసోపేత వైవిధ్య ప్రేమ ఇప్పుడు అది ఎంతగా, ఎంత తీవ్రంగా జన



సమూహంలోకి చొచ్చుకు వెళ్ళిందంటే, సిలువలో చేతులు చాచిన క్రీస్తు తలవాల్చి నిర్జీవంగా వేలాడుతుండడమే అందరి కళ్ళముందు ఇప్పుడు కదలాడుతోంది. ఈ నిర్జీవమే ఆయనకు జీవం తెచ్చి పెట్టింది. ఎందుకంటే ప్రేమకు మరణం లేదు. దేవుని సంకల్పం మేరకు క్రీస్తు తన నిండు యవ్వన ప్రాయ ప్రాణం ఎందు నిమిత్తం బలిగా పెట్టాడో ఆ లక్ష్యం విశ్వ మానవ లోక కళ్యాణం కాబట్టే ఆయనకు మరణం లేదు. ఒకవేళ ఉన్ననూ, తనదైన బలాతిశయం చేత క్రీస్తును మృతులలో నుండి లేపే సమర్థుడైన దేవుడే సంకల్పం చేశాడు కాబట్టి ఆ కోణంలో నుండి చూసినా కూడా క్రీస్తు ఎప్పటికీ మృత్యుంజయుడే.

ఇలా సిలువకెక్కిన క్రీస్తు చరిత్రకెక్కాడు. ఒక అబ్బాయి ఒక అమ్మాయిని చర్చికి రమ్మని పిలిచాడు. అతని కోసం అతన్ని వెదకుతూ ఆమె ఎప్పుడూ చర్చి బిల్డింగ్ దగ్గరకు వచ్చినా లోపలకు వెళ్ళి చూసినా అతడు లోపట బయట ఎప్పుడూ సంఘ సభ్యుల మధ్యలోనే తిరుగుతూ ఉంటూ కనిపించేవాడు. సంఘాన్ని సంఘ సభ్యులను విడిచి ఒక్క క్షణం కూడా ఉండేవాడు కాదు. అతడు సంఘ భవనంలో ఉన్నాడని తెలుసుకొని వెళ్ళిన ప్రతిసారి అతడు బైబిలు చదువుతూ కనిపించే వాడు తప్ప ఆమెతో ఏమి మాట్లాడేవాడు కాదు. ఆమె నేను ఒంటరిగా ఉన్నప్పుడు కాక సంఘంలో సంఘం మధ్యలో ఉన్నప్పుడే ఆమె రావాలి అన్నదే అతని గట్టి పట్టు. ఒకరోజు ధైర్యం చేసి ఆమె అతడు ఉన్న చర్చి వద్దకు అనగా జనం మధ్యకు వెళ్ళింది. చర్చి బిల్డింగ్ అనే సంఘ భవనం బయట చెట్టు కింద ఎంతో విస్తార జనం మధ్యలో ఉన్న అతన్ని చూసి సమీపించింది. సంఘం అనగా పరిశుద్ధుల గుంపు దగ్గరకు ఆమె నేరుగా చురుగ్గా రానే వచ్చింది. అతడు ఆమెను చూస్తూ భక్త సమాజం మధ్యలోకి మరింతగా చొచ్చుకు వెళుతూ ఆమెకు వినబడేలా ఇలా పెద్ద స్వరంతో పలికాడు.

'చర్చికి నిన్ను ఎందుకు రమ్మన్నానో నీకు తెలుసా?' అన్నాడు. ఆమెకు ఏమీ తెలియనట్టు అతనివైపే కాక అక్కడున్న అందరివైపు చూసింది అమాయకంగా.

'చర్చిలో నీతో కలిసి చర్చించే అంశం ప్రేమ కాక మరేముంటుందే చెలీ! సాహసించి సిలువకెక్కిన మెస్సీయాను మించిన మొనగాడెవడే ప్రేమలో..' అన్నాడు.

ఈ ఒక్క మాటతో క్రీస్తు అనబడిన మెస్సీయాను ఆమె తన హృదయాన ప్రభువుగా ప్రతిష్ఠించుకొని ఆకాశమంత ఎత్తులో ఆయన్ను పెట్టి ఉన్నతంగా చూడసాగింది. చర్చి అనబడే సంఘానికి, చర్చి బిల్డింగ్ అనబడే సంఘ భవనానికి మధ్య గల తేడాలను తొలిసారిగా ఆమె అతని ద్వారా ఇలా తెలుసుకోగలిగింది. ఆమెకు సంఘం అంటే ఏమిటో, సంఘం కొరకు క్రీస్తు ఎందుకు ప్రాణం పెట్టాడో అన్నది అర్థం చేసికొనుటకు అదంతా ఎంతో ఆసక్తిదాయకంగా తెలుసుకొనుటకు ఇక అన్ని ప్రయత్నాలు ముమ్మరంగా మొదలుపెట్టింది. 'జీసస్ లవ్స్ యూ' అని ఒకరికొకరు చెప్పుకుంటూ అనందించే ఆత్మ సంబంధ ప్రేమ వారిద్దరిది.

– జేతమ్

● జగద్గురు

అద్వైత సిద్ధాంత బోధకుడిగా... నిత్యస్తోత్రాలను అందించిన అపర సరస్వతిగా... ఆలయ స్థాపనకు నడుం బిగించిన సాధకుడిగా... జగద్గురువు ఆదిశంకరాచార్యులు తలపెట్టని కార్యం లేదు. రేపు శంకర జయంతి సందర్భంగా జగద్గురు ఆదిశంకరుల గురించి కొన్ని విశేషాలు...!

కేరళలోని కాలడిలో ఆర్యాంబ, శివగురు దంపతులకు జన్మించిన శంకరాచార్యులు చిన్నతనం నుంచీ ఏకసంథాగ్రాహి. బాల్యంలోనే వేద వేదాంగాలనూ, ధర్మశాస్త్రాలనూ ఆపోసన పట్టిన శంకరులు తల్లి అనుమతితో సన్యాసాన్ని స్వీకరించారు. గోవింద భగవత్పాదులను గురువుగా భావించారు. గురుసేవతోనే జ్ఞానార్జన జరుగుతుందని ప్రపంచానికి తెలియజేశారు. ముప్పైరెండేళ్ళ మాత్రమే జీవించిన శంకరాచార్యులు.. అద్వైత

ఆ ఘనత... ఆదిశంకరులదే



సిద్ధాంతాన్ని బోధించేందుకు ఆసేతు హిమాచలం దాదాపు మూడుసార్లు ఆధ్యాత్మిక యాత్రను సాగిస్తూనే సన్యాస వ్యవస్థను పదిరకాలుగా వర్గీకరించారు. నేటికీ సన్యాసాశ్రమాన్ని కొనసాగిస్తున్న వారిని ఆ పేర్లతోనే పిలుస్తున్నారంటే ఆ ఘనత శంకరాచార్యులదే. జీవాత్మ-పరమాత్మ ఒక్కటేనంటూ అద్వైతసిద్ధాంతాన్ని బోధించారు.

సామాన్యులూ చదువుకునేలా...

శంకరాచార్యులు భక్తిమార్గంలో ప్రయాణించాలనుకునే వారికి ఎన్నో స్తోత్రాలను అందించారు. కనకధార స్తోత్రంతో పాటు దాదాపు 108 స్తోత్రాలూ,గ్రంథాలూ రచించారు. మనం రోజువారీ చదువుకునే శివానందలహరి, మహిషాసుర మర్దిని, భజగోవిందం, కాలభైరవాష్టకమ్, గణేశ పంచరత్నం, అన్నపూర్ణస్తోత్రం... వంటివన్నీ అందించింది ఆయనే.

● ఇస్లాం వెలుగు

ఎవరు పేద?

ఒక వ్యక్తి హజ్రత్ జునైద్ బొగ్దాదీ (ర) వద్దకు వచ్చి: 'అయ్యా.. నేనొక నిరుపేదను. పేదరికం నా కాళ్ళూ చేతులూ కట్టి పడేసింది. ఎవరికీ ఏమీ చేయలేకపోతున్నాను. దీనికి కారణం ఏమిటీ?.' అని ప్రశ్నించాడు. దానికి జునైద్ బొగ్దాదీ, 'నువ్వు దానధర్మాలు చేస్తావా? ఇతరులపట్ల ఉదారబుద్ధితో వ్యవహరిస్తావా?' అని ఎదురు ప్రశ్నించారు. 'అయ్యా.. అదే కదా నా సమస్య, నేనే నిరుపేదను. ఆ కారణంగానే ఏమీ చేయలేక పోతున్నానన్నదే నా బాధ. దానధర్మాలు చేయడానికి, ఉదారంగా వ్యవహరించడానికి నా దగ్గరేమున్నదని.?' అన్నాడా వ్యక్తి నిర్లిప్తంగా..

'అదేమిటీ అలా అంటావు? ఎంతో గొప్పసంపద ఉంది. పరులతో పంచుకోగల నిధులున్నాయి నీ దగ్గర.' అన్నారు బొగ్దాదీ. ఆ వ్యక్తి ఆశ్చర్యచకితుడై, 'అయ్యా.. నేను చాలా చిన్నవాణ్ణి. నన్ను ఆట పట్టించకండి' అన్నాడు.

'అయ్యయ్యో..! ఆట పట్టించడంకాదు. ఇది నిజం. నేను చెబుతావిను.' అంటూ.. 'నీ దగ్గర ఉన్న గొప్ప సంపద నీ ముఖారవిందం. ఎంత పేదరికమైనా, ఎన్ని కష్టాలొచ్చినా ముఖంపై చిరునవ్వును చెదరనీయకు. ఇతరులను చిరునవ్వుతో పలకరించడం కూడా సదఖాతో సమానం అన్నారు మన ప్రవక్త. (జామె తిర్మజీ 1956) దీనికోసం ధనం అవసరంలేదు. ఇది పూర్తిగా ఉచితం. ఇది ఇతరులపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది.

రెండవది కళ్ళు. ఇవి లక్షలాది మందిని ప్రభావితం చేస్తాయి. ఆ కళ్ళతో ఒక్కసారి అమ్మవైపు ప్రేమతో చూస్తే ఒక హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. హజ్ అంటే ధనవంతులు చేయగలిగే ఆరాధనే గదా..!' మూడవది నోరు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. ధనం లేక పోయినా పరవాలేదు. నోరు బాగుంటే చాలు.

అంతేకాదు, నోటితో ఇతరులకు మంచిని బోధించవచ్చు. మంచిని చర్చించవచ్చు. దాన్ని విలువైనదిగా భావించు. ఆనందం, సానుకూలత వ్యాప్తి చెందుతాయి. 'నీదగ్గరున్న మరో నిధి నీ మనసు. మంచి ఆలోచనలతో ఉదయాన్ని ప్రారంభిస్తే, ప్రశాంతత నీసొంతమవుతుంది. మానసిక ప్రశాంతత ప్రాప్తమైతే నీ అంత ధనవంతుడు మరెవరూ ఉండరు. తద్వారా ఇతరుల ఆనందంలో, కష్టసుఖాల్లో పాలుపంచుకోవచ్చు. వారి జీవితాలను తాకవచ్చు. మరోగొప్ప సంపద నీ శరీరం. దాంతో ఇతరులకు అనేక మంచి పనులు చేయవచ్చు. అవసరమైన వారికి సహాయం అందించవచ్చు. సహాయం చెయ్యడానికి డబ్బులే అవసరం లేదు.



మంచి మనసుంటే చాలు. ఇప్పుడు చెప్పు నువ్వు పేదవాడివా?' అన్నారు జునైద్ బొగ్దాదీ రహ్మతుల్లా అలై. ఈ మాటలు విన్న ఆ వ్యక్తి పరమానందభరితుడై, ఆత్మసంతోషంతో, ఆత్మవిశ్వాసంతో పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ ముందుకు సాగిపొయ్యాడు.

– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

ఐపీవోతో ప్రభుత్వ షేర్ల జోరు

- గత 8 ఏళ్లలో భారీ లాభాలు
- 18 పీఎస్‌యూలలో 15 హిట్
- రక్షణ, రైల్వే రంగ స్టాక్స్ జూమ్



పబ్లిక్ ఇష్యూ చేపట్టడం ద్వారా గత 8 ఏళ్లలో లిస్టయిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు(సీపీఎస్ఈ) జోరు చూపుతున్నాయి. కొద్ది నెలలుగా సెకండరీ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు ఉన్నట్టుండి పెట్టుబడుల ఉపసంహరణకు దిగడంతో మార్కెట్లు ఏప్రిల్ తొలి వారం వరకూ క్షీణ పథంలో సాగాయి. అయితే తిరిగి ఇటీవల ఎఫ్‌పీఐల పెట్టుబడులు పెరగడంతో మార్కెట్లు హుషారుగా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీవోలు చేపట్టిన 18 సీపీఎస్ఈలలో 15 కంపెనీలు భారీ రిటర్నులు అందించడం గమనార్హం! వీటిలో రక్షణ, రైల్వే రంగ కౌంటర్ల హవా కొనసాగుతోంది. ఈ జాబితాలో ప్రధానంగా మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ ఏకంగా 3,700 శాతం లాభపడటం విశేషం!

> కొద్ది నెలలుగా దేశీ స్టాక్ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ(సీపీఎస్ఈ)లు లాభాల దుమ్ము రేపుతున్నాయి. గతేడాది అక్టోబర్ మొదలు విదేశీ ఇన్వెస్టర్లు భారీస్థాయిలో అమ్మకాలు చేపట్టడంతో సెకండరీ మార్కెట్లు క్షీణపథం పట్టాయి. అయినప్పటికీ గత 8ఏళ్ల కాలాన్ని పరిగణిస్తే ఐపీవోకు వచ్చిన పలు ప్రభుత్వ రంగ కౌంటర్లు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను పంచాయి. వివరాలు చూద్దాం..

పీఎస్‌యూ గుర్రాలు

స్టాక్ మార్కెట్ల లాభాల రేసులో పలు ప్రభుత్వ రంగ సంస్థలు ముందు వరుసలో నిలుస్తున్నాయి. సీపీఎస్ఈలలో బీమా రంగ సంస్థలను మినహాయిస్తే షిప్ బిల్డింగ్, రైల్వే రంగ కౌంటర్లు రేసు గుర్రాల్లా దౌడు తీస్తున్నాయి. 2017 మే నుంచి పరిగణిస్తే ఐపీవోల ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయిన మెజారిటీ సీపీఎస్ఈలు ఇప్పటివరకూ పెట్టుబడులు కొనసాగించిన ఇన్వెస్టర్లకు భారీ లాభాలను అందించాయి. ఈ జాబితాలో మజగావ్ డాక్‌సహా.. రైల్ వికాస్ నిగమ్(ఆర్‌వీఎన్ఎల్), గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్(జీఆర్ఎస్ఈ), ఇండియన్ రైల్వేస్ కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) 1000 శాతందాటి రిటర్నులు సాధించాయి.

ఐపీవో ధర రూ. 19

మజగావ్ డాక్ రూ. 145 ధరలో 2020లో ఐపీవోకు వచ్చింది. 2024 డిసెంబర్‌లో షేరు విభజన(రూ. 10 నుంచి రూ.5కు) చేపట్టింది. 2025 ఏప్రిల్ 28న రూ. 2,786కు చేరింది. వెరసి రూ. 5,500ను అధిగమించింది. ఈ బాటలో గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ 2018లో రూ. 118 ధరలో ఐపీవో చేపట్టింది. ప్రస్తుతం రూ. 1,750ను తాకింది. అంటే 1,370 శాతానికి మించి పరుగుతీసింది. 2017లో రూ. 432 ధరలో ఐపీవో చేపట్టి లిస్టయిన కొచిన్ షిప్‌యార్డ్ రూ. 1,502 వద్ద కదులుతోంది. 2024 జనవరిలో షేర్ల విభజన(రూ. 10 నుంచి రూ.5కు) చేపట్టింది. 600 శాతం జంప్‌చేసింది. రైల్వే రంగ కౌంటర్లలో ఆర్‌వీఎన్ఎల్ 2019లో రూ. 19 ధరలో ఐపీవోకు వచ్చి ప్రస్తుతం రూ. 361కు చేరింది. 1865 శాతం దూసుకెళ్లింది. 2019లో రూ. 320 పలికిన ఐఆర్‌సీటీసీ 2021 అక్టోబర్‌లో షేర్ల విభజన(రూ. 10 నుంచి రూ.2) చేపట్టింది. ప్రస్తుతం రూ. 765 వద్ద ట్రేడవుతోంది. 1,110 శాతం రాబడి సాధించింది. ఇతర కౌంటర్లలో 2018లో లిస్టయిన రైట్స్(ఆర్ఐటీఈఎస్), ఇర్కాన్ ఇంటర్నేషనల్ సగటున 230 శాతం లాభపడ్డాయి. 2021లో లిస్టయిన రైల్‌టెల్ రూ. 310కు చేరి 238 శాతం ఎగసింది.

600 శాతం అప్

డిఫెన్స్ రంగ కౌంటర్లలో హిందుస్తాన్ ఏరోనాటిక్స్(హెచ్ఏఎల్), భారత్ డైనమిక్స్(బీడీఎల్), మిశ్ర ధాతు నిగమ్(మిధాని) సైతం వరుసగా 605%, 558 %, 227% చొప్పున లాభపడ్డాయి. 2023లో రూ. 32 ధరలో ఐపీవోకు వచ్చిన ఇండియన్ రెనెవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఇరెడా) రూ. 170కు చేరడం ద్వారా 450 శాతానికిపైగా బలపడింది. హౌసింగ్, పట్టణాభివృద్ధి కార్పొరేషన్(హడ్కో) 2017లో రూ. 60 ధరలో ఐపీవో చేపట్టి ప్రస్తుతం రూ. 226కు చేరింది. 280% రాబడి అందించింది. రూ. 120 ఐపీవో ధరతో పోలిస్తే ఎంఎస్‌టీసీ రూ. 528ను తాకడం ద్వారా 350% పురోగమించింది. న్యూ ఇండియా అస్యూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్ప్(ఎల్ఐసీ), జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(జీఐసీ) మాత్రం ఐపీవో ధరతో పోలిస్తే వెనుకంజలో ఉన్నాయి. 2018 జూన్, జులైలలో న్యూ ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేయడం గమనార్హం.!

- సాక్షి, బిజినెస్ డెస్క్

దేశవ్యాప్తంగా బంగారం, వెండి వెండింగ్ మెషిన్లు

యాస్పెక్ట్ బులియన్ ప్రణాళిక



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వచ్చే 12-18 నెలల్లో 50 వరకు బంగారం, వెండి వెండింగ్ మెషిన్లను ఏర్పాటు చేయనున్నట్టు యాస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ ప్రకటించింది. ఈ వెండింగ్ మెషిన్ల ద్వారా బంగారం, వెండి కాయిన్లను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. వెండింగ్ మెషిన్ వద్దే అప్పటికప్పుడు ధరలను కస్టమర్లు చూసుకోవచ్చని.. రియల్‌టైమ్ మార్కెట్ ధరలు అక్కడ కనిపిస్తాయని పేర్కొంది. వేగంగా, భద్రంగా కొనుగోలు చేసుకునేందుకు వీలుగా ఈ వెండింగ్ మెషిన్లు ఉంటాయని.. మూడు నిమిషాల్లోనే కొనుగోలును పూర్తి చేసుకోవచ్చని వెల్లడించింది. యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డు సహా పలు రకాల పేమెంట్ ఆప్షన్లను వినియోగించుకోవచ్చని తెలిపింది.

ఐటీఆర్ ఫారంలను నోటిఫై చేసిన కేంద్రం



న్యూఢిల్లీ: 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కి సంబంధించి 1, 4 ఆదాయ పన్ను రిటర్న్ ఫారంలను కేంద్రం నోటిఫై చేసింది. ఈక్విటీలపై రూ. 1.25 లక్షల వరకు వచ్చే దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్‌కి (ఎల్‌టీసీజీ) సంబంధించిన రిటర్నుల ఫైలింగ్‌ను సులభతరం చేసింది. వార్షికంగా రూ. 50 లక్షల వరకు మొత్తం ఆదాయం ఉన్న వారు, సంస్థలు 1, 4 ఐటీఆర్ ఫారంలను దాఖలు చేయాలి. ఇకపై ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.25 లక్షల వరకు ఎల్‌టీసీజీ ఉన్న వేతన జీవులు, నిర్దిష్ట ట్యాక్సేషన్ స్కీము కింద ఉన్న ఓస్థలు వరుసగా ఐటీఆర్-1, ఐటీఆర్-4 వేస్తే సరిపోతుంది. సాధారణంగా ఎల్‌టీజీసీకి మినహాయింపు ఉన్నా, ఆ వివరాలకు సంబంధించి విడిగా ఐటీఆర్-2 కూడా దాఖలు చేయాల్సి ఉంటోంది. ఇకపై పన్ను మినహాయింపు పరిధికి లోబడి ఉన్న ఎల్‌టీసీజీ వివరాలను సమర్పించేందుకు ఐటీఆర్-1లోనే చిన్న సెక్షన్‌ను పొందుపర్చారు. ఆ పరిధి దాటితే ఐటీఆర్-2ను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐటీ చట్టం కింద లిస్టెడ్ షేర్లు, మ్యుచువల్ ఫండ్స్‌పై రూ. 1.25 లక్షల వరకు ఎల్‌టీసీజీపై పన్ను మినహాయింపు ఉంటోంది. అది దాటితే 12.5 శాతం ట్యాక్స్ వర్తిస్తుంది. చాలామటుకు చిన్న, మధ్య స్థాయి ట్యాక్స్‌పేయర్లు.. ఐటీఆర్ ఫారం 1 (సహజ్), ఐటీఆర్ ఫారం 4 (సుగమ్)లను దాఖలు చేస్తుంటారు. ఇక 80సీ, 80జీజీ తదితర సెక్షన్ల కింద క్లెయిమ్ చేసే డిడక్షన్ల ఫారంలలో కొన్ని మార్పులు చేశారు. టీడీఎస్ డిడక్షన్ల విషయంలో సెక్షన్లవారీగా వివరాలను ఐటీఆర్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది.

ఐటీ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్లో ఈ ఐటీఆర్‌లు అందుబాటులో ఉంచాకా, 2024-25 ఆర్థిక సంవత్సర ఆదాయానికి సంబంధించిన రిటర్నులను అసెస్సీలు ఫైల్ చేయొచ్చు. వ్యక్తులు, ఖాతాలను ఆడిటింగ్ చేయించుకోవాల్సిన అవసరం ఉండని వారు ఐటీఆర్ ఫైలింగ్ చేయడానికి జూలై 31 ఆఖరు తేదీ. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ఆఖర్లో ఫిబ్రవరి/మార్చి నాటికి ఐటీఆర్ ఫారంలను నోటిఫై చేస్తారు. కానీ ఈసారి కొత్త ఆదాయ పన్ను బిల్లుపై రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నోటిఫై చేయడంలో జాప్యం జరిగింది.

చిన్న పట్టణాల కోసం చిన్న స్టోర్స్

ఐకియా కొత్త వ్యూహం

న్యూఢిల్లీ: స్వీడిష్ హోమ్ ఫర్నిషింగ్ రిటైలింగ్ దిగ్గజం ఐకియా భారత్‌లో తన కార్యకలాపాల విస్తరణకు సంబంధించి కొత్త వ్యూహాలను పరిశీలిస్తోంది. బడా నగరాల్లో పెద్ద స్టోర్స్‌కే పరిమితం కాకుండా చిన్న పట్టణాలకు అనువుగా చిన్న ఫార్మాట్ స్టోర్స్‌ను కూడా ఏర్పాటు చేయడం ద్వారా కొనుగోలుదారులకు చేరువ కావాలని భావిస్తోంది. సుమారు 10,000 చ.అ. విస్తీర్ణంలో వీటిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఐకియా ఇండియా కంట్రీ ఎక్స్‌పాన్షన్ మేనేజర్ పూజా గ్రోవర్ తెలిపారు. మాల్స్‌లోనూ



ఏర్పాటు చేసేందుకు, వేగంగా విస్తరించేందుకు కూడా ఈ ఫార్మాట్ ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నట్లు వివరించారు. ఈ కొత్త కాన్సెప్ట్ విషయంలో రియల్ ఎస్టేట్ డెవలపర్లతో భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. చిన్న స్టోర్స్‌లో పరిమిత స్థాయిలోనే ఉత్పత్తులను డిస్‌ప్లే చేసినా మొత్తం 7,000 ప్రోడక్టుల విస్తృత శ్రేణి నుంచి ఎంచుకునేందుకు డిజిటల్ కేటలాగ్, హోమ్ డెలివరీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని గ్రోవర్ చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, ముంబై వంటి ఆరు ప్రాధాన్య నగరాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు వివరించారు. పదేళ్ల వ్యవధిలో రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో 10 స్టోర్స్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదనతో 2013లో ఐకియా భారత్‌కి వచ్చింది.

ఎన్‌సీసీకి రూ. 1,663 కోట్ల ఆర్డర్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఏప్రిల్ నెలలో రూ. 1,663 కోట్ల ఆర్డర్లు లభించినట్లు ఎన్‌సీసీ లిమిటెడ్ వెల్లడించింది. ఇందులో రూ. 1,082 కోట్ల ఆర్డరు.. బిల్డింగ్ విభాగానికి సంబంధించినది కాగా, రూ. 581 కోట్లది రవాణా విభాగానిదని సంస్థ ఎండీ ఏఏవీ రంగరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి ఈ ఆర్డర్లు వచ్చినట్లు వివరించారు. ఈ కాంట్రాక్టులను 24 నెలల వ్యవధిలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది.



సాగు రంగానికి తగ్గిన రుణ వితరణ

వృద్ధి 10.4 శాతానికి పరిమితం



ముంబై: సాగు రంగానికి బ్యాంకుల నుంచి రుణ వితరణ మార్చి 21తో ముగిసిన 15 రోజుల కాలంలో 10.4 వృద్ధి చెందింది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న 20 శాతం వృద్ధితో చూస్తే సగం మేర తగ్గినట్లు తెలుస్తోంది. సాగు రంగానికి మొత్తం మీద బ్యాంకుల రుణ వితరణ ఫ్లాట్‌గా 8 శాతం స్థాయిలో ఉన్నట్లు ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలోనూ ఇది ఇదే స్థాయిలో ఉంది. 41 వాణిజ్య బ్యాంకుల గణాంకాల ఆధారంగా ఆర్‌బీఐ ఈ వివరాలను విడుదల చేసింది. పెట్రోలియం, బొగ్గు ఉత్పత్తులు, అణు ఇంధనం, బేసిక్ మెటల్, మెటల్ ఉత్పత్తులు, ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్ రంగాలకు మార్చి 21తో ముగిసిన 15 రోజుల్లో రుణ వితరణ మెరుగైన వృద్ధిని చూసింది. సేవల రంగానికి సైతం బ్యాంకు రుణాలు 13.4 శాతం పెరిగాయి. కానీ, క్రితం ఏడాది ఇదే కాలంలో రుణ వితరణ 20.8 శాతంతో పోల్చితే తగ్గినట్టు తెలుస్తోంది. నైపుణ్య సేవల రంగానికి రుణాల మంజూరు పెరిగింది. వ్యక్తిగత రుణాల విభాగంలోనూ (పర్సనల్ లోన్స్) బ్యాంకులు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు డేటా తెలియజేస్తోంది. ఈ విభాగంలో రుణాల మంజూరు 14 శాతం పెరిగింది. క్రితం ఏడాది ఇదే కాలంలో వృద్ధి 17.6 శాతంగా ఉంది. వాహన, క్రెడిట్ కార్డు రుణాలు నిదానించాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)	1-5-2025
విశాఖ	435-00
చిత్తూరు	503-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	430-00
విజయవాడ	445-00
రిటైల్ ధర (డజను)	60.00
హైదరాబాద్	430-00
వరంగల్	432-00
రిటైల్ ధర	4.90

నిఫ్టీ 50 — టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	5,510.00	5.77
BEL	317.15	3.97
TECHM	1,495.00	2.29
RELIANCE	1,398.90	2.2
ETERNAL	231.16	1.74

నిఫ్టీ 50 — టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
SUNPHARMA	1,800.20	-2.25
ULTRACEMCO	11,850.00	-2.18
COALINDIA	388.7	-2.13
ONGC	245.65	-1.98
DRREDDY	1,176.20	-1.88

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	5,986
ఎన్ఎస్ఈ	1,10,088
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,55,496
ఎఫ్ఐఐ	+ 52
డీఐఐ	+ 1,792

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	58.50	$ 60.42
బ్రెంట్	60.89	$ 63.28

బంగారం డిమాండ్ 15% డౌన్

- మార్చి త్రైమాసికంలో 118 టన్నులు నమోదు
- విలువ పరంగా 22 శాతం అప్...
- ఈ ఏడాది 700-880 టన్నుల డిమాండ్
- ప్రపంచ స్వర్ణ మండలి అంచనా



న్యూఢిల్లీ: బంగారం డిమాండ్ ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో (మార్చి త్రైమాసికం) 15 శాతం తగ్గి 118.1 టన్నులుగా ఉంది. విలువ పరంగా క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే మాత్రం 22 శాతం వృద్ధితో రూ.94,030 కోట్లుగా నమోదైంది. ఈ వివరాలను వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) విడుదల చేసింది. 2025లో భారత్ నుంచి పసిడి డిమాండ్ 700-800 టన్నుల మేర ఉండొచ్చని అంచనా వేసింది. "ధరలు పెరగడంతో కొనుగోలు శక్తిపై ప్రభావం పడింది. అయినప్పటికీ సాంస్కృతికంగా ఉన్న ప్రాధాన్యం.. అక్షయ తృతీయకుతోడు వివాహాల సీజన్ కావడంతో కొనుగోళ్లకు డిమాండ్ కొనసాగుతోంది"అని డబ్ల్యూజీసీ ఇండియా సీఈవో సచిన్ జైన్ మార్చి త్రైమాసిక నివేదికలో తెలిపారు. ధరలు గణనీయంగా పెరిగిపోవడంతో వినియోగదారులు లైట్ వెయిట్ ఆభరణాల కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు జ్యుయలర్లు చెబుతున్నారు. ముఖ్యంగా మే చివరి వరకు వివాహాలు ఉండడం, భారతీయ సంస్కృతిలో బంగారం ఆభరణాలకు ఉన్న ప్రాధాన్యంతో కొనుగోళ్లకు డిమాండ్ కొనసాగొచ్చని అంచనా వేస్తున్నారు.

పసిడిపై జోరుగా పెట్టుబడులు

ఇక ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో బంగారంపై పెట్టుబడులకు డిమాండ్ కొనసాగింది. క్రితం ఏడాది మొదటి మూడు నెలలతో పోల్చి చూస్తే 7 శాతం అధికంగా 46.7 టన్నులుగా నమోదైంది. క్రితం ఏడాది మొదటి త్రైమాసికంలో పసిడి పెట్టుబడుల డిమాండ్ 43.6 టన్నులుగా ఉంది. అంతర్జాతీయంగా భౌగోళిక, వాణిజ్య ఉద్రిక్తతలతో ఈక్విటీ మార్కెట్లు ఆటుపోట్లను చూస్తున్న తరుణంలో.. ఇన్వెస్టర్లు పెట్టుబడులకు సురక్షిత సాధనంగా బంగారాన్ని పరిగణిస్తుండడం ఇందుకు నేపథ్యంగా ఉంది.

ఆభరణాల డిమాండ్‌లోనూ క్షీణతే

ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో బంగారం ఆభరణాల డిమాండ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 25 శాతం తగ్గి 71.4 టన్నులుగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇది 95.5 టన్నులుగా ఉంది. 2020 నుంచి చూస్తే ఒక ఏడాది మొదటి త్రైమాసికంలో కనిష్ఠ ఆభరణాల డిమాండ్ ఇదే కావడం గమనార్హం. క్రితం ఏడాది మొదటి క్వార్టర్‌తో పోల్చితే ఆభరణాల కొనుగోళ్ల విలువ 3 శాతం పెరిగింది.

పెరిగిన దిగుమతులు

పసిడి దిగుమతులు 8 శాతం పెరిగి 167.4 టన్నులుగా ఉన్నాయి. రీసైక్లింగ్ పరిమాణం 32 శాతం తగ్గి 26 టన్నులుగా నమోదైంది. అధిక ధరల నేపథ్యంలో వినియోగదారులు పాత ఆభరణాలను తమవద్ద ఉంచుకునేందుకు మొగ్గు చూపించడం ఇందుకు కారణం. ఇక అంతర్జాతీయంగా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో బంగారం డిమాండ్ ఒక శాతం పెరిగి 1,206 టన్నులుగా ఉంది.

మార్చి త్రైమాసిక ఫలితాలు

ఫెడరల్ బ్యాంక్ లాభం ప్లస్

- క్యూ4లో రూ. 1,091 కోట్లు



న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ ఫెడరల్ బ్యాంక్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 12 శాతం పుంజుకుని రూ. 1,091 కోట్లను తాకింది. నికర వడ్డీ ఆదాయం 8 శాతం వృద్ధితో రూ. 2,377 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం 33 శాతం జంప్‌చేసి రూ. 1,006 కోట్లయ్యింది. నికర వడ్డీ మార్జిన్లు 3.21 శాతం నుంచి 3.12 శాతానికి స్వల్పంగా నీరసించాయి. తాజా స్లిప్పేజీలు రూ. 352 కోట్ల నుంచి రూ. 483 కోట్లకు పెరిగాయి. స్థూల మొండి బకాయిలు(ఎన్‌పీఏలు) 1.94 శాతం నుంచి 1.84 శాతానికి దిగిరాగా.. కనీస మూలధన నిష్పత్తి 16 శాతానికి చేరింది. కాగా.. క్యూ4లో స్టాండెలోన్ నికర లాభం రూ. 906 కోట్ల నుంచి రూ. 1,030 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో ఈ షేరు బీఎస్ఈలో 3.3 శాతం పతనమై రూ. 197 వద్ద ముగిసింది.

కోరమాండల్ లాభం మూడు రెట్లు అప్

- క్యూ4లో రూ. 578 కోట్లు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: అమ్మకాల దన్నుతో గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఆగ్రోకెమికల్స్ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లాభం మూడు రెట్లు పెరిగి రూ. 578 కోట్లకు చేరింది. క్రితం క్యూ4లో ఇది రూ. 164 కోట్లు. సమీక్షాకాలంలో ఆదాయం 29 శాతం పెరిగి రూ. 3,996 కోట్ల నుంచి రూ. 5,114 కోట్లకు చేరింది. వ్యయాలు రూ. 3,764 కోట్ల నుంచి రూ. 4,715 కోట్లకు ఎగిశాయి. 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను నికర లాభం రూ. 1,641 కోట్ల నుంచి 25 శాతం వృద్ధితో రూ. 2,055 కోట్లకు చేరింది. కాకినాడలో నెలకొల్పుతున్న ఫాస్ఫోరిక్ యాసిడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంటు పనులు ప్రణాళిక ప్రకారమే జరుగుతున్నాయని, వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రాజెక్టు అందుబాటులోకి రాగలదని సంస్థ ఎండీ ఎస్ శంకరసుబ్రమణియన్ తెలిపారు.

పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో షేరుపై రూ. 9 చొప్పున కంపెనీ తుది డివిడెండ్ ప్రకటించింది.

బంధన్ బ్యాంక్ లాభం దూకుడు

- క్యూ4లో రూ. 318 కోట్లు




న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ బంధన్ బ్యాంక్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 6 రెట్లు దూసుకెళ్లి రూ. 318 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో కేవలం రూ. 55 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 5,890 కోట్ల నుంచి రూ. 6,133 కోట్లకు ఎగసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి బ్యాంక్ నికర లాభం 23 శాతం జంప్‌చేసి రూ. 2,745 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ. 21,041 కోట్ల నుంచి రూ. 24,915 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో ఈ షేరు బీఎస్ఈలో 1.3% నీరసించి రూ. 166 వద్ద ముగిసింది.

అదానీ పవర్ లాభం డౌన్

- క్యూ4లో రూ. 2,599 కోట్లు



న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ దిగ్గజం అదానీ పవర్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 5 శాతం నీరసించి రూ. 2,599 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 2,737 కోట్లు ఆర్జించింది. రూ. 350 కోట్లమేర ఇబిటాపై వన్‌టైమ్ ఐటమ్ ప్రభావం పడినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఆదాయం మాత్రం 5 శాతం వృద్ధితో రూ. 13,787 కోట్ల నుంచి రూ. 14,522 కోట్లకు బలపడింది. విద్యుత్ విక్రయాలు 26.4 బిలియన్ యూనిట్ల(బీయూ)కు చేరాయి. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం భారీగా క్షీణించి రూ. 12,750 కోట్లకు చేరింది. 2023-24లో కేవలం రూ. 20,829 కోట్ల లాభం ఆర్జించింది. ఇందుకు ప్రధానంగా వన్‌టైమ్ ఐటమ్, అధిక పన్ను వ్యయాలు కారణమైనట్లు కంపెనీ తెలియజేసింది. మొత్తం ఆదాయం 11 శాతం పుంజుకుని రూ. 56,473 కోట్లకు చేరింది. ఈ కాలంలో 102.2 బీయూ విద్యుత్‌ను ఉత్పత్తి చేయగా.. విక్రయాలు 21 శాతం ఎగసి 95.9 బీయూను తాకాయి.

ఫలితాల నేపథ్యంలో అదానీ పవర్ షేరు బీఎస్ఈలో 3% క్షీణించి రూ. 532 వద్ద ముగిసింది.

ఎక్సైడ్ లాభం నేలచూపు

- క్యూ4లో రూ. 255 కోట్లు



న్యూఢిల్లీ: ఆటో బ్యాటరీల దిగ్గజం ఎక్సైడ్ ఇండస్ట్రీస్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 11 శాతం క్షీణించి రూ. 255 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 284 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం 4 శాతం వృద్ధితో రూ. 4,009 కోట్ల నుంచి రూ. 4,159 కోట్లకు చేరింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 516 కోట్ల నుంచి రూ. 467 కోట్లకు నీరసించింది. ఇబిటా మార్జిన్లు 11.2 శాతంగా నమోదయ్యాయి. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి ఎక్సైడ్ నికర లాభం 3 శాతం పుంజుకుని రూ. 1,077 కోట్లకు చేరింది. ఈ కాలంలో రూ. 1,298 కోట్ల నిర్వహణా సంబంధ నగదు ఆర్జన సాధించినట్లు కంపెనీ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో ఎక్సైడ్ షేరు బీఎస్ఈలో 5 శాతం పతనమై రూ. 352 వద్ద ముగిసింది.

ఎంవోఐఎల్ లాభం జూమ్

- క్యూ4లో రూ. 116 కోట్లు



న్యూఢిల్లీ: మైనింగ్ రంగ పీఎస్‌యూ దిగ్గజం ఎంవోఐఎల్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 27 శాతం జంప్‌చేసి రూ. 116 కోట్లను తాకింది. అమ్మకాల పరిమాణం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 91 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 440 కోట్ల నుంచి రూ. 458 కోట్లకు స్వల్పంగా బలపడింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 30 శాతం ఎగసి రూ. 382 కోట్లకు చేరింది. 2023-24లో కేవలం రూ. 293 కోట్ల లాభం ఆర్జించింది. ఈ కాలంలో ఉత్పత్తి 3 శాతం వృద్ధితో 18.02 లక్షల టన్నులను తాకింది. అమ్మకాలు 3 శాతంపైగా పెరిగి 15.87 లక్షల టన్నులుగా నమోదయ్యాయి.

ఫలితాల నేపథ్యంలో ఎంవోఐఎల్ షేరు బీఎస్ఈలో 2 శాతం క్షీణించి రూ. 318 వద్ద ముగిసింది.

అజంతా ఫార్మా లాభం ప్లస్

- క్యూ4 లాభం రూ. 225 కోట్లు



న్యూఢిల్లీ: ఔషధ రంగ కంపెనీ అజంతా ఫార్మా గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 11 శాతం వృద్ధితో రూ. 225 కోట్లను తాకింది. అమ్మకాల పరిమాణం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 203 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,054 కోట్ల నుంచి రూ. 1,170 కోట్లకు బలపడింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి అజంతా నికర లాభం రూ. 920 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో అజంతా షేరు బీఎస్ఈలో 2.7 శాతం క్షీణించి రూ. 2,692 వద్ద ముగిసింది.

నష్టాల బాటలో జేఎస్‌పీఎల్


- క్యూ4లో రూ. 304 కోట్లు



న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ దిగ్గజం జిందాల్ స్టీల్ అండ్ పవర్(జేఎస్‌పీఎల్) గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి(క్యూ4)లో లాభాలను వీడి నష్టాలలోకి ప్రవేశించింది. రూ. 304 కోట్ల నష్టం నమోదు చేసింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 933 కోట్ల నికర లాభం ఆర్జించింది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ. 2 డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 15,749 కోట్ల నుంచి రూ. 15,525 కోట్లకు స్వల్పంగా క్షీణించింది.

ఫలితాల నేపథ్యంలో జేఎస్‌పీఎల్ షేరు బీఎస్ఈలో యథాతథంగా రూ. 895 వద్ద ముగిసింది.

జాతీయ షూటింగ్ మాజీ కోచ్
సన్నీ థామస్ కన్నుమూత



కొచ్చి: జాతీయ షూటింగ్ మాజీ కోచ్ సన్నీ థామస్ కన్నుమూశారు. రెండు దశాబ్దాలకు పైగా భారత షూటర్ల విజయాల్లో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ థామస్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. కేరళలోని కొట్టాయాంకు చెందిన 84 ఏళ్ల సన్నీ థామస్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. 1993 నుంచి 2012 వరకు భారత జాతీయ షూటింగ్ కోచ్‌గా వ్యవహరించిన థామస్... దేశానికి ఎన్నో మరపురాని విజయాలు అందించారు. 2001లో 'ద్రోణాచార్య' అవార్డు అందుకున్న థామస్ శిక్షణలో రాటు దేలిన రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్... 2004 ఏథెన్స్ ఒలింపిక్స్ 'డబుల్ ట్రాప్'లో రజత పతకం నెగ్గాడు. ఒలింపిక్స్ షూటింగ్‌లో మన దేశానికి ఇదే తొలి పతకం కాగా... ఆ తర్వాత కూడా ఆయన శిష్యులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో అభినవ్ బింద్రా దేశానికి తొలి వ్యక్తిగత స్వర్ణ పతకం అందించిన సమయంలోనూ థామస్ జాతీయ కోచ్‌గా ఉన్నారు. 'ప్రొఫెసర్ థామస్ మరణం భారత షూటింగ్‌కు తీరని లోటు. భారత షూటింగ్‌కు ఆయన దిక్సూచి. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో మన షూటర్లు పతకాలు సాధిస్తున్నారంటే దీని వెనక ఆయన కృషి ఎంతో ఉంది' అని జాతీయ రైఫిల్ సంఘం (ఎన్ఆర్ఏఐ) అధ్యక్షుడు కాళికేశ్ నారాయణ్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు తన గురువు మృతిపై అభినవ్ బింద్రా తీవ్ర సంతాపం వ్యక్తం చేశాడు. 'ఆయన కేవలం కోచ్ మాత్రమే కాదు. మెంటార్, గైడ్.. అంతకన్నా ఎక్కువే. భారత షూటర్లకు ప్రొఫెసర్ థామస్ మార్గదర్శి. ఆయన అంకితభావం వల్లే దేశంలో షూటింగ్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. నా కెరీర్‌లో ఆయన పాత్ర ఎంతో కీలకమైంది' అని బింద్రా పేర్కొన్నాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో పతకం సాధించిన విజయ్ కుమార్ కూడా ఆయన శిష్యుడే. హైదరాబాదీ షూటర్ గగన్ నారంగ్, జస్పాల్ రాణా, సమరేశ్ జంగ్ వంటి ఎందరో అంతర్జాతీయ షూటర్లను దేశానికి అందించిన ప్రొఫెసర్ థామస్... తన కెరీర్‌లో జాతీయ చాంపియన్‌గానూ నిలిచారు.

'టాప్స్'లో జ్యోతి సురేఖ


మరో ఆరుగురు కాంపౌండ్ ఆర్చర్లకు చోటు
లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ సన్నాహాలకు చేయూత



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖకు టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్)లో చోటు దక్కింది. 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగాన్ని కూడా చేర్చడంతో... ఈ విభాగంలో పోటీ పడుతున్న జ్యోతి సురేఖకు మరింత మెరుగైన శిక్షణ తీసుకునేందుకు 'టాప్స్' ఉపయోగపడనుంది. ఈ మేరకు బుధవారం మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఓసీ) 155వ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, వీరేన్ రస్కిన్హా, ప్రశాంతి సింగ్, సోమయ్య, సిద్ధార్థ్ శంకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జ్యోతి సురేఖతో సహా ఏడుగురు కాంపౌండ్ ఆర్చర్‌లకు 'టాప్స్'లో చోటు కల్పించారు. ఇందులో ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేతలు అభిషేక్ వర్మ, పర్ణీత్ కౌర్, ప్రవీణ్ ఒజస్, ప్రపంచ చాంపియన్ అదితి గోపీచంద్, ప్రియాన్ష్, ప్రథమేశ్ ఉన్నారని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇటీవల అమెరికాలోని ఫ్లోరిడా వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-1 టోర్నీలో జ్యోతి సురేఖ మూడు స్వర్ణ పతకాలతో మెరిసింది. గత ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్, టీమ్, వ్యక్తిగత విభాగాల్లో విజేతగా నిలిచింది. '2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగాన్ని చేర్చాలని ఇటీవల అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిర్ణయించింది. దీంతో ఎంఓసీ భేటీ నిర్వహించి కాంపౌండ్ ఆర్చర్లకు టాప్స్‌లో అవకాశం కల్పించాం. ఇటీవల జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్, ప్రపంచకప్‌లలో ప్రదర్శన ఆధారంగా ఆర్చర్లను టాప్స్‌కు ఎంపిక చేశాం. అలాగే టాప్స్‌లో ఉన్న ఇతర క్రీడాకారులకు కూడా నిధులు విడుదల చేశాం' అని భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) ఒక ప్రకటనలో తెలిపింది.

- 'టాప్స్'లోని 56 మంది అథ్లెట్లకు సంబంధించిన రూ. 4.37 కోట్ల నిధులను బుధవారం విడుదల చేశారు.
- తాష్కెంట్‌లో 17 రోజుల పాటు జరిగే అంతర్జాతీయ శిక్షణలో పాల్గొనేందుకు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఆమోదం లభించింది. ఈ నెల 8 నుంచి 23 వరకు ఉజ్బెకిస్తాన్ జట్టుతో ఈ ట్రైనింగ్ సాగనుంది.
- టేబుల్ టెన్నిస్ (టీటీ) ప్లేయర్లు ఆకుల శ్రీజ, మనిక బత్రా ఐటీటీఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ముందస్తు నిధులు విడుదల చేశారు. ఖతర్ వేదికగా ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ టోర్నీ జరగనుంది.
- ఈ నెల 9 నుంచి యూఏఈ వేదికగా జరుగుతున్న అథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రిలో పాల్గొనేందుకు లాంగ్ జంపర్ శైలి సింగ్‌కు ఆర్థిక సాయం కూడా అందించారు.
- ఇక టెన్నిస్ యువ సంచలనం మాయా రాజేశ్వరన్‌కు కూడా 'టాప్స్' నిధులు అందించింది. స్పెయిన్‌లోని రఫా నాదల్ అకాడమీలో శిక్షణ పొందేందుకు అవసరమైన నిధులు విడుదల చేసింది.

గ్రాండ్‌స్లామ్ డబుల్స్ చాంపియన్
పర్సెల్‌పై 18 నెలలు నిషేధం



సిడ్నీ: రెండుసార్లు గ్రాండ్‌స్లామ్ డబుల్స్ చాంపియన్‌గా నిలిచిన మ్యాక్స్ పర్సెల్‌పై 18 నెలల నిషేధాన్ని విధించారు. అంతర్జాతీయ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ (ఐటీఐఏ) నిర్ణయాన్ని శిరసావహిస్తానని ఆ్రస్టేలియన్ ప్లేయర్ చెప్పాడు. అయితే ఈ కేసు డోపింగ్‌లో కాస్త భిన్నమైంది. అతను డోప్ టెస్టులో పట్టుబడలేదు. అయితే గత డిసెంబర్‌లో పర్సెల్ తీసుకున్న విటమిన్ మెడిసిన్‌లో మోతాదుకు మించి ఉత్ప్రేరకాలు ఉన్నట్లు తెలింది. డోపింగ్ నిబంధనలకు లోబడి ఆ మెడిసిన్ తీసుకోవడంలో తప్పులేకపోయినా.. దాన్ని వాడిన పద్ధతి, పరిమితికి మించి ఉండటంతో శిక్ష విధించాల్సి వచ్చిందని ఐటీఐఏ తెలిపింది. 'పర్సెల్ డోపీ కాదు. నిషిద్ధ ఉత్ప్రేరకాలేమీ తీసుకోలేదు. డోపింగ్ నిరోధక నిబంధనలు అతిక్రమించాడు' అని ఐటీఐఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కరెన్ మూర్‌హౌస్ తెలిపారు. తాను డోపీ కానప్పటికీ ఈ ఉదంతం తనని కుదురుగా ఉండనివ్వడం లేదని, ప్రతీ రోజు మానసిక ఒత్తిడితో సతమతమయ్యానని ఇప్పుడు ఈ శిక్షతో కాస్త ప్రశాంతంగా ఉండొచ్చని భావిస్తున్నట్లు పర్సెల్ చెప్పాడు. గతేడాది పర్సెల్.. థాంప్సన్ (ఆ్రస్టేలియా)తో కలిసి యూఎస్ ఓపెన్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. 2022లో మాథ్యూ ఎబ్డెన్ (ఆ్రస్టేలియా)తో కలిసి వింబుల్డన్ ట్రోఫీని సాధించాడు.

పలక్ పునరాగమనం

మూడో ప్రపంచకప్ షూటింగ్ టోర్నీకి భారత జట్టు ఎంపిక



న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ స్టార్ షూటర్లు మను భాకర్, స్వప్నిల్ కుసాలే ప్రపంచకప్‌లో పతకాలపై గురి పెట్టనున్నారు. మ్యూనిక్‌లో జూన్ 8 నుంచి జరిగే అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) మూడో ప్రపంచకప్ టోర్నీలో పాల్గొనే భారత జట్టును మంగళవారం ప్రకటించారు. 23 మంది సభ్యుల జట్టులో ఆసియా క్రీడల చాంపియన్ పలక్ గులియా ఎంపికైంది. మను భాకర్ మహిళల 10 మీటర్లు, 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లలో పోటీపడుతుంది. కుసాలేతో పాటు సందీప్ సింగ్ పారిస్ ఒలింపిక్స్ తర్వాత మ్యూనిక్ టోర్నీలోనే పాల్గొననున్నారు. ఇటీవల భారత రైఫిల్, పిస్టల్ షూటర్లు అర్జెంటీనా, పెరూలలో జరిగిన ప్రపంచకప్ పోటీల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. భారత బృందం ఆరు స్వర్ణాలు సహా 15 పతకాలు గెలిచి రెండో స్థానంలో నిలిచింది. ఆ రెండు ఈవెంట్లలో పాల్గొన్న 13 మందిని తాజా భారత జట్టుకు ఎంపిక చేయగా... కొత్తగా మహారాష్ట్రకు చెందిన జాతీయ చాంపియన్ అనన్య నాయుడుకు ప్రపంచకప్ అవకాశం కల్పించారు. పురుషుల విభాగంలోనూ ఇద్దరు పిస్టల్ షూటర్లు ఆదిత్య మాల్రా (హరియాణా), నిషాంత్ రావత్ (ఆర్మీ)లకు తొలి ప్రపంచకప్ చాన్స్ ఇచ్చారు.



ఇంగ్లండ్ పర్యటనకు రోహిత్ సిద్ధం!

35 మంది ప్రాబబుల్స్‌లో స్థానం • కెప్టెన్సీపై తేల్చుకోలేని బీసీసీఐ

న్యూఢిల్లీ: భారత టాప్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడంపై సందిగ్ధత వీడింది. అతను ఇంగ్లండ్‌కు వెళ్లడం దాదాపు ఖాయమైనట్లే. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో పాల్గొనే సీనియర్ టీమ్, భారత 'ఎ' జట్టు కోసం కలిపి సెలక్టర్లు ప్రాథమికంగా 35 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేశారు. ఇందులో రోహిత్ శర్మకు చోటు లభించింది. ఆ్రస్టేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 1-3తో ఓడిన తర్వాత రోహిత్ శర్మ టెస్టు భవితవ్యంపై సందేహాలు రేగాయి. ఈ సిరీస్‌లో భాగంగా సిడ్నీలో జరిగిన చివరి టెస్టులో ఫామ్ బాగా లేదంటూ రోహిత్ స్వచ్ఛందంగా తానే తుది జట్టు నుంచి తప్పుకున్నాడు. దాంతో అతని టెస్టు కెరీర్ ముగిసినట్లే అనిపించింది. ఈ ఫార్మాట్‌లో వరుసగా విఫలమవుతున్న అతను ఇంగ్లండ్‌కు వెళ్లక ముందే రిటైర్ కావచ్చని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు బీసీసీఐ సెలక్టర్లు ప్రాబబుల్స్‌ను ఎంపిక చేయడంతో వాటికి తెర పడినట్లే. అయితే రోహిత్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించే విషయంలో మాత్రం బీసీసీఐ తేల్చుకోలేకపోతోంది. ఇంగ్లండ్‌లాంటి బలమైన జట్టుతో ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్ అంటే పూర్తి ఫామ్, ఫిట్‌నెస్ ఉన్న ఆటగాడిని ఎంపిక చేయడం సరైందిగా బోర్డు భావిస్తోంది. ఈ కోణంలో రోహిత్ తగిన వ్యక్తిగా కనిపించడం లేదు. అయితే ఇప్పటికిప్పుడు మరో సరైన ప్రత్యామ్నాయం లేకుండా రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించే సాహసం బోర్డు చేయకపోవచ్చు. పైగా ఇంగ్లండ్‌లాంటి టీమ్‌పై బలమైన నాయకుడు ఉంటే బాగుంటుందనే ఆలోచన కూడా బోర్డులో ఉంది కాబట్టి రోహిత్‌నే ఎంపిక చేసే అవకాశం ఉంది.



శ్రేయస్‌కు దక్కని చోటు!

ఈ పర్యటన కోసం ప్రయాణ ఏర్పాట్లను ప్రారంభించిన బీసీసీఐ ఈ నెల రెండో వారంలో జట్టును ఎంపిక చేసే అవకాశం ఉంది. జట్టులో మిడిలార్డర్ ప్రధాన సమస్యగా మారింది. ఐదు, ఆరు స్థానాల్లో ఆడే ప్లేయర్ కోసం టీమిండియా అన్వేషిస్తోంది. సర్ఫరాజ్ ఖాన్ ప్రదర్శన పట్ల సెలక్టర్లు సంతృప్తిగా లేరు. ఈ స్థానాల కోసం రజత్ పాటీదార్, కరుణ్ నాయర్ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్ ముగియగానే భారత 'ఎ' జట్టు పర్యటన ప్రారంభం కానుంది. దాంట్లో కనబరిచిన ప్రదర్శనను బట్టి వీరిద్దరిని సీనియర్ టీమ్‌కు ఎంపిక చేయాలా వద్దా అనే ఆలోచనతో సెలక్టర్లు ఉన్నారు. ఇటీవలి కాలంగా భారత వన్డే జట్టులో అద్భుతంగా ఆడుతూ, దేశవాళీలో కూడా నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్ పేరు ఆశ్చర్యకరంగా ప్రాబబుల్స్‌లో లేకపోవడం విశేషం! మూడో ఓపెనర్‌గా సాయి సుదర్శన్ పేరు ప్రతిపాదనలో ఉంది. మొత్తంగా ఎక్కువ మంది ట్రావెలింగ్ రిజర్వ్‌లతో భారత జట్టు ప్రయాణించే అవకాశం ఉంది. ఇందులో బుమ్రా, షమీలకు ప్రత్యామ్నాయంగా ఎక్కువ సంఖ్యలో పేస్ బౌలర్లు ఉండవచ్చు. ప్రధాన సిరీస్‌కు ముందు భారత 'ఎ' జట్టు మూడు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడుతుంది. టెస్టు టీమ్‌లోని కొందరు రెగ్యులర్ సభ్యులను కూడా ఈ మ్యాచ్‌లలో ఆడించే అవకాశం ఉంది.

బంగ్లాదేశ్ ఘనవిజయం

- జింబాబ్వేతో రెండో టెస్టులో ఇన్నింగ్స్ 106 పరుగులతో గెలుపు
- 1-1తో ముగిసిన సిరీస్
- మిరాజ్ ఆల్‌రౌండ్ షో



చట్టోగ్రామ్ (బంగ్లాదేశ్): సొంతగడ్డపై తొలి టెస్టులో జింబాబ్వే చేతిలో పరాజయం పాలైన బంగ్లాదేశ్... రెండో టెస్టులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో ఆతిథ్య బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. మూడు రోజుల్లోనే ముగిసిన పోరులో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమంగా ముగిసింది. ఆల్‌రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ (162 బంతులలో 104; 11 ఫోర్లు, 1 సిక్స్; 5/32) బ్యాటింగ్‌లో సెంచరీ బాదడంతో పాటు... జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి విజయంలో కీలకపాత్ర పోషించాడు. గత టెస్టులో బంగ్లాదేశ్‌ను ఓడించి నాలుగేళ్ల తర్వాత ఈ ఫార్మాట్‌లో తొలి విజయం ఖాతాలో వేసుకున్న జింబాబ్వే దాన్ని కొనసాగించడంలో విఫలమైంది. ఓవర్‌నైట్ స్కోరు 291/7తో బుధవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్... చివరకు 129.2 ఓవర్లలో 444 పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ సహకారంతో మెహదీ హసన్ మిరాజ్ శతకంతో చెలరేగిపోయాడు. చివర్లో అతడికి తైజుల్ ఇస్లామ్ (20), తన్జీమ్ హసన్ (80 బంతుల్లో 41; 2 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు. మెహదీ హసన్ దూకుడుతో ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 217 పరుగుల ఆధిక్యం లభించింది. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకెసా 5 వికెట్లతో ఆకట్టుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 46.2 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ బెన్ కరన్ (103 బంతుల్లో 46; 5 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... కెప్టెన్ ఇర్విన్ (25), వెల్లింగ్టన్ సమకద్జ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో కదంతొక్కిన మెహదీ హసన్ మిరాజ్... బంతితోనూ విజృంభించి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. తైజుల్ ఇస్లామ్ 3 వికెట్లు తీశాడు. మిరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి.

వచ్చే నెలలో థాయ్‌లాండ్‌తో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్న భారత్

న్యూఢిల్లీ: భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు జూన్ 4న థాయ్‌లాండ్ జట్టుతో అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్ ఆడనుంది. ఈ మేరకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) బుధవారం వివరాలు వెల్లడించింది. ప్రస్తుతం భారత జట్టు ఆసియా కప్ 2027 క్వాలిఫయర్స్‌లో చివరి రౌండ్‌లో పాల్గొంటోంది. దీనికి ముందు జట్టు సన్నాహాల్లో భాగంగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నట్లు ఏఐఎఫ్ఎఫ్ పేర్కొంది. 'ఫిఫా' ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం భారత జట్టు 127వ ర్యాంక్‌లో ఉండగా... థాయ్‌లాండ్ 99వ స్థానంలో ఉంది. మనకంటే మెరుగైన జట్టుతో తలపడటం టీమిండియాకు తోడ్పడనుంది. ఇరు జట్ల మధ్య ఇప్పటి వరకు 26 మ్యాచ్‌లు జరగగా... భారత్ 7 మ్యాచ్‌ల్లో, థాయ్‌లాండ్ 12 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. మరో 7 మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు ఈ నెల 29న థాయ్‌లాండ్‌కు బయలుదేరనుండగా... అంతకుముందు ఈ నెల 18 నుంచి కోల్‌కతాలో జట్టు శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది.



ఇటాలియన్ ఓపెన్‌కు
జొకోవిచ్ దూరం

రోమ్: స్టార్ టెన్నిస్ ప్లేయర్, ప్రపంచ ఐదో ర్యాంకర్ నొవాక్ జొకోవిచ్ (సెర్బియా)... ఇటాలియన్ ఓపెన్ నుంచి తప్పుకున్నాడు. గత మూడు టోర్నమెంట్‌లలోనూ పెద్దగా ప్రభావం చూపలేకపోయిన సెర్బియా వీరుడు... వచ్చే నెలలో జరగనున్న ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి సిద్ధమయ్యేందుకు ఇటాలియన్ ఓపెన్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. 37 ఏళ్ల జొకోవిచ్ ఇటాలియన్ ఓపెన్‌ను ఉద్దేశించి 'వచ్చే ఏడాది కలుద్దాం' అని సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ఇటీవల మయామి ఓపెన్, మాంటెకార్లో మాస్టర్స్, మాడ్రిడ్ ఓపెన్‌లలో జొకోవిచ్ పరాజయం పాలయ్యాడు. టెన్నిస్ చరిత్రలో పురుషుల సింగిల్స్‌లో మరే ఆటగాడికి సాధ్యంకాని రీతిలో ఇప్పటికే 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గిన జొకోవిచ్... ఫ్రెంచ్ ఓపెన్‌లో విజేతగా నిలవడం ద్వారా ఆ సంఖ్యను 25కు పెంచుకోవాలని చూస్తున్నాడు. మోకాలి గాయం కారణంగా గతేడాది ఫ్రెంచ్ ఓపెన్ నుంచి తప్పుకున్న జొకో... శస్త్రచికిత్స అనంతరం తిరిగి సత్తా చాటాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో అల్‌కరాజ్ (స్పెయిన్)పై విజయం సాధించి స్వర్ణ పతకం కైవసం చేసుకున్న జొకోవిచ్... పురుషుల సింగిల్స్‌లో అత్యధిక వారాల పాటు ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న ఘనత తను సైతం తన ఖాతాలో వేసుకున్నాడు.



తల్లి మరో దేశంలో.. తండ్రి జైలులో...

అనాథైన చిన్నారి!

ట్రంప్ వలస విధానంతో ముక్కలైన కుటుంబం



చిన్నారి మైకెలిస్

అమెరికాలోని వలసదారులపై ట్రంప్ ప్రభుత్వ కఠిన వైఖరి ఓ కుటుంబాన్ని ముక్కలు చేసింది. తల్లిని వెనిజులాకు, తండ్రిని సాల్వడార్ జైలుకు పంపిన ప్రభుత్వం వారి రెండేళ్ల పసిబిడ్డను అమెరికాలోనే సంరక్షణ పేరిట వారినుంచి దూరం చేసింది. తల్లిదండ్రులు లేక చిన్నారి, తనకు దూరమై వాళ్లు దుఃఖిస్తున్నారు. రెండేళ్ల చిన్నారిని మానవతా దృక్పథంతో తల్లితో కలపాలని కుటుంబం డిమాండ్ చేస్తోంది. వెనిజులాలో ఆర్థిక, రాజకీయ సంక్షోభాల కారణంగా దేశం వీడిన ఎస్పినోజా, బెర్నాల్ పెరూలో ఒక్కటయ్యారు. బెర్నాల్ ఫాస్ట్‌ఫుడ్ స్టాండ్‌లో, ఎస్పినోజా బార్బర్ దుకాణంలో పని చేశారు. అక్కడే పెళ్లి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 8న లిమాలో వారికి మైకెలిస్ ఆంటోనెల్లా ఎస్పినోజా పుట్టింది. పాపకు ఏడాది ఉండగా అమెరికాకు వచ్చారు. బిడ్డతో సహా ఈక్వెడార్, కొలంబియా, దక్షిణ అమెరికాలోని భయంకరమైన డేరియన్ అడవి గుండా 2024 మేలో అమెరికా చేరారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టాక వారికి కష్టకాలం మొదలైంది.

అనుమానంతోనే..

ఎస్పినోజా దంపతులను అమెరికా అధికారులు నిర్బంధించారు. అతన్ని మార్చి 30న వెనిజులా సైనికులను తీసుకెళ్తున్న ఐదు విమానాల్లో ఎల్ సాల్వడార్‌కు పంపారు. బెర్నాల్‌ను కూతురితో సహా వెనిజులా తిప్పి పంపుతున్నట్టు ఆమె తల్లికి ఫోన్ చేసి చెప్పారు. ఇమిగ్రేషన్ పత్రాల్లోనూ పాప పేరుంది. తీరా ఏప్రిల్ 25న వెనిజులా రాజధాని కారకాస్‌కు వెళ్లే విమానంలో మాత్రం పాపను ఎక్కించలేదు. చిన్నారి అమెరికాలోనే సంరక్షణ కేంద్రంలో ఉందని హోమ్‌ల్యాండ్ విభాగం తెలిపింది. ''చిన్నారి తల్లిదండ్రులు వెనిజులాలోని ట్రెన్ డి అరగువా ముఠా సభ్యులనే అనుమానం మీద వారిని దేశం నుంచి బహిష్కరించాం. చిన్నారి వారి దగ్గరుంటే వేధింపులకు గురయ్యే ప్రమాదముంది. అందుకు అనుమతించబోం''అని పేర్కొంది.



చిన్నారి మైకెలిస్‌తో తల్లిదండ్రులు (ఫైల్)

కుటుంబం చెంతకు చేర్చాలి

తన సోదరుడు నేరస్తుడు కాదని, చాలామంది యువకుల్లాగే ఉపాధి కోసం వెనిజులా వీడాడని ఎస్పినోజా సోదరి చెబుతోంది. ''సంరక్షణ పేరిట నా మనవరాలిని అమెరికాలో రోజుకో కుటుంబం వద్ద వదులుతున్నారు. తల్లిదండ్రులు కనబడక చిన్నారి రోదిస్తోంది''అని బెర్నాల్ తల్లి ఆవేదన చెందుతోంది. తనను వెనిజులాలోని తల్లి చెంతకు చేర్చాలని డిమాండ్ చేస్తోంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

బదిలీల ఐఏఎస్ పదవీ విరమణ

34 ఏళ్ల సర్వీసులో 57 బదిలీలు ● అశోక్ ఖేమ్కా నిజాయితీకి నజరానా



న్యూఢిల్లీ: సిన్సియారిటీకి దక్కిన బహుమానం బదిలీలు. ఐదు, పదో కాదు. 34 ఏళ్లలో ఏకంగా 57 బదిలీలు! అంటే దాదాపుగా సగటున ఆర్నెల్లకో బదిలీ అన్నమాట. నిరంతర బదిలీలతో దేశవ్యాప్తంగా ఫేమస్ అయిన ఐఏఎస్ అధికారి అశోక్ ఖేమ్కా బుధవారం రిటైరయ్యారు. 1965లో కోల్‌కతాలో పుట్టిన ఖేమ్కా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదివారు. టీఐఎఫ్ఆర్లో కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడమే గాక ఎంబీఏ పట్టా పొందారు. సర్వీస్‌లో కొనసాగుతూనే పంజాబ్ వర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ కూడా చేశారు. సివిల్స్‌కు ఎంపికయ్యాక ఐఏఎస్‌గా హరియాణా క్యాడర్ లభించింది. తన నిజాయితీతో అక్కడ ప్రభుత్వాలను హడలెత్తించారు. రాష్ట్రంలో ఏ అధికారీ కానన్ని బదిలీలు అయ్యారు. 2012లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాకు సంబంధించిన గురుగ్రాం ల్యాండ్ డీల్ మ్యుటేషన్‌ను రద్దు చేసి దేశవ్యాప్త సంచలనంగా మారారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వంలో, మూడుసార్లు బీజేపీ హయాంలో ఆర్కైవ్స్ శాఖలో అనామక పోస్టింగులు పొందారు. గత 12 ఏళ్లుగానైతే ఖేమ్కాకు అన్నీ అప్రాధాన్య పోస్టింగులే దక్కాయి.

విజిలెన్స్ బాధ్యతలివ్వాలంటూ లేఖ

హరియాణా విజిలెన్స్ విభాగానికి నేతృత్వం వహిస్తానంటూ 2023లో సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఖేమ్కా లేఖ రాశారు. ''అధికారులకు బాధ్యత పంపిణీ సమతుల్యంగా లేదు. కొందరిపై అధిక భారముంది. నాతో సహా పలువురికి ఆర్కైవ్స్ వంటి విభాగాల్లో పెద్దగా పని లేదు. అవినీతిని రూపుమాపడానికి విజిలెన్స్ విభాగాధిపతిగా సేవలందిస్తా. అవకాశమిస్తే అవినీతిపై నిజమైన యుద్ధం చేస్తా. ఎంతటి ఉన్నతులైనా, శక్తిమంతులైనా వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నా''అంటూ లేఖలో పేర్కొన్నారు. ఖట్టర్ సారథ్యంలోని బీజేపీ సర్కారు తొలి టర్మ్‌లో రవాణా కమిషనర్ పోస్టు నుంచి ఖేమ్కాను బదిలీ చేసింది. దశాబ్దం తరువాత ఆయన గత డిసెంబర్‌లో రవాణా శాఖకు తిరిగి వచ్చారు. రవాణా శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిగా సేవలను ముగించి బుధవారం రిటైరయ్యారు.

నిటారుగా ఉన్న చెట్లనే నరుకుతారు

''భారత ప్రభుత్వ కార్యదర్శులుగా నియమితులైన నా బ్యాచ్‌మేట్లకు అభినందనలు. ఇది సంతోషించాల్సిన సమయం. నిటారుగా నిలబడ్డ చెట్లనే ముందుగా నరికేస్తారు. పశ్చాత్తాపం లేదు. కొత్త సంకల్పంతో కొనసాగుతా''అంటూ రెండేళ్ల కిందట ఐఏఎస్ అధికారుల ప్రమోషన్ల అనంతరం ఖేమ్కా చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది.

ఉద్రిక్తత వేళ పాక్ మహిళా సెనేటర్ పిచ్చి ప్రేలాపనలు

ఇస్లామాబాద్: పహల్గాం దాడి తర్వాత భారత్, పాక్ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్న వేళ భారత్‌లో మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా పాకిస్తాన్ మహిళా సెనేటర్ పల్వాషా మొహమ్మద్ జై ఖాన్ వివాదాస్పద వ్యాఖ్యలుచేశారు. అయోధ్యలో పాకిస్తాన్ సైన్యం బాబ్రీ మసీదును నిర్మిస్తుందని వ్యాఖ్యలుచేశారు. మంగళవారం ఆమె పాకిస్తాన్ పార్లమెంట్ ఎగువ సభ అయిన సెనేట్‌లో ప్రసంగించారు. ''అయోధ్యలో నిర్మించబోయే నూతన బాబ్రీ మసీదుకు పాకిస్తాన్ సైనికులే తొలి ఇటుకను అందిస్తారు. మసీదు నిర్మాణం పూర్తయ్యాక తొలి అజాన్ పిలుపును పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ ఇస్తారు'' అని అన్నారు. ''భారత్ యుద్ధం చేస్తామంటే మేమేం గాజులు తొడుక్కుని కూర్చోలేదు. ఇప్పుడు సెనేట్‌లో ఉన్న ఏ ఒక్క మహిళ కూడా గాజులు వేసుకోలేదు. దాడి చేస్తామని భారతసైన్యం బెదిరిస్తోంది. కానీ భారతఆర్మీలోని సిక్కు సైనికులు ఎవ్వరూ పాకిస్తాన్‌పై దాడి చేయబోరు. సిక్కు వ్యవస్థాపకులు గురు నానక్ పాక్ గడ్డపైనే పరమపదించారు. సిక్కుల దృష్టిలో పాకిస్తాన్ పవిత్రభూమి. ఈ గడ్డపై వాళ్లు దండెత్తరు. మతం పరంగా వాళ్లకు పాకిస్తాన్ ఎంతో ముఖ్యం'' అని వ్యాఖ్యానించారు.

ముల్లును ముల్లుతోనే..

పాక్ బద్ధశత్రువు తాలిబాన్‌ను అక్కున చేర్చుకుంటున్న భారత్

దశాబ్దానికిపైగా తిష్టవేసిన అమెరికా సేనలు 2021 ఆగస్టులో అఫ్గానిస్తాన్‌ను వీడాక దేశం తాలిబాన్‌ల వశమైంది. వ్యూహాత్మకంగా గతంలో తాలిబాన్లకు సాయుధ శిక్షణ, ఆర్థిక సాయం చేసిన పాకిస్తాన్.. తాలిబాన్లు తిరిగి అధికారంలోకి రావడాన్ని స్వాగతించింది. పాక్ సైనిక నిఘా సంస్థ ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఫయీజ్ హమీద్ వెంటనే కాబూల్‌కు వచ్చి తాలిబాన్‌లతో కలిసి సంబరాలు చేసుకున్నారు. కానీ తదనంతర పరిణామాలు పూర్తిగా పాక్‌కు వ్యతిరేకంగా మారాయి. వేలాదిగా అఫ్గాన్‌వాసులు పాక్‌లోకి పోటెత్తడం, సరిహద్దుల వద్ద కాల్పుల ఘటనలు, బలవంతంగా అఫ్గాన్ ప్రజలను పాక్ వెనక్కి పంపేయడంతో తాలిబన్‌లతో పాక్ సర్కార్‌కు సఖ్యత చెడింది. దీనికి తోడు తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్తాన్(టీటీపీ) ఉగ్రసంస్థ పాక్ సైన్యంపై తరచూ దాడులకు తెగబడుతోంది. ఈ తరుణంలో పాక్‌కు బుద్ధిచెప్పాలంటే తాలిబాన్ ప్రభుత్వంతో సంబంధాలు కొనసాగించడం భారత్‌కు అనివార్యం. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ పాలకులతో మైత్రిని మోదీ కోరుకుంటున్నారని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు చెబుతున్నారు.

కాబూల్: శత్రువుకు శత్రువు.. మనకు మిత్రువు అనే పాత సామెతను భారత్ ఇప్పుడు పహల్గాం దాడి ఉదంతం తర్వాత చక్కగా ఆచరణలో పెడుతోంది. సరిహద్దు వెంట కాల్పులతో కవ్వింపు చర్యలు, చొరబాట్లతో భారత సహనాన్ని పరీక్షిస్తున్న పాకిస్తాన్ ఇప్పుడు బైసారన్ ఉగ్రదాడితో మోదీ సర్కార్ సహనానికే పరీక్ష పెట్టింది. దీంతో ఇటు నుంచి కుదరనప్పుడు అటు నుంచి నరుక్కురమ్మన్న చందంగా పాకిస్తాన్‌కు పక్కలో బల్లెంలా తయారైన అఫ్గానిస్తాన్ తాలిబాన్‌లతో సంబంధాలకు భారత్ వ్యూహరచన చేసింది. ఖైబర్–పఖ్తుంఖ్వాలో తాలిబాన్‌ల దాడులతో బెంబేలెత్తిపోతున్న పాకిస్తాన్‌కు ఇప్పుడు భారత్–అఫ్గాన్ చెలిమి మరింత కలవరపాటుకు గురిచేస్తోంది. భారత దన్నుతో అఫ్గాన్ తాలిబాన్లు తమ సరిహద్దు వెంట ఎంతటి దారుణదాడులకు తెగబడతారోనని పాక్ తెగ భయపడిపోతోంది. మరోవైపు త్రివిధదళాలకు ఎప్పుడు ఏం చేయాలనే అంశంలో పూర్తి స్వేచ్ఛనిస్తూ ప్రధాని మోదీ ప్రకటించిన నేపథ్యంలో ఇటు పీఓకే వైపు నుంచి భారత్, అటు అఫ్గాన్ సరిహద్దు నుంచి తాలిబాన్‌ల దాడులతో పాక్ పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైందని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

భారత దౌత్య బృందం పర్యటనతో మొదలైన సంబంధాలు

అఫ్గాన్ రాజధాని కాబూల్‌లో భారత దౌత్యబృందం పర్యటనతో ఇరుదేశాల ప్రభుత్వాల మధ్య సంబంధాలు మొదలయ్యాయి. అంతకుముందు పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదాలు, ఉగ్ర ఆరోపణలు, అఫ్గాన్ పౌరులను వేలాదిగా వెళ్లగొట్టడంతో ఆ దేశ ప్రభుత్వంతో అఫ్గాన్ పాలకులకు అస్సలు పడట్లేదు. ఈ నేపథ్యంలో గత ఏడాదిగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కబెట్టేందుకు గతంలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాఖ్ దార్ కాబూల్‌లో పర్యటించారు. ఈ పర్యటన ముగిసిన కొద్దిరోజులకే భారత దౌత్యబృందం అఫ్గాన్‌లో అడుగుపెట్టింది. పహల్గాం ఉగ్రదాడి ఘటనను అఫ్గాన్ పాలకులు తీవ్రంగా ఖండించి భారత ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. తాజాగా సోమవారం భారత బృందం కాబూల్‌లో పర్యటించి తాలిబాన్ అత్యున్నత నాయకత్వంతో భేటీ అయ్యింది. ఈ ప్రాంత అభివృద్ధి, తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకొచ్చాయి. అమెరికా సేనలు వైదొలగడంతో తొలినాళ్లలో అంతంతమాత్రంగా ఉన్న అఫ్గాన్‌తో బంధాన్ని ఇప్పుడు బలోపేతం చేసుకునేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తంచేసింది. పాక్‌తో వైరంతో విసిగిపోయిన తాలిబాన్ అగ్రనేతలు సైతం ఇందుకు సుముఖత వ్యక్తంచేశారు. పహల్గాం ఉదంతానికి సంబంధించి జీ20 దేశాల కీలక సభ్యదేశాలు, గల్ఫ్‌దేశాలతో భారత్ ఇప్పటికే మద్దతుకూడగట్టడంతో ఈ ప్రాంతంలో పాకిస్తాన్ ఏకాకిగా మారింది.

తొలిరోజుల్లో అలా..

సోమవారం పాక్, అఫ్గాన్, ఇరాన్ వ్యవహారాల భారత సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్ ప్రకాశ్ కాబూల్‌లో అఫ్గాన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రవాణా తదితర రంగాల్లో బంధం బలోపేతానికి ఇరుదేశాలు కృషిచేస్తున్నట్లు తర్వాత అఫ్గాన్ అధికార ప్రతినిధి అబ్దుల్ ఖాహర్ బాల్ఖీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అఫ్గాన్‌కు భారత్ నుంచి మానవతా సాయం, నిర్మాణరంగంలో మరింత తోడ్పాటుతో ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింత మెరుగయ్యాయి.

ఉగ్రదాడి వేళ తప్పుడు కథనాలు

- ఆర్మీ ఉత్తర కమాండ్ కమాండర్‌ను తొలగించారని అవాస్తవాలు
- ఆయన బుధవారం రిటైర్ అయ్యారని స్పష్టంచేసిన ఆర్మీ

న్యూఢిల్లీ: భద్రతావైఫల్యం కారణంగానే పహల్గాం ఉగ్రదాడి జరిగిందని, అందుకు బాధ్యుడిని చేస్తూ ఉత్తర కమాండ్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్రకుమార్‌ను భారత ఆర్మీ తొలగించిందని పాక్ అనుకూల సామాజికమాధ్యమా ఖాతాలు తప్పుడు వార్తలను ప్రచారంలోకితెచ్చాయి. తొలగింపు వార్తలన్నీ అవాస్తవాలని భారత ఆర్మీ స్పష్టంచేసింది. సుచీంద్రకుమార్ నిజానికి బుధవారం (ఏప్రిల్ 30న) రిటైర్ అయ్యారని, ఆయన స్థానంలో లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ గురువారం బాధ్యతలు స్వీకరిస్తారని భారత ఆర్మీ ప్రకటించింది. బుధవారం రిటైర్ అయిన సుచీంద్ర గతంలో ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్‌గా సేవలందించారు. భారత సైన్యంలో 40 సంవత్సరాలపాటు అవిశ్రాంతంగా పనిచేసిన యోధుడు ఆయన అని భారత ఆర్మీ కొనియాడింది. పహల్గాం ఉగ్రదాడి అంశంలో భారత్‌కు వ్యతిరేకంగా అసత్య వార్తలను ప్రసారంచేస్తున్నాయని భారత ప్రభుత్వం ఇప్పటికే పాకిస్తాన్‌కు చెందిన పలు యూట్యూబ్ చానెళ్లను నిషేధించడం తెల్సిందే. అయినప్పటికీ ఆ అవాస్తవాల పరంపర ఆగట్లేదు. సరిహద్దు వద్ద భారత సైన్యం మొహరింపు సంబంధించిన కీలక రహస్యపత్రాలు లీక్ అయ్యాయని పలు పాకిస్తాన్ సోషల్‌మీడియా ఖాతాల్లో తప్పుడు కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.



14 రోజుల క్రితం పాపాయికి జన్మనిచ్చిన పాకిస్తాన్ పౌరురాలు సారాఖాన్‌ను బుధవారం అట్టారీ–వాఘా సరిహద్దు గుండా పాక్ వైపునకు పంపేందుకు తీసుకొస్తున్న మహిళా పోలీసులు

ఉగ్రవాది ముందురోజు నాతో మాట్లాడాడు

ఊహాచిత్రాలను గుర్తుపట్టిన ఆదర్శ్

జల్నా: బైసారన్ గడ్డి మైదానంలో సుందర కశ్మీర్ అందాలను చూసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారని నిర్ధారించుకున్నాకే ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారన్న వాదనకు బలం చేకూరింది. పహల్గాంలో కాల్పులకు తెగబడిన ఉగ్రవాదుల ఊహాచిత్రాలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విడుదలచేయగా మహారాష్ట్రలోని జల్నా జిల్లా వాసి ఆ ఊహాచిత్రాల్లోని ఒక ఉగ్రవాదిని గుర్తుపట్టారు. ఆ ఉగ్రవాది తనతో పాశవిక దాడికి ఒక రోజు ముందు అదే ప్రాంతంలో మాట్లాడానని ఆదర్శ్ రౌత్ అనే యువకుడు వెల్లడించారు. నాటి ఘటన వివరాలను రౌత్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. '' ఏప్రిల్ 22వ తేదీ మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడిచేశారు. అయితే అంతకు ఒకరోజు ముందు అంటే 21వ తేదీన అదే బైసారన్‌లో నేను పర్యటించా. గుర్రపు స్వారీ చేశా. ఆకలేసి అక్కడి మ్యాగీ స్టాల్ వద్ద ఆగా. అదే సమయంలో ఈ అనుమానిత ఉగ్రవాది నా దగ్గరకు వచ్చాడు. 'నువ్వు హిందువు కదా. కశ్మీర్ వాడిలా లేవు' అని నాతో అనేసి కాస్తంత దూరం నిల్చున్నాడు. అక్కడ ఇంకో వ్యక్తితో మాట్లాడుతూ 'ఈరోజు జనం తక్కువగా వచ్చినట్లున్నారుగా' అని అనేసి ఇద్దరూ వెళ్లిపోయారు. అతను ఎందుకు మతం గురించి అడిగాడో అర్థంకాలేదు. జనం తక్కువగా వచ్చిన విషయం గురించి ఎందుకు చర్చించుకున్నారో అస్సలు బోధపడలేదు. కానీ కాల్పుల ఘటన, ఊహాచిత్రాల్లో ఇతని ఫొటో చూశాక విషయం పూర్తిగా అర్థమైంది'' అని ఆదర్శ్ రౌత్ చెప్పారు. విషయాలన్నీ పూసగుచ్చినట్లు ఎన్ఐఏకు ఈ–మెయిల్‌లో వివరంగా రాశానన్నారు.

ఎట్టకేలకు ఉక్రెయిన్, అమెరికా ఖనిజ డీల్!

కీవ్: రష్యాతో పోరులో ఆర్థిక, ఆయుధ సాయం చేస్తున్నందుకు కృతజ్ఞతగా తమకు ఉక్రెయిన్‌లోని అత్యంత అరుదైన, విలువైన ఖనిజ సంపదపై హక్కులు ధారాదత్తం చేయాలని అమెరికా చేస్తున్న డిమాండ్ తీరేలా కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన కీలక ఒప్పందంపై ఉక్రెయిన్, అమెరికా సంతకాలు చేయను న్నట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. ఈ వార్తలను ఉక్రెయిన్ ఉన్నతాధి కారి ఒకరు ధృవీకరించారు. బుధవారం వాషింగ్టన్‌లో ఈ చరిత్రాత్మక ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాపై సంతకాలు జరిగే వీలుంది. ఇప్పటికే అమెరికాకు చేరు కున్న ఉక్రెయిన్ ఆర్థిక శాఖ మంత్రి యులియా సిరిడెంకో ముసాయిదా ఒప్పందంలోని సాంకేతిక అంశాలను ఖరారు చేసేందుకు ట్రంప్ పాలకవర్గంతో చర్చలు జరుపుతున్నట్లు తెలు స్తోంది. మూడేళ్లుగా రష్యాతో యుద్ధంలో బిలి యన్ డాలర్ల విలువైన ఆర్థిక, ఆయుధ సా యం చేసినందుకు, ఇకమీదటా సాయం చే యబోతున్నందుకు ప్రతిగా తమకు విలువైన ఖనిజాలు ఇవ్వాలని ఉక్రెయిన్‌ను ట్రంప్ కోరడం తెల్సిందే. అరుదైన ఖనిజాల డీల్ కుదిరాక, యుద్ధంలో రష్యాకు ఎదురునిలబడి అమెరికా తమకు ఏమేరకు అండగా నిలబడుతుందనే అనుమానాలు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మదిలో అలాగే ఉన్నాయి. మూడు నెలల క్రితం ఐక్యరాజ్యసమితి సాక్షిగా రష్యా వ్యతిరేక తీర్మానంలో తమకు మద్దతు పలకాల్సిందిపోయి రష్యాకు అనుకూలంగా అమెరి కా ఓటేసిన నేపథ్యంలో భద్రతా అంశంపై జెలెన్‌స్కీ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఖనిజ డీల్ ఖరారుకోసం శ్వేతసౌధానికి పిలిపించి అంతర్జాతీయ మీడియా ఎదుటే ఉపాధ్యక్షుడు వాన్స్, అధ్యక్షుడు ట్రంప్ మాటలయుద్ధానికి దిగడంతో జెలెన్‌స్కీ, ట్రంప్ మధ్య సఖ్యత చెడింది. అయితే గత వారం వాటికన్ సిటీలో దివంగత పోప్ ఫ్రాన్సిస్ అంతిమయాత్ర వేళ ట్రంప్, జెలెన్‌స్కీ విడిగా కొద్దిసేపు మాట్లాడుకోవడంతో ఖనిజ డీల్‌లో పురోగతి ఉండబోతోందని అందరికీ అర్థమైంది.

భారత్, పాక్‌లకు ఐరాస చీఫ్ ఫోన్

దాడికి ఖండన, భారత్ కృతజ్ఞతలు

ఐరాస: పహల్గాంపై ఉగ్రదాడిపై ఐక్యరాజ్యసమితి స్పందించింది. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ బుధవారం విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో మాట్లాడారు. దాడిని నిర్ద్వంద్వంగా ఖండించారు. ''ఐరాస ప్రధాన కార్యదర్శి నుంచి ఫోన్ వచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన నిర్ద్వంద్వంగా ఖండించడం అభినందనీయం. జవాబుదారీతనం ప్రాముఖ్యతను ఆయన అంగీకరించారు. దాడికి పాల్పడిన వారిని, కుట్రదారులను, మద్దతుదారులను శిక్షించాలని భారత్ కృతనిశ్చయంతో ఉంది''అంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో కూడా గుటెరస్ మాట్లాడారు. కశ్మీర్ అంశంలో ఐరాస జోక్యం చేసుకోవాలని షహబాజ్ డిమాండ్ చేశారు. పహల్గాం ఘటనపై పారదర్శకంగా, తటస్థంగా దర్యాప్తు జరపాలన్నారు. ''ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ పాక్ ఖండిస్తోంది. భారత నిరాధార ఆరోపణలను తోసిపుచ్చా. మేం శాంతికి కట్టుబడి ఉన్నాం. కాని దాడి చేస్తే దీటుగా ఎదుర్కొంటాం''అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

సరిహద్దు స్కూళ్లలో భద్రతా శిక్షణ

- యుద్ధసమయాల్లో అప్రమత్తంగా ఉండేందుకు ట్రైనింగ్
- మొదలెట్టిన జమ్మూకశ్మీర్ విద్యా శాఖ

శ్రీనగర్: పహల్గాం ఉదంతం తర్వాత స్థానికుల్లో ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల్లో భద్రత పట్ల మరింత అవగాహన పెంచాలని జమ్మూకశ్మీర్ ప్రభుత్వం నిశ్చయించుకుంది. అందులోభాగంగా విద్యార్థులకు స్వీయ భద్రతకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా సరిహద్దు రేఖ వెంబడి ఉన్న ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని మొదలెట్టింది. సరిహద్దులో పాకిస్తాన్ సైనిక బంకర్‌కు కేవలం 200 మీటర్ల దూరంలో ఉన్న తులావరీ వంటి గ్రామాల్లో స్కూల్ విద్యార్థులు, టీచర్లకు తుపాకీ గుళ్ల నుంచి రక్షించుకునే మెళకువలను నేర్పిస్తున్నారు. చిన్నపాటి మోర్టార్ షెల్స్ నుంచి ఎలా రక్షించుకోవాలి?. యుద్ధమేఘాలు కమ్ముకుంటే తక్షణం ఎలా స్పందించాలి? వంటి విషయాల్లో వారికి అవగాహన కల్పిస్తున్నారు. ''కొన్నాళ్ల క్రితం ఈ స్కూల్‌ను లక్ష్యంగా చేసుకుని సరిహద్దు ఆవలి నుంచి తూటాలు దూసుకొచ్చాయి. రానురాను కొన్నాళ్లకు అవి తగ్గిపోయి శాంతి నెలకొంది. కానీ తాజాగా పహల్గాం ఉదంతం తర్వాత ఊరిలో భయాందోళనలు పెరిగాయి''అని తులావరీ గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో మరిన్ని బంకర్లు, షెల్టర్లను నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడున్న గ్రామ జనాభాకు ప్రస్తుతమున్న పౌర బంకర్లు ఏమాత్రం సరిపోవని గ్రామస్థులు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్

జైలు నుంచి విడుదల చేయాలని బంగ్లాదేశ్ హైకోర్టు ఆదేశం

ఢాకా: బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారన్న కేసులో ఐదు నెలల క్రితం అరెస్టయిన హిందూ మత ప్రముఖుడు, ఇస్కాన్ మాజీ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్‌కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. ఆయనను జైలు నుంచి విడుదల చేయాలని బంగ్లాదేశ్ హైకోర్టు బెంచ్ బుధవారం ఆదేశాలు జారీచేసింది. గత ఏడాది అక్టోబర్ 31న చిన్మయ్ కృష్ణదాస్‌తోపాటు మరో 18 మందిపై చాత్తోగ్రామ్‌లోని కొత్వాలీ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. బంగ్లాదేశ్ జాతీయ జెండాను ఉద్దేశపూర్వకంగా అవమానించారని, ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని, దేశద్రోహానికి పాల్పడ్డారని వారిపై అభియోగాలు మోపారు. గత ఏడాది నవంబర్ 25న ఢాకా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో చిన్మయ్ కృష్ణదాస్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచలన సృష్టించింది. బంగ్లా ప్రభుత్వ తీరుపై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి. బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్ అనుచరులు చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసాకాండకు దారితీశాయి. సహాయక ప్రభుత్వ ప్రాసిక్యూటర్ సైఫుల్ ఇస్లాం అలీఫ్ హత్యకు గురయ్యారు. దాంతో బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌ను నిషేధించాలన్న డిమాండ్లు ఊపందుకున్నాయి. మరోవైపు తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ చిన్మయ్ కృష్ణదాస్ కోర్టును ఆశ్రయించారు. న్యాయపోరాటం సాగించారు. ఆయన అనారోగ్యంతో ఉన్నారని, ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారని కృష్ణదాస్ తరఫు న్యాయవాది హైకోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. చిన్మయ్ కృష్ణదాస్ బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల హక్కుల కోసం గళం విప్పే నాయకుడిగా గుర్తింపు పొందారు.

హామీలు నెరవేర్చకుంటే ఆత్మహత్య

కర్నాటకలో కరోనా బాధిత కుటుంబాల ఆందోళన

బెంగళూరు: కరోనా సమయంలో ఆస్పత్రుల్లో ఆక్సిజన్ కొరతతో చనిపోయినవారి కుటుంబాలు రోడ్డెక్కాయి. నాలుగేళ్లయినా బాధిత కుటుంబాలకు న్యాయం జరగలేదని, హామీ మేరకు పరిహారం, ప్రభుత్వ ఉద్యోగాలేవీ ఇవ్వలేదని ఆగ్రహించాయి. ఆందోళనకు దిగడమే గాక, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం స్పందించకుంటే ఆత్మహత్య చేసుకుంటామని వారు హెచ్చరిస్తున్నారు. కరోనా వేళ 2021 మే 2న చామరాజనగర్ జిల్లా ఆసుపత్రిలో ఆక్సిజన్ కొరతతో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వోద్యోగం ఇస్తామని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీతో సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు హామీ ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష మధ్యంతర పరిహారం ఇస్తామని కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా హామీలు అమలు కాలేదని కుటుంబీకులు వాపోతున్నారు. ఏప్రిల్ 24న చామరాజనగర్ వచ్చిన సీఎం సిద్ధరామయ్య తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ''ఆత్మహత్య చేసుకుంటాం. మా చావులకు ముఖ్యమంత్రే కారణం''అంటూ కొందరు నోట్ రాశారు. ''మానవత్వముంటే హామీల నెరవేర్చండి. లేదంటే మీ పరిహారం మాకొద్దు'' అని వారన్నారు. మే 2లోగా డిమాండ్లను నెరవేర్చకపోతే రూ.లక్ష పరిహారమూ వెనక్కిచ్చేస్తామని ప్రకటించారు.

తమిళనాడులో పోలీస్‌స్టేషన్‌లోకి చిరుత

నీలగిరి: తమిళనాడులో నీలగిరి జిల్లా నడువట్టం పోలీస్ స్టేషన్‌లోకి చిరుత చొరబడి కలకలం రేపింది. కాసేపటికి అడవిలోకి వెళ్లిపోవడంతో కథ సుఖాంతమైంది. జరిగింది. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో నమోదైంది. దీనికి సంబంధించి ఐఏఎస్ అధికారి సుప్రియా సాహు ఎక్స్‌లో షేర్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. స్టేషన్‌లోకి చిరుత పలు గదులు తిరిగింది. ప్రతి గదినీ నిశ్శబ్దంగా తనిఖీ చేస్తున్నట్టుగా పరిశీలించింది. తర్వాత నెమ్మదిగా వెనక్కు వచ్చి దర్జాగా నడుచుకుంటూ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లిపోయింది. కాసేపటికి అదింకా ఉందో లేదో తెలుసుకునేందుకు ఓ పోలీసు తలుపు వెనుక నుంచి తొంగి చూశాడు. బయటకు వచ్చి, చిరుత వెళ్లిపోయిందని ధ్రువీకరించుకున్నాక ప్రశాంతంగా లోపలికి వెళ్లిపోయాడు. ''చిరుత పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసింది. భయపడకుండా, ప్రశాంతంగా తలుపులు మూసి అటవీ అధికారులకు సమాచారమిచ్చిన పోలీసులకు హ్యాట్సాఫ్. ఎవరికీ గాయాలు కాలేదు. చిరుతా సేఫ్''అని సాహు రాసుకొచ్చారు. వీడియోకు లక్షల వ్యూస్ వచ్చాయి. ''ఈ రోజుల్లో పోలీస్ స్టేషన్లను, అటవీ శాఖ కార్యాలయాలను చిరుతలు తనిఖీ చేస్తున్నాయి''అని ఓ నెటిజన్ కామెంట్ చేశారు.

భారత్, పాక్ సంయమనం పాటించాలి

అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి విజ్ఞప్తి

న్యూయార్క్: భారత్, పాకిస్తాన్ దేశాలు పూర్తిస్థాయిలో సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ కోరారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంయమనం పాటించడమే మంచిదని సూచించారు. తమ విదేశాంగ మంత్రి మార్కోరూబియా అతిత్వరలో భారత్, పాకిస్తాన్ దేశాల విదేశాంగ మంత్రులతో చర్చించబోతున్నారని తెలిపారు. కాశ్మీర్‌లోని ప్రస్తుత పరిణామాలు, తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉందన్నారు. భారత్, పాక్ మధ్య త్వరలో సాధారణ పరిస్థితులు నెలకొనాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. తాజా పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు ఉండాల్సిన అర్హత?



సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

సంస్థలు

జాతీయ బాలల హక్కుల కమిషన్

2005లో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ప్రకారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను 2007లో పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. దీని ఏర్పాటుకు రాజ్యాంగ స్ఫూర్తి, ఐక్యరాజ్య సమితి తీర్మానాలు దోహదపడ్డాయి. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్లలోపు వారిని బాలలుగా గుర్తిస్తారు.

నిర్మాణం: ఈ కమిషన్‌లో చైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులుంటారు. వీరిలో ఇద్దరు మహిళా సభ్యులు తప్పనిసరి. వీరిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. పదవీ కాలం మూడేళ్లు. పదవీ విరమణ వయసు చైర్‌పర్సన్‌కు 65 ఏళ్లు, సభ్యులకు 60 ఏళ్లు. రెండు పర్యాయాల కంటే ఎక్కువసార్లు నియమితులయ్యే అవకాశం లేదు. వీరిని ముందుగానే తొలగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.

చైర్‌పర్సన్‌గా నియమితులవ్వాలంటే బాలల సమస్యలపై అవగాహన ఉండాలి. బాలల సంక్షేమానికి కృషి చేసే వ్యక్తి అయ్యుండాలి. సభ్యుల్లో ఒకరు విద్యారంగం, రెండోవారు బాలల ఆరోగ్యం, మూడో వారు బాల నేరస్థుల సమస్యలు, నాలుగో వారు బాలకార్మిక వ్యవస్థ నిషేధం, అయిదో వారు బాలల మానసిక స్థితి, చివరి వారు బాలలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

కమిషన్ విధులు

1. రాజ్యాంగం, వివిధ చట్టాల ద్వారా బాలలకు కల్పించిన రక్షణల అమలును పరిశీలించి మరింత ఉన్నతంగా అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేయడం.
2. బాలల హక్కుల ఉల్లంఘన అంశాలపై విచారణ జరిపి అవసరమైన సూచనలు చేయడం.
3. బాలల అభివృద్ధికి, రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడం.
4. బాలల హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం.
5. బాలల హక్కులకు సంబంధించిన పరిశోధనలను ప్రోత్సహించడం.
6. బాలల హక్కులపై సమాజంలో విస్తృత ప్రచారం నిర్వహించడం.
7. బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించి సత్వర విచారణకు ప్రత్యేక బాలల కోర్టు ఏర్పాటు చేయడం. జాతీయ బాలల హక్కుల కమిషన్ తొలి చైర్‌పర్సన్ శాంతా సిన్హా

జాతీయ అల్ప సంఖ్యాక వర్గాల కమిషన్

భారత రాజ్యాంగంలో అల్ప సంఖ్యాక వర్గాల సంరక్షణకు, సంక్షేమానికి ఆర్టికల్ 29, 30, 350(ఎ), 350 (బి) ప్రత్యేకంగా చేర్చారు. 350(బి) ప్రకారం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక అధికారిని నియమించాలి. అనంతరం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. దీని ప్రకారం జాతీయ మైనార్టీ కమిషన్‌ను 1978లో ఏర్పాటు చేసి 1993లో పార్లమెంట్ చట్టం ద్వారా చట్టపరమైన గుర్తింపు కల్పించారు. ఈ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించేందుకు 2005లో 103వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపాదించారు. కేంద్రం ఆరు మతాలకు చెందిన వారిని మైనార్టీలుగా గుర్తించింది.

1) ముస్లింలు 2) సిక్కులు
3) క్రిస్టియన్లు 4) బౌద్ధులు
4) జైనులు 5) పార్శీలు

నిర్మాణం: ఈ కమిషన్‌లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, అయిదుగురు సభ్యులుంటారు. వీరందరూ మైనార్టీలై ఉండాలి. వీరికి మైనార్టీల సమస్యలపై అవగాహన ఉండాలి. వీరిని ప్రభుత్వం నియమిస్తుంది. పదవీకాలం మూడేళ్లు. ముందుగానే వీరిని తొలగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.

విధులు, అధికారాలు

1. మైనార్టీల స్థితిగతులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం, అందులో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి సూచనలు చేయడం.
2. మైనార్టీల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాల అమలు తీరును పరిశీలించడం.
3. రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రత్యేక రక్షణల అమలు తీరును పరిశీలించడం.
4. మైనార్టీల హక్కులకు భంగం కలిగినప్పుడు విచారణ జరిపి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం.
5. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలను అమలు చేయడం.
6. కేసుల విచారణలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఈ కమిషన్‌కు ఉంటాయి.

సచార్ కమిటీ

ముస్లింల స్థితిగతుల అధ్యయనం కోసం కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2005లో ఒక కమిటీని నియమించింది. ఏడుగురు సభ్యులున్న ఈ కమిటీ అధ్యక్షుడిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి రాజేందర్ సింగ్ సచార్ కొనసాగారు. ఈ కమిటీ 2006లో నివేదిక సమర్పించింది. ఈ కమిటీ సిఫారసు మేరకు 2006లో మైనార్టీల సంక్షేమానికి 15 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. మైనార్టీల విద్య, ఉద్యోగ పరిస్థితులను పరిశీలించేందుకు 2007లో యూపీఏ ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా కమిటీని నియమించింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో మైనార్టీలకు తగిన ప్రాతినిధ్యం లేనందువల్ల వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ కమిటీ సిఫారసు చేసింది. ఈ రిజర్వేషన్ కల్పించేందుకు ఓబీసీ రిజర్వేషన్‌లో 8 శాతం, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో 7 శాతం కోత విధించాలని పేర్కొంది.

మైనార్టీ కమిషన్ చైర్‌పర్సన్లు

1. మహ్మద్ సర్దార్ అలీఖాన్ – 1993–1996
2. తాహిర్ మహ్మద్ – 1996–1999
3. మహ్మద్ షమీమ్ – 2000–2003
4. తర్లోచన్ సింగ్ – 2003–2006
5. మహ్మద్ హమీద్ అన్సారీ – 2006–2007
6. మహ్మద్ షఫీ ఖురేషీ – 2007–2010
7. వజాహత్ హబీబుల్లా – 2011–2014
8. నసీం అహ్మద్ – 2014–2017
9. గయారుల్ అసన్ రిజ్వి 2017–2020
10. ఇక్బాల్ సింగ్ లల్పురా – 2020 నుంచి కొనసాగుతున్నారు.


మాదిరి ప్రశ్నలు

1. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రకారం మైనార్టీ విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు?
ఎ) అధికరణ – 29
బి) అధికరణ – 30
సి) అధికరణ – 350
డి) అధికరణ – 350 (బి)
2. భారత రాష్ట్రపతి ఏ అధికరణ ప్రకారం లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తారు?
ఎ) ఆర్టికల్–350 బి) ఆర్టికల్–330
సి) ఆర్టికల్–331 డి) ఆర్టికల్–333
3. మహిళా ప్రగతిశీలతకు ప్రాధాన్యతనిచ్చేది?
ఎ) ఆర్టికల్–16 బి) ఆర్టికల్–15
సి) ఆర్టికల్–16(2) డి) ఆర్టికల్–15(3)
4. ఓబీసీలలో క్రిమీలేయర్‌ను భారత సుప్రీంకోర్టు ఏ కేసులో ప్రస్తావించింది?
ఎ) ఉన్నికృష్ణన్
బి) బాలాజీ
సి) ఇందిరా సహానీ
డి) అశోక్ కుమార్ ఠాకూర్
5. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఎవరికి కల్పించారు?
ఎ) ఎస్సీ, ఎస్టీలకు
బి) ఓబీసీలకు
సి) ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
డి) ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు
6. 1953లో ఏర్పాటైన బీసీ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
ఎ) బీపీ మండల్
బి) కాకాసాహెబ్ కాలేకర్
సి) సీతారాం కేసరి
డి) జ్యోతిరావు పూలే
7. 1978లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం నియమించిన మండల్ కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?
ఎ) 1978 బి) 1979
సి) 1980 డి) 1982
8. కింది వాటిలో సరైంది?
ఎ) ఎస్సీ, ఎస్టీ కమిషన్ మొదటి చైర్మన్ – రాందాన్
బి) బీసీ కమిషన్ మొదటి చైర్మన్ – ఆర్ఎన్ ప్రసాద్
సి) మానవహక్కుల కమిషన్ మొదటి చైర్మన్ – రంగనాథ్ మిశ్రా
డి) పైవన్నీ
9. కమిషన్ ఏర్పాటుకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
ఎ) మానవ హక్కుల కమిషన్ – 1993
బి) మహిళా కమిషన్ – 1993
సి) జాతీయ బాలల కమిషన్ – 2007
డి) పైవన్నీ
10. కింది వాటిలో రాజ్యాంగ ప్రతిపత్తి లేని సంస్థ?
ఎ) మైనార్టీ కమిషన్
బి) మానవ హక్కుల కమిషన్
సి) మహిళా కమిషన్
డి) పైవన్నీ
11. ఎస్సీ, ఎస్టీ క్రిమీలేయర్ గురించి సుప్రీంకోర్టు ఏ కేసులో ప్రస్తావించింది?
ఎ) అశోక్ కుమార్ ఠాకూర్ vs బిహార్
బి) ఇందిరాసహానీ vs ఉత్తరప్రదేశ్
సి) బాలాజీ vs కేరళ
డి) భరత్‌కుమార్ vs కేరళ
12. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన మొదటి ప్రభుత్వం?
ఎ) రాజీవ్‌గాంధీ –1985
బి) దేవెగౌడ – 1996
సి) మన్మోహన్‌సింగ్ – 2008
డి) వాజ్‌పేయ్ – 2001
13. కింది వాటిలో సరికానిది?
ఎ) ప్రస్తుత మహిళా కమిషన్ చైర్‌పర్సన్ – లలితా కుమార మంగళం
బి) ప్రస్తుత మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ – కేజీ బాలకృష్ణన్
సి) మైనార్టీ కమిషన్ ప్రస్తుత చైర్‌పర్సన్ – నసీం అహ్మద్
డి) పైవన్నీ
14. ఏ కమిటీ సిఫారసు మేరకు అల్ప సంఖ్యాకుల సంక్షేమానికి 15 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు?
ఎ) రంగనాథ్ మిశ్రా
బి) రెండో పరిపాలన సంస్కరణల కమిషన్
సి) సచార్ కమిటీ
డి) ఏదీకాదు
15. రాజ్యాంగం ప్రకారం ఏ రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమం కోసం మంత్రి ఉండాలి?
ఎ) బిహార్, మధ్యప్రదేశ్
బి) బిహార్, మధ్యప్రదేశ్, ఒడిశా
సి) ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా
డి) ఏవీకాదు
16. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు?
ఎ) 52వ సవరణ బి) 65వ సవరణ
సి) 69వ సవరణ డి) 71వ సవరణ
17. మైనార్టీలకు కనీసం ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలని పేర్కొనే అధికరణ ఏది?
ఎ) అధికరణ–29 బి) అధికరణ–30
సి) అధికరణ–350(ఎ)
డి) అధికరణ–350(బి)
18. బీసీ కమిషన్ చైర్మన్‌కు ఉండాల్సిన అర్హత?
ఎ) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
బి) 10 ఏళ్ల పరిపాలన అనుభవం
సి) జిల్లా కోర్టు న్యాయమూర్తి
డి) సుప్రీంకోర్టు న్యాయమూర్తి
19. తెలుగు రాష్ట్రాల మహిళా కమిషన్ ప్రస్తుత అధ్యక్షురాలు ఎవరు?
ఎ) మేరీ రవీంద్రనాథ్
బి) జయసుధ
సి) వెంకటరత్నం
డి) లలితా కుమార మంగళం
20. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రకారం బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలి?
ఎ) అధికరణ – 338
బి) అధికరణ – 338(ఎ)
సి) అధికరణ – 340(ఎ)
డి) అధికరణ – 342
21. ఎస్సీ, ఎస్టీలపై అకృత్యాల నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1969 బి) 1989
సి) 1990 డి) 1991
22. ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం నుంచి ఏ రాష్ట్రానికి మినహాయింపు ఇచ్చారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) జమ్మూకశ్మీర్
సి) అస్సాం డి) మిజోరం
23. మైనార్టీలకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఏ కమిటీ సిఫారసు చేసింది?
ఎ) రంగనాథ్ మిశ్రా కమిటీ
బి) రాజేంద్ర సచార్ కమిటీ
సి) జాతీయ మైనార్టీ కమిషన్
డి) పైవన్నీ

సమాధానాలు

1) బి; 2) సి; 3) డి; 4) సి;
5) ఎ; 6) బి; 7) సి; 8) డి;
9) బి; 10) డి; 11) ఎ; 12) బి;
13) బి; 14) సి; 15) సి; 16) బి;
17) సి; 18) డి; 19) సి; 20) సి;
21) బి; 22) బి; 23) ఎ.

న్యూక్లియర్ రియాక్టర్ నిర్మాణంలో ఏ సూత్రం ఇమిడి ఉంటుంది?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఫిజిక్స్

రేడియోధార్మికత

ఒక రేడియోధార్మిక పదార్థం దానిలో నుంచి రేడియోధార్మిక కిరణాలను విడుదల చేస్తూ దాని అసలు ద్రవ్యరాశిలో సగం ద్రవ్యరాశిగా మార్పు చెందడానికి పట్టే కాలాన్ని 'అర్ధ జీవిత కాలం' అంటారు. అర్ధ జీవిత కాలాల విలువ ఆయా రేడియోధార్మిక కిరణాల స్వభావంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. కాబట్టి వేర్వేరు రేడియోధార్మిక పదార్థాల అర్ధ జీవిత కాలాలు వేర్వేరుగా ఉంటాయి. ఏదైనా ఒక రేడియోధార్మిక పదార్థం దాని నుంచి రేడియోధార్మిక కిరణాలను విడుదల చేస్తూ సీసం (Pb_{82}) ఆకృతిని పొందినప్పుడు స్థిరత్వాన్ని పొందుతుంది. దీంతో ఆ పదార్థ రేడియోధార్మికత ఆగిపోతుంది. అందువల్ల సీసం అర్ధ జీవిత కాలాన్ని అనంతంగా తీసుకుంటారు.

కృత్రిమ రేడియోధార్మికత

ప్రయోగశాలలో ఒక స్థిరమైన పరమాణు కేంద్రకాన్ని భారయుత కణాలతో ఢీకొనే విధంగా చేసినప్పుడు అది రేడియోధార్మికతను ప్రదర్శిస్తుంది. దీన్ని 'కృత్రిమ రేడియోధార్మికత' అంటారు. ఐరీన్ క్యూరీ, ఫ్రెడ్రిక్ జూలియట్ క్యూరీ కృత్రిమ రేడియోధార్మికతను కనుగొన్నారు.

ఉదా: ప్లుటోనియం (Pu), నెప్ట్యూనియం, అమెరిసియం(Americium), లారెన్సియం, క్యూరీయం, ఫెర్మియం, స్ట్రాన్షియం, ఐన్‌స్టీనియం మొదలైన మూలకాలు కృత్రిమ రేడియోధార్మికత ధర్మాన్ని ప్రదర్శిస్తాయి.

సాధారణంగా వినియోగించే U, Th, Pu రేడియోధార్మిక మూలకాల్లో.. ప్లుటోనియం (Pu)-ను అత్యుత్తమ అణు ఇంధనంగా పరిగణిస్తారు. స్ట్రాన్షియం (Stansium)–90 అనే రేడియోధార్మిక కిరణాలు అణు రియాక్టర్ల నుంచి విడుదలవుతాయి. ఇవి మానవుల చర్మంపై పడితే చర్మ కేన్సర్‌కు కారణమవుతాయి.

ఐన్‌స్టీన్ ప్రధాన పరిశోధనలు

1. ద్రవ్యరాశి శక్తి తుల్యత నియమం $E = mc^2$
2. సాపేక్ష సిద్ధాంతం
3. కాంతి విద్యుత్ ఫలిత సమీకరణం

కాంతి విద్యుత్ ఫలిత సమీకరణాన్ని ప్రతిపాదించినందుకు ఐన్‌స్టీన్‌కు 1921లో నోబెల్ బహుమతి లభించింది. ఐన్‌స్టీన్‌ను ఈ మిలీనియం శాస్త్రవేత్తగా గుర్తించి, గౌరవించారు.

కేంద్రక విచ్ఛిత్తి

పరమాణు సంఖ్య 82, అంతకంటే ఎక్కువ ఉన్న పరమాణువు కేంద్రకాలను తటస్థ ఆవేశం ఉన్న న్యూట్రాన్‌తో ఢీకొట్టించినప్పుడు అది విచ్ఛిన్నం చెంది దాదాపు సరిసమానమైన రెండు కొత్త పరమాణు కేంద్రకాలుగా విడిపోతుంది. వాటిలో నుంచి కొన్ని న్యూట్రాన్లు, అత్యధిక అణుశక్తి విడుదలవుతాయి. దీన్ని 'కేంద్రక విచ్ఛిత్తి' అంటారు.

ఉదా: ఒక యురేనియం పరమాణు కేంద్రకాన్ని న్యూట్రాన్‌తో తాడనం చెందించినప్పుడు అది విచ్ఛిన్నం చెంది $_{36}Kr$, $_{56}Ba$ అనే కొత్త పరమాణు కేంద్రకాలుగా విడిపోతుంది. ఈ ప్రక్రియలో మూడు న్యూట్రాన్లు, 200 MeVల అణుశక్తి విడుదలవుతుంది.

$$\xrightarrow{_0n^1} {_{92}U^{235}} \rightarrow {_{36}Kr} + {_{56}Ba} + 3\,{_0n^1} + 200\,MeV$$

యురేనియం న్యూట్రాన్లు అణుశక్తి

సాధారణంగా యురేనియం, థోరియం, ప్లుటోనియం మూలకాలు కేంద్రక విచ్ఛిత్తికి లోనవుతాయి. అందువల్ల వీటిని విచ్ఛిత్తిశీల పదార్థాలు లేదా అణు ఇంధనాలు అంటారు. వీటిలో యురేనియం 'పిచ్‌బ్లెండ్' రూపంలో, థోరియం 'మోనజైట్' రూపంలో భూమిలో లభిస్తాయి. ప్లుటోనియం అనేది మానవుడు రూపొందించిన కృత్రిమ రేడియోధార్మిక పదార్థం. కేంద్రక విచ్ఛిత్తిని ఒట్టోహన్, స్ట్రాస్‌మన్ అనే శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

గొలుసు చర్య (శృంఖల చర్య): విచ్ఛిత్తి శీల పదార్థంలో విచ్ఛిత్తి చర్య నిరంతరంగా కొనసాగుతూ అన్ని కణాలకు విస్తరించడాన్ని 'గొలుసు చర్య' లేదా 'శృంఖల చర్య' అంటారు. గొలుసు చర్య రేటు కింద పేర్కొన్న అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1. విచ్ఛిత్తి శీల పదార్థ స్వభావం.
2. గొలుసు చర్యలో పాల్గొంటున్న న్యూట్రాన్ల వేగం (న్యూట్రాన్ల వేగం పెరిగితే గొలుసు చర్య రేటు కూడా పెరుగుతుంది).

గొలుసు చర్యలో వెలువడే న్యూట్రాన్ల సగటు సంఖ్య 2.5 మాత్రమే. గొలుసు చర్య పూర్తి కావడానికి పట్టే సమయం కేవలం 10^{-8} సెకన్లు. దీన్ని ఒక "Shake" అంటారు.

1 Shake = 10^{-8} sec.

ఇది కాలాన్ని కొలవడానికి ఉపయోగించే అతి చిన్న ప్రమాణం. కాలాన్ని కొలవడానికి అతి పెద్ద ప్రమాణం – కాస్మిక్ సంవత్సరం.

1 కాస్మిక్ సంవత్సరం = 250 మిలియన్ సంవత్సరాలు (సుమారు)

గొలుసు చర్యను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. అనియంత్రిత గొలుసు చర్య: గొలుసు చర్యలో పాల్గొంటున్న న్యూట్రాన్ల వేగాన్ని అదుపు చేయలేకపోతే అది నిరంతరంగా కొనసాగుతుంది. దీన్ని 'అనియంత్రిత గొలుసు చర్య' అంటారు.

ఉదా: అణుబాంబు.

అణుబాంబు నిర్మాణంలో ఇమిడి ఉన్న సూత్రం కేంద్రక విచ్ఛిత్తి. అణుబాంబు విస్ఫోటం జరిగినప్పుడు అనియంత్రిత గొలుసు చర్య పద్ధతిలో అణుశక్తి విడుదలవుతుంది. సాధారణంగా అణుబాంబులను తయారు చేసిన తర్వాత అల్యూమినియం పాత్రలో భద్రపరుస్తారు. అల్యూమినియం ద్వారా న్యూట్రాన్ ($_0n^1$) చొచ్చుకువెళ్లదు.

2. నియంత్రిత గొలుసు చర్య: గొలుసు చర్యలో పాల్గొంటున్న న్యూట్రాన్ల వేగాన్ని తగ్గిస్తే ఆ చర్య అదుపులోకి వస్తుంది. దీన్ని 'నియంత్రిత గొలుసు చర్య' అంటారు. ఈ పద్ధతిలో వెలువడిన అణుశక్తిని మానవాళి అభివృద్ధి కోసం ఉపయోగిస్తారు.

న్యూక్లియర్ రియాక్టర్ (అణు రియాక్టర్)

న్యూక్లియర్ రియాక్టర్ నిర్మాణంలో కేంద్రక విచ్ఛిత్తి అనే సూత్రం ఇమిడి ఉంటుంది. ఇందులో నియంత్రిత గొలుసు చర్య ప్రకారం అణుశక్తి విడుదలవుతుంది. 1942 డిసెంబర్‌లో చికాగో(అమెరికా)లో ఫెర్మి అనే శాస్త్రవేత్త మొట్టమొదటి అణు రియాక్టర్‌ను నిర్మించాడు. అందువల్ల ఇతడిని 'అణు రియాక్టర్ల పితామహుడు' అంటారు. అణు రియాక్టర్లలో ప్రధానంగా కింద పేర్కొన్న భాగాలు ఉంటాయి.

1. అణు ఇంధనాలు (కోర్): యురేనియం, థోరియం, ప్లుటోనియంలలో ఏదో ఒక పదార్థాన్ని చిన్న స్తూపాకార కడ్డీలుగా తయారు చేసి రియాక్టర్‌లో వివిధ వరుసల్లో పేర్చుతారు.

2. మితకారులు (Moderators): అణు రియాక్టర్‌లో న్యూట్రాన్ల వేగాన్ని తగ్గించి గొలుసు చర్యను అదుపు చేయడానికి మితకారులను ఉపయోగిస్తారు. సాధారణంగా భారజలం (D_2O), గ్రాఫైట్ కడ్డీలు, దృఢమైన ప్లాస్టిక్ పదార్థాలను మితకారులుగా ఉపయోగిస్తారు.

భారజలాన్ని యూరే అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. దీన్ని హైడ్రోజన్ ఐసోటోప్ అయిన డ్యుటీరియాన్ని ఉపయోగించి తయారీ చేస్తారు. అందువల్ల భారజలాన్ని డ్యుటీరియం ఆక్సైడ్ అంటారు.

3. నియంత్రకాలు: న్యూక్లియర్ రియాక్టర్‌లోని న్యూట్రాన్లను శోషించుకొని గొలుసు చర్యను పూర్తిగా ఆపడం కోసం నియంత్రకాలను ఉపయోగిస్తారు.

ఉదా: కాడ్మియం కడ్డీలు, స్టీల్ కడ్డీలు, బోరాన్ కడ్డీలు.

4. శీతలీకరణి (కూలంట్): న్యూక్లియర్ రియాక్టర్‌లో స్టీల్ పైపులను అమర్చి వాటి ద్వారా సాధారణ లేదా భారజలాన్ని ప్రవహింపజేస్తారు. ఇది రియాక్టర్ లోపలి ఉష్ణాన్ని గ్రహించి వేడెక్కి వెలుపలికి వెళుతుంది.

5. షీల్డింగ్: న్యూక్లియర్ రియాక్టర్‌పై అల్యూమినియం, సీసం, కాంక్రీట్‌ల మిశ్రమాన్ని ఉపయోగించి ప్రత్యేక పైకప్పును నిర్మిస్తారు. దీన్ని 'షీల్డింగ్' అంటారు. రియాక్టర్ సామర్థ్యం ఆధారంగా దీని మందం ఏడు అంగుళాల నుంచి 10 మీటర్ల వరకు ఉంటుంది. అణు రియాక్టర్‌లో గొలుసు చర్య జరుగుతున్నప్పుడు వెలువడే ప్రమాదకరమైన రేడియోధార్మిక కిరణాలు ఈ పైకప్పును ఢీకొని తిరిగి రియాక్టర్ లోపలికి వెళతాయి. దీని వల్ల పరిసరాల్లోని వాతావరణం, జలావరణం, జీవావరణానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. న్యూక్లియర్ రియాక్టర్ నిర్మాణం పూర్తైన తర్వాత అది అణుశక్తిని ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటే దాన్ని 'సందిగ్ధ స్థితి' అంటారు.

కేంద్రక సంలీనం

రెండు తేలికైన పరమాణు కేంద్రకాలు కలిసి ఒకే కేంద్రకంగా మారినప్పుడు అత్యధిక శక్తి విడుదలవుతుంది. దీన్ని 'కేంద్రక సంలీనం' అంటారు.

ఉదా: రెండు ప్రోటాన్లు కేంద్రక సంలీనంలో పాల్గొని డ్యుటీరియంగా మారినప్పుడు 26.8 MeV శక్తి విడుదలవుతుంది.

$$\underset{P^+}{{_1H^1}} + \underset{P^+}{{_1H^1}} \rightarrow \underset{\text{డ్యుటీరియం}}{{_1H^2}} + \underset{\text{అణుశక్తి}}{26.8\,MeV}$$

సాధారణ గది ఉష్ణోగ్రత, పీడనాల వద్ద సజాతి ఆవేశాలున్న ప్రోటాన్లు పరస్పరం వికర్షించుకొని ఒక దాని నుంచి మరొకటి దూరంగా వెళతాయి. కాబట్టి 'కేంద్రక సంలీనం' జరగదు. కానీ సుమారు 20 మిలియన్ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత, అధిక పీడనం వద్ద ప్రోటాన్లు వాటి మధ్య వికర్షణ బలాన్ని అధిగమించి కేంద్రక సంలీనంలో పాల్గొంటాయి. అధిక ఉష్ణోగ్రత, పీడనాల వద్ద జరగడం వల్ల కేంద్రక సంలీనాన్ని 'ఉష్ణ కేంద్రక చర్య' అని కూడా అంటారు. సూర్యుడు, నక్షత్రాల స్వయం ప్రకాశకత్వానికి కారణం కేంద్రక సంలీన చర్యే. సూర్యుడు, నక్షత్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రత, పీడనాల వద్ద ప్రోటాన్లు కేంద్రక సంలీనంలో పాల్గొని కాంతి శక్తిని విడుదల చేస్తాయి. విశ్వంలోని హైడ్రోజన్, హీలియం వాయువులను 'శాశ్వత వాయువులు'గా పేర్కొంటారు.

కేంద్రక విచ్ఛిత్తి, కేంద్రక సంలీనాల మధ్య భేదాలు

కేంద్రక విచ్ఛిత్తి	కేంద్రక సంలీనం
1. సాధారణ గది ఉష్ణోగ్రత, పీడనాల వద్ద భారయుత యురేనియం, థోరియం, ప్లుటోనియం లాంటి కణాల్లో జరుగుతుంది.	1. అత్యధిక ఉష్ణోగ్రత, పీడనాల వద్ద తేలికైన ప్రోటాన్ల మధ్య కేంద్రక సంలీనం జరుగుతుంది.
2. దీనిలో గొలుసు చర్యను మితకారులను ఉపయోగించి నియంత్రించవచ్చు.	2. ప్రస్తుత శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ప్రకారం కేంద్రక సంలీనంలోని గొలుసు చర్యను నియంత్రించడానికి వీలుకాదు.
3. ఇందులో తక్కువ శక్తి విడుదలవుతుంది.	3. సంలీనంలో ఎక్కువ శక్తి విడుదలవుతుంది.
4. ఓపెన్ హైమర్ అనే అమెరికా శాస్త్రవేత్త కేంద్రక విచ్ఛిత్తి అనే సూత్రం ఆధారంగా 1945లో అణు బాంబును నిర్మించాడు.	4. హైడ్రోజన్ బాంబు కేంద్రక సంలీనం అనే సూత్రం ఆధారంగా పనిచేస్తుంది. ఒక హైడ్రోజన్ బాంబు సామర్థ్యం, 1000 అణుబాంబుల సామర్థ్యానికి సమానం. హైడ్రోజన్ బాంబ్‌ను మొదటగా 1954లో ఎడ్వర్డ్ టెల్లర్ అనే అమెరికా శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిపేరు మైక్.

విద్య, ఉద్యోగ సమాచారం

దీన్‌దయాళ్ పోర్ట్ అథారిటీ, ఖచ్‌లో వివిధ పోస్టులు

కచ్(గుజరాత్)లోని దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ మెరైన్ డిపార్ట్‌మెంట్‌లో ఒప్పంద ప్రాతిపదికన సిగ్నల్‌మెన్, సేఫ్టీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 04.
- **ఖాళీల వివరాలు:** సిగ్నల్‌మెన్–03, సేఫ్టీ ఆఫీసర్–01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వేతనం:** నెలకు సిగ్నల్‌మెన్ పోస్టుకు రూ.60,000, సేఫ్టీ ఆఫీసర్ పోస్టుకు రూ.65,000.
- **ఎంపిక విధానం:** విద్యార్హతల్లో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును ది డిప్యూటీ కన్జర్వేటర్, దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్, పోస్ట్ బాక్స్ నెం.50, గాంధీధామ్(కచ్), గుజరాత్–370201 చిరునామకు పంపించాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 05.05.2025.
- **వెబ్‌సైట్:** http://www.deendayalport.gov.in/

ఐఐఎఫ్‌సీఎల్, న్యూఢిల్లీలో మేనేజర్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్(ఐఐఎఫ్‌సీఎల్) డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08.
- **పోస్టుల వివరాలు:** మేనేజర్(గేడ్–బి)–04, అసిస్టెంట్ మేనేజర్(గ్రేడ్–ఏ)–04.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఏదైనా డిగ్రీ, పీజీ, ఎంబీఏ/పీజీడీబీఎం/బీటెక్/సీఏ/సీడబ్ల్యూఏ/ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

- **వయసు:** 31.03.2025 నాటికి గ్రేడ్ ఏ పోస్టుకు 30 ఏళ్లు, గ్రేడ్–బి పోస్టుకు 40 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** గ్రేడ్–బి పోస్టుకు నెలకు రూ.52,200 నుంచి రూ.99,750, గ్రేడ్–ఏ పోస్టుకు రూ.44,500 నుంచి రూ.89,150.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 14.05.2025.
- **ఆన్‌లైన్ పరీక్ష తేది:** మే/జూన్ 2025.
- **వెబ్‌సైట్:** http://www.iifclprojects.in/

ముల్కీ నిబంధనల సడలింపుతోనే ఉద్యమాలు మొదలు

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమ చరిత్ర

స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం

ఈ అంశానికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. టీజీపీఎస్సీ గ్రూప్స్ సిలబస్‌లో ఈ అంశాన్ని ప్రముఖంగా పొందుపర్చారు. కాబట్టి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ అంశాన్ని మూడు భాగాలుగా విభజించుకొని ప్రిపేరవ్వాలి. బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలో ఏర్పాటైన మంత్రి వర్గం గురించి ప్రధానంగా అధ్యయనం చేయాలి. 1952లో జరిగిన ముల్కీ ఆందోళనలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. వీటి గురించి తెలుసుకునే క్రమంలో మూడు విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. అవి..

1. స్థానిక ఉద్యోగాలు - ఒక డిమాండ్.
2. సిటీ కాలేజ్ సంఘటన - ప్రాధాన్యం
3. జస్టిస్ జగన్‌మోహన్ రెడ్డి కమిటీ నివేదికలోని ముఖ్యాంశాలు.

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు, ప్రత్యేక తెలంగాణ డిమాండ్, చర్చలు, రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ కమిషన్ (ఎస్సార్సీ) ఆవిర్భావం, కారణాలు, ఎస్సార్సీలోని ప్రధానాంశాలు, సిఫారసుల గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలి. వీటితోపాటు చిన్న రాష్ట్రాలు, ఎస్సార్సీపై రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను కూడా అధ్యయనం చేయాలి.

బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం


స్వతంత్ర భారతదేశానికి సార్వత్రిక ఎన్నికలు తొలిసారిగా 1952లో జరిగాయి. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఎన్నికల్లో హైదరాబాద్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజక వర్గం నుంచి గెలుపొందారు. హైదరాబాద్ రాష్ట్ర రాజ్‌ప్రముఖ్ ఉస్మాన్ అలీ ఖాన్ 1952 మార్చి 6న కింగ్ కోఠిలోని తన నివాసంలో బూర్గులతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం

1. బి.రామకృష్ణారావు - సీఎం
2. బిందు దిగంబర రావు - హోం శాఖ
3. గోపాలయ సుబ్బు క్రిష్ణ మెల్కోటె- ఆర్థిక శాఖ
4. మర్రి చెన్నారెడ్డి - వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ
5. దేవిసింగ్ చౌహాన్ - గ్రామీణాభివృద్ధి శాఖ
6. సి. జగన్నాథరావు - న్యాయశాఖ
7. అన్నారావు ఘనముఖి-పంచాయతీరాజ్
8. పూల్‌చంద్ గాంధీ - ఆరోగ్య, విద్యాశాఖ
9. నవాబ్‌జంగ్ బహదూర్ - పబ్లిక్ వర్క్స్
10. శంకర్ డియో - సామాజిక సేవలు
11. వి.బి.రాజు - సమాచార, ప్రణాళిక, కార్మిక
12. కె.వి.రంగారెడ్డి - అటవీ, కస్టమ్స్, ఎక్సైజ్
13. కొరటికర్ వినాయక రావు - వాణిజ్యం, పరిశ్రమల శాఖ

హైదరాబాద్ రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణ, పరిపాలనాపరమైన ముఖ్యాంశాలు

- బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే వరంగల్‌లో గైర్ ముల్కీ(స్థానికేతరులు) ఉద్యమానికి అంకురార్పణ జరిగింది.
- హైదరాబాద్ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు వి.డి. దేశ్‌ముఖ్ (మరాఠ్వాడ సుబా). ప్రతిపక్ష పార్టీ పేరు 'పీపుల్స్ డెమోక్రటిక్ ఫెడరేషన్'.
- బి. రామకృష్ణారావు కేబినెట్‌లో పనిచేసిన ఏకైక ఆంధ్ర నాయకుడు వి.బి.రాజు. ఆయన సికింద్రాబాద్ శాసనసభ స్థానానికి ఎన్నికయ్యారు.
- టి. హయగ్రీవాచారి అధ్యక్షతన వరంగల్‌లో మొదటి విశాలాంధ్ర మహాసభ 1950లో జరిగింది. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రను వెంటనే ఏర్పాటు చేయాలని ఈ మహాసభలో పట్టుబట్టారు.
- శ్రీశ్రీ అధ్యక్షతన 1954లో రెండో విశాలాంధ్ర మహాసభ హైదరాబాద్‌లో జరిగింది.
- 1956లో ఢిల్లీలో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో బి.రామకృష్ణారావు పాల్గొన్నారు. 1956 అక్టోబర్ 31 వరకు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగారు.
- పెద్ద మనుషుల ఒప్పందం తర్వాత 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. బి.రామకృష్ణారావు కేరళ గవర్నర్‌గా నియమితులయ్యారు.



స్థానికులకు ఉద్యోగాలు - ముల్కీ ఉద్యమం (1952)

1948లో పోలీసు చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. తర్వాత దాదాపు నాలుగేళ్లపాటు హైదరాబాద్ సంస్థానాన్ని స్థానికేతరులే పరిపాలించారు. రెండేళ్లపాటు సైనికపాలన ఉండగా, మరో రెండేళ్లు అధికారులు హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించారు. ఇంగ్లిష్, తెలుగు స్పష్టంగా రావనే సాకుతో ఈ కాలంలో చాలామంది స్థానికులను ఉద్యోగాల నుంచి తొలగించారు. మద్రాసు నుంచి, బయటి ప్రాంతాల నుంచి చాలా మందిని రప్పించారు. తహశీల్దార్ల నుంచి కార్యదర్శుల వరకు అనేక ఉద్యోగాల్లో స్థానికేతరులనే నియమించారు. ఇలా ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకొని నాలుగేళ్లపాటు పరిపాలన సాగించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు దొంగ ముల్కీ సర్టిఫికెట్‌లను జారీ చేసి బయటి వారిని ఉద్యోగాల్లో నియమించుకున్నారు. ఇక్కడి ప్రజల పట్ల గైర్ ముల్కీలు(స్థానికేతరులు) అహంభావాన్ని ప్రదర్శించి, అవమానపర్చేవారు. ఇక్కడి వారితో అవహేళనగా మాట్లాడేవారు. ఉన్నతస్థాయి అధికారుల వల్ల అనేక అవమానాలకు గురైన స్థానికుల్లో చైతన్యం పెరిగింది. 1951లో ముల్కీల నిర్వచనాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఈ సవరణ ప్రకారం వరసగా 15 ఏళ్ల పాటు స్థానికంగా నివాసం ఉన్నవారంతా ముల్కీలవుతారు. దీనికి ఏవిధమైన ప్రమాణ పత్రం సమర్పించాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత కేంద్రం మళ్లీ ముల్కీ అర్హతను 12 ఏళ్లకు కుదించింది. దీంతో స్థానికుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.

మొదటి సార్వత్రిక ఎన్నికల్లో తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ ప్రజలు భావించారు. 1952లో అధికారంలోకి వచ్చిన బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం సంయమనాన్ని పాటిస్తూ ముల్కీల సవరణల జోలికి పోలేదు. 1952 మార్చిలో బూర్గుల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. ముల్కీ హక్కులను పునరుద్ధరించాలని, విద్యావంతులైన స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేశారు. గైర్ ముల్కీ ఉద్యమం క్రమంగా విస్తృతమైంది. ప్రజల్లో చైతన్యం పెరగడంతో హక్కుల సాధన కోసం ఉద్యమించారు.

గైర్ ముల్కీ ఉద్యమంలో ప్రధానంగా వినిపించిన నినాదం 'మద్రాసీ గో బ్యాక్, ఇడ్లీ సాంబర్-గో బ్యాక్'. 1952 జూన్ 26న వరంగల్‌లో విద్యార్థుల నాయకత్వంలో గైర్ ముల్కీ ఉద్యమం ప్రారంభమైంది. అయిదు రోజులపాటు నిరంతరంగా కొనసాగింది. 1952 జూలై 31న విద్యార్థులంతా కలిసి ఒక తీర్మాన పత్రాన్ని ఆమోదించి, ఆందోళన విరమించారు.

తీర్మాన పత్రంలోని అంశాలు

'దొంగ ముల్కీ పత్రాలతో ఉద్యోగాల్లో ప్రవేశించిన స్థానికేతరులపై విచారణ జరపాలి. ప్రభుత్వం వారిని తొలగించి స్థానికుల నిరుద్యోగ సమస్య తీర్చాలి. ఇక మీదట సరైన రుజువు లేనిదే ముల్కీ సర్టిఫికెట్లు ఇవ్వరాదు' అని ఐక్య విద్యార్థి సంఘం కోరింది.

ఈ తీర్మానాన్ని వరంగల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ ఎ.బుచ్చయ్య ప్రవేశపెట్టారు. దానికి విద్యార్థులు అంగీకరించేలా కృషి చేశారు. ఆయన కృషి వల్లే హన్మకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా ఈ తీర్మానానికి అంగీకరించారు. ఈ విధంగా స్థానిక నిరుద్యోగ యువకులు చైతన్యవంతులై తమ హక్కుల సాధన కోసం ఉద్యమించారు. 1952 ఆగస్టు 7న ఖమ్మం ప్రాంతంలో కూడా గైర్ ముల్కీ ఉద్యమం తలెత్తింది. ఈ ఉద్యమాలన్నీ స్థానికులకు జరిగిన అన్యాయాలు, వారు ఎదుర్కొన్న అవమానాలకు వ్యతిరేకంగా జరిగినవే. నాటి తెలంగాణ సమాజంలో ఆవిర్భవించిన ఈ ఉద్యమాలన్నీ చైతన్య స్ఫూర్తితో వచ్చినవే. వీటి వెనుక ఎవరి ప్రోద్బలం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర ప్రాంతాల వారికి, ఇతర రాష్ట్ర ఉద్యోగులకు అవకాశం ఇస్తున్నందుకు; ఇతర రాష్ట్ర విద్యార్థులకు ఇక్కడి పాఠశాలు, కళాశాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నందుకు నిరసనగా స్థానిక విద్యార్థులు రెండు రోజులపాటు సమ్మె చేశారు. 1952 ఆగస్టు 8న వరంగల్ జిల్లా మానుకోట (మహబూబాబాద్)లో దాదాపు వెయ్యి మంది విద్యార్థులు పాఠశాలకు, కళాశాలలకు వెళ్లకుండా ప్రదర్శనలు చేస్తూ 'గైర్ ముల్కీలు వాపసు పోవాలి' అని నినాదాలు చేశారు. విద్యార్థుల నాయకత్వంలో సంఘటితమై బలమైన ఉద్యమం రూపుదిద్దుకుంది. వరంగల్ విద్యార్థి సంఘం పిలుపు మేరకు ఈ ఉద్యమం పెద్ద ఎత్తున జరిగింది. దీంతో ముల్కీ నిబంధనలను సవరించి, కఠినతరం చేయడానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉందని 1952 ఆగస్టు 10న అన్ని పత్రికల్లో వార్త వచ్చింది.

మాదిరి ప్రశ్నలు

1. హైదరాబాద్ రాష్ట్రంలో తొలిసారిగా ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?
   ఎ) 1952 ఫిబ్రవరి బి) 1950 ఫిబ్రవరి
   సి) 1949 ఫిబ్రవరి డి) 1951 ఫిబ్రవరి
2. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడు ఎవరు?
   ఎ) జె.ఎన్.చౌదరి బి) ఎం.కె.వెల్లోడి
   సి) నవాబ్‌జంగ్ బహదూర్
   డి) మీర్ అలీఖాన్
3. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో ఆంధ్రుడైన వి.బి. రాజు ఏ శాఖకు మంత్రిగా వ్యవహరించారు?
   ఎ) కార్మిక, ప్రణాళిక
   బి) విద్య, ఆరోగ్యం
   సి) సాంఘిక సంక్షేమం
   డి) పరిశ్రమలు
4. హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వారు?
   ఎ) బి. రామకృష్ణారావు
   బి) మెల్కోటే
   సి) రావి నారాయణరెడ్డి
   డి) మర్రి చెన్నారెడ్డి

సమాధానాలు

1) ఎ; 2) బి; 3) ఎ; 4) సి.

Clients are judging you by your?



Bank Exams

GENERAL ENGLISH

Directions (Q. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. Each time Hemanth turns on his computer, he has (1)/ to wait for it to load, enter the special code, and then enters a password (2)/ to get into his workspace before (3) / he can begin working (4)/ No Error (5)
2. Because there is (1)/ two sets of cutlery, a couple napkins, and plates on each table, students do not have (2) / to set(3) / their own place settings. (4) / No Error (5)
3. The decision that has just been (1) / agreed with (2) / by the board members should serve as a basis for their (3) / other accomplishments in the years to come. (4)/ No Error(5)
4. People who dislike cats sometimes (1) /criticize them for being (2) /savvy and independent; whereas those who are fond of (3) / cats often admire them for the same qualities. (4) / No Error(5)
5. Even with (1) / a calculator, you must have a basic understanding of (2) / mathematics if one expects (3)/ to do decently on the Math section. (4) / No Error(5)

Directions: (Q. 6 -10): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. Godavari <u>rises in a magnificent way above</u> its tributaries during rainy season.
   1) rises a magnificent way above
   2) rises in a magnificent way, way above
   3) rises magnificently above
   4) rises magnificently way above
   5) No correction required
7. During <u>colonial days, a school room looked</u> rather empty.
   1) colonial days, a school room looks
   2) colonial days, a schoolroom looked
   3) colonial days; a schoolroom looked
   4) colonial days; a school room looked
   5) No correction required
8. The helium-filled balloon <u>rose in the air</u>.
   1) rose on the air.
   2) was rising in the air.
   3) was in the air.
   4) rose into the air.
   5) No correction required
9. If I <u>had the address</u>, I would have delivered the package myself.
   1) had address,
   2) had seen the address
   3) had had the address
   4) had their address
   5) No correction required
10. Vasantha claims that cats <u>made the best pets</u>.
    1) will make the best pets
    2) could be the best pets
    3) are the best pets
    4) make the best pets
    5) No correction required

Directions (Q. 11-15): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Tsunamis generally consist of a series of waves with periods ranging from minutes to hours, arriving in a so-called "wave train".
B) Wave heights of tens of meters can be generated by large events.
C) Rather than appearing as a breaking wave, a tsunami may instead initially resemble a rapidly rising tide, and for this reason they are often referred to as tidal waves.
D) A Tsunami is a series of waves in a water body caused by the displacement of a large volume of water, generally in an ocean or a large lake.
E) Although the impact of tsunamis is limited to coastal areas, their destructive power can be enormous and they can affect entire ocean basins.
F) Tsunami waves do not resemble normal sea waves, because their wavelength is far longer.

11. What is the LAST sentence after rearrangement?
    1) C 2) B 3) D 4) E 5) F
12. What is the FIFTH sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) C
13. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) C 3) B 4) E 5) F
14. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) C 3) D 4) E 5) F
15. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 16 - 20): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Japan's abundant rainfall and the ___ mild temperature throughout most of the country have produced a _____vegetation cover.
    1) Typically, lush
    2) Prominence, dry
    3) Importantly, scarce
    4) Average, green
    5) General, prominent
17. Nobody knows ____ how many languages there are in the world, partly because of the difficulty in distinguishing between a language and the sub-languages or dialects ____ it.
    1) Exclusively, from
    2) Extend, among
    3) Exactly, within
    4) Extensively, Between
    5) Precisely, with
18. The ______ of natural gas from Norway's Troil gas ________ is expected to increase annually.
    1) Yield, field
    2) Production, depot
    3) Manufacture, ground
    4) Assemble, bunk
    5) Making, drivel
19. The results of the company's cost-cutting ______ are evident in its profits.
    1) Events 2) Action
    3) Dealings 4) Procedure
    5) Measures
20. With cloning technology, scientists _______ what has long been the ultimate _____ of modern husbandry.
    1) are approaching, goal
    2) were approaching, aim
    3) had approached, target
    4) is approaching, mark
    5) was approaching, set

Directions (Q. 21 - 30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Businesses spend a lot of time and money on choosing just the ___ (21) name for their enterprise. But, all too often choosing the right domain name is left for the end of the business naming process instead of at the _____ (22) where it belongs. Your future customers have to be able to ______ (23) you on the web. Your domain name may be sending the wrong message and ______ (24) you business. When people are given a website and then told it's .net or .biz, the first thing they think is, "Oh, somebody else got the .com, huh?" Some will even purposefully go and see what company secured .com, maybe they are the one that they should really be dealing with.

Even more damaging is the fact that .com is everyone's ____ (25) when typing. You may know someone's site ends in .net, but by default you probably often start to type .com. People are busy. Everyone is multitasking and managing a staggering amount of information. The ____ (26) you make someone work to find you the more likely they won't put in the effort.

While there are only so many .com addresses available, it is unlikely that anything else will ever take the place of .com as the default website ending for _____ (27) users.

In an effort to get a website ending in .com some business owners get cute and make up their own word. Sometimes service providers have reasonably used their own name as their website URL, but their name is tough for most people to spell.

The problem with both scenarios is that once someone has to ask how to spell your domain name they have already convinced themselves it is too hard to remember. If someone has to write down your domain name you are one lost piece of paper away from losing him or her as a ___ (28) forever.

People are not willing to put too much effort into finding your site. There are just ______ (29) many options on the web to be bothered by difficult to spell websites. Don't get too cute when thinking up a company name or domain name. Make it easy. If you want to use your own name, but your name is tough to spell, get a simple domain that will point to your other site. For example if your name is Christopher Zvynski, get another domain called askchris.com that will redirect customers to your site.

One company that has built its entire business around a premium domain name that's the obvious choice for its category is Hotels.com. One of their recent marketing campaigns even featured the tagline, "Hotels.com, the obvious choice". While the space is fiercely competitive, Hotels.com will likely always be an industry leader because it's name coincides perfectly with what people are likely to search for or enter into their browsers. How much value does this kind of premium domain name generate?

Beyond being easy to find, domain names like Cars.com or Hotels.com send a message to customers that this company understands the web and that they have been around a while. How else would they have gotten such a perfect name? Typical consumers are not thinking that the domain name was probably purchased as a business cost.

Customers and clients are judging you by your ______ (30). It may have nothing to do with your quality and abilities, but it is the way of the marketplace. Make it easy for people to find you and you will always have eager customers.

21. 1) exactly 2) right 3) precise 4) correctly 5) truth
22. 1) beginning 2) start 3) proceeding 4) preceding 5) recede
23. 1) identical 2) find 3) come 4) hit 5) draw
24. 1) costing 2) estimate 3) find 4) figure 5) quotation
25. 1) evasion 2) avoidance 3) dodging 4) default 5) internet
26. 1) hardly 2) hard 3) hardest 4) too hard 5) harder
27. 1) any 2) some 3) most 4) much 5) little
28. 1) friend 2) relative 3) foe 4) customer 5) neighbor
29. 1) few 2) many 3) much 4) little 5) too
30. 1) knowledge 2) expertise 3) skills 4) service 5) domain

Key:

1) 2	2) 1	3) 2	4) 5
5) 3	6) 3	7) 2	8) 4
9) 4	10) 4	11) 4	12) 2
13) 2	14) 3	15) 1	16) 1
17) 3	18) 1	19) 5	20) 1
21) 2	22) 1	23) 2	24) 1
25) 4	26) 5	27) 3	28) 4
29) 5	30) 5.		